సమావేశము - VII
వాల్యూము - I
నెం. 7

వెల : రూ. 71-00
24 మార్చి, 2021
బుధవారం,
(శక సం. 1942,
ఫాల్గుణ శు. - 11)

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

పేజీ. నెం.

1. ప్రశ్నోత్తరాలు ... 1
2. వాయిదా ప్రతిపాదన ... 19
3. ప్రభుత్వ బిల్లు : ... 20
   2021, తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగాల (పదవీ విరమణ వయస్సు క్రమబద్ధీకరణ) (సవరణ) బిల్లు
4. 2020-2021 సంవత్సరానికి వ్యయపు అనుబంధ అంచనాల సమర్పణ ... 20
5. 2021-2022 సంవత్సరానికి వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) ... 27

   (1) 2021-2022 సంవత్సరానికి గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై రెండవ రోజు చర్చ, ఓటింగు.

   (a) సమాచారం మరియు పౌరసంబంధాలు, ప్రభుత్వ రంగ సంస్థలు

   (b) విద్యాశాఖ

   (c) క్రీడలు & యువజన సేవలు, పర్యాటక, సాంస్కృతిక మరియు పురావస్తు శాఖ

   (d) వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ

   (e) పురపాలన & పట్టణాభివృద్ధి, పరిశ్రమలు మరియు సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ల శాఖ

   (f) అటవీ, శాస్త్ర, సాంకేతిక మరియు పర్యావరణం, దేవాదాయ శాఖ

* * *

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి
ఉప సభాపతి	:	శ్రీ టి. పద్మారావు
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
సంయుక్త కార్యదర్శి	:	శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్
ఉప కార్యదర్శులు	:	శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
		శ్రీమతి వి.ఎస్. ప్రసన్న కుమారి
		శ్రీ ఇ. సంజీవరావు
సహాయ కార్యదర్శులు	:	శ్రీమతి బి. ప్రమీల
		శ్రీమతి ఎస్. నాగమణి
		శ్రీ డి. శ్రీనివాసులు
		శ్రీ ఎమ్. రఘుమా రెడ్డి
		శ్రీ ఎ. సుధాకర్
		శ్రీ పి. శ్రీనివాస్
		శ్రీమతి ఎ. పద్మాసిని
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ కె. భాస్కర శ్రీనివాస్

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(2వ శాసన సభ)

(ఏడవ సమావేశము – ఏడవరోజు)

బుధవారము, మార్చి 24, 2021

(సభ ఉ.గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

మిస్టర్ స్పీకర్:- సభ్యులందరికి నమస్కారాలు. సభ్యులందరూ కచ్చితంగా కోవిడ్ నిబంధనలను పాటించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

ప్రశ్న నెం. 595(19)

సర్వశ్రీ బాజిరెడ్డి గోవర్ధన్, మంచిరెడ్డి కిషన్ రెడ్డి, ఎల్గనమోని అంజయ్య, ఎమ్మెల్యేలు:- గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణను పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, రైతులకు అందిస్తున్న వ్యవసాయ పరికరాలు మరియు యంత్రాల రకాలేమిటి;

(ఇ) తెలంగాణ ఏర్పడిన తరువాత ఇప్పటివరకు లబ్ధిపొందిన రైతుల సంఖ్య ఎంత;

(ఈ) సదరు ఉపయోగార్థం ఖర్చు చేస్తున్న నిధుల పరిమాణమెంత; మరియు ఈ సంవత్సరానికి సంబంధించి కార్యాచరణ ప్రణాళిక ఏమిటి;

(ఉ) రైతులకు ఏదైన సబ్సిడీని ఇచ్చారా; ఆ వివరాలేమిటి?

గౌరనీయులైన వ్యవసాయాశాఖ మంత్రి (శ్రీ సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి):- (అ) అవునండీ.

(ఆ) హార్వెస్టర్లు, ట్రైపర్లు, విన్నోవర్స్, రీపర్లు వంటి ఆధునిక వ్యవసాయ పరికరాలు మరియు కస్టం హైరింగ్ సెంటర్లు.

(ఇ) 666221 మంది రైతులు.

(ఈ) రూ.951.28 కోట్లు. 2021-22 సంవత్సరానికి కార్యాచరణ ప్రణాళిక ఖరారు ప్రక్రియలో ఉంది.

(ఉ) 50 శాతం సబ్సిడీ మరియు యంత్రాల రకాన్ని బట్టి గరిష్టంగా అనుమతించదగిన పరిమితులు మారుతూ ఉంటాయి.

శ్రీ వై.అంజయ్య:- అధ్యక్షా, హార్వెస్టర్లు, ట్రైపర్లు, విన్నోవర్స్, రీపర్లు వంటి ఆధునిక వ్యవసాయ పరికరాలు మరియు కస్టం హైరింగ్ సెంటర్లు పరికరాల గురించి మంత్రిగారు చెప్పారు. ఒకే మిషన్ ద్వారా హార్వెస్టర్లు కానీ, వరి నాటే మిషన్లు ఏమైనా సక్సెస్ అయ్యాయా, వాటిని అందుబాటులోకి ఏమైనా తీసుకొస్తారా అని మంత్రిగారిని కోరుతున్నాను. ప్రస్తుతం కూలీల కొరత ఉండడం వల్ల వ్యవసాయం చేసుకోవడానికి రైతులు చాలా ఇబ్బందిపడుతున్నారు. ఈ యంత్రాలను రైతులకు ఇచ్చి వ్యవసాయాన్ని

ప్రోత్సహిస్తే బాగుంటుంది. షాద్‌నగర్ లాంటి కొన్ని ప్రాంతాలలోని సన్న, చిన్నకారు రైతులకు సబ్సిడీ మీద మోటార్లు, పైపులు ఇచ్చే అవకాశం ఉంటుందా అనే విషయాన్ని మంత్రిగారు ఆలోచించాలి. తమరు వ్యవసాయశాఖ మంత్రిగా ఉన్నప్పుడు షాద్‌నగర్‌కు వంద ట్రాక్టర్లు ఇచ్చారు. యువకులు ముఖ్యంగా నిరుద్యోగులు వాళ్ల భూములు దున్నుకోవడమే కాకుండా వేరేవారికి కిరాయికి ఇచ్చి దున్నిస్తున్నారు, వాళ్లు ఎప్పుడూ తమరిని మరచిపోరు. ట్రాక్టర్లను సబ్సిడీ రూపంలో ఇచ్చే అవకాశం ఏమైనా ఉందా అని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సి. నిరంజన్ రెడ్డి :– అధ్యక్షా, మారుతున్న కాలాన్ని బట్టి వ్యవసాయరంగంలో యాంత్రీకరణను పెంపొందించాలనే విషయాన్ని దృష్టిలో పెట్టుకుని గౌరవ ముఖ్యమంత్రిగారు గత ప్రభుత్వ హయాంలో తమరు వ్యవసాయశాఖ మంత్రిగా ఉన్నప్పుడే వ్యవసాయ యాంత్రీకరణను పెద్దఎత్తున ప్రోత్సహించడం జరిగింది. గత ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక మాంద్యం వల్ల, అదే విధంగా కరోనా వల్ల గత రెండు సంవత్సరాల కాలంలో మనం చేయాలని తలపెట్టినా పనులు చేయలేకపోయాము. గౌరవ ముఖ్యమంత్రిగారు ఈసారి యాంత్రీకరణ కోసం ప్రత్యేకంగా రూ.1,500 కోట్లు బడ్జెట్‌లో పెట్టాలని ఆర్థికశాఖను ఆదేశించారు. ఆ విధంగా వ్యవసాయపద్దులో ప్రత్యేకంగా చూపించడం జరిగింది. గతంలో వివరాలన్నీ సభలో వివరించడమైనది కాబట్టి నేను ఆ వివరాలలోకి వెళ్లను. భవిష్యత్తులో ఇంకా సాగువిస్తీర్ణం పెరుగుతుంది. ఏ విధంగా విస్తీర్ణం పెరుగుతుందో ఆ విధంగా పని చేసే వాళ్ల ఆవశ్యకత కూడా పెరుగుతుంది. ప్రధానంగా మనం గమనించాల్సిన విషయమేమంటే, వ్యవసాయమనేది ఒక సామూహిక కార్యక్రమం. ఎవరికి వారు విడిగా ఒకటి రెండు రోజుల్లో చేసే పని కాదు. అందువల్ల సామూహిక కార్యక్రమంలో అనాదిగా వ్యవసాయదారుడితోపాటు కలిసి పని చేసే కూలీల యొక్క ఆవశ్యకత ఉంటూ వచ్చింది. కాలగమనంలో వ్యవసాయం వృత్తిగా కొనసాగుతూనే ఉంది. వ్యవసాయం ఎక్కడా ఆగిపోదు, భవిష్యత్తులో కూడా ఆగిపోలేదు. కానీ, ఎక్కువ మంది చేయాల్సిన పనిని తక్కువ మంది చేయాల్సిన అనివార్యత ఏర్పడుతున్నది. దానికి కారణం కూలీలుగా ఉన్న వాళ్లు కాలగమనంలో వేరే వృత్తులలోకి వెళ్లడం, ఇతర ఉపాధిని ఎంచుకోవడం వల్ల ఇప్పుడు వచ్చే సెకండ్ జనరేషన్ వాళ్లు ప్రత్యేకంగా మహిళలు ఈ వ్యవసాయ పనులలోకి రావడం అనేది కాలక్రమంగా తగ్గుతూ వస్తున్నది. ఇదే విషయాన్ని పలుమార్లు గౌరవ ముఖ్యమంత్రిగారు వివరించడం జరిగింది.

కొత్త తరం ఆడపిల్లలు పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లి చదువుకుంటున్నారు. ఆడపిల్లలు చదవాలని ప్రభుత్వమే చెబుతున్నది. విద్యను ప్రోత్సహించడం వల్ల నాలుగేళ్ల తరువాత బురదలో దిగి నాట్లు వేసే ఆడపిల్లలు రాష్ట్రంలో కనిపించరు, ఆ స్థితిలో వ్యవసాయం ఆగకుండా జరగాలంటే ప్రత్యామ్నాయంగా యాంత్రిక వ్యవసాయం ఒక్కటే అనే నిర్ధారణతో పక్కా అవగాహనతో ముందుకుపోతున్నాము. యాంత్రీకరణ వల్ల గొప్ప సదుపాయం, ఉపయోగం ఏమంటే వ్యవసాయ పనులన్నీ సకాలంలో మనం పూర్తి చేసుకోగలము. ఈరోజు పడవలసిన నాట్లు రావలసిన 30 మంది కూలీలు రాకపోతే నాటు సమయానికి వేయడానికి ఆలస్యమై పంట దిగుబడి మీద దాని ప్రభావం ఉంటుంది. అదే యాంత్రీకరణ ద్వారా జరగాల్సిన పని ఏ నిమిషానికి ఆ నిమిషం పనులు జరుపుకోవడానికి సౌలభ్యంగా ఉంటుంది. దానితో కాలహరణం కాకుండా సకాలంలో పనులు జరగడం మూలంగా ఉత్పాదకత పెరిగే అవకాశం ఉంటుంది. ఇటీవల ఛత్తీస్‌గడ్, బీహార్ రాష్ట్రాల నుంచి మహిళలు కాకుండా, పురుషులు వచ్చి నాట్లు వేస్తున్నారు. రాబోయే రోజుల్లో వ్యవసాయ పనులలో ఎన్ని పని గంటలు అవసరం పడుతాయో అన్ని పని గంటలకు సరిపోయే మనుషుల యొక్క కొరత చాలా తీవ్రంగా ఉంటుంది. ఇప్పటికే సంవత్సరానికి రాష్ట్ర వ్యవసాయ పనులకు 71 లక్షల మ్యానువల్ అవర్స్ అవసరం పడుతుంది. కానీ,నేడు ఆ పరిస్థితిలో లేము. దాదాపు 15 లక్షల నుంచి 16 లక్షల డెఫిసిట్‌లో ఉన్నాము. రానురానూ ఈ గ్యాప్ ఇంకా పెరుగుతుంది. అందువల్ల అనివార్యంగా యాంత్రీకరణ వైపుకు వెళ్లాలి. యాంత్రీకరణలో

కూడా కాలమాన పరిస్థితులు, ఇక్కడ ఉండే భూకమతాలు, రాష్ట్రంలో ఉన్న భూవిస్తీర్ణంలో అత్యధికంగా తొంభై రెండున్నర శాతం భూమి సన్న, చిన్నకారు రైతుల చేతుల్లో ఉంది కాబట్టి వాళ్లకు సరిపోయే విధంగా వ్యవసాయ యాంత్రీకరణను ప్రభుత్వం ప్రొత్సహిస్తున్నది. దానిని దృష్టిలో పెట్టుకుని వ్యక్తిగతంగా చిన్న చిన్న పనిముట్లు వాళ్లు తీసుకోవచ్చును. సుమారు 5 ఎకరాల నుంచి 10 ఎకరాలు ఉన్న రైతు హార్వెస్టర్స్‌ను నిర్వహణ చేయడం కష్టం, అదే విధంగా ఆ కాస్ట్‌ను భరించడం కూడా చాలా కష్టం. అందుకోసమే సామూహికంగా రైతుల సంఘాలు, గ్రూపులు అక్కడ ఉన్న వ్యవస్థకు అనుగుణంగా వ్యవసాయ పరికరాలను ఏర్పాటు చేస్తే ఉపయోగకరంగా ఉంటుంది.

10.10 ఉ. చిన్న, సన్నకారు రైతులకు అవసరమైన విధంగా గ్రామాలలో ఎక్కడైనా సరే, uberisation of farm mechanisation అనే ఒక కొత్త విధానాన్ని తీసుకొస్తున్నాం. ఆ ప్రక్రియలో ఇప్పుడు వ్యవసాయశాఖ తరఫున పథకం రచించే దాంట్లో ఉన్నాము. ఎలాగైతే ఈరోజు మనం ఊబర్‌కి ఫోన్ చేస్తే అవసరమైన రవాణా సౌకర్యం నిమిషాలలో వస్తుందో, అదేవిధంగా ఓనర్ ఒకరు ఉంటారు, కోఆర్డినేట్ చేసే వారు ఒకరు ఉంటారు, వినియోగించుకునే రైతు ఉంటాడు. తనకు పలాన రెండు గంటలకు ట్రాక్టర్, ఒక గంటకు హార్వేస్టర్, ఒక గంటకు నాగలి, ఒక గంటకు స్ప్రేయర్, ఒక గంటకు పలాన పనిముట్టు కావాలంటే ఫోన్ చేస్తే తన సౌకర్యం తీరేట్లుగా farm mechanisation మొత్తం, యంత్ర సామాగ్రి మొత్తాన్ని రైతాంగానికి అందుబాటులో ఉంచి ఊబరైజేషన్ ద్వారా అందించగలిగితే రైతుకి వ్యక్తిగతంగా డబ్బు యొక్క ఖర్చు తగ్గుతుంది. స్వయం ఉపాధులు పెరుగుతాయి. ఊబరైజేషన్‌లో ఇన్వాల్వ్ అయ్యే కొత్త తరం యువతకు ఉపాధులు వస్తాయి. ఈ కోణంలో మేము ఆలోచిస్తున్నాము. తప్పకుండా రాబోయే రోజులలో ఇప్పుడు ప్రభుత్వం కేటాయించిన ఈ డబ్బులను సద్వినియోగపరిచి ఆ కోణంలో వాడినట్లయితే తప్పకుండా మేలు జరుగుతుందనే ఉద్దేశంతో మేము ఉన్నాము. దీనికి సంబంధించిన గైడ్‌లైన్స్‌ను రూపొందించే పనిలో వ్యవసాయ శాఖ కసరత్తు చేస్తున్నది. Custom Hiring Centres అనేవి కచ్చితంగా మనకు ఎంతగానో లాభం ఇస్తాయి. అంతిమంగా A.E.O Cluster లో కూడా ఈరోజు 5 వేల ఎకరాలలోపు ఉండేటటువంటి ఒక క్లస్టర్‌లో దానికి సంబంధించిన మొత్తం ఇన్వెంటరీ తయారు చేస్తున్నాం. గౌరవ ముఖ్యమంత్రి గారు చాలా సూక్ష్మ పరిశీలన చేసి ఆదేశాలిచ్చారు.

ఉదాహరణకు ఒక భాన్సువాడ మండలం ఉందంటే, ఆ మండలంలో ఉన్న వ్యవసాయ భూములకు సంబంధించి రైతులు ఎంత మంది, ఇప్పటికి అందుబాటులో ఉండే అన్ని రకాల వ్యవసాయ పనిముట్లు, యంత్ర సామాగ్రి ఏమేమి ఉన్నాయి? ఎన్ని ఉన్నాయి? ఆ మండలానికి ఇంకా ఎంతైతే సరిపోతుంది? ఈ ఇన్వెంటరీ రాష్ట్ర వ్యాప్తంగా తయారు చేయడం జరుగుతున్నది. దీనిని బట్టి మనం ఇచ్చే సబ్సిడీలన్ని కూడా అనుసంధానం చేస్తాం. ఊబరైజేషన్ చేస్తాం. తద్వారా ఏ రైతు కూడా పలాన యంత్ర పరికరమో, సామాగ్రి లేకనో, పలాన కూలీల కొరత వల్లనో నా వ్యవసాయం కుంటుపడిందనే దుస్థితి రాకుండా అధునాతన పద్ధతుల్లో, చాలా చౌకగా రైతాంగానికి సర్వీసు అందించే విధంగా మేము మారుస్తున్నాం. ఈరోజుకి రాష్ట్రంలో 40 శాతం నుంచి 45 శాతం వరకు వ్యవసాయం యాంత్రీకరణతో సాగుతున్నది. దీనిని రాబోయే రోజులలో గరిష్టంగా 90, 95 శాతానికి తీసుకుపోయే విధంగా మా కార్యచరణకు పదును పెట్టి, ముందుకు వెళతామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ధన్యవాదాలు.

శ్రీ మంచిరెడ్డి కిషన్‌రెడ్డి:- ధన్యవాదాలు అధ్యక్షా. ముఖ్యంగా యాంత్రీకరణ విషయంలో వ్యవసాయానికి సంబంధించి రైతులకు ప్రభుత్వం చాలా రకాల సబ్సిడీలను ఇవ్వడం జరుగుచున్నది. మన రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా శ్రీ కె. చంద్రశేఖర రావు గారు వచ్చినప్పటి నుంచి sprinklers, poly bags, poly houses, mulching ఇలా ఎన్నో రైతులకు ఇవ్వడం జరిగింది. గత 3 సంవత్సరాల నుంచి ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వకపోవడం వలన రైతులు ఇబ్బంది పడుతున్నది వాస్తవం. గతంలో తమరు వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేసినప్పుడు నా నియోజకవర్గంలో రైతుల కొరకు

అవగాహన సదస్సు కూడా ఏర్పాటు చేశారు. ఆరోజు రైతులు ఆ సదస్సుకు తండోపతండలుగా వచ్చి, అవగాహన చేసుకోవడం జరిగింది. అలాంటి అవకాశాలు ఇంకా ముందు ముందు వస్తాయి. ఎందుకంటే రైతు వేదికలు ప్రతి మండలంలో ఏర్పాటు చేయడం జరిగింది కాబట్టి ఇప్పుడే మంత్రిగారు చెప్పినట్లు ఆధునిక వ్యవసాయ యంత్రాలు ఏవైతే ఇవ్వడం జరుగుతుందో, అలా చేస్తేనే వ్యవసాయం లాభదాయకంగా ఉండే పరిస్థితి కనబడుతుంది. నల్గొండ జిల్లాలో కొంత భాగం, మెదక్, రంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్‌నగర్ వంటి జిల్లాలలో ఇప్పటికీ నీళ్ల సమస్య ఉంది. కాబట్టి ఈ సమస్యను అధిగమించేందుకు, dry crops, commercial crops సాగు చేయవలసి ఉంటుంది. అందుకోసం ఆధునికపద్ధతుల్లో ఉన్న వ్యవసాయ పరికరాలను సబ్సిడీ రూపంలో ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందని నేను అనుకుంటున్నాను. వీటికి సంబంధించి సంబంధిత మంత్రి గారు క్లారిటీ ఇవ్వడం జరిగింది. కాబట్టి అవి అమలయ్యే విధంగా చేసినట్లయితే బాగుంటుందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ ఎస్. నిరంజన్‌రెడ్డి:- అధ్యక్షా, వారు ప్రస్తావించిన అంశాలు ఉద్యాన పంటలకు సంబంధించింది. ఇప్పటికే అవి అమలు అయ్యే విధంగా చర్య తీసుకుంటున్నాం. వాటిని కంటిన్యూ చేయడం జరుగుతుంది. అదే విధంగా రైతు వేదికల క్షేత్రాలుగా రైతు విజ్ఞాన సదస్సులు గాని, అవగాహన సదస్సులు గాని, నిరంతర శిక్షణ కార్యక్రమాలు గాని నిరంతరాయంగా కొనసాగించడం జరుగుతుంది. ధన్యవాదాలు.

ప్రశ్న నెం.560(20)

సర్వశ్రీ బీగాల గణేష్, చల్లా ధర్మారెడ్డి, నన్నపునేని నరేందర్, ఎమ్మెల్యేలు:- గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) హైదరాబాద్ నగరంలో పేదలకు ఉచిత చికిత్స అందించేందుకు ప్రభుత్వం బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, ఇప్పటి వరకు ఎన్ని బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేశారు;

(ఇ) ఈ బస్తీ దవాఖానాలను తెలంగాణలోని ఇతర నగరాలలో ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ఉందా; అయితే, ఆ వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి (శ్రీ ఈటల రాజేందర్):- (అ) అవునండీ.

(ఆ) ఇప్పటి వరకు 225 బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేయడమైనది.

(ఇ) ప్రతిపాదన పరిశీలనలో ఉంది.

శ్రీ బీగాల గణేష్:- అధ్యక్షా, బస్తీ దవాఖాన అనేది పేద ప్రజలకు ఎంతో ఉపయోగ పడుతున్న ఒక మంచి పథకం. ప్రతి ఒక్కరు కార్పొరేట్, ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లలేరు. అలాగే ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులు అందరికీ అందుబాటులో ఉండవు కాబట్టి మన బస్తీలో మనకు ఆసుపత్రి ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది. చాలా మంచి ఆలోచన. అయితే, నేను ఇంకా కొన్ని ప్రశ్నలు అడగదలచుకున్నాను. ఎంతమంది జనాభాకు ఒక బస్తీ దవాఖానాను ఏర్పాటు చేస్తున్నారు? ఇప్పటికి 225 బస్తీ దవాఖానాలు అందుబాటులో ఉన్నాయని మంత్రిగారు చెప్పారు. ఇంకా ఎన్ని దవాఖానాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తుంది? అదేవిధంగా ఆ దవాఖానాల్లో ఎంతమంది డాక్టర్లు, నర్సులు ఉంటారు? ఆ ఆసుపత్రులు 24 గంటలు పని చేస్తాయా, లేకపోతే ఉదయం నుంచి సాయంత్రం వరకు పనిచేస్తాయా? అందులో ఉచితంగా ఏవైనా మందులు ఇస్తారా? డాక్టరు పరీక్ష చేసిన తరువాత ఉచితంగా ఇతర టెస్టులు ఏమైనా చేస్తారా? హైదరాబాద్ నగరంలో సక్సెస్ అయిన బస్తీ దవాఖానాలు ఇతర నగరాలకు విస్తరిస్తారా? విస్తరించినట్లయితే బాగుంటుంది. ఎందుకంటే హైదరాబాద్ సిటీలో చాలా మంది పేదలు ఈ ఆసుపత్రులను వాడుకుంటున్నారు. కాబట్టి నిజామాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్ వంటి జిల్లాలకు ఈ ఆసుపత్రులు

విస్తరింపజేస్తే బాగుంటుందని మీ ద్వారా మంత్రిగారికి సూచిస్తూ, దన్యవాదాలు.

శ్రీ చల్లా ధర్మారెడ్డి:– అధ్యక్షా, ఈరోజు గౌరవ ముఖ్య మంత్రిగారు ప్రజలకు చేరువ కావాలనే ఉద్దేశంతో బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేశారు. చాలా మంచి ఉద్దేశం. ఈనాడు 225 బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఇప్పుడే మంత్రిగారు చెప్పడం జరిగింది. ఆ 225 దవాఖానాలలో మా వరంగల్ జిల్లాకు ఏమైనా ఇచ్చారా? వరంగల్ జిల్లాకు ప్రతిపాదనలు ఉన్నాయి. ఎన్ని ఉన్నాయో చెప్పవలసిందిగా మంత్రిగారిని అడుగుతున్నాను. అయితే, నాకు తెలిసిన సమాచారం ప్రకారం వరంగల్ జిల్లాకు 28 బస్తీ దవాఖానాలు ప్రతిపాదనలు పంపినట్లుగా తెలిసింది. అవి మంజూరు అయినాయా? ఒకవేళ మంజూరు చేసినట్లయితే, వాటి నిర్మాణం ఎప్పటి వరకు పూర్తి చేస్తారో చెప్పవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

అలాగే మా పరకాల నియోజకవర్గంలో కూడా ఒక మూడు ఎస్సీ కాలనీలు చాలా పెద్దగా ఉంటాయి. ఒక్కొక్క కాలనీలో దాదాపు పది వేల జనాభా ఉంటుంది. కాబట్టి పరకాలలో ఒక మూడు బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేస్తే బాగుంటుంది. మా పరకాల నియోజకవర్గం భూపాల్‌పల్లి, కమలాపూర్, మొగుళ్లపల్లి, మంథని, కాళేశ్వరం, మహదేవ్‌పూర్, ములుగు, వెంకటాపూర్ మండలాలకు కేంద్రంగా ఉంటుంది. ఇప్పుడు అక్కడ 30 పడకల ఆసుపత్రి ఉన్నది. నేను ముఖ్యమంత్రి గారికి, మంత్రిగారికి ఎన్నోసార్లు చెప్పడం జరిగింది. ఆ 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

అదేవిధంగా సబ్ సెంటర్లు మొన్ననే మంజూరైనాయని తెలిసింది. వరంగల్ జిల్లాకు 30 సబ్ సెంటర్లు మంజూరైనాయని మంత్రిగారు చెప్పారు. మా నియోజక వర్గానికి 12 సబ్ సెంటర్లు మంజూరు చేసినట్లుగా తెలిసింది. చాలా సంతోషం. అయితే, నేను మంత్రిగారిని ఒక్కటే కోరుతున్నాను. ఈ సబ్ సెంటర్లను హెల్త్‌వెల్‌నెస్ సెంటర్లు అంటామని చెప్పారు. ఇందులో ఒక Head Nurse, ఇద్దరు ANMs ఉంటారని తెలిసింది. అయితే 24x7గా ఏర్పాటు చేసి, ప్రజలకు చేరువగా ఉండాలనే ఉద్దేశంతో మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు ఆలోచన చేయడం జరిగింది. అందుకు వారికి కృతజ్ఞతలు. అయితే, అందులో ఒక చిన్న రిక్వెస్ట్ ఏమిటంటే, నర్సులు, ANMs ఎలాగైతే 24/7 గంటలు పని చేస్తారో, అదే విధంగా కనీసం 6 గంటలో, 8 గంటలో పని చేసే విధంగా ఒక ఎం.బి.బి.ఎస్. డాక్టర్‌ని నియమిస్తే బాగుంటుందని నేను ఈ సందర్భంగా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. వరంగల్ జిల్లాలో మూడు Community Health Centres (CHS) ఉన్నాయి. అందులో పరకాలకు ఒకటి ఉన్నది. అక్కడ డెలివరీ కేసులు చాలా వస్తున్నాయి. ప్రజలకు చేరువ కావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కేసీఆర్ కిట్ క్రింద డెలివరీకి రూ.12,000/-ల చొప్పున ఇస్తోంది. అందువల్ల చుట్టుపక్కల ఉన్న ప్రాంతాలలో ఎక్కువ మంది రావడంతో ఒక్కో బెడ్‌పై డెలివరీ అయిన వాళ్లను ఇద్దరిద్దరిని పడుకోబెట్టే పరిస్థితి ఉన్నది.

10.20 ఉ. దాన్ని దృష్టిలో పెట్టుకొని ఎంసిహెచ్ఎస్ సెంటర్లకు శాంక్షన్ ఇవ్వాలని మంత్రి గారిని కోరుతున్నాను. డెలివరి కేసులు ఎక్కువగా వస్తున్నాయి కాబట్టి ఆ విషయాన్ని పరిశీలనలోకి తీసుకొని ఎంసిహెచ్ఎస్ సెంటర్లను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా మంత్రిగారిని కోరుతున్నాను.

మాకున్న హాస్పిటల్స్‌లో ఆర్థోపెడిక్ స్పెషలిస్టు డాక్టర్లు ప్రతి సెంటర్లో, ప్రతి హాస్పిటల్లో ఉన్నారు. అయితే, అవసరమైన మెడికల్ ఎక్విప్‌మెంటు, వసతులు లేకపోవడంతో వారికి ఎలాంటి పని ఉండడం లేదు. మాప్రాంతంలో ఎక్కడైనా యాక్సిడెంట్స్ జరిగి చికిత్స కోసం వాళ్ల దగ్గరకు వెళితే, ఎక్విప్‌మెంటు లేకపోవడంతో హైదరాబాదు, వరంగల్‌కి వెళ్లమని చెబుతున్నారు. దయచేసి ఆర్థోపెడిక్ చికిత్సలకు అవసరమైన మెడికల్ ఎక్విప్‌మెంటును ఏర్పాటు చేయాలని మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ నన్నపనేని నరేందర్:– నమస్కారం అధ్యక్షా. నగరంలో ఉండే పేదలకు ఉచిత వైద్యసదుపాయాన్ని కల్పించే నిమిత్తం

హైదరాబాదు నగరంలో 220 బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేసినట్లుగా ఇంతకు ముందు సమాధానంలో గౌరవ మంత్రివర్యులు చెప్పారు. తెలంగాణలో హైదరాబాదు తర్వాత అతి పెద్ద రెండో నగరమైన వరంగల్‌లో బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేసే ప్రతిపాదనలున్నాయా? అక్కడ బస్తీ దవాఖానాల ఏర్పాటు అత్యవసరం. ఎందుకంటే, నా నియోజకవర్గంలో 37 గుడిసె కేంద్రాలు, 14 దళిత కాలనీలున్నాయి. అక్కడ పిహెచ్‌సిలు కూడా తక్కువగా ఉన్నాయి. కాబట్టి వరంగల్ నగరంలో కూడా బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. పేదలు ఎక్కువగా ఉన్న హనుమకొండ, ఖాజీపేటకు వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచే పోతారు కాబట్టి, వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని మొదటి ప్రాధాన్యతలో తీసుకొని అక్కడ బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేయాలని మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఈటల రాజేందర్:- అధ్యక్షా, ఇది చాలా పెద్ద సబ్జెక్టు. గౌరవ సభ్యులు గణేష్ గుప్త గారు, ధర్మారెడ్డి గారు, నరేందర్ గారు మాట్లాడుతూ అనేక ప్రశ్నలు అడిగారు. రూరల్ పావర్టీ కంటె అర్బన్ పావర్టీ చాలా డేంజరస్‌గా ఉందని గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పిన విషయం మనందరికీ తెలుసు. హైదరాబాదులో పేరుకు హైటెక్ సిటీ ఉన్నా అడ్డగుట్టలు, నామాలగుండులు, మూసీ నది ప్రక్కన వేలాది గుడిసెలు, అందులో నివసించే లక్షలాది పేద ప్రజలు మనకు కనిపిస్తారు. గొప్పగా చెప్పుకునే బంజారాహిల్స్ ప్రాంతంలో కూడా ఎన్నో బస్తీలు ఉండడం మనం చూస్తున్నాం. 40 శాతానికి పైగా అర్బన్ పాపులేషన్ ఉందని మనం చెప్పుకుంటున్నాం. రోజు రోజుకి అర్బన్ పాపులేషన్ పెరుగుతోందని చెప్పుకుంటున్నామో దాని మీద గౌరవ ముఖ్యమంత్రిగారు అనేకసార్లు చర్చోపచర్చలు పెట్టి వారు ఒక టీమును ఏర్పాటు చేసి, దేశంలో ఎక్కడెక్కడ ఏయే పట్టణాలలో పట్టణ పేదలకు మంచి వైద్య సేవలు అందుతున్నాయో అధ్యయనం చేయమని చెప్పారు. ఢిల్లీలో మొహల్లా క్లినిక్‌లు బాగా పని చేస్తున్నాయి, ప్రజల ప్రేమను పొందుతున్నాయి, ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నాయనే విషయాన్ని తెలుసుకొని, ఆ పద్ధతిని ఆదర్శంగా తీసుకొని హైదరాబాదులో బస్తీ దవాఖానాలకు శ్రీకారం చుట్టాం. హైదరాబాదు నగరంలో ముందు దీన్ని అమలు చేసిన తర్వాత, ఒకేసారి అన్ని చోట్ల పెట్టకుండా, వచ్చే ఫలితాలు చూసిన తర్వాత క్రమేపీ ఇతర పట్టణాలకు విస్తరించండని గౌరవ ముఖ్యమంత్రిగారు సూచించారు. గౌరవ ముఖ్యమంత్రి గారు అప్పుడే 350 బస్తీ దవాఖానాలను మంజూరు చేయడం జరిగింది. అర్బన్ పిహెచ్‌సిలు అందుబాటులో లేని ప్రాంతాలలో, అర్బన్ పిహెచ్‌సిలకు మూడు కిలోమీటర్ల బయట ప్రతి పదివేల జనాభాకు ఒక బస్తీ దవాఖానా దశల వారీగా ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి బస్తీ దవాఖానాలో ఒక డాక్టర్, స్టాఫ్ నర్సు, అటెండర్.. మొత్తం ముగ్గురు వ్యక్తులు పని చేస్తారు. ఉదయం 9 గంటలకు మొదలై సాయంత్రం 4 గంటల వరకు ఇవి పని చేస్తాయి. గ్రామీణ ప్రాంతాలలోని పిహెచ్‌సిలు ఎలా పని చేస్తాయో, అర్బన్ పిహెచ్‌సిలు ఎలా పని చేస్తాయో అదే పద్ధతిలో ఈ బస్తీ దవాఖానాలు పని చేస్తాయి. నెలకు మందుల కోసం రూ.20 వేలు, ఇతర ఖర్చులకు రూ.10 వేల చొప్పున ప్రతి బస్తీ దవాఖానకు సమకూర్చడం జరుగుతోంది. అన్ని బస్తీ దవాఖానాలను బ్లడ్ బ్యాంకు దగ్గర ఉన్న తెలంగాణ డయాగ్నోస్టిక్ సెంటర్‌కి అనుసంధానం చేయడం జరిగింది. 52 రకాల టెస్టులు చేసి రిపోర్టులు ఇచ్చేలా రూపకల్పన చేయడం జరిగింది. ఒక్క మాటలో చెప్పాలంటే, గ్రామీణ ప్రాంతాలలో ఉండే పిహెచ్‌సిలలో, అర్బన్ పిహెచ్‌సిలలో ఏయే సర్వీసులైతే అందుతున్నాయో వాటికి తీసిపోని పద్ధతిలో ఈ బస్తీ దవాఖానాలలో కూడా గొప్పగా సర్వీసెస్ అందుతున్నాయి. గౌరవ మంత్రివర్యులు కెటిఆర్ గారు చాలాసార్లు అప్పీల్ చేశారు. హైదరాబాదులో విజయవంతం అయ్యాయి కదా, పెద్ద కార్పోరేషన్స్ అయిన వరంగల్, కరీంనగర్, ఖమ్మం, నిజామాబాదు లాంటి ప్రాంతాలకు కూడా బస్తీ దవాఖానాలను విస్తరించాలని, ఇంత మంచిగా సర్వీసెస్ ఇస్తున్నాయి కదా, వీటిని అక్కడ కూడా ఏర్పాటు చేయాలని వారు కోరారు. మంత్రివర్యులు దయాకర్ రావుగారు, మంత్రివర్యులు సత్యవతి రాథోడ్ గారు, వినయ్ భాస్కర్ గారు, ధర్మారెడ్డి గారు,

నరేందర్ గారు, గణేష్ గుప్త గారు, ఈ బస్తీ దవాఖానాల ఏర్పాటు గురించి ప్రస్తావించారు. పువ్వాడ అజయ్‌కుమార్ గారు కూడా కోరడం జరిగింది. ముఖ్యమంత్రి గారు ఇప్పటికే చెప్పి ఉన్నారు కాబట్టి, పర్మిషన్ ఇచ్చి ఉన్నారు కాబట్టి, పేద కుటుంబాలు నివసించే ప్రాంతాలలో, ఎస్సీ కాలనీలలో ప్రతి పది వేల జనాభాకు ఒక బస్తీ దవాఖానా తప్పకుండా ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తామని తమరి ద్వారా తెలియజేస్తున్నాను. బస్తీ దవాఖానాలు హైదరాబాదులో గొప్పగా పని చేస్తున్నాయని హైదరాబాదు నగర శాసనసభ్యులు, కార్పొరేటర్స్ చెబుతున్నారు. మరింత గొప్పగా వీటిని మానీటర్ చేయాలని వారందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను.

ప్రశ్న నెం.532(21)

శ్రీ మాధవనేని రఘునందన్‌రావు.. ఎంఎల్ఏ:- గౌరవనీయులైన షెడ్యూల్డ్ తెగల సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) గిరిజన ఉప ప్రణాళికకు కేటాయించిన నిధుల పరిమాణం ఎంత;

(ఆ) నిర్వహణ నిమిత్తం 5 శాతం మొత్తాన్ని గ్రామ పంచాయతీలు, గిరిజన తండాలకు నేరుగా మంజూరు చేయడమయిందా;

(ఇ) లేనట్లయితే, దానికి గల కారణాలు ఏమిటి?

షెడ్యూల్డ్ తెగల సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి సత్యవతి రాథోడ్):- (అ) 2014-15 నుండి 2020-21 సంవత్సరాలకు ఎస్‌టిఎస్‌డిఎఫ్ క్రింద రూ.50581.78 కోట్ల మొత్తాన్ని కేటాయించడమయింది. వివరాలను అనుబంధ రూపంలో సభా సమక్షంలో ఉంచడమయింది.

(ఆ) అవునండీ.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

సంవత్సరం వారీగా గిరిజన ఉప ప్రణాళిక కేటాయించిన నిధుల పరిమాణం వివరాలు.

(రూ.కోట్లలో)

సంవత్సరం	బిఇ	విశేషాంశాలు
2014-15	4559.81	గిరిజన ఉప ప్రణాళిక
2015-16	5035.68	
2016-17	6171.15	
2017-18	8165.87	ఎస్‌టీఎస్‌డిఎఫ్
2018-19	9693.12	
2019-20	7184.87	
2020-21	9771.28	

శ్రీ ఎమ్. రఘునందన్ రావు:- అధ్యక్షా, ధన్యవాదాలు. మొదటి ప్రశ్న, రెండో ప్రశ్నకు అనుబంధంగా ఒక చిన్న ప్రశ్న అడుగుతున్నాను. గిరిజన ఉప ప్రణాళిక క్రింద 2014-15 నుండి 2020-21 వరకు కేటాయించిన రూ.50,581 కోట్లలో ఇప్పటి వరకు ఖర్చు చేసింది ఎంతో గౌరవ మంత్రిగారు తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. రెండు - గిరిజన గ్రామ పంచాయతీలు, గిరిజన తండాల నిర్వహణ కోసం 5శాతం ప్రత్యేక ఫండును కేటాయించామన్నారు. ట్రైసా యాక్టు,1980, షెడ్యూల్-9 లో ఉన్న ఆదిలాబాదు, మంచిర్యాల, ఆసిఫాబాదు, నాగర్‌కర్నూల్, వరంగల్-గ్రామీణ, మహబూబాబాద్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం .. ఏడు జిల్లాలలో 1229 గ్రామ పంచాయతీలున్నాయి. మంత్రిగారు చెప్పినట్లు 5 శాతం నిధులను గ్రామపంచాయతీలకు కేటాయించినట్లయితే, ఏయే జిల్లాలలో, ఏయే గ్రామ పంచాయతీలకు ఆ 5 శాతం క్రింద ఎన్నెన్ని నిధులు కేటాయించారో సభకు తెలియజేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

కీర్తిశేషులు, మాజి ఐఏఎస్ అధికారి గిర్‌గ్లానీ నేతృత్వంలో గిరిజన భూముల అన్యాక్రాంతం విషయంపై గత శాసనసభలో ఒక కమిటీ వేయడం జరిగింది. 100కి 80 శాతం గిరిజనుల

భూములు, 1/70 యాక్టు క్రింద ఉండే భూములు, పోడు భూములు, మైదాన ప్రాంతంలోని గిరిజన భూములు గిరిజనేతరుల కబ్జాలో ఉన్నట్లుగా కమిటీ రిపోర్టు ఇచ్చింది. సమాచార హక్కు చట్టం క్రింద తీసుకున్న ఆ నివేదిక మా దగ్గర ఉంది. కాబట్టి ఆ కమిటీ రిపోర్టును హౌస్ టేబుల్ మీద ఉంచి దానికి సంబంధించిన సమాచారం తెలియజేయాలని గౌరవ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

10.30 ఉ. **శ్రీమతి సత్యవతి రాథోడ్:-** అధ్యక్షా, సభ్యులు రఘునందన్‌రావు గారు SCSDF నిధుల వివరాల గురించి అడిగారు. SDF అనేది 2014 నుంచి 2016 వరకు గిరిజన ఉప ప్రణాళికగా ఉండేది. ఆరోజు కూడా గిరిజనులకు సరైన న్యాయం జరగడం లేదనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు దీనిని SCSDFగా ఉప ప్రణాళికగా మార్చిన తరువాత గిరిజన జనాభా శాతానికి తగ్గకుండా నిధులు ఇస్తున్న విషయాన్ని తెలియజేస్తూ, ఈ సంవత్సరం ప్రకటించింది కూడా అదనం. రఘునందన్‌రావు గారు ఒక అనుబంధ ప్రశ్న అడిగారు. అనుబంధ ప్రశ్న ఇందులో రాలేదు కాబట్టి దానికి సంబంధించిన సమాచారానికి తప్పకుండా రాతపూర్వక సమాధానం పంపిస్తామని తెలియజేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ రాష్ట్రంలోని గిరిజనులకు సంబంధించిన జీవితకాల ఆశ, ఆకాంక్ష ఏమిటంటే తండాలు గ్రామ పంచాయతీలు కావలనేది వారి కోరిక. ఆరోజు 9వేల పైచిలుకు ఉన్న గ్రామ పంచాయతీలను 12వేలకు అంటే అందులో ఎక్కువగా 500 జనాభాకు తగ్గకుండా చేస్తామన్నారు కానీ తగ్గి ఉన్నా ఎక్కెడెక్కడో ఉన్న ఆదివాసీ గూడేలు, చెంచు పెంటలలో 200, 250 జనాభా ఉన్నా వాటిని గ్రామ పంచాయతీలుగా చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తూ, కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న గ్రాంటుకు మ్యాచింగ్‌గా అంతే గ్రాంటును రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నది. అలాగే 500 జనాభా కంటే తక్కువ ఉన్నా రూ.5 లక్షలకు తగ్గకుండా నేరుగా గ్రామ పంచాయతీలకు ఇస్తున్న విషయాన్ని తెలియజేస్తున్నాను.

కొత్త గ్రామ పంచాయతీలు అయితే అవి అభివృద్ధి కావనుకునే వారికి సమాధానంగా బ్రహ్మాండంగా రాష్ట్రంలో ఉండే అన్ని గ్రామ పంచాయతీలకు ధీటుగా గిరిజన గ్రామ పంచాయతీలు కూడా అభివృద్ధి చెందుతున్నాయి. దేశంలో ఎక్కడా లేని విధంగా డంపింగ్ యార్డ్స్ కావచ్చు, స్మశాన వాటికలు కావచ్చు, నర్సరీలు కావచ్చు వీటన్నింటిని అభివృద్ధి చేసుకొని గిరిజనుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకునే విధంగా అవకాశమిస్తే అన్ని పనులు స్వయంగా చేసుకుని పరిపాలించుకునే శక్తి ఉన్నట్టుగా గిరిజన సర్పంచులు కూడా ప్రూవ్ చేసుకున్నారనే విషయాన్ని తెలియజేస్తున్నాను. సభ్యులు మాట్లాడుతూ నిర్వహణ అని అన్నారు, కాని నిర్వహణకు కాదు అభివృద్ధికే గ్రామ పంచాయతీలను జనాభాకు ప్రపోర్షనేట్‌గా నిధులతోబాటు మన బడ్జెట్ SDFకు అదనంగా గ్రామ పంచాయతీలకు నిధులిచ్చి అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నామనే విషయాన్ని తెలియజేస్తున్నాను.

వారు అడిగిన అనుబంధ ప్రశ్నకు త్వరలోనే రాతపూర్వకంగా సమాధానమిస్తామని మీద్వారా తెలియజేస్తున్నాను.

ప్రశ్న నెం. 568(22)

సర్వశ్రీ క్రాంతి కిరణ్ చంటి, మంచిరెడ్డి కిషన్ రెడ్డి, దుర్గం చిన్నయ్య, ఎమ్మెల్యేలు:- గౌరవనీయులైన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలోని గ్రామాలలో స్మశాన వాటికలు, డంపింగ్ యార్డులు, వేర్పాటు షెడ్ల నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టిన విషయంవాస్తవమేనా;

(ఆ) అయితే, ఇప్పటివరకు పూర్తిచేసిన స్మశానవాటికలు, డంపు యార్డులు, వేర్పాటు షెడ్ల సంఖ్య ఎంత;

(ఇ) ఎప్పటిలోగా సదరు పనులను పూర్తి చేయడమవుతుంది;

(ఈ) ఇందు నిమిత్తం ఖర్చు చేస్తున్న నిధుల పరిమాణం ఎంత, ఆ వివరాలేమిటి?

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు):- (అ) అవునండీ.

(ఆ) స్మశాన వాటికలు - 8001

వేర్పాటు షెడ్లు – 12301

(ఇ) మిగిలిన పనులను 2021, ఏప్రిల్ 30 నాటికి పూర్తిచేయడమవుతుంది

(ఈ) స్మశాన వాటికలు - 1554.76 కోట్లు

వేర్పాటు పెడ్లు – 318.99 కోట్లు

వివరాలను అనుబంధం రూపంలో సభా సమక్షంలో ఉంచడమయింది.

ప్రశ్న నెం. 508 (డి) భాగానికి వివరణ అనుబంధం-I

స్మశాన వాటిక పనుల స్థితి

వరుస సంఖ్య	జిల్లా	జిపిల సంఖ్య	మంజూరు అయినవి	పూర్తయినవి	ఖర్చు చేయాల్సిన మొత్తం(రూ.కోట్లలో)
1	2	3	4	5	6
1	వికారాబాద్	566	566	215	69.07
2	సూర్యాపేట	475	475	187	58.81
3	వరంగల్ రూరల్	401	401	159	49.27
4	నల్గొండ	845	843	345	104.71
5	మెదక్	469	469	195	56.19
6	పెద్దపల్లి	266	266	112	31.54
7	మహబూబ్‌నగర్	442	439	196	54.91
8	జయశంకర్ భూపాలపల్లి	241	241	109	29.70
9	జోగులాంబ గద్వాల్	255	255	122	31.86
10	యాదాద్రి భువనగిరి	421	419	202	50.08
11	కొమురం భీం (ఆసిఫాబాద్)	335	335	164	41.51
12	కరీంనగర్	313	313	161	37.48
13	ఆదిలాబాద్	468	468	262	57.65
14	సిద్దిపేట్	499	489	289	56.43
15	జగిత్యాల	380	380	232	44.51
16	మహబూబాబాద్	461	461	285	56.99
17	జనగాం	281	281	176	33.76
18	వరంగల్ (అర్బన్)	130	130	83	15.67
19	నారాయణపేట్	280	280	181	35.02
20	మంచిర్యాల	311	311	209	38.71
21	నాగర్‌కర్నూల్	461	461	315	57.27
22	కామారెడ్డి	526	526	362	64.91
23	భద్రాద్రి కొత్తగూడెం	481	481	357	59.17
24	వనపర్తి	255	255	195	31.36
25	రాజన్న సిరిసిల్ల	255	255	198	30.86
26	ఖమ్మం	584	584	482	71.51
27	ములుగు	174	174	145	21.25
28	రంగారెడ్డి	560	560	474	69.40
29	మేడ్చల్	61	59	51	5.39
30	నిజామాబాద్	530	530	504	64.27
31	నిర్మల్	396	396	387	47.69
32	సంగారెడ్డి	647	647	647	77.80
	మొత్తం	12769	12750	8001	1554.76

ప్రశ్న నెం. 506లోని (డి) భాగానికి వివరణ అనుబంధం-II

వేర్పాటు పెద్ద పనుల స్థితి

వరుస సంఖ్య	జిల్లా	జిపిల సంఖ్య	మంజూరు అయినవి	పూర్తయినవి	ఖర్చు చేయాల్సిన మొత్తం(రూ.కోట్లలో)
1	2	3	4	5	6
1	నల్గొండ	845	838	653	20.99
2	జయశంకర్ భూపాలపల్లి	241	242	197	6.10
3	జోగులాంబ గద్వాల్	255	255	232	6.39
4	నాగర్‌కర్నూల్	461	461	425	11.57
5	కరీంనగర్	313	313	292	7.86
6	మేడ్చల్	61	60	56	0.91
7	మహబూబ్‌నగర్	442	439	415	11.01
8	యాదాద్రి భువనగిరి	421	412	397	10.11
9	రంగారెడ్డి	560	579	558	13.95
10	వరంగల్ (అర్బన్)	130	130	126	3.29
11	కొమురం భీం (ఆసిఫాబాద్)	335	335	325	8.43
12	సిద్దిపేట్	499	489	475	12.07
13	వికారాబాద్	566	566	550	14.13
14	జగిత్యాల	380	380	372	9.57
15	జనగాం	281	281	277	7.06
16	భద్రాద్రి కొత్తగూడెం	481	481	475	12.07
17	సూర్యాపేట	475	475	470	11.93
18	కామారెడ్డి	526	526	521	13.14
19	మంచిర్యాల	311	311	309	7.87
20	ములుగు	174	174	173	4.38
21	సంగారెడ్డి	647	650	647	16.42
22	పెద్దపల్లి	266	264	263	6.65
23	ఖమ్మం	584	584	582	14.76
24	నిర్మల్	396	396	395	9.95
25	వరంగల్ రూరల్	401	401	400	10.09
26	ఆదిలాబాద్	468	468	467	11.76
27	నిజామాబాద్	530	530	529	13.41
28	మహబూబాబాద్	461	461	461	11.56
29	మెదక్	469	469	469	11.64
30	నారాయణపేట్	280	280	280	7.04
31	రాజన్న సిరిసిల్ల	255	255	255	6.45
32	వనపర్తి	255	255	255	6.43
	మొత్తం	12769	12760	12301	318.99

శ్రీ మంచిరెడ్డి కిషన్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు గ్రామీణ ప్రాంతాలలో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా బేరీజు వేసుకుంటూ గత ఆరు సంవత్సరాల నుంచి గ్రామీణ ప్రాంతాలలోని సమస్యలలో మరీ ముఖ్యంగా నాలుగు సమస్యలు ఏవైతే ఉన్నాయో వాటికి మాత్రం వేల కోట్ల రూపాయలు ఖర్చుచేసి చేయించడం జరుగుతున్నందుకు చాలా సంతోషిస్తున్నాము. గౌరవ పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు ఇందాకే ఎన్ని నిధులు ఖర్చు చేస్తున్నారనేది చెప్పారు. కానీ కొన్ని విషయాలను వారి దృష్టికి తేదల్చుకున్నాను. స్మశాన వాటికలకు సంబంధించి గ్రామానికి కొంత దూరంలో కొత్తగా నిర్మాణం చేస్తున్నందున నీటి సరఫరా మరియు కరెంటు సరఫరాకు సంబంధించి కొంత ఇబ్బంది అవుతున్నది. ఆల్‌రెడీ కలెక్టర్లకు సదరు సమస్యల గురించి గౌరవ ముఖ్యమంత్రి గారు మరియు మంత్రిగారు చెప్పినప్పటికీ ఇప్పటికీ కొన్ని సమస్యలు అలాగే ఉన్నాయి. కాబట్టి వీటిని వెంటనే పూర్తి చేయాల్సిన బాధ్యత మనందరిపైనా ఉన్నది.

అదే విధంగా స్మశాన వాటికలలో మెయింటెనెన్స్‌కు సంబంధించి కూడా గ్రామస్థులకు కొంచెం బర్డెన్ అవుతున్నది. అన్ని కులాలకు కలిపి ఒకే స్మశాన వాటికను ఏర్పాటు చేసినా కొన్ని కులాల వారు కొంత ఫండింగ్ చేస్తున్నప్పటికీ కొందరు సమాధులు కట్టాలనే ఆలోచనలో ఉన్నారు. కాబట్టి ఇలాంటి వాటన్నింటి గురించి ఆలోచన చేసి ఏవైనా గ్రామాలలో అక్కడి పరిస్థితులను బట్టి ఇంకా అదనంగా అవసరమైతే అలాంటి దగ్గర కొత్తగా స్మశానవాటికలకు మంజూరు ఇస్తారా అని అడుగుతున్నాను. అదే మాదిరిగా గ్రామీణ ప్రాంతాలలో తడి చెత్తను, పొడి చెత్తను వేరేచేసే కార్యక్రమాలు బ్రహ్మాండంగా జరుగుతున్నాయి. దీని వల్లనే గ్రామీణ ప్రాంతాలలో ఒక ఆధునీకరణ పద్ధతిలో ఆలోచనచేసి పెద్దఎత్తున క్లీనింగ్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. క్లీనింగ్‌కు కావలసిన ట్యాంకర్లు, ట్రాక్టర్లను కూడా ఇప్పించడం జరిగింది. ఇవే కాకుండా ఇంకా గ్రామీణ ప్రాంతాలలో ఉన్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని ముందుచూపుగా మంజూరు చేస్తారా అని గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ దుర్గం చిన్నయ్య:- అధ్యక్షా, గ్రామాలలో డంపింగ్ యార్డ్స్, స్మశానవాటికలు , ట్రాక్టర్లు, వాటర్ ట్యాంకులు అందుబాటులోకి తేవడం వలన గ్రామాలన్నీ పరిశుభ్రంగా తయారయ్యాయి. నా నియోజకవర్గమైన బెల్లంపల్లిలో 112 గ్రామ పంచాయతీలుంటే సుమారు 98 గ్రామ పంచాయతీలలో స్మశానవాటికలు, డంపింగ్ యార్డ్స్ పూర్తయ్యాయి. అయితే, కొత్తగా ఏర్పడిన గ్రామ పంచాయతీలు, లంబాడీ తండాలు, గోండు గూడేలు వంటి ఎలాంటి ఇన్‌కమ్ సోర్స్ లేని గ్రామ పంచాయతీలకు కొద్దిగా నిధులు తక్కువ రావడం వలన ఇబ్బంది అవుతున్నది. ఎందుకంటే వచ్చిన నిధులతో అక్కడ పనిచేసే వర్కర్ల జీతాలు, ట్రాక్టర్ ఇన్‌స్టాల్‌మెంటు, పవర్ కనెక్షన్‌కు ఇచ్చే బిల్స్ చెల్లించడం వలన నిధులు అక్కడికే సరిపోతున్నాయి. డంపింగ్ యార్డ్స్, స్మశానవాటికలకు చెల్లించాల్సిన బిల్స్ తొందరగా రాకపోవడం వలన చాలా మంది సర్పంచులు ఇబ్బంది పడుతున్నారు. మాలాంటి నియోజకవర్గాలలో ఎస్.సి, ఎస్.టిలు ఎక్కువ మంది సర్పంచులుగా ఉన్నారు. ఈ రెండు బిల్లులు చెల్లించాలంటే సుమారు పది నుంచి పదిహేను లక్షల రూపాయలు ఖర్చు అవుతున్నందున ఇబ్బంది పడుతున్నారు. కలెక్టర్లేమో మాకు పైనుంచి ఆర్డర్స్ ఉన్నందున తొందరగా కట్టాలని వారు సర్పంచుల మీద ఒత్తిడి చేయడం వలన చాలామంది సర్పంచులు అప్పులు తీసుకొచ్చి కట్టడం జరిగింది. కాబట్టి వాటికి తొందరగా నిధులు ఇప్పించే విధంగా చూడాలని మంత్రిగారిని కోరుతున్నాను.

అట్లాగే కొన్ని చోట్ల ప్రభుత్వ భూమి అందుబాటులో లేనందున కొంతమంది ఎస్.సిల భూములను వారు తీసుకొని డంపింగ్ యార్డ్ మరియు స్మశానవాటికలు కట్టడం జరిగింది. ఈ విధంగా తీసుకోవడం వలన వారు దిక్కులేని వారవడమే కాకుండా వారికున్న ఒక్క ఆధారం కూడా పోతున్నందున దానికి బదులుగా ఇంకెక్కడైనా ప్రభుత్వ భూమి ఉంటే వారికి ఇప్పించే ప్రయత్నం చేయాలి.

10.40 ఉ. అధ్యక్షా, అదేవిధంగా కొన్ని గ్రామాల్లో గ్రామానికి చాలా దూరంగా ఉన్నటువంటి ప్రభుత్వ భూముల్లో

స్మశాన వాటికలు ఇవ్వడం జరిగింది. అలా దూరంగా ఇచ్చినటువంటి భూముల్లో స్మశాన వాటికలు నిర్మించడం వల్ల వాటినుండి గ్రామల లోపలికి సరైన రోడ్డు లేనందువల్ల అటువంటి గ్రామాల్లో కొంత ఇబ్బంది అవుతుంది. కాబట్టి సరైన రోడ్లను కూడా మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను. ప్రభుత్వం మిషన్ భగీరథ నుండి నీటి వసతి తీసుకోవాలని చెప్పింది. కానీ, కొన్ని గ్రామాల్లో మిషన్ భగీరథ నీటి వసతి లేనందువల్ల ఆయా స్మశాన వాటికల్లో నీటి కొరత ఏర్పడుతుంది. కాబట్టి, అటువంటి గ్రామాల్లోని స్మశాన వాటికల్లో బోర్లు వేసుకొనే సదుపాయం కల్పించాలని కోరుతున్నాను.

ఈమధ్య నేను కొన్ని గ్రామ పంచాయతీల ఇనాగ్యురేషన్‌కి వెళ్లినప్పుడు కేంద్రం నుండి వచ్చిన నిధులతోనే వసతులు కల్పిస్తున్నారని తలా, తోక లేనటువంటి కొందరు అక్కడ మాట్లాడడం నేను గమనించాను. కాబట్టి, రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని నిధులు విడుదల చేస్తుంది? కేంద్ర ప్రభుత్వం ఎన్ని నిధులు విడుదల చేసిందనేది కూడా తెలియజేయాలని కోరుతున్నాను. అట్లాగే బిల్స్ రానటువంటి సర్పంచ్‌లకు కూడా వెంటనే బిల్స్ చెల్లించేవిధంగా చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు:- గౌరవ సభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి మరియు దుర్గం చిన్నయ్య గారు మాట్లాడుతూ, మంచి ప్రశ్నలు వేస్తూ మంచి సూచనలు కూడా ఇవ్వడం జరిగింది. చరిత్రలో నిలిచిపోయే విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారు గ్రామపంచాయతీలను బాగు చేయడం జరిగింది. ఎందుకంటే, గత ప్రభుత్వాలు ఏనీ కూడా గ్రామ పంచాయతీలను పట్టించుకోలేదు. ఈరోజు నూతనంగా చట్టం తీసుకువచ్చి, ఆర్థికంగా గ్రామ సర్పంచ్‌లకు సపోర్ట్ చేసి, ఉపాధిహామీ పథకాన్ని కూడా దానిలో కలిపి ఎన్నడూ, ఏ రాష్ట్రాలు బాగు చేసుకోని రీతిగా మన రాష్ట్ర గ్రామ పంచాయతీలు బాగుచేసుకోవడం జరిగింది. కెసిఆర్ గారి సహకారంతో ఆనాడు గాంధీ గారు కన్న కలలు పూర్తవుతున్నాయి. గతంలో 8690 గ్రామపంచాయతీలు ఉండగా, వాటిని 12,750కి పెంచడం జరిగింది. కొత్తగా 4,060 గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఇంతకుముందు మా సోదరి శ్రీమతి సత్యవతి రాథోడ్ గారు చెప్పినట్లుగా దాదాపు 3146 తండాలను గ్రామ పంచాయతీలుగా చేసుకోవడం జరిగింది. తండాలుగా మారిన గ్రామ పంచాయతీల్లో విద్యావంతులైన గిరిజనులు ఉన్నారు. 150 మంది ఓటర్లు ఉన్నటువంటి గ్రామాలకు కూడా మిగతా గ్రామపంచాయతీలతో సమానంగా రూ.5,00,000/- నిధులు కేటాయించడం జరుగుతోంది. అలాగే ప్రతి గ్రామ పంచాయతీకి వైకుంఠ ధామం, నర్సరీ, పల్లె ప్రకృతి వనం, ట్రాక్టర్, డంపింగ్ యార్డ్స్ ఇలా అన్ని కూడా సమకూర్చడం జరిగింది. గ్రామ పంచాయతీల్లో ఏ, ఏ పనులు జరుగుతున్నాయనేది కూడా గౌరవ సభ్యులకు లిస్ట్ పంపించడం జరుగుతుంది. 95 శాతం స్మశానవాటికలు పూర్తి అయ్యాయి. వాటన్నింటిని వాడకంలోకి తీసుకురావడానికి ప్రయత్నం చేయాలని గౌరవ సభ్యులను కోరుతున్నాను. ఉన్నవారు వారి, వారి బాయికాడనో, వారి పొలాల్లో గానీ శవాలను పూడ్చుకుంటున్నారు. కానీ, లేనివాడు, బీదవాడికి శవాన్ని ఇంటిముందర పెట్టుకొని ఎక్కడ కాలేయాలో తెలియడం లేదు. కాబట్టి, అందరికీ అనువుగా ప్రతి ఊరికి వైకుంఠధామాలు తీసుకురావడం జరిగింది.

అలాగే గౌరవ సభ్యులు కూడా వారి, వారి నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో ఏమి జరుగుతోంది అని రెగ్యులర్‌గా రివ్యూ చేయాలని కోరుతున్నాను. వైకుంఠధామాల్లో నల్లా కనెక్షన్స్ లేని చోట బోర్ వేసుకోవడానికి కూడా అనుమతులు ఇచ్చాం. గౌరవ ముఖ్యమంత్రి గారి సహకారంతో గ్రామాల్లోకి మిషన్ భగీరథ నీరు రావడం వల్ల కొన్ని గ్రామపంచాయతీల్లో బోర్లు ఊరికే పడి ఉన్నాయి. గ్రామాల్లో గతంలో చెత్త ఎక్కడ పడితే అక్కడే ఉండేది. కానీ, ఇప్పుడలా కాకుండా తడి, పొడి చెత్తగా వేరు చేసి ట్రాక్టర్ల ద్వారా డంపింగ్ యార్డ్‌కు తరలించి దానిని ఎరువు కింద వాడుకునే విధంగా ఉపయోగంలోకి తీసుకువస్తున్నాం. సర్పంచ్‌లు కూడా బాగా పని చేస్తున్నారు, వారికి

సభాముఖంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ట్రాక్టర్లను చెత్త తరలించడానికి, చెట్లకు నీళ్లు పట్టేందుకు వాడుకుంటున్నారు. గతంలో కేవలం జిల్లా కేంద్రంలో మాత్రమే నర్సరీ ఉంటుండేది. కానీ, ఈరోజు ప్రతి గ్రామంలో నర్సరీ ఏర్పాటు చేయడం వల్ల అందులో పూల చెట్లు, పండ్ల చెట్లు, ఏ తీరు చెట్లు కావాలంటే ఆ తీరు చెట్లు దొరుకుతున్నాయి.

పచ్చదనం కొరకు రూ.237 కోట్లు కేటాయించాం. 85 శాతం చెట్లను కాపాడుకోవడం జరిగింది. దాదాపు 23 కోట్ల మొక్కలను గ్రామాల్లో నాటడం జరిగింది. మా నాయకత్వంలో గ్రామాలు బాగుపడుతున్నాయనే సంతోషం ప్రతి సభ్యుడికి కలగాలి. పట్టణాల్లోకి వెళ్లిన ప్రతి ఒక్కరు కూడా గ్రామాల్లోకి వస్తూ గ్రామాల్లో ఇళ్లు నిర్మించుకుంటున్నారు. గ్రామాల్లో పాత, పాడుబడిన ఇళ్లు ఉంటే వాటన్నింటినీ కూలదోసి గ్రామాలన్నింటిని పరిశుభ్రంగా చేయడం జరిగింది. గ్రామాల్లో ఓపెన్ జిమ్స్, వాకింగ్ ట్రాక్స్ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఎక్కడైనా స్థలం అందుబాటులో లేకపోతే గానీ, ప్రభుత్వ భూమి లేకపోయినా గానీ, ఎవరైనా దాతలు ఇవ్వకపోయినా గానీ అవసరమైతే గ్రామా పంచాయతీ నిధుల్లోనుండైనా స్థలాలు కొనుగోలు చేసుకోవాలని గౌరవ ముఖ్యమంత్రి గారు ఆదేశించడం జరిగింది. గతంలో రాష్ట్ర వ్యాప్తంగా చూసుకుంటే, కేవలం గంగదేవి పల్లి మాత్రమే ఆదర్శ గ్రామ పంచాయితీగా ఉంటుండేది. ఇతర దేశాల నుండి, భారతదేశంలో ఉన్న వాళ్లంతా, ప్రజాప్రతినిధులు, మంత్రులంతా వచ్చి గంగదేవి పల్లిని పర్యటించి వెళ్లారు. కానీ, ఈరోజు కెసిఆర్ గారి నాయకత్వంలో ప్రతి గ్రామం గంగదేవి పల్లెను మించిపోయింది. మన గ్రామాలను చూసి అవార్డుల మీద అవార్డులు ప్రధానం చేయడం జరిగింది. ఇది మన గొప్పతనం కాదు. దీన్‌దయాళ్ ఉపాధ్యాయ అవార్డ్, నిజామాబాద్ జిల్లాకు ఉత్తమ జిల్లాగా అవార్డ్ రావడం జరిగింది. పెద్దపల్లి మరియు సుల్తానాబాద్ మండలాలు ఉత్తమ మండలాలుగా ఎంపికయ్యాయి. ఉత్తమ గ్రామ పంచాయతీ పెద్దపల్లి జిల్లా కిస్మత్‌పేట గ్రామానికి రావడం జరిగింది.

10.50 ఉ. సిద్దిపేట జిల్లా, మా హరీష్‌రావు గారి నియోజకవర్గం, గుర్రంగొండి గ్రామం, భూపాలపల్లి జిల్లా గంగారం గ్రామం, సిద్దిపేట, పెద్ద లింగంపల్లి గ్రామం, ఇవి అన్నీ కూడా దేశంలోనే బెస్ట్ గ్రామ పంచాయతీలుగా ఎన్నికైనాయి. ఇది మనందరికీ కూడా గర్వ కారణం. ఇది మనం చెప్పుకుంటున్న గొప్పలు కాదు. కేంద్ర ప్రభుత్వం అవార్డుల మీద అవార్డులు ఇస్తుంటే, వాటిని నేను మొయ్యలేక చస్తున్నాను. చాలా గొప్పగా కేంద్రం పొగుడుతుంది కాని, ఒక్క రూపాయి ఇవ్వడం లేదు. అది మా బాధ. మా బిజెపి ఎమ్మెల్యేలు, ఎం.పి.లు ఉన్నారు. ఓహ్, ఊపుతారు. ఈ ఊపుడు ఆడ ఊపండి. రూపాయి రావడం లేదు. ఉత్త అవార్డులెందుకు? అవార్డులు ఇస్తే సంతోషమే కాని, డబ్బులు కూడా ఇప్పించ రాదూ? ఇదే కాకుండా, మొన్న నేతాజీ దేశ్‌ముఖ్ అవార్డు పెద్దపల్లి జిల్లా, అజీరాంపేట గ్రామం, కరీంనగర్ జిల్లా తిమ్మాంపేట మండలం, సుల్తాన్‌పల్లి గ్రామం, భూపాలపల్లి గ్రామానికి కూడా మొన్ననే వచ్చాయి. ఇదే కాదు. మన రాష్ట్రం నుండి కూడా చాలా గ్రామాలకు అవార్డులు ఇచ్చుకున్నాం. మనకు మనం ఇచ్చుకుంటే లెక్కలోకి రాదు. కాని కేంద్ర ప్రభుత్వం అవార్డుల మీద అవార్డులు ఇస్తున్నది. అవార్డులు తీసుకోవడానికి నేను వెళ్లినప్పుడు కేంద్ర మంత్రులు, అధికారులు ముఖ్యమంత్రిగారిని, మమ్ములను పొగుడుతుంటే ఎంత సంతోషం? ఇతర రాష్ట్రాలకు ఇచ్చినంత నిధులు కూడా మనకు ఇవ్వరు. గుజరాత్‌కి, ఉత్తర్ ప్రదేశ్‌కి డబ్బులు ఇస్తుంటారు. అక్కడంతా చెత్త, చెత్త.

ఇంతకు ముందు చెప్పాము. వైకుంఠధామాలు కట్టాము. గ్రామ పంచాయతీలకు పాపం డబ్బులు రావడం లేదు. నర్సరీలు పెట్టాము. ఉపాధి హామీ పథకం ద్వారా పనులు జరిపిస్తున్నాము. వాస్తవమే. మనం ఉపాధి హామీ పథకాన్ని వాడుకునే తీరు గురించి ప్రధాన మంత్రిగారు పొగడని రోజు లేదు. మన ముఖ్యమంత్రి గారికి ఫోన్ చేసి, ఎంత బాగా చేశారండీ అని రెండుసార్లు పొగిడారు. దాన్ని చక్కగా ఉపయోగించుకున్నాము. ఈ ఉపాధి హామీ పథకం మన దగ్గర ఇంత సక్సెస్ ఎందుకవుతున్నదని కేంద్రం నాలుగు టీంలు పంపింది. ఒకసారి మాతో వచ్చినట్లే వచ్చి, మరో ప్రాంతానికి

వెళ్లాయి, చెప్పకుండా. అక్కడ చూసినా బాగానే ఉంది. వీళ్లేదో మతలబు చేస్తున్నారని మనకు తెలియకుండా కూడా టీంలు వచ్చి, చూశాయి. తిరిగి, తిరిగి చూశారు. అంతా బాగానే కనిపించింది. లేబర్ దగ్గరకు పోయి, మాట్లాడారు. నన్ను ఢిల్లీకి పిలిపించి, ఎంత బాగా చేస్తున్నారండీ అని పొగిడారు. వెయ్యి కోట్ల రూపాయల వరకు మాకు రావలసి ఉందని మేము కాగితాల మీద కాగితాలు పంపిస్తే, మాట్లాడరు. మనకు వచ్చే పైసలే. అదనంగా రావలసింది కూడా కాదు. నేను విమర్శలకు ఇదంతా చెప్పడం లేదు. బిజెపి ఎంపిలతో చెప్పి, మనకు రావలసిన డబ్బుని ఇప్పించమని కోరుతున్నాను.

ఈరోజు డబ్బులు లేక గ్రామ పంచాయతీలు ఇబ్బంది పడుతున్నాయి. పెట్టుబడి పెట్టి సర్పంచ్‌లు కూడా ఇబ్బంది పడుతున్నారు. పాపం ముఖ్యమంత్రిగారు వారి కష్టాన్ని చూడలేక, ఏమైనా గాని, ఆ గ్రామంలో వెంటనే వారికి నిధులు మంజూరు చెయ్యమని మాకు ఆదేశాలిచ్చారు. ఇదివరకు ఒక లక్ష రూపాయలు ఖర్చుపెట్టవలసి ఉంటే, డిపిఓల పర్మిషన్, కలెక్టర్ పర్మిషన్ తీసుకోవలసి ఉండేది. మొన్ననే ఈ విషయమై ముఖ్యమంత్రిగారు ఆదేశాలిచ్చారు. వారం రోజుల్లో ఆర్డర్సు ఇస్తాము. గ్రామ పంచాయతీలు తీర్మానం చేసి, పెట్టుబడి క్రింద ఎంతైనా వాడుకోమని చెప్పారు. గతంలో మాదిరిగా అందుకు డిపిఓలు, కలెక్టర్ల పర్మిషన్లు అవసరం లేదు. యాభై లక్షలుంటే యాభై లక్షలు, కోటి రూపాయలుంటే కోటి రూపాయలు, గ్రామ పంచాయతీలు తీర్మానం చేసి, వాడుకునేటట్లుగా సర్క్యులర్ ఈ రెండు,మూడు రోజుల్లోనే ఇవ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. కేంద్రం నుండి మనకు వెయ్యి కోట్లు రావలసి ఉంటే, మొన్ననే మూడు వందల కోట్ల రూపాయలు ఇచ్చారు. మిగిలిన బిల్లులు కూడా చెల్లించడం జరుగుతుందని ఈ సందర్భంగా నేను గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటూ, ఒక మంచి ప్రశ్న అడిగినందుకు నేను గౌరవ సభ్యులను అభినందిస్తున్నాను. అందరినీ నేను ఒకటే కోరుతున్నాను. మంజూరు చేయబడిన ప్రోగ్రాంలను ఒకసారి మీరు కూడా రెవ్యూ చేసి, ఆ పథకలు వాడకంలోకి వచ్చే విధంగా చూడండి. ప్రోగ్రాంలను నిరంతరం కొనసాగించే విధంగా చూడండి. ఎక్కడా ఎటువంటి ఇబ్బంది లేకుండా, మా పూర్తి సహకారం మీకు అందిస్తాము. డబ్బులకు కొరత లేదు. మన గ్రామ పంచాయతీలకు వచ్చే గ్రాంటుని కూడా కేంద్ర ప్రభుత్వం తగ్గించింది. అది కూడా కొంచెం బాధగానే ఉంటుంది.

ప్రశ్న నెం.561(23)

సర్వశ్రీ గువ్వల బాలరాజు, బాల్క సుమన్, సంద్ర వెంకటవీరయ్య, ఎమ్మెల్యేలు. :– గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలో ప్రస్తుతం సాగు చేస్తున్న ఆయిల్ పామ్ పంట విస్తీర్ణమెంత;

(ఆ) రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగును పెద్ద ఎత్తున పెంచే, అభివృద్ధి పరిచే ప్రతిపాదన ఏదైనా ఉందా;

(ఇ) ప్రభుత్వం దాని కోసం అనువైన భూములను గుర్తించిందా; అయితే ఆ వివరాలేమిటి;

(ఈ) ఆయిల్ పామ్ రైతులకు ఏమైనా ప్రోత్సాహకాలను/ సబ్సిడీలను ఇవ్వడమయిందా;

(ఉ) సదరు పంటను సాగు చేయడానికి రైతులకు అవగాహన కల్పించడం కోసం తీసుకుంటున్న చర్యలేమిటి?

గౌరవ వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ ఎస్. నిరంజన్ రెడ్డి) :– (అ) ప్రస్తుతం రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణం 19,751 హెక్టార్లు (48,806 ఎకరాలు)

(ఆ) అవునండీ.

(ఇ) అవునండీ. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిన విస్తీర్ణానికి తోడు తెలంగాణలోని 25 జిల్లాలలో 3,29,665 హెక్టార్ల (8,14,269 ఎకరాలు) అదనపు సామర్థ్యపు ప్రాంతాన్ని ప్రకటించింది. తెలంగాణ రాష్ట్రంలోని ఆయిల్‌పామ్ సాగు కోసం ప్రకటించిన అదనపు సామర్థ్య ప్రాంతాల జిల్లా వారీ వివరాలను తెలిపే పట్టికను సభా సమక్షంలో ఉంచడమయింది.

(ఈ) అవునండీ.

(ఉ) ఆయిల్‌పామ్ సాగు పై రైతులకు, ప్రజా ప్రతినిదులకు అవగాహన కల్పించడం కోసం ప్రదర్శన సందర్శనలను,వర్క్‌షాపులనునిర్వహించడమయింది.

తెలంగాణ రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగు కోసం ప్రకటించిన అదనపు సామర్థ్య ప్రాంతాల జిల్లా వారీ వివరాలను తెలిపే పట్టికను సభా సమక్షంలో ఉంచడమయింది. (ప్రశ్న నెం.561లోని నెం. (సి) ఖండానికి అనుబంధం)

భారీ, మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడం, పెరిగిన సాగునీటి సౌకర్యాల ద్వారా ఆయిల్‌పామ్ సాగు కోసం తెలంగాణలో భూముల సామర్థ్యాన్ని పరిగణనలోకి తీసుకుని కేంద్ర ప్రభుత్వం, ఇప్పటికే ప్రకటించిన ప్రాంతానికి అదనంగా తెలంగాణలోని 25 జిల్లాలలో 3,29,665 హెక్టార్ల (8,14,269 ఎకరాల) అదనపు సామర్థ్య ప్రాంతాన్ని ప్రకటించింది. జిల్లా వారీగా వివరాలను క్రింద పొందుపరచడమయింది.

క్రమ సంఖ్య	జిల్లా	ప్రకటిత ప్రాంతం (హెక్టార్లలో)	ప్రకటిత ప్రాంతం (ఎకరాలలో)
1	ఆదిలాబాదు	15000	37050
2	కిర్భల్	33520	82794
3	మంచిర్యాల	12800	31616
4	ఆసిఫాబాద్	12221	30186
5	వికారాబాద్	17811	43993
6	జగిత్యాల	13035	32196
7	పెద్దపల్లి	18069	44630
8	రాజన్న సిరిసిల్ల	3400	8398
9	వరంగల్ (అర్బన్)	5600	13832
10	వరంగల్ (రూరల్)	23118	57101
11	భూపాలపల్లి	19900	49153
12	ములుగు	10000	24700
13	జనగాం	7400	18278
14	మహబూబాబాద్	26764	66095
15	కొత్తగూడెం	1800	4446
16	నల్గొండ	7738	19113
17	సూర్యాపేట	11300	27911
18	నిజామాబాద్	22218	54878
19	కామారెడ్డి	26337	65052
20	గద్వాల్	3000	7410
21	వనపర్తి	5000	12350
22	నాగర్‌కర్నూల్	5000	12350
23	మహబూబ్‌నగర్	2000	4940
24	నారాయణపేట్	5000	12350
25	సిద్దిపేట్	20234	49977
	మొత్తం	329665	814269

శ్రీ గువ్వల బాలరాజు: – ధన్యవాదాలు అధ్యక్షా. ఆయిల్ పామ్ పంటలను సాగుచేయడం ద్వారా ప్రభుత్వానికి అదే విధంగా రైతుకి ఆదాయం పెరిగే అవకాశం ఉందా తెలియజేయ వలసిందిగా మంత్రిగారిని తమరి ద్వారా కోరుతున్నాను. ఉంటే ఎంత మేరకు ఆదాయం పెరుగుతుందో కూడా చెప్పవలసిందిగా కోరుతున్నాను. అలాగే ఈ పంట వేసే సమయంలో ఎన్ని రకాల అంతర్ పంటలు వేయడానికి అవకాశం ఉందో కూడా తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. ముఖ్యంగా ఆయిల్ పామ్ పంటలు వేసుకోవడానికి ప్రధానంగా మా మహబూబ్ నగర్ జిల్లా, ప్రత్యేకంగా నా అచ్చంపేట నియోజక వర్గంలో ఉన్నటువంటి భూములు ఈ పంటకు అనుకూలంగా ఉంటాయా, అందుకు సంబంధించి భూసార పరీక్షలు నిర్వహించి, రైతాంగానికి అవసరమైన సమాచారం ఇచ్చి, వారిలో అవగాహన పెంచడానికి ఈ ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటున్నదా తెలియజేయవలసిందిగా కూడా కోరుతున్నాను. సబ్సిడీ విషయం కూడా తెలపాలని కోరుతూ, ఈ పంట వేసుకోవడానికి ఒక ఎకరాకు ఎంత ఖర్చవుతుంది, అందులో సబ్సిడీ మొత్తం ఎంత ఇస్తారు అనే వివరాలు ఇవ్వాలని నేను ఈ సందర్భంగా కోరుతున్నాను. సరికొత్త ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతున్న తరుణంలో రైతులను రొటీన్ సాగుకే కాకుండా, ఇతరత్రా అంశాల పైన కూడా దృష్టి కేంద్రీకరించే విధంగా చర్యలు తీసుకుంటున్నారా తెలపాలని కోరుతూ, ముఖ్యంగా ఐ.టి.లో పని చేసే యూత్ కూడా ఈరోజు వ్యవసాయం పట్ల ఆసక్తి కనబరుస్తున్న తరుణంలో వారికి వ్యవసాయం పట్ల మక్కువ పెంచే కార్యక్రమాలు ఏమైనా చేపడుతున్నారా, అదే విధంగా ఈ పంటల సాగు వలన పర్యావరణానికి ఏమైనా మేలు జరిగే అస్కారం ఉందా, అలా ఉన్నట్లయితే దాని గురించి విస్తృతంగా ప్రచారం చేయవలసిన బాధ్యత కూడా ప్రభుత్వం పైన ఉందని ఈ సందర్భంగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ముఖ్యంగా సబ్సిడీ విషయంలో స్పష్టత ఇవ్వాలని కోరుతూ, అలాగే ప్రాసెసింగ్ యూనిట్స్ ఎన్ని ఉన్నాయి, ఎక్కడెక్కడ ఉన్నాయనే వివరాలు అందించాలని ఈ సందర్భంగా నేను కోరుతున్నాను. ఈ పంట గురించి

ప్రోత్సహిస్తున్న సందర్భంలో, రైతాంగానికి ఈ ప్రాసెసింగ్ యూనిట్ల గురించి కూడా సమాచారం ఇచ్చినట్లయితే, రైతులకు మరింత శ్రద్ధ కలిగే ఆస్కారం ఉంటుంది. రొటీన్ పద్ధతిలో కాకుండా, వ్యవసాయం పైన అందరూ మక్కువ పెంచుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో గొప్పగొప్ప సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసుకుంటున్న సందర్భంలో వ్యవసాయం ప్రాముఖ్యతను సంతరించుకుంటున్నది. గౌరవ ముఖ్యమంత్రిగారు ఇటీవల పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేయడం ద్వారా ప్రతి సెంటు భూమికి సాగు నీరు అందించాలనే ఒక లక్ష్యంతో ముందుకు పోతున్నారు కాబట్టి ఇది అప్రాప్రియేట్ సమయం అని నేను భావిస్తున్నాను. అందరిలో అవగాహన పెంచి, ఈ పంట గురించి విస్తృతంగా ప్రచారం చేసే పద్ధతిలో ప్రభుత్వమూ, వ్యవసాయ శాఖ ముందుకు పోవలసిందిగా ఈ సందర్భంగా నేను విజ్ఞప్తి చేస్తూ, ముగిస్తున్నాను.

11.00 ఉ. **శ్రీ నండ్ర వెంకట వీరయ్య:-** అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్న పథకాల ఫలితాలను అనుభవించిన జిల్లా మా ఖమ్మం జిల్లా. ప్రభుత్వ రంగంలో అశ్వారావుపేట, దమ్మపేట మండలంలోని అప్పారావుపేటలో రెండు ఆయిల్ ఫ్యాక్టరీలు ఉన్నాయి. తమరు (సభాపతిని ఉద్దేశించి) కూడా వ్యవసాయ శాఖా మంత్రిగా ఉన్నప్పుడు అక్కడికి రావడం జరిగింది. 8 లక్షల ఎకరాలను పెంచాలనుకున్న సందర్భంలో ఫీల్డ్ లెవెల్లో మొక్కలకు చాలా ఇబ్బంది ఉంది. ఈనాడు రైతులు అడుగుతున్న మొక్కలను మనం ఇవ్వలేకపోతున్నాము. అశ్వారావుపేట, మంచిర్యాల, బీచుపల్లి నర్సరీల్లో మొత్తం కలిపి 10 లక్షల మొక్కలు మాత్రమే ఉన్నాయి. సత్తుపల్లి, అశ్వారావుపేటలోని రైతులు ఆయిల్ పామ్ విస్తీర్ణాన్ని పెంచాల్సిన సందర్భంలో సీరియల్‌గా మొక్కలకు చాలా ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు ఉన్నాయి. 8 లక్షల ఎకరాల్లో ఆయిల్ మొక్కలను పెంచాలని టార్గెట్ పెట్టుకున్నప్పుడు రైతులు నిరాశ పడకుండా ఉండే విధంగా చూడాలి. ప్రాథమిక దశలోనే మొక్కలు అందించలేకపోతే మన లక్ష్యం నెరవేరదు. కాబట్టి, దీనికి ఒక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉంది. మనం అనుకున్న టార్గెట్ రీచ్ కావాలంటే సంవత్సరానికి ఒక కోటి పదిహేడు లక్షల మొక్కలు కావాల్సి ఉంటుంది. అంటే, నాలుగు కోట్ల అరవై తొమ్మిది లక్షల మొక్కలు ఎనిమిది లక్షల ఎకరాల్లో వేయాల్సి ఉంది. కేవలం పది లక్షల మొక్కలు మాత్రమే అందుబాటులో ఉన్నప్పుడు మన లక్ష్యం ఏ రకంగా నెరవేరుతుంది, దీనికి మీరు ఏ రకమైన చర్యలు తీసుకుంటున్నారు?

ప్రోత్సాహకాలకు సంబంధించి రైతులు 12 వేల రూపాయలను టన్నుకు అడుగుతున్నారు. కానీ, కేంద్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా రూ.10,500లకు అంగీకరించింది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవడం గానీ, జీఓను జారీ చేయడం గానీ చేయలేదు. ఈ విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి? పామాయిల్‌కి సంబంధించి కొత్తగా తెల్ల దోమ రైతులను ఇబ్బంది పెడుతుంది. తమిళనాడు నుండి డ్రోన్లు తెప్పిస్తామని ఆయిల్‌ఫెడ్ శాఖ నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఒక్కొక్క రైతు తమిళనాడు నుండి డ్రోన్లు తెచ్చుకోవాలంటే, ఒక్కొక్క ఎకరానికి రూ.5 వేలకు పైగా ఖర్చు అవుతుంది. కాబట్టి, తెల్ల దోమల నివారణకు తమిళనాడు నుండి డ్రోన్లను తెప్పించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటో చెప్పాల్సిన అవసరం ఉంది.

20 సంవత్సరాలు పూర్తి అయిన పాత తోటలను తొలగించే పరిస్థితి ఉంది. తొలగించే సమయంలో కొత్త మొక్కలను వేయడంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ఆ తోటల్లో పని చేస్తున్న రైతు కూలీలు ఎక్కువగా పాము కాటుకు గురి అవుతున్న సందర్భాలు ఉన్నాయి. కాబట్టి, వారికి ఇన్సూరెన్సు ఇచ్చే విధంగా ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారో చెప్పాలి. ఖమ్మం జిల్లాలో రెండు ఫ్యాక్టరీలు ఉన్నాయి. నాలుగు మండలాలను గోదావరి కంపెనీకి ఇచ్చాము. ఆ విధంగా కాకుండా ఒక జిల్లాల్లో ఒకే ప్రభుత్వ రంగ సంస్థకు ఇచ్చే విధంగా చూడాలి. సూర్యాపేటలో ఆయిల్‌ఫెడ్‌కి మరియు ప్రైవేటు రంగ సంస్థకు ఇచ్చాము.

ఆ విధంగా కాకుండా, ఖమ్మం జిల్లాలో మొత్తం ప్రభుత్వ రంగ సంస్థకు ఇచ్చి ఇతర ప్రాంతాల్లో ఒకే రకమైన కంపెనీ ఇస్తే, గెలలు ఇటు అటు పోయి రికవరీ శాతం మీద గొడవలు వచ్చే ప్రమాదం ఉంది. వరి పంట మాత్రమే వేయడం వలన రైతులు ఇబ్బంది పడే పరిస్థితి ఉంది. ప్రత్యామ్నాయంగా ఉన్న, రైతులకు లాభసాటిగా ఉన్న ఆయిల్ పామ్‌ను ప్రోత్సహించడం కోసం ముఖ్యమంత్రిగారు తీసుకుంటున్న ప్రత్యేక చర్యలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నర్సరీల మీద దృష్టి పెట్టి, ఎరువులు, దానికి సంబంధించిన క్రిమిసంహారక మందులను సరసమైన ధరలకు రైతులకు అందించే విధంగా చూస్తూ, అవసరమైతే గెలలు కోసే సమయంలో డబ్బుల నుండి రికవరీ చేసుకునే విధంగా రైతులను ప్రోత్సహించే విధంగా చూడాలని మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎస్. నిరంజన్ రెడ్డి :– అధ్యక్షా, భారతదేశంలో వంట నూనెల ప్రాధాన్యత మనందరికీ తెలిసిందే. వంట నూనె లేకుండా ఆహారం ఉండదు. దేశ అవసరాల కోసం 21 మిలియన్ టన్నుల వంటనూనె సగటున సంవత్సరానికి వాడుతున్నాము. అందులో 10 మిలియన్ టన్నుల పామాయిల్‌ను విదేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నాము. అందుకు గాను సుమారు 90 వేల కోట్లను భారతదేశ ప్రభుత్వం విదేశీ మారక ద్రవ్యం రూపంలో చెల్లిస్తున్నది. మన దేశంలో కూడా విస్తారంగా సాగు చేయడం మూలంగానే ఈ సమస్య నుండి బయట పడతామని, స్వయంసమృద్ధిని సాధిస్తామని చెప్పి కేంద్ర ప్రభుత్వం కూడా గంభీరంగా నిర్ణయం తీసుకున్నది. ఆ దరమిలా మన రాష్ట్రంలో ఈ సాగును ప్రోత్సహించడానికి 8 లక్షల, 14 వేల 3 వందల పైచిలుకు ఎకరాల్లో పామాయిల్ సాగు చేయడానికి ప్రభుత్వం ప్రాజెక్టును ఆమోదించి ముందుకు పోతున్నాము. మొత్తం దేశ అవసరాలు తీరాలంటే, భవిష్యత్తులో శాశ్వతంగా భారత దేశం వంట నూనెల సమస్య నుండి విముక్తి కావాలంటే, 70 లక్షల ఎకరాల్లో భారత దేశంలో ఆయిల్‌పామ్ సాగు జరగాలి.

ఆయిల్ పామ్ మాత్రమే కాకుండా నువ్వులు, ఆవాలు, సోయాబీన్, వేరు శనగ, కుసుమలు వంటి వాటి నుండి కూడా వంట నూనె తీస్తారు. ఇవన్నీ అనాదిగా ఉన్న వంట నూనెలు. శ్రేష్టమైనవి, శ్రేయస్కరమైనవి కాబట్టి, వాటిని వాడాలన్న ఉద్దేశంతోనే ఆ పంటలను కూడా మనం ప్రోత్సహిస్తున్నాము. తెలంగాణ రాష్ట్రంలో ఇది వరకే నువ్వులు, ఆవాలు సాగు గత సంవత్సరానికి ఈ సంవత్సరానికి పెరిగింది. వచ్చే సంవత్సరం ఇంకా పెంచే ఉద్దేశంతో ఉన్నాము. దీనికి ఉన్న ప్రాధాన్యత చాలా ముఖ్యమైనది. దీనిని దృష్టిలో పెట్టుకునే, గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలోని 25 జిల్లాల్లో ఇప్పటికే ఆయిల్ పామ్ సాగు చేయాలని నిర్ణయించడం జరిగింది. నీటి వనరులు అభివృద్ధి అయి అక్కడ ఉండే తేమ శాతం, వాతావరణ పరిస్థితులు అనుకూలించేవి 25 జిల్లాలని చెప్పి కేంద్ర ప్రభుత్వ అధ్యయన సంస్థ ప్రత్యేక సాంకేతిక కమిటి వారు మన ప్రాంతాన్ని పర్యటించి నిర్ధారించి 25 జిల్లాలను ఆయిల్‌పామ్ సాగుకు నిర్ధారించి, ఎంపిక చేసి ఆయా ప్రాంతాల్లో ముందుకు వచ్చిన సంస్థలకు రీజనల్ జోన్లను అలాట్‌మెంటు ఇచ్చి ముందుకు పోతున్నాము.

గౌరవ సభ్యులు గువ్వల బాలరాజు గారు, వెంకట వీరయ్య గారు లేవనెత్తిన అంశాలు చాలా ప్రాధాన్యతతో కూడుకున్నవి. ఎడ్యుకేటివ్ క్వశ్చన్స్ అడిగారు. అటు ప్రభుత్వానికి గానీ, ఇటు రైతులకు గానీ ఆదాయం ఏమి వస్తుందని అడిగారు. రాష్ట్ర ప్రభుత్వానికి జిఎస్‌టి రూపంలో 8లక్షల ఎకరాలు సాగు చేసిన దరిమిలా సంవత్సరానికి రూ.500 కోట్లు కేవలం జిఎస్‌టి వస్తుంది. లక్ష ఎకరాల మీద వెయ్యి కోట్ల రూపాయల ఆదాయం రైతాంగానికి వస్తుంది. తెలంగాణ ప్రాంతంలో ఆయిల్‌గెలల నుండి వచ్చే ఎక్స్‌ట్రాక్షన్, ఇతర ప్రాంతాల్లో 18 శాతం ఎక్స్‌ట్రాక్షన్ అయితే, మన రాష్ట్రంలో 21 శాతం వరకు వస్తుంది. అంటే, భారత దేశం మొత్తం మీద మన రాష్ట్రం అత్యంత సాగుకు అనువైన ప్రాంతంగా నిర్ధారణ అయ్యింది. అది మనకు కలసి వచ్చే అంశం. దీనిపై ఆధారపడిన ప్రాసెసింగ్ యూనిట్లు వస్తాయా అని అన్నారు. తప్పకుండా వస్తాయి.

اُس میٹرو ریل کی کنکٹیویٹی کی وجہ سے مادھاپور سے لے کر ایل. بی نگر تک سب کی آسان کنکٹیویٹی ہے اور پُرانے شہر کے قریب ہے۔ ایل. بی نگر، ناگول تو سنٹر میں آتا ہے، تو ہم نے آئی. ٹی منسٹر صاحب سے گزارش کی تھی کہ وہاں پر آئی. ٹی ٹاورس بنائے جائیں، اُنہوں نے اِس پر سے تکلیف ہورہی ہے اس کی وجہ سے ٹریفک ایک ہی جانب سے ڈائیوڈ ہورہی ہے؛ اس سے سیاحوں کو بہت زیادہ تکلیف ہورہی ہے۔ ہوسکتا ہے کہ محکمہ سیاحت کے ذہن میں نہیں ہوگا، لیکن میں پہلے ہی ہمارے کے. ٹی. آر صاحب سے گزارش کرچکا ہوں کہ وہاں ایک ونگ الگ سے بنایا جائے۔ محکمہ سیاحت کا ایک نمائندہ ہو اُس میں یا ٹاؤن پلاننگ کے اور ٹریفک پولیس کے لوگ ہوں، ان کو لے کر چار مینار پیدل راہرو پراجکٹ کا ایک علیحدہ سے ونگ بنایا جائے، اس کے لئے آفیسرز کو رکھا جائے؛ تا کہ وہاں پر جو بھی بدامنی ہورہی ہے، عوام کو جو تکلیف ہورہی ہے، سیاح جو وہاں پر آرہے ہیں اُنہیں جو تکلیف ہورہی ہے، اُس کو دُور کیا جائے۔ ان کو سہولت پہنچائی جائے، اِس پر کام کرنے کی ضرورت ہے۔

سالار جنگ میوزیم کے پاس کئی سیاح آتے ہیں، لیکن سالار جنگ برج کے نیچے ایک ڈمپنگ یارڈ بنایا گیا ہے، اُس کی وجہ سیاحوں کو کافی تکلیف ہورہی ہے، جب سیاح سالار جنگ میوزیم دیکھنے کے لئے آرہے ہیں، تو پہلے اُن کو گندگی اور بدبُو سونگھ کر سالار جنگ میوزیم کے پاس آنا پڑرہا ہے۔ تو ضرورت اِس بات کی ہے کہ سالار جنگ میوزیم کے پاس برج کے نیچے جو ڈمپنگ یارڈ یا ڈمپنگ کلکٹنگ پوائنٹ جو بنا کر رکھے ہیں اُس کو وہاں سے ہٹایا جائے۔ یہ بہت بُری حالت میں ہے، ہمارے شہر کا امیج اُس کی وجہ سے خراب ہورہا ہے اور چار مینار کے پاس کے جو سیاح ہیں اُنہیں تکلیف بھی ہورہی ہے۔ فٹ پاتھ پر جو غریب لوگ کاروبار کرتے ہیں، اس سے تکلیف ہورہی ہے۔ کے. ٹی. آر صاحب نے وعدہ بھی کیا تھا اور اُس کا پلان بھی بنایا تھا؛ میں نے خود بھی وہ پلان دیکھا، نئے پُل کے بازو ایک اور پُل بنائیں، تا کہ پورے ہاکرس کو ہم وہاں سے منتقل

اور سی ایم صاحب سے گزارش کروں گا کہ اُس زمین میں سے 2 سے 13 ایکڑز زمین مائنارٹی ریسیڈنشیل اسکولس کے لئے دیجئے۔ بی سی ویلفیئر اسکولس کے لئے دیجئے؛ تا کہ وہاں جو بی سی ویلفیئر ہو یا مائنارٹیز ویلفیئر ہو، مائنارٹی ریسیڈنشیل اسکولس ہوں، اُن کے کرایوں کو بچایا جاسکے جو سالانہ کروڑوں روپے کا کرایہ دے رہے ہیں۔ چیف منسٹر صاحب کا تو پہلے ہی سے یہ خواب تھا کہ چنچل گوڑہ جیل وغیرہ ختم کرکے وہاں پر ایجوکیشن ہب بنایا جائے تو اِن چیزوں پر کام کرنے کی ضرورت ہے۔ میں حکومت کی تمام ڈیمانڈس کا خیر مقدم کرتا ہوں۔ اور اسپیکر صاحب آپ کا شکریہ اَدا کرتا ہوں، جو آپ نے مجھے اظہارِ خیال کا وقت دیا ہے۔ شکریہ!۔

12.40 మ. **శ్రీ కె.పి. వివేకానంద్ (కుత్బుల్లాపూర్) :-** అధ్యక్షా, గ్రేటర్ హైదరాబాదు నగర పరిధి సుమారు 625 చదరపు కిలోమీటర్లు పరిధిని గతంతో పోల్చుకుంటే గడచిన నాలుగు సంవత్సరాల్లో ఎంతో అభివృద్ధి ప్రగతి సాధించింది. గతంలో జిహెచ్ఎంసి సర్కిళ్లు 30 ఉంటే వాటిని 48 సర్కిళ్లకు పెంచారు. 6 జోన్లను 12 జోన్లకు పెంచారు. నగర పౌరులకు సేవలను దగ్గరగా అందించడానికి చేసే ప్రయత్నం చక్కటి ఫలితాలను ఇస్తుంది. నగరం అన్ని కోణాల్లో చక్కటి ఫలితాలను సాధిస్తూ, కేంద్ర జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది నంబర్ వన్ సిటీగా పేరు తెచ్చుకున్నందుకు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నాను. గ్రేటర్ హైదరాబాదు నగరంలో శివారు ప్రాంతాలు ఎమ్ఎసిహెచ్‌గా ఉండేవి. వాటిని గ్రేటర్ హైదరాబాదు నగరంగా చేశారు. శివారు ప్రాంతాలైనటువంటి కుత్బుల్లాపూర్, శేర్‌లింగంపల్లి, కూకట్‌పల్లి, మల్కాజ్‌గిరి, ఉప్పల్, ఎల్‌బీనగర్, రాజేంద్రనగర్ ప్రాంతాలు చాలా వేగవంతంగా అభివృద్ధి చెందిన ప్రాంతాలు. జనాభా కూడా ఆ ప్రాంతాల్లోనే చాలా పెద్ద ఎత్తున పెరుగుతుంది. హైదరాబాదు నగరం కంటే శివారు ప్రాంతాల్లోనే సమస్యలు

پیشرفت بھی کی، جیش رنجن صاحب سے بھی میں نے پرسوں ملاقات کی تھی، اُنہوں نے اُس کو فارورڈ کیا۔ اَب ہمارے ہر دلعزیز آر. اینڈ. بی منسٹر اور کے. ٹی. آر صاحب کے بارے میں عوام کا کہنا ہے کہ وہ کام کا جو بیڑا اٹھاتے ہیں اس کو پائے تکمیل کو پہنچاتے ہیں اس کی مثال نہیں؛ تو میں یہ کہوں گا کہ اُن کی معاونت سے اس زمین کو لیکر اُس پر آئی. ٹی ٹاورس بنادیئے تو ایک طرف پرپُرانے شہر تو دوسری جانب اُدھر کی پوری عوام کے لئے آئی. ٹی کا ایک ہب آجائے گا اور آئی. ٹی انڈسٹریز کو ہم سیٹس الاٹ کرسکتے ہیں۔ جس طریقہ سے ہم کوم پلی وغیرہ میں کررہے ہیں۔ بنڈلہ گوڑہ میں بھی زمین ہے، وہاں پر بھی کرسکتے ہیں، میر عالم تالاب کے پاس بھی زمین ہے، پُرانے شہر کے اِن علاقوں میں ہم ایسا کرسکتے ہیں۔ میر عالم تالاب یا بنڈلہ گوڑہ میں بھی کریں گے اس سے پی. وی. این. آر ایکسپرس وے کو کنکٹیویٹی ملتی ہے، گچی باؤلی سے او. آر. آر بھی قریب ہے، تو ہم ان علاقوں میں کریں گے تو یہاں پر آئی. ٹی کو فروغ ملے گا اور پُرانا شہر ترقی کرے گا، یہاں کے نوجوانوں کو روزگار ملے گا۔ جو ٹریفک مسدود ہورہی ہے، یہاں سے لوگ نکل کر مادھاپور، گچی باؤلی، ہائی ٹیک سٹی جاتے ہیں، درمیان میں سنٹرس کے بننے سے ٹریفک کا رخ بھی تبدیل ہوگا جس سے، بہت سارا کام ہوگا۔ میں گزارش کرتا ہوں کہ اِس پر حکومت غور کرتے ہوئے اِس کام کو انجام دیا جائے۔

اور ساتھ ہی ساتھ اسدالدین اویسی صاحب نے سی ایم صاحب سے گزارش کی تو گورنمنٹ پرنٹنگ پریس میں سے اُنہوں نے ایک ایکڑز زمین سب اسٹیشن کیلئے الاٹ کی۔ وہاں مزید 14، 15 ایکڑز زمین ہے۔ گورنمنٹ پرنٹنگ پریس ڈی فنگ ہوکر ہے۔ میں ایجوکیشن منسٹر صاحبہ

ఎక్కువగా ఉంటాయి. ఎందుకంటే, అక్కడ జనాభా ఎక్కువగా పెరుగుతుంది. జనాభా పెరుగుతున్న కొద్దీ కొత్త కమ్యూనిటీలు, కొత్త కాలనీలు వస్తున్నాయి. అక్కడ ఎంత ఎక్కువ మౌలిక సదుపాయాలను కల్పించినా ఇంకా అవసరం పడతాయి. అన్ని సర్కిళ్లకు, అన్ని జోన్లకు సమానంగా మెయింటెనెన్స్ డబ్బులు, అభివృద్ధి నిధులు కేటాయించడం జరుగుతున్నది. శివారు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టికేంద్రీకరించి మెయింటెనెన్స్‌కి, అభివృద్ధికి, మౌలిక సదుపాయాలు కల్పించడానికి నిధులను పెంచి ఆయా జోనల్ అధికారులకు, అధికారాలను ఇస్తే, అక్కడ ఇంకా మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి అవకాశం ఉంటుందని గౌరవ మంత్రిగారిని కోరుకుంటున్నాను.

నేను ఎమ్మెల్యేగా 2014 సంవత్సరంలో మొదటిసారి గెలిచినప్పుడు రెండు మూడు సంవత్సరాలు ఎండా కాలం వస్తుందంటే మా గుండెల్లో రైళ్లు పరిగెత్తుతూ ఉండేవి. ఆయా సంవత్సరాల్లో నీటి సమస్య అంత తీవ్రంగా ఉండేది. మేము ఏ కాలనీకి, ఏ బస్తీకి వెళ్లినా ఖాళీ బిందెలు పట్టుకుని మాకు స్వాగతం పలికేవారు. ఖాళీ కుండల ప్రదర్శన జల మండలి కార్యాలయం ఎదుట అనేక మార్లు చూశాము. కానీ, గడిచిన నాలుగైదు సంవత్సరాలుగా గౌరవ ముఖ్యమంత్రిగారి సంకల్పంతో మరియు గౌరవ పురపాలక శాఖా మంత్రిగారి సారధ్యంలో నగర ప్రజలందరూ చక్కగా నీళ్లు తాగుతున్నారు. ఎండాకాలం వచ్చినప్పటికీ నీళ్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చాలా సంతోషంగా ఉన్నారు. గతంలో హడ్కో నిధులు రూ.19 వందల కోట్లతో పెద్ద ఎత్తున పైపులైన్లు వేసి, రిజర్వాయర్లను పూర్తి చేసుకుని శివారు ప్రాంతాల్లోగాని, హైదరాబాదు నగర ప్రజలకు తాగు నీటి సరఫరా చేయడం జరుగుతున్నది. గడిచిన నాలుగైదు సంవత్సరాల్లో జనాభా పెరుగుతున్న కారణంగా పెద్ద ఎత్తున పరిశ్రమలు రావడం, పెద్ద ఎత్తున పెట్టుబడులు రావడం, ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరగడం కారణంగా జనాభా కూడా అదేవిధంగా వేగవంతంగా పెరుగుతున్నది. హైదరాబాదు నగర ప్రజల దాహార్తిని తీర్చడానికి పెండింగ్ పైపులైన్ పనుల కోసం రూ.250 కోట్లు వెచ్చించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రింగు రోడ్డు ప్రాంతాల్లో జిహెచ్ఎమ్‌సి ప్రాంతమే కాకుండా మేడ్చెల్, మంత్రి శ్రీమతి పి. సబిత గారి నియోజకవర్గం మహేశ్వరం అన్నీ రింగురోడ్డులోపలికి వస్తున్నాయి. వీటన్నింటినీ చూస్తే, ఇంకా అదనంగా డబ్బుల అవసరం ఉంటుంది. కనుక గౌరవ పురపాలకశాఖామంత్రిగారిని, గౌరవ ఆర్థికశాఖామంత్రిగారిని ఈ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లాల్సిందిగా కోరుతున్నాను. రూ.12వందల కోట్ల అంచనాలు ఉన్నాయి. కాబట్టి, వీటికి కేటాయింపులు చేసుకుంటే భవిష్యత్తుల్లో ఎప్పటికీ నీటి సమస్య రాకుండా ఉంటుంది. అన్ కవర్డ్ ప్రాంతాలు ఇంకా చాలా మిగిలిపోయాయి. అక్కడ కొత్త కొత్త ఇళ్లు వచ్చాయి. పాత పైపులైన్లను తీసేసి కొత్తపైపులైన్లను వేయాల్సిన అవసరం ఉంది. వాతావరణ కాలుష్యం ఉన్న చోట్ల కూడా కొత్త పైపులైన్లను వేయాల్సిన అవసరం ఉంది. గౌరవ ముఖ్యమంత్రిగారు మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ నీరు అందిస్తామని మాట ఇచ్చి, ఆ మాటను నిలబెట్టుకోవడం వలన 2018 సంవత్సరంలో అఖండమైన విజయంతో ప్రజలందరూ మమ్మల్ని గెలిపించారు. జనాభా పెరుగుతున్న దృష్ట్యా రూ.12 వందల కోట్లను కేటాయించాలని కోరుతున్నాను.

హెచ్ఎమ్‌డబ్ల్యుఎస్‌లో ఉన్నటువంటి సర్కిల్ జిఎమ్‌లకు గాని, సిజిఎమ్‌లకు గాని మంజూరు చేసే అధికారాలు కొంత తక్కువగా ఉన్నాయి. వాటిని పెంచాల్సిన అవసరం ఉంది. రూ.5లక్షల రూపాయలు మంజూరు చేసి, టెండరు ప్రక్రియ జరపాలంటే హెడ్ ఆఫీసుకు వెళ్లాల్సిన అవసరం ఏర్పడుతున్నది. జిహెచ్ఎమ్‌సి పరిధిలో ఉన్నటువంటి డెప్యూటి కమీషనర్లకు, జోనల్ కమీషనర్లకు అధికారాలను ఇచ్చి టెండరు పిలిచే ప్రక్రియను చేపట్టడం వాళ్లకు ఇచ్చారో ఆయా అధికారాలను హెఎమ్‌డబ్ల్యుఎస్ఎస్‌బి పరిధిలో ఉన్నటువంటి డివిజన్ సర్కిల్ జిఎమ్‌లకు గాని, సిజిఎమ్‌లకు ఇచ్చినట్లయితే ప్రతి చిన్న పనికీ హెడ్ ఆఫీసుకు వెళ్లకుండా కింది లెవెల్లోనే పనులు అయిపోతే వేగవతంగా ప్రజల సమస్యలను పరిష్కరించడానికి అవకాశం ఉంటుంది.

తెలంగాణ రాష్ట్రంలో ఇతర పట్టణాల్లో నివసించే వారు ఎవరైతే 20 వేల లీటర్ల కన్నా తక్కువ నీటిని వాడతారో వారికి ఉచితంగా నీటి సరఫరా చేస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పినప్పుడు ప్రజలందరూ హర్షం వ్యక్తం చేశారు. నేను తెలంగాణ ప్రజల తరపున గౌరవ ముఖ్యమంత్రిగారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈరోజు అపార్ట్‌మెంట్లలో నివసించే మధ్య తరగతి కుటుంబాలు కూడా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడికి వెళ్లినా మాకు ఘన స్వాగతం పలికి ముఖ్యమంత్రిగారు చాలా బాగా చేశారు. మేము కలలో కూడా ఊహించలేదు. పేద, మధ్య తరగతి ప్రజల ఇబ్బందులను తెలుసుకున్న వ్యక్తి కాబట్టి, ఈ వెసులుబాటును మాకు కల్పించారని నగర ప్రజలు చెప్తున్నారు.

అధ్యక్షా, ఇందులో చిన్న సమస్య ఏమంటే, 30 సంవత్సరాల క్రితం కొన్ని కాలనీల్లో ఇండిపెండెంట్ ఇళ్ల వారు బల్క్ నీటి కనెక్షన్లు తీసుకున్నారు. ఈరోజు అది వారికి భారంగా మారింది. ఉదాహరణకు మా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ఒక కాలనీలో రిటైర్డ్ ఉద్యోగస్తులు ఉన్నారు. అపురూప కాలనీ ఈ విధంగా చాలా ప్రాంతాల్లో బల్క్ కనెక్షన్ల ద్వారా నీటి సరఫరా చేయలేక ఇబ్బందులు పడుతున్న మాటను గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. బల్క్ కనెక్షన్లను ఇండివిడ్యువల్ కనెక్షన్లకు కన్వర్ట్ చేయమని ఆయా కాలనీల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఎందుకంటే, పక్క కాలనీ వాళ్లు 20వేల లీటర్ల నీటిని ఉచితంగా తాగుతుంటే, వీళ్లు బల్క్ కనెక్షన్ తీసుకుని అధిక బిల్లును కడుతూ ఎక్కువ నీళ్లు అందక బాధ పడుతున్నారు. ముఖ్యమంత్రిగారు గానీ, గౌరవ మంత్రి కేటీఆర్‌గారు గానీ చక్కటి సౌకర్యాన్ని నగర ప్రజలకు కల్పించారు. మేము తీసుకోలేకపోతున్నామనే బాధ వాళ్లలో వ్యక్తం అవుతున్నది. కాబట్టి, ఏవైతే బల్క్ కనెక్షన్లు ఉన్నాయో, ఎవరైతే ఇండివిడ్యువల్ కనెక్షన్లకు మారతామని అప్లికేషన్లు పెట్టుకున్నారో అటువంటి వారికి సౌకర్యం కల్పించి ఇండివిడ్యువల్ కనెక్షన్లు ఇప్పించే ప్రయత్నం చేయాలని గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుకుంటున్నాను. సివరేజ్ సిస్టమ్ కూడా శివారు ప్రాంతాల్లో సమస్యగా మారింది. కాబట్టి, కచ్చితంగా సివరేజ్ సిస్టమ్ ప్లాంటు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. సివరేజ్ సిస్టమ్‌కి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను తయారు చేస్తామని గతంలో మంత్రిగారు చెప్పడం జరిగింది.

12.50 మ. ఎన్ని నిధులైనా వెచ్చించి, సివరేజ్ సిస్టమ్‌ను క్లియర్ చేసుకుంటే బాగుంటుంది. సివేజ్ నిర్వహణ, కొత్త సీవేజ్ లైన్లు వేయడం వంటిని నగరంలో ఉన్న 100 డివిజన్‌లలో హెచ్ఎమ్‌డబ్ల్యూఎస్ ఎప్పటి నుంచి నిర్వహిస్తోంది అనే విషయాన్ని తెలియజేయాలని మీ ద్వారా గౌరవ మంత్రిగారికి కోరుతున్నాను. శివారు ప్రాంతాలలో సివేజ్ నిర్వహణ, కొత్త సీవేజ్ లైన్లు వేయడం వంటి విషయాలను జిహెచ్ఎంసికి ద్వారా చేస్తే బాగుంటుంది, ఎందుకంటే జిహెచ్ఎంసిలో స్టాఫ్ స్ట్రెంత్ ఉంది, సరిపోయే బడ్జెట్ ఉంటుంది కాబట్టి ఆ విధంగా చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. గత సంవత్సరకాలం పాటు ఇబ్బందిపడి ఇప్పుడిప్పుడు పనులు అవుతున్నాయి. ఈ సీవేజ్ నిర్వహణ, కొత్త లైన్లు వేయడం కానీ శివారు ప్రాంతాలలో మున్సిపల్ సర్కిల్స్‌లో కచ్చితంగా జిహెచ్ఎంసి ద్వారా చేయాలని కోరుతున్నాను. జిహెచ్ఎంసిలో కొత్తగా స్ట్రాటజిక్ నాలా డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ని తీసుకున్నారు. ఏ రకంగా అయితే ఎస్ఆర్‌డిపి విజయవంతం అయిందో, ఎస్ఎన్‌డిపి కూడా విజయవంతం అవుతుందని నేను విశ్వసిస్తున్నాను. కుత్బుల్లాపూర్ నియోజవర్గంలో కోల్‌నాల్ సమస్య తీవ్రమైన జఠిలమైన సమస్యగా ఉన్నది. గడిచిన రెండు మూడు సంవత్సరాలుగా మేము ప్రయత్నం చేసినా సరైన వ్యవస్థ లేక దానికి జిహెచ్ఎంసిలో ఎక్కువ పనులు ఉండడం మూలానా చేయలేకపోయాము. ఎస్ఎన్‌డిపికి కూడా తగినన్ని నిధులు కేటాయించి తప్పకుండా ఫాక్స్‌సాగర్ నాలా సమస్య కానీ, ఇతర సమస్యల నుండి పరిష్కారం కావాలని మంత్రిగారిని కోరుతున్నాను.

గడిచిన రెండు మూడు సంవత్సరాలలో నగరంలో ఉన్న చెరువులన్నీ సుందరీకరణ చేయాలని చక్కటి కార్యక్రమం తీసుకోవడం జరిగింది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో

ఫాక్‌సాగర్ లేక్, శేరిలింగంపల్లికి కూకట్‌పల్లి నియోజకవర్గానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి మధ్యలో ఉన్న అంబీర్ లేక్ పనులన్నీ పూర్తి అయినప్పటికి ఇటీవల కురిసిన వర్షాల కారణంగా చేసిన పనులన్నీ కూడా వృధా అయి మళ్లీ చెరువులన్నీ మురికి మయమయ్యాయి. మళ్లీ పనులు పునఃప్రారంభమయ్యాయి. ఈ పనులన్నీ ఒకసారి మంత్రిగారు సమీక్షిస్తే బాగుంటుంది. మా స్థాయిలో మేము చేస్తుప్పటికీ ఆ చెరువుల్లో చేసిన పని వృధా అయి నష్టం కూడా జరిగింది కాబట్టి అక్కడ పనులు నత్తనడకన నడుస్తున్నాయి. అంబీర్ లేక్‌లో సుమారు అన్నీ పనులు పూర్తి అయ్యాయి. పెద్దఎత్తున వర్షాలు, వరదలు రావడం వల్ల సీవేజ్ అంతా వెళ్లి లేక్‌లో చేరడం జరిగింది. ఈ విషయంలో మంత్రిగారు వ్యక్తిగతంగా సమీక్షించి సమస్యను పరిష్కరించవలసిందిగా కోరుతున్నాను. నగరం చుట్టూ అన్ని ప్రాంతాలలో అనేక ట్రాఫిక్ సమస్యలు పరిష్కారం అయ్యాయి. బాలానగర్, కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలు ఎక్కువగా మా ప్రాంతంలోని రోడ్డును వాడుతారు. సుమారు రూ.400 కోట్ల పైచిలుకుతో పనులు పూర్తి కావస్తున్నాయి. రోజురోజుకు విస్తరిస్తున్న ఈ నగరాన్ని దృష్టిలో పెట్టుకుని బాచ్‌పల్లి పెద్ద జంక్షన్ పాయింట్ అయింది. సుచిత్ర సెంటర్, దూల్‌పల్లి సెంటర్ ఏ విధంగా ఉన్నదో తమరు కూడా నిజామాబాద్ వెళ్లినప్పుడు చూస్తూ ఉంటారు. గతంలో మంత్రిగారు కేంద్రం నుంచి అనుమతులు రానందున పెండింగులో ఉందని చెప్పారు. బోయిన్‌పల్లి చెక్‌పోస్ట్ నుంచి కొంపల్లి ప్రాంతాన్ని డెవలప్ చేస్తామనే ప్రపోజల్స్ కూడా ఉన్నాయి. దానికికేంద్రం నుంచి అనుమతులు తీసుకుని వచ్చి త్వరగా పూర్తి చేయాలి. జూబ్లీబస్ స్టేషన్ నుంచి కరీంనగర్ రోడ్డు పెండింగులో ఉన్నది. దానిని కూడా పూర్తి చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. నగరంలో ఇప్పుడు ట్రాఫిక్ లేదు కానీ నగర శివారు ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. అసెంబ్లీ సమావేశాల సమయంలో ఎంత ఆలస్యం అయినా త్వరగా వెళ్లిపోతాము కానీ బాల్‌నగర్ దగ్గరికి వెళ్లగానే ట్రాఫిక్ జామ్ అవుతున్నది. బాచ్‌పల్లి జంక్షన్ మేజర్ జంక్షన్ అయిపోయింది. అలాంటి జంక్షన్స్ నగరంలో ఎక్కడున్నా గుర్తించి అధిక నిధులు కేటాయించి జంక్షన్స్ అభివృద్ధి, ఫ్లైఓవర్స్ వంటి వాటిని ఎస్ఆర్‌డిపి కిందకు తీసుకొని వచ్చి చేసినట్లయితే ట్రాఫిక్ సమస్య పరిష్కారం అవుతుంది.

Comprehensive Road Maintenance Programme పెట్టుకోవడం వల్ల నగరంలో అన్ని రోడ్లు చాలా చక్కగా ఉంటున్నాయి. ఏజెన్సీ ద్వారా ఎక్కడ గుంటలు పడినా త్వరగా వాటికి పరిష్కారం చూపుతున్నారు అందుకు చాలా సంతోషంగా ఉన్నది. ఈ రోడ్లను డిక్లేర్ చేయడంలో కమర్షియల్ రోడ్లు పెండింగులో ఉన్నాయి. ఉదాహరణకు బాల్‌నగర్, గాంధీనగర్, జీడిమెట్ల, బాల్‌నగర్ చౌరస్తాలోని నర్సాపూర్ స్టేట్ హైవేలో అన్ని పరిశ్రమలు ఉంటాయి. ఐడిపిఎల్, హెచ్ఎంటి ప్రాంతాలలో చాలా పురాతనమైన పెద్ద పరిశ్రమలు ఉంటాయి. ఇప్పుడు అక్కడ రోడ్‌ను కమర్షియల్ రోడ్ చేయకుండా పెండింగ్ పెట్టడం జరిగింది. కమర్షియల్ రోడ్‌గా డిక్లేర్ చేయాల్సిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. చాలా రోజుల నుంచి పెండింగులో ఉన్నందున ఆ విషయంలో నిర్ణయం తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను. మౌలిక సదుపాయాలు కల్పించే విషయంలో, ఇతర సమస్యలు పరిష్కరించే విషయంలో కానీ జిహెచ్ఎంసి, వాటర్‌వర్క్స్, ఎలక్ట్రిసిటీ శాఖలన్నీ కూడా చాలా చక్కగా పని చేస్తున్నాయి. నగర ప్రజలు చాలా వరకు ఎదుర్కొనే ప్రధానమైన సమస్య రెవెన్యూ సమస్య. సురారం సర్వే నెం.107 సమస్య మంత్రిగారి దృష్టిలో ఉన్నది. గతంలో హుడా లేఅవుట్ తీసుకుని, పర్మిషన్స్ తీసుకుని ఇండ్లు కట్టుకొని ఉంటే 2007వ సంవత్సరం నుంచి అసైన్‌మెంట్ ల్యాండ్ అని మరియు ఇతరత్రా ల్యాండ్స్ అని వాటి రిజిస్ట్రేషన్స్ ఆగిపోవడం జరిగింది. కరోనా కారణంగా కొన్ని రిజిస్ట్రేషన్స్ ఆగిపోయాయి. 40 సంవత్సరాల క్రింద అయిన కాలనీలలో కూడా వాళ్ల పిల్లలకు గిఫ్ట్‌డీడ్, పార్టీషన్ చేసుకోవాలన్నా చేసుకోలేకపోతున్నారు. కుత్బుల్లాపూర్ సర్వే నెం.189, మహాదేవ్‌పురం, గండి మైసమ్మ వంటి చాలా సమస్యలున్నాయి. వాటన్నింటిని పరిష్కరించమని మంత్రిగారిని కోరుతున్నాను.

డిఫెన్స్ వాళ్లు కూడా ఇబ్బందులుపెడుతున్నారని ఇటీవల గౌరవ మంత్రి కేటీఆర్‌గారు అధికారులను ఆదేశించడం జరిగింది. మిలటరీ డిఫెన్స్‌కి సంబంధించిన వారితో సమావేశం ఏర్పాటు చేసి కంటోన్మెంట్ రోడ్లు క్లోజ్ చేయడంతోపాటు ఇతర సమస్యల గురించి మాట్లాడడం జరిగింది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి సంబంధించిన సర్వే నెం.101, 105 కూడా ఎప్పటినుంచో ప్రైవేటు భూమి అయినప్పటికి డిఫెన్స్ వాళ్లు వచ్చి మాది అని క్లైమ్ చేస్తున్నారు. జాయింట్ సర్వే పెడితే వాళ్లు రావడం లేదు. ఈ సమస్య కలెక్టర్‌గారి దృష్టిలో ఉన్నది. డిఫెన్స్ ఎస్టేట్ ఆఫీసర్ గారు సరిగా రెస్పాండ్ కావడం లేదు. ప్రభుత్వ స్థాయిలో సమావేశం ఏర్పాటు చేసి పరిష్కారం చూపాల్సిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. వక్ఫ్ ల్యాండ్స్, ఎండోమెంట్స్ ల్యాండ్స్ గురించి చెబుతాను. గతంలో మీనాక్షీ కాలనీలో ఎండోమెంట్ ల్యాండ్ ఉన్నది. అక్కడ హుడా లేఅవుట్ అయిపోయి ఇండ్లు కూడా కట్టేసుకున్నారు. నిజామాబాద్ వాళ్లు అక్కడ చాలా మంది ఉన్నారు కాబట్టి మీకు కూడా అవగాహన ఉంటుంది. హైకోర్టులో కేసు నడుస్తున్నది. అక్కడ వాళ్లు నష్టపరిహారం కింద కట్టి రెగ్యులరైజ్ చేసుకోవడానికి కాలనీ వాళ్లు సిద్ధంగా ఉన్నారు. గౌరవ మంత్రిగారిని కోరేదేమనగా, అధికారులను ఆదేశించి కోర్టులో అవసరమైతే డబ్బులు మార్కెట్ రేటు ప్రకారం కాకుండా వాళ్లు 30 సంవత్సరాల నుంచి ఉంటున్నారు కాబట్టి డబ్బులు పెట్టి రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. వారు నష్టపరిహారం కట్టడానికి సిద్ధంగా ఉన్నారు కాబట్టి రెగ్యులరైజ్ చేయాలని మీ ద్వారా కోరుతున్నాను. వక్ఫ్ ల్యాండ్‌కు సంబంధించి ఉదాహరణకు ఒక సర్వే నెం.101లో 10ఎకరాలు ఉందనుకుంటే వక్ఫ్‌ల్యాండ్ అందులో కేవలం అర ఎకరం నుంచి ఒక ఎకరం దాక మాత్రమే ఉంటుంది. మొత్తం 10 ఎకరాలు రిజిస్ట్రేషన్ కూడా ప్రావిడ్రిసన్‌లో పెట్టారు. గాజులరామారంలో హెచ్ఇఎల్ కాలనీ, ఉషోదయ కాలనీ ఇవన్నీ హుడా లేఅవుట్ల అయినప్పటికి పర్మిషన్ల విషయంలో ఇబ్బందవుతున్నది. మేము వక్ఫ్ అధికారులతో, రెవెన్యూ అధికారులతో మాట్లాడడం జరిగింది. కానీ, ప్రభుత్వ స్థాయిలో రెవెన్యూ సెక్రటరీ గారే నిర్ణయం తీసుకోవాలని చెబుతున్నారు. ఈ సమస్యను కూడా పరిష్కరించమని మంత్రిగారిని కోరుతున్నాను. ఓఆర్ఆర్‌ను చక్కగా పూర్తి చేసుకోవడం వల్ల చాలా ఉపయోగపడుతున్నది. ఇది హైదరాబాద్ నగరానికే గర్వకారణం, భారతదేశంలో ఎక్కడలేని విధంగా ఉన్నది. మల్లెంపేట వద్ద పెద్దఎత్తున నిజాంపేట్, బాచుపల్లి, ప్రగతి నగర్, బోరంపేట్ ఇవన్నీ కాలనీలు అయిపోయాయి. పటాన్‌చెరువు, దుండిగల్ ప్రాంతాలలో పెద్ద ఎత్తున జనాభా పెరిగింది. కూకట్‌పల్లి నుంచి వచ్చే ట్రాఫిక్ కూడా ఈ వైపుకు వస్తున్నది.

1.00 మ. నిజాంపేట్, బాచుపల్లి, ప్రగతినగర్, బోరంపేట్ ప్రాంతాలలో కాలనీలు ఎక్కువగా వెలిశాయి. పటాన్‌చెరు, దుండిగల్ వైపు నుంచి కూడా వచ్చే జన సంఖ్య పెరిగింది. కూకట్‌పల్లి వైపు నుంచి వచ్చే ట్రాఫిక్ కూడా ఇక్కడ కలుస్తుంది. కాబట్టి మల్లంపేట దగ్గర ఒఆర్ఆర్ ఎగ్జిట్ ఏర్పాటు చేసినట్లయితే బాగుంటుంది. గతంలో కూడా హెచ్ఎండీఏ కమీషనర్ గారు కూడా ఇక్కడికి పరిశీలినకు వచ్చినప్పుడు, ఈ డిమాండ్ న్యాయంగా ఉంది, కచ్చితంగా చేయవలసిన అవసరముందని చెప్పారు. కాబట్టి నిజాంపేట్ జెఎన్‌టియు దగ్గర ఎగ్జిట్ ఏర్పాటు చేస్తే, ట్రాఫిక్ తక్కువ కావడానికి అవకాశముంటుందని మీద్వారా రిక్వెస్ట్ చేస్తున్నాను.

అదే విధంగా కాలుష్యానికి సంబంధించి, 2015 సంవత్సరంలో బాచుపల్లి ప్రాంతంలో అన్ని కాలనీలలో చిన్నపిల్లల నుంచి పండు ముసలివాళ్ల వరకు అందరూ వచ్చి నిరసన తెలుపుతూ రోడ్డు మీద కూర్చున్నారు. ఆ విషయాన్ని మంత్రి కేటీఆర్ గారి దృష్టికి తీసుకువస్తే, వారే స్వయంగా మా నియోజకవర్గానికి వచ్చి జీడిమెట్ల పారిశ్రామిక వాడ అంతా కాలుష్యంగా ఉన్నది. బాచుపల్లి ప్రజలు కూడా ఇబ్బంది పడుతున్నారని గమనించి తగిన చర్యలు తీసుకోవడం జరిగింది. ఈరోజు ఆ ప్రాంత ప్రజలు చాలా హాయిగా ఉన్నారు. గ్రాడ్యుయేట్ ఎలక్షన్స్‌లో భాగంగా మొన్న కాలేజీలో సమావేశం ఏర్పాటు చేస్తే వారే గుర్తు చేశారు. పాద్దున లేచినప్పుడు కిటికీలు తెరవాలంటే కాలుష్యం వల్ల భయమేసేది. ఈరోజు అటువంటి పరిస్థితి లేకుండా సంతోషంగా ఉన్నాం.

కచ్చితంగా మీకు ఓటేస్తామని చెప్పడం జరిగింది. మొదటిసారి ఎన్‌రోల్‌మెంట్ చేయిస్తే, మమ్మల్ని గెలిపించారు అని చెప్పినప్పుడు కేటీఆర్ గారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇంకా కొన్ని పరిశ్రమలు మిగిలిపోయాయి. ముచ్చెర్లలో పెద్ద ఫార్మాసిటీ రాబోతుందట, ఎప్పుడు వస్తుంది? ఈ పరిశ్రమలు అన్ని లేకుండా పోతే బాగుంటుంది అని అక్కడి ప్రజలు ఎదురు చూస్తున్నారు. అక్కడ ఉన్న పరిశ్రమలు అన్ని తరలిపోతే నగరంలో నాణ్యమైన జీవనం కొనసాగించవచ్చు అని ప్రజలు ఆశిస్తున్నారు.

ఈరోజు ప్రభుత్వం ఎలక్ట్రిక్ బస్సులు తీసుకురావడం వలన ప్రజలు అభినందిస్తున్నారు. నిజాంపేట్, దుండిగల్, కొంపల్లి ప్రాంతాలలో కొత్తగా ఏర్పాటైన మున్సిపల్ కార్పొరేషన్లలో సిబ్బందిని బలోపేతం చేయాలని రిక్వెస్ట్ చేస్తున్నారు. సమస్యలు ఎక్కువ అవుతున్నాయి కాబట్టి ప్రభుత్వం నుంచి వాటికి ఎక్కువ బడ్జెట్ కేటాయించి స్పెషల్ స్కీమ్‌లు పెట్టి, ఇవ్వవలసిందిగా మీ ద్వారా రిక్వెస్ట్ చేస్తున్నాను. మైక్రో అండ్ మిని ఇండస్ట్రీస్‌కు సంబంధించి బాలానగర్‌లో సుమారు ఒక లక్ష మంది చేతి వృత్తులు చేసుకుంటూ ఉపాధి పొందుతున్నారు. బాలానగర్, ఫతేనగర్, సనత్‌నగర్, జీడిమెట్లలోని సుభాష్‌నగర్ ప్రాంతాలలో చిన్న చిన్న యూనిట్లు సుమారు 2 వేల వరకు ఉన్నాయి. చాలా రోజుల నుంచి రిక్వెస్ట్ చేస్తున్నారు. ఒక 200 గజాలు, 500 గజాలు, 1000 గజాలలో Telanga State Industrial Infrastructure Corporation (TSIIC) ద్వారా సబ్సిడీ రూపంలో మాకు అన్ని వసతులిక సదుపాయాలు కల్పించినట్లయితే చక్కగా నిర్వర్తించుకుంటామని చాలా రోజుల నుంచి వారు రిక్వెస్ట్ చేస్తున్నారు.

గతంలో కూకట్‌పల్లి నియోజక వర్గ శాసనసభ్యులు కృష్ణారావు గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మేమందరం కూడా హాజరైనాం. దానికి గౌరవ మంత్రి కేటీఆర్ గారు కూడా రావడం జరిగింది. కాబట్టి వారందరూ కూడా ఆశతో ఉన్నారు. వారు ఒక గ్రీన్ బెల్ట్‌గా ఏర్పాటు చేసుకుంటామని అంటున్నారు. అంటే అవి కాలుష్య కారక పరిశ్రమలు కావు అధ్యక్షా. కాబట్టి వాటిని కూడా కచ్చితంగా ఏర్పాటు చేయాలని రిక్వెస్ట్ చేస్తున్నాను. సోదరుడు భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి గారి జిల్లా ప్రాంతంలో చేనేత నేతన్నలు చాలా మంది ఉంటారు. ఇంతకుముందే మాట్లాడుకున్నాం. ప్రతి సోమవారం నేతన్నలకు అండగా ఉంటూ, చేనేత వస్త్రాలను ధరిస్తూ, వారికి ప్రోత్సాహాన్ని అందిస్తున్నాం. ఎందుకంటే బడ్జెట్‌లో రూ.338 కోట్లు నేతన్నల సంక్షేమానికి కేటాయించడం జరిగింది. నేతన్నలకు చేయూత పథకం అనేది నిరంతరాయంగా కొనసాగుతుందా, లేదా అనేటటువంటి అనుమానాలు ప్రజలలో ఉన్నాయి. వాటిని నివృత్తి చేయవలసిన అవసరం కూడా ఉందని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కొంపల్లిలో IT Tower ఇస్తున్నందుకు గౌరవ మంత్రిగారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, ఈ అవకాశమిచ్చినందుకు తమరికి నా కృతజ్ఞతలు తెలుపుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పోడెం వీరయ్య(భద్రాచలం) :- అధ్యక్షా, పద్దులపై మాట్లాడేందుకు అవకాశమిచ్చినందుకు తమరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. విద్య అనేది మనిషికి వికాసాన్ని కలిగిస్తుంది. విషయాలన్నింటినీ సమగ్రంగా తెలుసుకునేదే విద్య. 'విద్య లేని వాడు వింత పశువు' అనే నానుడి మనందరికీ తెలుసు. కాని, మన ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయాలలో, మన బడ్జెట్‌లో విద్యకు చాలా తక్కువ నిధులు కేటాయించారనే విషయాన్ని తమరి ద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ప్రభుత్వం విద్యపైన ప్రత్యేకంగా నిధులు కేటాయించడం జరిగింది. నేను గిరిజన శాసన సభ్యుడిని. గిరిజన ప్రాంతాలలో, మారుమూల గ్రామాలలో అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రైమరీ స్కూల్స్, అప్పర్ ప్రైమరీ స్కూల్స్, హైస్కూల్స్ ఉంటాయి. ఒక పేద విద్యార్థి అంగన్‌వాడీ నుండి ప్రైమరీ స్కూల్‌కి రావాలంటే చాలా కష్టమైన పరిస్థితులు ఉంటాయి. ఎందుకంటే వారి తల్లిదండ్రులు విద్యావంతులు కాకపోవడం, విద్య మీద సరైన అవగాహన లేకపోవడం అందుకు కారణాలుగా భావించాలి.

విద్య గురించి వారికి సంపూర్ణంగా తెలియాలంటే గిరిజన ప్రాంతాలలో దానికోసం ఎక్కువ నిధులు కేటాయించి, ప్రైమరీ నుండి హైస్కూల్ వరకు అందులో బోధిస్తున్న టీచర్లు సమయానికి పాఠశాలకు వెళ్లే విధంగా చర్య తీసుకోవడం, క్వాలిఫైడ్ టీచర్లు ఉన్నారా, లేరా, అందులో సరైన మౌలిక వసతులు ఉన్నాయా, లేవా అనేది సమగ్రంగా నివేదికలు తెప్పించుకుని గిరిజన ప్రాంతాలలోని గిరిజన పిల్లలకు విద్యను అందించినట్లయితే వారికి విద్య వస్తుందని తమరి ద్వారా ఈ రాష్ట్రప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ముఖ్యంగా మనం ఒకటి ఆలోచించాలి. ఇప్పటికీ గిరిజన ప్రాంతాలలోని గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు సంబంధించి మన ముఖ్యమంత్రిగారిని శాసనసభలో ఎప్పుడు అడిగినా కూడా మేమే వచ్చి పట్టాలు ఇస్తామని చెబుతున్నారు. నేను కాదని అనడం లేదు. ఇప్పటికైనా ఆ గ్రామాలలో ఉన్న భూములను సర్వే చేయించి, వాళ్లకు పట్టా పాస్‌బుక్‌లు ఇస్తే బాగుంటుంది. తర్వాత ఆ భూములకు నీటి వసతిని కల్పించవలసిన అవసరముంది. గిరిజనులకు వ్యవసాయాధారమైన బోర్లు, లిఫ్టులకు నీరందించేందుకు ఆ ప్రాంతాలలో చాలా వనరులు ఉన్నాయనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఉదాహరణకు భద్రాచలంలో సోషల్ వెల్ఫేర్ స్కూల్ ఉంది. బిసి రెసిడెన్షియల్, మైనారిటీ వెల్ఫేర్, ఎక్స్‌లెన్సి స్కూల్ మొదలగు విద్యా సంస్థలకు అక్కడ సరిపోను స్థలం లేదు. ఎందుకంటే ఈ స్కూళ్లు అన్ని వేరే నియోజకవర్గాలలో, వేరే జిల్లా హెడ్‌క్వార్టర్లలో ఉండడం వల్ల భద్రాచల పట్టణం అభివృద్ధి చెందకుండా పోతుంది. 2014 సంవత్సరంలో బైఫర్‌కేషన్ జరిగినప్పుడు భద్రాద్రి చుట్టుపక్కల గ్రామాలను ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేసి, భద్రాద్రిని ఐలాండ్ చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అందువల్ల, భద్రాచలంలో విద్యా సంస్థలను పెంపొందించుకుందామని అనుకుంటే అక్కడ ఒక గుంట భూమి లేదు. ఉదాహరణగా చెప్పాలంటే, ఈరోజు అక్కడ డంపింగ్ యార్డ్ కూడా లేదు. పినపాకలో ఉండే డంపింగ్ యార్డ్‌ని సారపాకలో పెడితే, అక్కడి ప్రజలు అభ్యంతరం పెట్టారు. డంపింగ్ యార్డ్ వసతి లేకపోవడం వలన అక్కడి ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు.

తెలంగాణ రాష్ట్రం వచ్చి దాదాపు 7 సంవత్సరాలు కావొస్తుంది. మన రాష్ట్ర ముఖ్యమంత్రిగారు 5 గ్రామ పంచాయతీలను తిరిగి భద్రాచలంలో విలీనం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరితే బాగుంటుంది. లేకపోతే ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించిన పాత విభజన చట్టాన్ని అమలు చేసినా ప్రయోజనం ఉంటుంది. దానివల్ల భద్రాచలంకు సోషల్ వెల్ఫేర్, బిసి వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్, ఎస్సీ వెల్ఫేర్, గిరిజన సంక్షేమ శాఖకు సంబంధించిన పాఠశాలలు నిర్మించుకోవడానికి హెడ్ క్వార్టర్‌లో ప్రభుత్వ భూములు అందుబాటులో ఉంటాయనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అంతేకాకుండా రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్ర రాష్ట్రంలో విలీనమైన 5 గ్రామ పంచాయతీలను మన తెలంగాణలోనే కొనసాగేలా చూడాలని గత శాసనసభలోనే మన ముఖ్యమంత్రి గారికి లిఖిత పూర్వకంగా లేఖ రాసి ఇవ్వడం కూడా జరిగింది. విలీనమైనప్పుడు కనీసం ఈ ఐదు గ్రామ పంచాయతీలకు సంబంధించిన భూములు మన తెలంగాణలో ఉండి ఉంటే, ఆ భూములు భద్రాచలంలో ఉండేవి. అందువల్ల పాఠశాలలు కట్టుకోవడానికి ఇంకా రకరకాల అభివృద్ధి పనులు చేపట్టడానికి భూములు ఉన్నట్లయితే ఉపయోగకరంగా ఉంటుంది. లేకపోతే భద్రాచలంలో చాలా ఇబ్బందికర పరిస్థితులు ఉత్పన్నమవుతాయనే విషయాన్ని తమరి ద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసుకుంటున్నాను.

1.10 మ. రాష్ట్ర విభజన సమయంలో భద్రాచలాన్ని ఎందుకు పూర్తిగా ఐలాండ్ చేశారో నాకు అర్థం కావడం లేదు. ఉమ్మడి రాష్ట్రంలో అక్కడ పాలిటెక్నికల్ కాలేజీలో గిరిజన విద్యార్థులు ఎంతో తేజోవంతంగా చదువుకునే వారు. నవోదయ పాఠశాల కూడా ఆంధ్రాకు వెళ్లిపోయింది. ఎట్టిపాక, పురుషోత్తమపట్నం, పిచ్చుకలపాడు వంటి ఐదు గ్రామ

పంచాయతీలను తిరిగి తెచ్చుకుంటేనే పాలిటెక్నికల్ కాలేజీ కానీ, నవోదయ పాఠశాల కానీ మనకి రావడం జరుగుతుంది. అప్పుడే భద్రాచలం నియోజకవర్గానికి మేలు జరుగుతుంది. ఈ శాసనసభలో ఎన్నోమార్లు చెప్పాను. ఈ ఐదు గ్రామ పంచాయతీలను తిరిగి తెచ్చుకుంటేనే మన భద్రాచలానికి మనుగడ ఉంటుంది, లేకపోతే ఉండదని తెలియజేస్తున్నాను. ఎందుకంటే ఇదంతా గిరిజన ప్రాంతం, భద్రాచలం రెండో అయోధ్య. రాములవారు పూర్వం మా ప్రాంతానికి వచ్చి మా జాతుల వారితో ఎంతో సన్నిహితంగా మసలుకున్నారు. శబరి, దమ్మక్క లాంటి గిరిజన భక్తులు రాముల వారికి సేవలు చేసిన ప్రాంతం అది. దీన్ని మనం మరచిపోకూడదు. రాముల వారు జన్మించింది అయోధ్యలో కావచ్చు. వారు ఇక్కడికి వచ్చారు కాబట్టి భద్రాచలం రెండో అయోధ్య, దక్షిణ అయోధ్య. దీన్ని అభివృద్ధి చేయకపోతే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కళంకంగా ఉంటుందని చెప్పక తప్పదు. ఎందుకు విలీనం జరిగిందో తెలియదు. ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా చొరవ తీసుకొని తమ ఎంపీల ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని కలిసి, విభజన సమయంలో జరిగిన తప్పొప్పులను సరిజేయకపోతే భద్రాచలానికి మనుగడ ఉండదని మనవి చేస్తున్నాను.

భద్రాచల రాముడి దేవస్థానానికి సంబంధించి 900 ఎకరాల భూమి ఉంది, ఆ భూములు ఆంధ్రాలో కలిశాయి. ఒక్క రాముడు మాత్రమే మన తెలంగాణలో ఉన్నాడు. 900 ఎకరాలు మనకు రావాలంటే ఆ ఐదు గ్రామ పంచాయతీలను తిరిగి మన రాష్ట్రపరిధిలోకి తెచ్చుకుంటేనే దక్కుతాయని గౌరవ ముఖ్యమంత్రి గారికి తెలియజేస్తున్నాను. భద్రాచలం నుంచి పర్ణశాలకు వెళ్లాలంటే 12 కిలోమీటర్ల దూరం ఉంటుంది. భద్రాచలం ఒక ఐలాండ్. అక్కడి నుంచి ప్రక్కకి వెళ్లాలంటే దుమ్ముగూడెం మండలం వస్తుంది. అక్కడ ఉంటుంది పర్ణశాల. 12 కిలోమీటర్లు ఆంధ్రాలో ప్రయాణం చేయవలసిన పరిస్థితి ఉత్పన్నమైంది. భద్రాచల ప్రజల మనోభావాలను, ఇబ్బందులను అర్థం చేసుకొని కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి రాష్ట్ర ప్రభుత్వం ఆ ఐదు గ్రామ పంచాయతీలను తిరిగి తెప్పించాలని కోరుతున్నాను. భద్రాచలం నుంచి 12 కిలోమీటర్లు ఆంధ్రాలో నడచిన తర్వాత మన తెలంగాణకు చెందిన దుమ్ముగూడెం వస్తుంది. దీన్ని ప్రత్యేకంగా ఆలోచించవలసిన అవసరం ఉంది.

2014 లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత, ఆనాడు నేను ఎమ్మెల్యేగా లేను, భద్రాచల సీతారామచంద్రస్వామి వారి కళ్యాణోత్సవానికి గౌరవ ముఖ్యమంత్రి గారు వచ్చి, భద్రాచలం టెంపుల్ టౌన్ డెవలప్‌మెంటుకి రూ.100 కోట్ల నిధులు ఇస్తామని చెప్పారు, కానీ ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. భద్రాచల పట్టణం పూర్తిగా శిథిలావస్థలో ఉంది, మౌలిక వసతుల కల్పనకు నిధులు ఇవ్వలేదు. అది గిరిజన ప్రాంతమైనా సబ్‌ప్లాన్ నిధులు ఇవ్వడం లేదు. నిర్లక్ష్యానికి గురవుతున్న సందర్భంలో భద్రాచలం టౌన్‌ను అన్ని రకాలుగా ఆదుకోవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

భద్రాచలం నియోజకవర్గం ప్రజలందరూ ఈరోజు భయపడుతున్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే భద్రాచలం పట్టణం ఉంటుందా? ఉండదా? ముంపుకు గురవుతుందా, ఏమి అవుతుందోనని అక్కడి ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను, ఒక నిపుణుల కమిటీని వేసి ఏరకంగా ముప్పు ఉంటుంది, వాటర్ లెవెల్స్ ఎలా ఉంటాయి, పరిస్థితులు ఎలా ఉంటాయో అధ్యయనం చేయించి, భద్రాచల ప్రజల మనోభావాలు దెబ్బతినకుండా, అన్ని సందేహాలను నివృత్తి చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని, పోలవరం పూర్తయినా సరే వారికి ఎటువంటి ఇబ్బందులు ఉండవనే విధంగా కార్యక్రమం చేయవలసిన అవసరం ఉందని ఈ సభ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. భద్రాచల సీతారామచంద్రస్వామి దేవస్థానానికి పదవీ విరమణ చేస్తున్నటువంటి వారిని ఇ.ఓ.లుగా వేస్తున్నారు. గత 20, 25 సంవత్సరాల నుంచి అక్కడే పని చేస్తూ, అక్కడే ఉండి, దేవస్థానం నిర్వహణ చూసే అధికారులను బదిలీ చేసి కొత్త వారిని నియమిస్తే బాగుంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి

విన్నవించుకుంటున్నాను. వచ్చే నెల ఏప్రిల్‌లో జరిగే శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవానికి గౌరవ ముఖ్యమంత్రి గారు వచ్చి, ఆ ప్రాంతంలో నివశించే గిరిజనులకు ధైర్యం చెప్పి, మేము మీకు అండగా ఉంటామని అభయం ఇవ్వాలని ప్రత్యేకంగా మా నియోజకవర్గ ప్రజల తరపున ముఖ్యమంత్రిగారిని వేడుకుంటున్నాను.

భద్రాచల నియోజకవర్గం గిరిజన ప్రాంతం, ఇది గిరిజనులకు సంబంధించిన ప్రాంతం. గిరిజన ప్రాంతాలను ఎన్నడూ విస్మరించకూడదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. భద్రాచలం టౌనులో వసతుల కల్పనకు రూ.50 కోట్లు శాంక్షన్ చేయమని గత శాసనసభలో గౌరవ ముఖ్యమంత్రి గారిని అడిగాము. ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా శాంక్షన్ కాలేదు. ఇది వెనుకబడిన ప్రాంతం, నిధులు ఇచ్చి డెవలప్ చేయాలని గౌరవ ముఖ్యమంత్రి గారిని మరీ మరీ అడుగుతున్నాను. దుమ్ముగూడెం, చర్ల మండలాలు మనకు ఉన్నాయి. దుమ్ముగూడెంలో సీతారామసాగర్ ప్రాజెక్టుకు మొన్ననే బడ్జెట్లో ఆర్థిక శాఖామంత్రి గారు నిధులు కేటాయించారు, దానికి సంబంధించిన కార్యక్రమం ప్రారంభిస్తామని చెప్పడం జరిగింది. దుమ్ముగూడెం, చర్లమండలాలలో గిరిజనరైతులు ఎక్కువగా ఉంటారు. సీతారామసాగర్ ప్రాజెక్టు వల్ల దుమ్ముగూడెం, చర్లమండలాలకు ఎలాంటి ఉపయోగం లేదు. ఈ మండలాలకు ఉపయోగపడే విధంగా లిఫ్టులు పెడతారా? చివరి ఎకరం భూమికి కూడా నీళ్లు అందేలా ప్రత్యేకంగా లిఫ్టులు పెడతారా? ఏ రకంగా నీళ్లు అందిస్తారో ఆలోచించి, చెర్ల మరియు దుమ్ముగూడెం మండలాలలోని చివరి ప్రతి ఎకరాకు కూడా సాగునీరు అందించాలని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

1.20 మ. ఎందుకంటే దుమ్ముగూడెం, చెర్లమండలాలు అప్‌లో ఉంటాయి కాబట్టి దీంట్లో భూములు పోతున్నాయి. సుమారు 3 వేలా 500 ఎకరాల భూమి ఈ యొక్క కరకట్ట నిర్మాణం మూలంగా అక్కడ నివసించే గిరజనులు, గిరిజనేతరుల భూములన్నీ ముంపుకు గురవుతాయి. అక్కడ భూసేకరణ చేస్తున్నారు. ఈ పేదల భూములన్నీ ముంపుకు గురైతే వాళ్లందరూ నిరాశ్రయులవుతారు. గిరిజనులు, గిరిజనేతరులకు నష్టం కలగకుండా ముంచి నష్టపరిహారాన్ని చెల్లించాలని కోరుతున్నాను. 2013 LA & RR యాక్టు ప్రకారంగా భూ నివాసితులకు చట్ట ప్రకారంగా భూమిని కోల్పోయిన రైతులకు భూమికి బదులు భూమి చూపించడమో లేదంటే నష్ట పరిహారం చెల్లించడమో చేయాలి. ఎందుకంటే అదంతా గోదావరి పరీవాహక ప్రాంతం అయినందున ఆ భూములలో మంచి పంటలు వస్తాయి అంటే ఒక్క ఎకరాకు రూ.50వేల నుంచి రూ.70 వేల వరకు కౌలే వస్తుంది. ఇలాంటి భూములన్నీ సీతమ్మ సాగర్ కడితే మునిగిపోవడం వలన ఆ ప్రాంతంలోని గిరిజనులు, గిరిజనేతరులందరూ నిరాశ్రయులవుతారు. వాళ్లకు LA & RR ప్యాకేజీ కింద నివాసితులందరికీ ఎకరానికి రూ.30 లక్షలు ఇవ్వాల్సిందిగా తమరి ద్వారా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. ఎందుకంటే గిరిజన ప్రాంతాలలోని భూములకు రిజిస్ట్రేషన్ వ్యాల్యూ తక్కువ ఉంటాయి. ఆ రేట్ల ప్రకారమైతే వారి జీవితాలు దుర్భరమవడమే కాకుండా వారు ఏం చేయాలనేది అర్థం కాకపూర్తిగా నిరాశ్రయులైపోయి తిండి లేని పరిస్థితులు ఉత్పన్నమవుతాయి. కాబట్టి వారికి తప్పనిసరిగా మంచి ప్యాకేజీనిచ్చి వాళ్ల భూములను పరిరక్షించే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన ఉన్నది.

అంతే కాకుండా చర్ల మండలంలోని గోదావరి లంక భూములు (అంటే మిర్చీ పంట బాగా పండుతుంది) కూడా ముంపునకు గురవుతున్నందుకు వీరికి కూడా మంచి పరిహారం ఇవ్వాలి. పట్టాలు లేని గిరిజన, గిరిజనేతరులకు కూడా పాస్‌బుక్కులనందించి నష్టపరిహారం ఇచ్చే విధంగా చర్యలు ఉండాలని కోరుతున్నాను. అంతే కాకుండా ముంపు ప్రాంతాలలో ఇండ్లు, ఇండ్ల స్థలాలు కోల్పోయిన వారందరికీ నష్టపరిహారం చెల్లించాలి. ఇండ్లు పోతే కొత్తగా వారికి ఇండ్లు కట్టించి ప్రత్యేక పునరావాసాలను ఏర్పాటు చేయాల్సిన అవసరమున్నదని తెలియజేస్తున్నాను. చర్ల, దుమ్ముగూడెం మండలాలలో మిగిలిన వ్యవసాయ భూమికి లబ్ధి చేకూరే

విధంగా లిఫ్టులు ఏర్పాటు చేయాలి. అంతే కాకుండా సీతమ్మ సాగర్ డిజైన్ నమూనాను ప్రతి గ్రామ సభలో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరమున్నది.

అంతే కాకుండా గిరిజనులకు భూమి లేకపోతే బ్రతుకు లేదు. భూమే బ్రతుకు, సర్వం భూమే. ముంపుకు గురైన భూములకు నష్టపరిహారం చెల్లిస్తే వెళ్లిపోతారనుకుంటే పొరపాటు. భూమి లేకుండా వాళ్లు బ్రతుకలేరు. ఎందకంటే వారి జీవనం వ్యవసాయం మీదనే ఆధారపడి ఉంటుంది. గిరిజనులు అక్కడ కొంత పోడు, మరొక దగ్గర కొంత పోడు కొట్టుకుంటూ వారి జీవనం సాగిస్తుంటారు. అటవీ ప్రాంతాలలో పూర్వం మాదిరిగా ఇప్ప పువ్వులు, ఇప్ప గింజలు, తవిసి బంక మొదలైన అటవీ ఉత్పత్తులు లభించక ఇప్పుడు తగ్గినందున గిరిజనుల బ్రతుకే ప్రశ్నార్థకంగా మారినందున తప్పనసరిగా వారికి ప్రత్యేకమైన ప్యాకేజీలనివ్వాలి.

గిరిజనులు, గిరిజన ప్రాంతాలు, వారికుండే ఇబ్బందులు, కష్టాలు, సుఖాలన్నింటిని ముఖ్యమంత్రి గారు అర్థం చేసుకొని తక్షణమే ఏవైతే గిరిజన ప్రాంతాలున్నాయో వాటిల్లో ఉండే ఇబ్బందులను అర్థం చేసుకొని వారికి లబ్ధి చేకూర్చాల్సిన అవసరమున్నది.

విద్యా విధానంలో హైస్కూల్, పాలీటెక్నిక్, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్‌కు సంబధించి చర్ల మండలం గిరిజన ప్రాంతం అయినందున అక్కడ ఒక డిగ్రీ కళాశాలను మంజూరు చేస్తే బాగుంటుందని కోరుతున్నాను. అంతే కాకుండా PO, ITDAలకు నిధులు లేవు. వాళ్లు ఏం చేయాలనేది అర్థం కావడం లేదు. గతంలో సెక్టోరియల్ ఆఫీసులో అన్ని రకాల శాఖలకు సంబంధించిన అధికారులుండేవారు. వాళ్లందరికీ నిధులుండేవి. గ్రామలల్లోకి వెళ్లి అక్కడ వారందరికీ ఎరువులు, విత్తనాలు సకాలంలో అందజేసేవారు. ఇప్పుడు పీఓలే ఏం చేయాలనేది వారికి అర్థం కాక కేవలం పాఠశాలలను విజిట్ చేసుకుంటూ కూర్చుంటున్నారు. కాబట్టి ప్రత్యేకంగా సబ్‌ప్లాన్ నిధులను పిఓ,ఐటిడిఏలకిచ్చి గిరిజన ప్రాంతాలలో ఉన్నటువంటి రోడ్లు, కుంటలు, చెరువుల వంటివి ఏమైనా ఉంటే వాటన్నింటిని అభివృద్ధి చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

అంతే కాకుండా గిరిజన తెగలలో చెంచులు ఉంటారు. గిరిజన ప్రాంతాలలోని గిరిజనులకు సరైన రక్షణ ఉండటం లేదని మొన్ననే మా భట్టి విక్రమార్క గారు చెప్పారు. గిరిజన తెగలు పూర్తిగా నిర్వీర్యమయ్యే స్థితిలో ఉన్నారు. కాబట్టి గిరిజనులు, గిరిజన ప్రాంతాలు నిర్వీర్యం కాకుండా గిరిజన తెగలు కనుమరుగు కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన చర్యలు చేపట్టి గిరిజన ప్రాంతాలలోని గిరిజనులకు సరైన నిధులు కేటాయించి ఆ ప్రాంత అభివృద్ధికి తోడ్పడే విధంగా చర్యలు ఉండాలి.

ఉన్నత విద్యకు సంబంధించి ఉస్మానియా యూనివర్సిటీ, కాకతీయ యూనివర్సిటీ, జేఎన్‌టీయూ వంటి వాటిల్లో పోస్టులన్నీ ఖాళీగా ఉన్నాయి. చర్ల మండలంలో జూనియర్ కళాశాల ఉన్నది. అందులో అందరూ ఎయిడెడ్ లెక్చరర్లు ఉన్నారు. వారు కూడా రెగ్యులరైజ్ కాకుండా ఉన్నారు. ఇలాంటి వారందరినీ రెగ్యులరైజ్ చేయాలని కోరుతున్నాను. మన ముఖ్యమంత్రి గారు విద్యకు ప్రాధాన్యతనిస్తున్నానని చెప్పి LKG నుంచి PG వరకు అందరు విద్యార్థులు ఒకే యూనిఫాంతో చదవాలని చెప్పారు. కానీ వాటన్నింటిని ఇంకొక రకంగా మళ్లించి గురుకులాలను ఏర్పాటుచేసి అందరికీ సరైన రేషియోలో విద్యను అందించే విధంగా లేదు. ప్రత్యేకంగా చెప్పాలంటే ప్రైవేటు ఇన్‌స్టిట్యూషన్‌లను ఏర్పాటు చేయడం వలన ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలు, డిగ్రీ కళాశాలలు, యూనివర్సిటీలన్నింటిని పూర్తిగా నిర్వీర్యం చేస్తూ అందులో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకపోవడమే కాకుండా ఈ రాష్ట్రప్రభుత్వం వీటికి అరకొర నిధులు కేటాయించినందున ఇవి సరిపోవని తెలియజేస్తున్నాను.

1.30 మ. అధ్యక్షా, చెంచుల తెగ పూర్తిగా అంతరించిపోతుంది. వీరిని కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వంపై తప్పకుండా ఉన్నది. మొన్న నల్లమల అడవి మంటల్లో

ఐదుగురు గిరిజనులు కాలిపోయారు, అందులో ఒకరు చనిపోగా, మిగతా నలుగురు ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిసింది. ఈ విషయం మా సిఎల్పీ నాయకుడు భట్టి విక్రమార్క గారు మొన్న ఈ సభలో కూడా ప్రస్తావించారు. పిఓలు సరిగ్గా పని చేయడం లేదని దీనినిబట్టి అర్థం అవుతుంది. వారికి ప్రభుత్వం వైద్యం కూడా సరిగ్గా అందించలేదు. ఒకరు చనిపోయినప్పటికీ, మిగిలిన నలుగురికైనా కార్పొరేట్ వైద్యం అందించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గిరిజనులు నివశిస్తున్న ప్రాంతాల్లో మంచి వసతులు కల్పించాలని, లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు చేపట్టాలని కోరుతున్నాను. ఉదాహరణకు వాజేడులో మోటుకుంట వాగు అని ఉంది. దానికి లిఫ్ట్ ఇరిగేషన్ వసతి కల్పించినట్లయితే మొత్తం వాజేడు మండలం గిరిజనులందరికీ సాగునీటి వసతి కల్పించినట్లు అవుతుందని తెలియజేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు సాగునీటి విషయంలో ప్రత్యేక దృష్టి సారిస్తున్నానని అంటున్నారు. కాబట్టి, గిరిజన ప్రాంతాల్లో సాగునీటి సదుపాయానికి ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతున్నాను.

గౌరవ ముఖ్యమంత్రి గారు తక్షణమే పోడు భూముల ప్రాంతాలకు వచ్చి పోడు భూముల సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాను. ఆలస్యం చేసి ఎప్పుడో ఎన్నికల ముందు సమస్య పరిష్కరిస్తే బాగుండదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. గిరిజన ప్రాంతాల్లోని పోడు భూముల్లో కంచెలు కొట్టకుండా చేసేందుకు ఈఎఫ్ఓ గానీ, రేంజర్లు గానీ, అటవీ అధికారులందరికీ ప్రభుత్వం తగిన సూచనలు ఇవ్వాలని కోరుతున్నాను. ఎందుకంటే మేము సీనియర్ శాసనసభ్యులం కాబట్టి, అక్కడ ఉన్నటువంటి అటవీ అధికారులను బ్రతిమిలాడి, భావాలుకొని కంచెలు కొట్టకుండా చూసుకొంటూ గిరిజనులను, అటవీ అధికారులను సమన్వయం చేసుకొంటూ ఎవరికీ ఇబ్బంది కలగకుండా ముందుకుపోతున్నామని తెలియజేస్తున్నాను. గిరిజన ప్రాంతాల్లోని గిరిజనులకు ప్రత్యేక ఎంప్లాయ్‌మెంట్ డ్రైవ్ పెట్టాలని కోరుతున్నాను. అధ్యక్షా, ఈ సమయం ఇచ్చినందుకు మీకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సండ్ర వెంకట వీరయ్య (సత్తుపల్లి):- అధ్యక్షా, ముందుగా సమాచార శాఖ గురించి మాట్లాడుతాను. ప్రధానంగా మండల, జిల్లా కేంద్రాల్లోని విలేఖరులు చాలా రోజులుగా ఇండ్ల స్థలాల గురించి ఆలోచిస్తున్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. మొన్న కూడా గౌరవ మంత్రివర్యులు కె. తారక రామారావు గారు జర్నలిస్టులతో ప్రత్యేకమైన సమావేశం ఏర్పాటు చేసి వారిలో చనిపోయిన కుటుంబాలను ఆదుకోవడం జరిగింది. జిల్లా కేంద్రాల్లో ఇప్పటికే గుర్తింపబడి, అర్హత కలిగిన వారి కొరకు జాబితా తయారు చేసి స్థలాలు చూశారో వాటిని వారికి వెంటనే ఇచ్చేవిధంగా చూడాలని కోరుతున్నాను. అదేవిధంగా నియోజకవర్గ మరియు మండల కేంద్రాల్లో కూడా ప్లాట్లు ఇచ్చేవిధంగా చూడాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. దీనిని ఒక నియంత్రిత పద్ధతిలో ప్రభుత్వం ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే, జర్నలిస్టులు అంటే ఎవరు అనేది ప్రభుత్వానికి ఒక పెద్ద సమస్య అయింది. యూట్యూబ్ ఛానల్స్, ఆ ఛానల్, ఈ ఛానల్ అని కొన్ని వందలమంది జర్నలిస్టులని చెప్పుకుంటున్నారు. దాంతో పెద్ద సమస్యగా మారింది. కాబట్టి, దీనికి కూడా ఒక రెగ్యులేషన్ వ్యవస్థను తీసుకురావాలని కోరుతున్నాను.

నిరుపేదలకు సంబంధించిన పిల్లలు ఎక్కువగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లోనే విద్యను అభ్యసిస్తున్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారు విద్యా వ్యవస్థలో తీసుకువచ్చిన పెద్ద మార్పు రెసిడెన్షియల్ పాఠశాలలను నెలకొల్పి, నిరుపేద విద్యార్థులకు కూడా సన్న బియ్యం ద్వారా భోజనాన్ని అందిస్తూ ఒక క్వాలిటీ విద్యను అందిస్తున్న ఈ క్రమంలో, ఈ ప్రాథమిక పాఠశాలలను ఏ రకంగానైతే ప్రోత్సహిస్తున్నామో, అదేవిధంగా ఉన్నత పాఠశాలలను కూడా ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. మొన్న ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రూ.2,000 కోట్లు ఉన్నత పాఠశాలల భవన నిర్మాణాలకు ఏర్పాటు చేయడం జరిగింది. మనం డిపెప్‌ని తీసివేసిన తరువాత

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా భవన నిర్మాణాలు చేపట్టడం లేదు. దానివల్ల గ్రామీణ ప్రాంతాల్లోని ఉన్నత పాఠశాలల్లోని చాలా మంది విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు.

మాతృ భాషతోపాటుగా ఇంగ్లీష్ భాషను కూడా బోధించాలని ప్రత్యేకంగా కొన్ని పాఠశాలల్లో ఇంగ్లీష్ భాషలో బోధించడం జరుగుతుంది. కానీ, దానికి సంబంధించిన తర్ఫీదు సరిగ్గా లేక కొంత ఇబ్బంది జరుగుతుంది. కాబట్టి, ఈరోజు ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్ట్ టీచర్ పోస్టులు, స్కూల్ అసిస్టెంట్ పోస్టులు చాలా ఖాళీలుగా ఉన్నాయి. ఉదాహరణకు మా జిల్లాలోని తళ్లాడ మండలంలోనే ఏడు ఉన్నత పాఠశాలల్లోనే ఇరవై సెబ్జెక్ట్ టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. విద్యార్థులకు ప్రాథమిక విద్యనే ముఖ్యమైన ఆధారం. ఎందుకంటే, ఉన్నత విద్యకు పోయే క్రమంలో ప్రాథమిక పాఠశాల స్థాయిలో క్వాలిటీ విద్య లేకపోతే విద్యార్థులు పడిపోయే ప్రమాదం ఉంది. ఈరోజు చాలామంది గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు ఇంగ్లీష్ మాధ్యమంలో పట్టులేకనే ఇంటర్వ్యూస్‌లో గానీ, ఐటి ఉద్యోగాల్లో గానీ నిలువలేక పోతున్నారు. కాబట్టి, ప్రాథమిక విద్య సక్రమంగా ఉండాలంటే సబ్జెక్ట్ టీచర్స్‌ని రిక్రూట్‌మెంట్ చేయాలని కోరుతున్నాను. ప్రభుత్వం డిఎస్‌సి ద్వారా టీచర్ల రిక్రూట్‌మెంట్‌కు అవకాశం ఇవ్వబోతుంది. కరోన వల్ల ఈ అకాడమిక్ కూడా ఎలాగు పాఠశాలలు తప్పనిసరిగా మూసివేయాల్సిన పరిస్థితి వచ్చింది. దానిని అందరం కూడా అర్థం చేసుకోవడం జరిగింది. కాబట్టి, వచ్చే జూన్ మాసం లోపలనైనా ప్రత్యేకమైన డిఎస్‌సి నిర్వహించి సబ్జెక్ట్ టీచర్స్‌ని రిక్రూట్‌మెంట్ చేయాల్సిన అవసరం ఉందని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

కరోన వల్ల ప్రాథమిక పాఠశాలలు ప్రారంభించలేదు. కాబట్టి, అక్కడ ఉన్నటువంటి ఉపాధ్యాయులను ఉన్నత పాఠశాలల్లో అడ్జెస్ట్‌మెంట్ చేసి విద్యా వాలంటీర్లను నియామకం చేయలేదు. కాబట్టి, ఈ వచ్చే విద్యా సంవత్సరానికైనా విద్యా వాలంటీర్లను కూడా నియామకం చేయాలని కోరుతున్నాను. ఉన్నత పాఠశాలల్లో చాలాచోట్ల శానిటైజేషన్‌కి సంబంధించి వర్కర్స్‌ని నియామకం చేయలేదు. ఉన్నత పాఠశాలల్లో క్యాటగిరి-7 క్రింద విద్యుత్ బిల్లులను చెల్లించాలనే నియమం పెట్టడం వల్ల ఉన్నత పాఠశాలల్లో కొంత ఇబ్బంది అవుతుంది. ఆ ఉన్నత పాఠశాలల్లో విద్యుత్ బిల్లులు వేల రూపాయలు బకాయిలుగా ఉన్నాయి. దాంతో అప్పుడప్పుడు విద్యుత్ అంతారాయం కలుగుతుంది. ఇవి ప్రభుత్వ రంగంలో ఉన్న పాఠశాలలే కాబట్టి, కమర్షియల్‌గా ఉన్నటువంటి క్యాటగిరి-7లో కాకుండా డొమెస్టిక్ కిందకు తీసుకువచ్చి ప్రధానోపాధ్యాయులకు భారం కాకుండా చూడాల్సిన అవసరం ఉన్నది.

మొన్న ఒకేసారి ఉన్నత పాఠశాలలు తెరవడం వల్ల, శానిటైజేషన్ వర్కర్స్‌ని నియామకం కొరకు ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదు. వారి కొరకు అప్పటికప్పుడు గ్రామ పంచాయతీ సర్పంచ్‌లను మేము రెక్వెస్ట్ చేయడం జరిగింది. ఇది కూడా పాలసీ అంశం. కాబట్టి, దీనిమీద కూడా శాశ్వతంగా ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోవాలి. ఎందుకంటే, ఈ పాఠశాల విద్య అనేది నిరంతర ప్రక్రియ. కాబట్టి, ప్రభుత్వ పాఠశాలల యొక్క విద్యుత్ బిల్లుల విషయంలో గానీ, శానిటైజేషన్ విషయంలో గానీ ప్రభుత్వం దృష్టిసారించాలని కోరుతున్నాను.

ఆర్ట్స్ & క్రాఫ్ట్స్‌కి సంబంధించిన ఉపాధ్యాయులకు జీతాలు సరిగ్గా ఇవ్వడం లేదనేది ఉంది. అలాగే మొన్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార నిమిత్తం పాఠశాలలు సందర్శించిన సమయంలో మధ్యాహ్న భోజనం వండే వంట వాళ్లకు జీతాలు రావడం లేదని తెలిసింది. కాబట్టి, ఈ విషయంలో కూడా ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను.

నా దగ్గర వేంసూరు మండలంలో ఎనిమిది ఉన్నత పాఠశాలలు ఉంటే, ఎనిమిది పాఠశాలల్లోని 10వ తరగతి విద్యార్థులు వంద శాతంతో ఉత్తీర్ణులయ్యారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చేటువంటి మెరిట్ స్కాలర్‌షిప్‌కి ఆ ఒక్క మండలం నుండే 120 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఇంత ఉత్తీర్ణత శాతం వస్తుందనే నమ్మకంతో ఉన్న పరిస్థితుల్లో ప్రభుత్వం

ఈ ఖాళీలను నింపకపోతే కొంత ఇబ్బంది పడే పరిస్థితి ఉంది. కాబట్టి, ఈ సబ్జెక్ట్ టీచర్ల నియామకంపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరుతున్నాను.

అలాగే, రాష్ట్రంలోని కొన్ని జూనియర్ కళాశాలల్లో తరగతి భవనాలు లేవు. ఉదాహరణకు సత్తుపల్లి మండలంలోని కొన్ని జూనియర్ కళాశాలలు రేకుల షెడ్స్‌లోనే నడుస్తున్నాయి. అట్లాంటివి మిగతా చోట్ల ఎక్కడున్నాయో చూస్తునే పునర్ విభజన మండలాలు కాకుండా విభజించని పాత మండలాల్లో జూనియర్ కళాశాలలు లేవు. నాదగ్గర తళ్లాడ మరియు వేంసూరి మండలాలు పాత మండలాలే కాబట్టి, ప్రభుత్వానికి అవకాశం ఉన్నట్లుగా ఫేజ్‌వైజ్‌గా జూనియర్ కళాశాలల భవనాలు నిర్మించేందుకు చొరవ చూపాలని కోరుతున్నాను.

1.40 మ. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ఎంతమందైతే టీచర్లు, లెక్చరర్లు ఉన్నారో, ప్రైవేట్ రంగంలో కూడా అంతమంది టీచర్లు, లెక్చరర్లు ఉన్నారు. వారంతా నేడు కరోనా వల్ల ఆర్థికంగా చాలా ఇబ్బంది పడుతున్నారు. మొన్న మేము గ్రాడ్యుఏట్స్ ఎన్నికల సందర్భంగా మీటింగులకు వెళితే, వారంతా తమ సమస్యలను గురించి మాతో చెప్పుకున్నారు. ఇటీవలెనే ప్రభుత్వం 8 నుండి 10వ తరగతి వరకు క్లాసులు నిర్వహించుకోవడానికి అనుమతినిచ్చింది. కాని ఈ ప్రైవేటు యాజమాన్యాలు ప్రాథమిక పాఠశాలల్లో పనిచేసే ఏ ఒక్కరికీ జీతాలు చెల్లించడం లేదని మా దృష్టికి తీసుకువచ్చారు. కాబట్టి దీనిని నియంత్రించే ఒకపద్ధతి రూపొందించాలి. ఎందుకంటే ప్రైవేటు పాఠశాలలకు పర్మిషన్ మనమే ఇస్తున్నప్పుడు, ఉపాధ్యాయులకు చెల్లించే జీతాల విషయంలో కూడా వారి ఆవేదనని గుర్తించి, మానవీయ కోణంలో ఆలోచించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వారి బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. కాబట్టి డిఇఓల ద్వారా ఈ ప్రైవేటు యాజమాన్యాలని నియంత్రించాలని కోరుతున్నాను. యాజమాన్యాలకు ఫీజులు వసూలుకాక కొంత ఇబ్బంది ఉండవచ్చు. అంతమాత్రాన అందులో పనిచేస్తున్న టీచర్లను కాపాడుకోకపోతే ప్రయోజనం ఏమిటి? వారు కూడా మన సమాజంలో భాగంగా ఉన్నవారే. ఈ విషయంలో ఒక ప్రత్యేకమైన దృష్టిని, నియంత్రణను పెట్టవలసిన అవసరం ఉందని తెలియజేసుకుంటున్నాను.

అదే విధంగా ఎంఇఓల పోస్టులు కూడా ఖాళీగా ఉండడం వలన నియంత్రణ తగ్గిపోతున్నది. గ్రంథాలయాలు నేడు చాలా ఉపయోగకరంగా ఉంటున్నాయి. ఈరోజు స్టూడెంట్స్ కాంపిటిటివ్ పరీక్షలకు తయారుకావడానికి బాగా కష్టపడుతున్నారు. మా ఖమ్మం హెడ్‌క్వార్టర్‌లో చాలామంది దాతలు పిల్లలకు అల్పాహారం ఇచ్చి, కొంతమంది భోజనం కూడా ఏర్పాటుచేసి, ఈ విధంగా కాంపిటిటివ్ పరీక్షలకు తయారవుతున్న విద్యార్థులను ఆదుకుంటున్నారు. ప్రభుత్వం కూడా ఈ విషయంలో ప్రత్యేకమైన దృష్టిపెట్టవలసిన అవసరం ఉంది. ఉదాహరణకు మా సత్తుపల్లిని తీసుకుంటే అక్కడ ఉన్న లైబ్రరీలో సరిపడ వసతి లేదు. పిల్లలు కోచింగ్ సెంటర్లకు వెళ్లకుండా, లైబ్రరీలనే కేంద్రంగా భావించి ఉపాధి అవకాశాల కొరకు ప్రయత్నిస్తున్నారు.

పరిశ్రమల శాఖ గురించి చెప్పాలంటే మా ఖమ్మం జిల్లా గ్రానైట్ రంగానికి ప్రసిద్ధి. అందుకని మా ఖమ్మంలో ఒక గ్రానైట్ హబ్‌ని పెట్టాల్సిని అవసరం ఉన్నది. ఈ ప్రాంతం ఆంధ్రాకి, తెలంగాణకి బోర్డర్‌లో ఉంది. ఖమ్మం, వరంగల్, కరీంనగర్ ఈ మూడు జిల్లాలు మా సత్తుపల్లి మీద నుంచె వెళ్లాలి. రోడ్లన్నీ కూడా వందల లారీలు వెళ్లడం వలన పూర్తిగా పాడైనాయి. నేషనల్ హైవే వాళ్లు పట్టించుకునే పరిస్థితి లేదు. మన రాష్ట్ర మంత్రిగారు ప్రత్యేక దృష్టితో కొన్ని నిధులు మంజూరు చేశారు. మొన్న కెటీఆర్ గారు ఖమ్మం వచ్చినప్పుడు ఈ గ్రానైట్ పరిశ్రమల వారితో చర్చించడం జరిగింది. మా ఖమ్మం జిల్లాలో గ్రానైట్ తప్ప, మరే పరిశ్రమ లేదు. కొన్ని వేలమంది పనిచేస్తున్న ఈ రంగంలో మీరు ఒక హబ్‌ని ఏర్పాటుచేసి, యువతకు ఉద్యోగ అవకాశాలు లభించే విధంగా చూడాల్సిన అవసరం ఉన్నది. దానితోపాటు ఈ గ్రానైట్ పరిశ్రమకు ఒక వంద కోట్ల రూపాయలను ఇచ్చి, ఆదుకున్నట్లయితే ఆ పరిశ్రమను ప్రోత్సహించినట్లవుతుందని తెలియజేసుకుంటూ, అదే విధంగా వారికి పవర్ సబ్సిడీగాని, సేల్స్‌ట్యాక్స్ సబ్సిడీగాని లేదా పావలా వడ్డీకి సంబంధించిన సబ్సిడీగాని ఇవ్వడానికి

అవకాశం ఉన్నది. అలాగే ఈ గ్రానైట్ రంగంలో లీజుల విషయంలో కూడా కొత్త పాలసీ తీసుకురావాలని లీజులను ఆపడం జరిగింది. దాని పైన కూడా ప్రభుత్వం ప్రత్యేకమైన దృష్టి పెట్టాలని, పాలసీ వచ్చేవరకు రా మెటీరియల్‌కి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

మా సత్తుపల్లిలో బుగ్గపాడు దగ్గర ఒకమెగా ఫుడ్ పార్కుని ఏర్పాటుచేయడం జరిగింది. ఇప్పటికే అక్కడ కొన్ని సంస్థల ఏర్పాటుజరిగింది. 90 శాతం పనులు పూర్తయినాయి. ప్రభుత్వం ఏ కంపెనీలకైతే స్థలం కేటాయించిందో ఆ కంపెనీలు మాత్రం ఇంకా పనులు మొదలుపెట్టలేదు. కాబట్టి తెలంగాణ ఐఐసి ద్వారా ప్రత్యేకమైన సమీక్ష జరిపించి, పనులు జరిపించినట్లయితే నిరుద్యోగ యువతకి ఉపాధి కల్పించినట్లవుతుందని తెలియజేసుకుంటున్నాను. ఈ బుగ్గపాడు ఫుడ్‌పార్కులో ఇంకా వంద ఎకరాల స్థలం కేటాయింపు జరగకుండా మిగిలి ఉంది. ఈ విషయంలో కూడా ప్రత్యేకంగా దృష్టి పెట్టవలసిన అవసరం ఉందని తెలియజేసుకుంటున్నాను.

అలాగే టూరిజం అండ్ కల్చర్ శాఖకు సంబంధించి వృద్ధ కళాకారులు చాలామంది పింఛన్లు అందక ఇబ్బంది పడుతున్నారు. వారు మాకు రిప్రజంటేషన్లు ఇవ్వడం జరిగింది. గౌరవ మంత్రిగారు అటువంటి వృద్ధ కళాకారులకు న్యాయం చేయాలని కోరుతున్నాను. ఖమ్మం మరియు కొత్తగూడెం ఈ రెండు ప్రాంతాలకు ఒక గిరిజన అకాడమీ ఏర్పాటుచేయవలసిన అవసరం ఉంది. ఈ ఏజెన్సీ ప్రాంతంలో కోయ యువకులు క్రీడల పట్ల ఆసక్తి కలిగి ఉన్నారు. అంతర్జాతీయ క్రీడల్లో కూడా రాణించినవాళ్లు ఈ ప్రాంతంలో ఉన్నారు. కాబట్టి ఈ రెండు జిల్లాల సరిహద్దులో ఎక్కడైనా ఒక గిరిజన అకాడమీ పెట్టి, గిరిజన యువతకి ప్రత్యేకమైన తర్ఫీదు ఇవ్వాల్సిన అవసరం ఉంది. అదే విధంగా ప్రభుత్వం నియోజకవర్గానికి ఒక స్టేడియం ఇవ్వాలని ఇప్పటికే కొన్ని చోట్ల ఆ విధంగా పూర్తి చేయడం కూడా జరిగింది. మా సత్తుపల్లి నియోజక వర్గంలో కల్లూరులో ఇప్పటికే ఒక ఐదెకరాల స్థలం ఇందు కొరకు కేటాయింపుచేయడం జరిగింది. కాబట్టి నిధులు విడుదల కాక, ఆగిన ఈ స్టేడియంను త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతున్నాను.

అలాగే దేవాదాయ శాఖకు సంబంధించి మా భద్రాచలం ప్రధానమైన పుణ్యక్షేత్రం. ఇంతకుముందు వీరయ్యగారు కూడా దీనిగురించి చెప్పారు. గతంలో నేను టిటిడి బోర్డు మెంబర్‌గా ఉన్నప్పుడు వంద గదుల నిర్మాణానికి ఐదు కోట్ల రూపాయలను మంజూరు చేయించడం జరిగింది. అందుకు సంబంధించి 99 శాతం పనులు పూర్తయినాయి. త్వరలోనే దీనిని ప్రారంభించే అవకాశం ఉంది. కాబట్టి భద్రాచలం దేవస్థానానికి సంబంధించి ఒక మాస్టర్ ప్లాన్ కూడ తయారుచేయడం జరిగింది. దాని ప్రకారం పనులు చేపట్టాలని కూడా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

నా నియోజకవర్గంలో నీలాద్రిస్వామి అనే ఒక దేవాలయం ఉంది. దానికినిధులు కూడా మంజూరు చేశారు. కాని ఇంకా టెండర్లు పిలవలేదు. ఈ దేవాలయం అటవీ శాఖకు చెందిన రిజర్వ్ ఫారెస్టులో ఉంది. ఆ రెండు శాఖలకు మంత్రి ఒకరే కాబట్టి అక్కడ ఏ చిన్న జాతర జరుపుకోవాలన్నా కూడా అటవీ శాఖ అధికారులు ఇబ్బంది పెడుతున్నారు. కాబట్టి ఈ దేవాలయానికి కొంత స్థలాన్ని ప్రత్యేకంగా కేటాయించి, ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాను. అలాగే ధూప,దీప, నైవేద్యం పథకం క్రింద కొన్ని దరఖాస్తులను వేవము ఇచ్చి ఉన్నావము. వాటిని పరిష్కరించాలని కోరుతున్నాను. గ్రాంట్ ఇన్ ఎయిడ్ క్రింద కొన్ని దేవాలయాలు ఇప్పటికే ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. వాటి విషయంలో కూడా దృష్టి పెట్టాలని కోరుతున్నాను.

అలాగే వైద్య విధాన శాఖకు సంబంధించి ఈరోజు డయలసిస్ ద్వారాగాని, ఇతర కార్యక్రమాల ద్వారా నిరుపేదల పట్ల ప్రత్యేకమైన దృష్టిని పెట్టిన ఈ సందర్భంలో కేంద్రప్రభుత్వం ప్రకటించిన వైద్య కళాశాలల్లో మన తెలంగాణకు పూర్తిగా అన్యాయం చేయడం జరిగింది. కాబట్టి దీనిని సవరిస్తూ, సింగరేణిలో చాలా సంవత్సరాలుగా మెడికల్ కళాశాల ఏర్పాటుకి డిమాండ్ ఉన్నది కాబట్టి, కేంద్రప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకువచ్చి, మన వైద్య శాఖ ద్వారా ఈ సింగరేణి

ప్రాంతంలో ఒక వైద్య కళాశాలను నెలకొల్పే విధంగా చర్య తీసుకోవాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈరోజు కార్పొరేట్ ఆసుపత్రికి వెళితే లక్షల రూపాయల్లో బిల్లులు అవుతున్నాయి. నిమ్స్‌లో బెడ్స్ దొరకక, ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లే పరిస్థితి ఉంది. కాబట్టి నిమ్స్‌లో ఐసియు బెడ్స్‌ని పెంచి, పటిష్ట పరచాలని కోరుతున్నాను. మా సత్తుపల్లిలో ఎప్పుడో చెన్నారెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నిర్మించిన ఆసుపత్రి భవనం నేడు పాతబడి, కురుస్తున్నది. గతంలో ఆరోగ్యశాఖ మంత్రిగా ఉన్న లక్ష్మారెడ్డిగారు కూడా ఆ ఆసుపత్రి భవనాన్ని పరిశీలించారు. వారు ఎస్టిమేషన్స్ వేయించారు. ఈ విషయాన్ని ప్రస్తుత ఆరోగ్యశాఖ మంత్రిగారి దృష్టికి కూడా తీసుకువెళ్లాము. మా సత్తుపల్లి ఆసుపత్రికి నూతన భవనాన్ని మంజూరు చేస్తూ, పెనుబల్లి ఆసుపత్రికి కూడా ఇవ్వాలని కోరుతున్నాను. ఇది నేషనల్ హైవే మీద ఉంది. నిత్యం రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతం. అంబులెన్సు అందుబాటులో లేకపోతే ప్రాణాలు కోల్పోయే పరిస్థితి. ఇది వైజాగ్ హైవే మీద ఉంది. కరీంనగర్ నుండి దేవరపల్లికి లింక్ ఉంది. కాబట్టి పెనుబల్లి ఆసుపత్రికి అంబులెన్సు ఇవ్వాలని గతంలోనే మంత్రిగారిని కోరడం జరిగింది.

ఆసుపత్రుల్లో డయాలసిస్ నిరుపేదలకు వరంగా మారింది. అర్ధరాత్రిపూట కూడా రోగులు వస్తుంటారు. కాబట్టి సత్తుపల్లి ఆసుపత్రికి అదనంగా మరొక డయాలసిస్ మెషిన్‌ని ఇవ్వాలని కోరుతున్నాను. సత్తుపల్లికి డయాలసిస్ కేంద్రం కొరకు ఇప్పటికే ప్రతిపాదనలు పంపి ఉన్నాము. పెనుబల్లిలో కూడా మరొక డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటుచేయవలసిన అవసరం ఉంది. జలగం వెంగళరావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వారు మంజూరు చేసిన ఆసుపత్రి కాబట్టి, అక్కడ సేవలను మరింత విస్తరించే విధంగా చూడలని కోరుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన తమరికి ప్రత్యేకమైన ధన్యవాదాలు అర్పిస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

1.50 మ. **శ్రీ నుంకె రవి శంకర్ (చొప్పదండి):-** అధ్యక్షా, విద్య పద్దుపై మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు. విద్యను మూడవ నేత్రంగా భావిస్తారు. విద్య లేని వాడిని నింత పశువుగా సమాజం పరిగణిస్తుంది. మనకు ఎంత సంపద ఉన్నా, ఎన్ని భూములు ఉన్నా దొంగలు దోచుకోలేని సొత్తు విద్య ఒక్కటే. 2014 సంవత్సరం కన్నా ముందు విద్య అనేది ఉన్నత వర్గాలకు మాత్రమే అందేది. గౌరవ ముఖ్యమంత్రిగారి గొప్ప సంకల్పంతో దళిత, పేద, బడుగు బలహీన వర్గాల, మైనారిటీ పిల్లలు అందరూ ఈరోజు గొప్పగా చదువుతున్నారు. నేను కూడా ఎస్సీ హాస్టల్‌లో చదువుకున్న విద్యార్థిని. ఈ రాష్ట్రంలో 41 వేల 337 పాఠశాలల్లో 58 లక్షల 66 వేల 786 మంది విద్యార్థులు చదువుతున్నారు. నేను చదువుకున్న ఎస్సీ హాస్టల్‌లో పురుగులు పడ్డ అన్నం, వల్చని చారు కోసం వరుసలో నిలబడి ఆ అన్నం కోసం కొట్లాడుకునేవాళ్లం.

2014 సంవత్సరం కన్నా ముందు అర్ధాకలితో పాఠశాలకు వెళ్లి చదువుకునే దౌర్భాగ్య పరిస్థితి ఉండేది. గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయం వలన సమైక్య రాష్ట్రంలో 249 పాఠశాలలు మాత్రమే ఉండేవి. కానీ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత తెలంగాణ వ్యాప్తంగా 969 గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగింది. భారతరత్న గ్రహీత, ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్‌గారు ఏమి కోరుకున్నారంటే, నాడు స్వాతంత్ర్యం రాక ముందు వారు చదువుకోడానికి పాఠశాలకే రానిచ్చేవారు కాదు. ఎస్సీ, ఎస్టీ, బడుగు బలహీన వర్గాల, మైనారిటీ ప్రజలకు చదువు ఒక్కటే ప్రధానం. కాబట్టి, వాళ్లకు చదువును అందించాలని ఆనాడు వారు ఏ విధంగా ఆలోచించారో, ఆ విద్యా ప్రాధాన్యత నుండి వచ్చే నాగరికత వలన కలిగే సంపద, సుఖాలు, విలాసాలు వదులుకోవచ్చు. కానీ, విద్య వలన కలిగే జ్ఞానాన్ని ఎట్టి పరిస్థితుల్లో వదులుకోకూడదని విద్య లేకుండా వెనుకబడిన వర్గాల్లో ఒక తరాన్ని విద్యావంతులుగా తీర్చిదిద్దగలిగితే చాలు. ఆ తరం అడుగుజాడల్లో మరొక తరం ముందడుగు వేస్తుందని గౌరవ ముఖ్యమంత్రి గారు భావించారు.

అంబేద్కర్‌గారి ఆలోచనా విధానాన్ని అమలు చేస్తున్న వారిలో ఏకైక ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారు. ఆరోజు నేను సన్న బియ్యంతో అన్నం తినలేదు. కానీ, నేటి విద్యార్థులు ప్రతి పాఠశాలలో సన్న బియ్యంతో అన్నం తింటున్నారు. ప్రతి గురుకుల పాఠశాలలో ప్రతి రోజు టిఫిన్, పాలు, గుడ్డు, వారానికి రెండు రోజులు మాంసాహారాన్ని దళిత, బడుగు, బలహీన వర్గాల, మైనారిటీ విద్యార్థులకు అందజేస్తున్నారు. అంటే విద్యార్థులకు చదువుతోబాటు ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమనేది ఈ ప్రభుత్వ లక్ష్యం. చదువు మీద పెట్టిన మొత్తం ఖర్చు కాదు. రేపటి తరానికి పెట్టుబడి అని అప్పుడప్పుడు మంత్రి ఈటల రాజేందర్ గారు అనేక సందర్భాల్లో చెప్తుంటారు. రేపటి తరానికి చదువు ఒక పెట్టుబడిలాగా ముఖ్యమంత్రిగారు భావిస్తున్నారు. విద్యార్థులకు ప్రపంచీకరణకు తగిన స్థాయిలో ప్రామాణిక విద్యను అందించడం కోసం మహాత్మా జోతీరావుపూలే పేరుతో గురుకులాలను తెలంగాణ రాష్ట్రప్రభుత్వం పెద్ద ఎత్తున ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటీ వర్గాల వారు విద్యావరంగా అభివృద్ధి పొందడానికి ప్రత్యేకంగా గురుకుల పాఠశాలలను ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టారు.

2014 సంవత్సరం వరకు ఈ రాష్ట్రంలో 134 ఎస్సీ గురుకుల పాఠశాలలు మాత్రమే ఉండేవి. కానీ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 2,068 పాఠశాలలుగా పెంపొందించడం జరిగింది. గిరిజన విద్యార్థులు చదువుకోడానికి వెళ్దామంటే పాఠశాల ఉండదు. పాఠశాల ఉంటే, వెళ్లడానికి దారి ఉండదు. ఎక్కడికో వెళ్లి చదువుకోలేని పరిస్థితులు ఉండడం వలన గిరిజన విద్యార్థులు చదువుకోలేకపోయేవారు. గిరిజన విద్యార్థుల్లో వెలుగు నింపడం కోసం గతంలో 96గా ఉన్న గురుకులాలను 2021 సంవత్సరం నాటికి 133 గిరిజన గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లోని ఆడపిల్లలు చదువుకోవడానికి గతంలో సౌకర్యాలు లేవు. నేడు గురుకుల పాఠశాలలు ప్రారంభించారు. గతంలో గిరిజన పిల్లలు రెండు లేక మూడు తరగతులు చదివి మధ్యలోనే చదువు ఆపేసేవారు. ఇప్పుడు దళిత వాడల్లోని ఏ ఇంటికి వెళ్లి ఏం చదువుతున్నావు బిడ్డా అని అడిగితే, నేను పీజీ చేశాను, బీటెక్ చేశాను, ఎమ్‌టెక్ చేశానని ఎంతో గర్వంగా చెప్తున్నారు. మా జీవితాల్లో వెలుగులు నింపడం కోసం గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకున్న గొప్ప నిర్ణయం ద్వారా అంబేద్కర్ గారి ఆలోచనా విధానం అమలు అవుతుంది.

తొలిసారి ఈ రాష్ట్రంలో 53 మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలను ప్రారంభించుకున్నాం. ఈ గురుకులాల్లో చదువుకున్న 189 మంది దళిత, గిరిజన విద్యార్థులు ఎమ్‌బీబీఎస్ సీట్లను, 170 మంది విద్యార్థులు బీడీఎస్ సీట్లను సాధించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర కీర్తిని ఆ విద్యార్థులు పెంచడమే కాకుండా తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ విద్యా వికాసం కోసం చేసిన కృషిని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా గుర్తించి ఇందుకు నిదర్శనంగా తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే తొలిసారిగా ఎస్టీ బాలుర న్యాయ విద్యా పాఠశాలను సంగారెడ్డిలో ఏర్పాటు చేసుకున్నాము. దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యను అభ్యసించడం కోసం ఎస్సీ దళిత బిడ్డల కోసం విదేశాలకు వెళ్లి చదువుకోవడం కోసం మా దగ్గర డబ్బులు ఉండవు. అందుకు సంబంధించిన వనరులు కూడా ఉండవు. కానీ, మాకు స్వప్నం మాత్రమే ఉంటుంది. బలమైన ఆశ ఉంటుంది. 2014 సంవత్సరం కన్నా ముందు విదేశాలలో చదువుకునే అవకాశం మాకు లేదు. కానీ, గౌరవ ముఖ్యమంత్రిగారి ప్రయత్నం వలన, వారి విధి విధానాల ద్వారా రూ.20లక్షల ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్ ద్వారా మా విద్యార్థులు విదేశాలకు వెళ్లి చదువుకునే అవకాశం దక్కింది. మా దళిత విద్యార్థులు 621 మంది విదేశాలలో చదువుతున్నారు. ఇది ఒక గొప్ప విజయంగా ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను.

మలావత్ పూర్ణ అనే గిరిజన బిడ్డ ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించింది అంటే, అది కేవలం ముఖ్యమంత్రిగారి సహకారంతోనే. ముఖ్యమంత్రిగారు గొప్ప చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్నారు. దళితుల ఆత్మ గౌరవాన్ని పెంచే విధంగా, దళితులు ఆత్మ గౌరవంతో, ఆత్మాభిమానంతో ఉండే

విధంగా హైదరాబాదు నగర నడిబొడ్డులో డా.బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నందుకు, ఇది దళితుల మీద వారికి ఉన్న ప్రేమకు నిదర్శనంగా నేను భావిస్తున్నాను. మొన్నటి బడ్జెట్‌లో దళితుల ఎంపవర్‌మెంటు కోసం వెయ్యి కోట్ల రూపాయలను కేటాయించడం, మేము సాధికారత సాధించడం కోసం, మేము అనేక రంగాల్లో ఆర్థికంగా ఎదగడం కోసం వారు తీసుకున్న నిర్ణయానికి మా దళితుల పక్షాన వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గతంలో మెడికల్ కళాశాలలు తక్కువగా ఉండేవి. కానీ, మన రాష్ట్రం ఏర్పడిన తరువాత ఐదు మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఉదాహరణకు మహబూబ్‌నగర్, సిద్ధిపేట, సూర్యాపేట, నల్గొండ జిల్లాల్లో ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఇది చాలా శుభ పరిణామంగా నేను భావిస్తున్నాను. మా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కూడా ఒక వైద్య కళాశాలను ఏర్పాటు చేయాలని ప్రజల నుండి డిమాండ్ ఉంది.

2.00 మ. తప్పకుండా ఏర్పాటు చేయాలని మీ ద్వారా ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. గవర్నరుగారు తన ప్రసంగంలో అనేక అంశాలను మాట్లాడుతూ, కరోనా మహమ్మారి పట్టి పీడిస్తున్నప్పటికీ ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల వల్ల, నిన్ననే మంత్రిగారు ప్రకటించినట్లు విద్యార్థులు భవిష్యత్తు సంపద కాబట్టి వారికి ఏలాంటి ఇబ్బందులు కలుగకూడదని నిర్ణయం తీసుకున్నారు. కరోనా సమయంలో ఆన్‌లైన్ క్లాసులు, డి.డి యాదగిరి న్యూస్ ఛానెల్ ద్వారా విద్యార్థులకు ఎలాంటి విఘాతం కలుగకూడదనే ఉద్దేశంలో సక్రమంగా విద్య కొనసాగాలని డిజిటల్ క్లాసు విధానాన్ని కొనసాగిస్తున్నారు. కొన్ని గ్రామాలను సందర్శించినప్పుడు ప్రభుత్వ పాఠశాలలో అదనపు తరగతులు కావాలని, కంప్యూటర్ లాబ్స్ కావాలని అడుగుతున్నారు. బడ్జెట్‌లో మౌలిక సదుపాయాల కోసం ముఖ్యమంత్రిగారు ఆలోచన చేసి ఏర్పాటు చేస్తున్నందుకు వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నూతన జాతీయ విధానం ద్వారా తెలంగాణ ఉన్నత విద్య హబ్‌గా ఎదగడానికి ప్రపంచస్థాయి విద్యాకేంద్రంగా వృద్ధి సాధించడానికి అపారమైన అవకాశాలు తెలంగాణ రాష్ట్రానికి ఉన్నాయి. గవర్నరు శ్రీమతి తమిళిసై సౌందర్య రాజన్‌గారు ఈ అంశంపై బడ్జెట్ ప్రసంగంలో ప్రశంసించారు.

హైదరాబాద్ ఫార్మాహబ్‌గా, ఐ.టి.హబ్‌గా కేటీఆర్‌గారి నేతృత్వంలో బ్రహ్మాండంగా బయెటెక్నాలజీ హబ్‌గా కూడా ఖ్యాతి గడించినందుకు గౌరవ మంత్రిగారిని అభినందిస్తున్నాను. నాటి ఎం.పి. నేటి ప్రణాళికా బోర్డ్ వైస్‌ఛైర్మన్‌గారు చొప్పదండి నియోజకవర్గంలో రుక్మాపూర్ గ్రామంలో సైనిక పాఠశాలను గతంలో మంజూరు చేశారు. వరంగల్‌లో కూడా సైనిక్ పాఠశాల బ్రహ్మాండంగా ఉన్నది. ఈ రాష్ట్రంలో శిక్షణ పొందుతున్నందుకు దళిత, బడుగు బలహీన వర్గాల పిల్లలందరూ అద్భుతంగా సైనిక ఆఫీసర్లుగా ఎదుగుతున్నారు. అక్కడకు వెళితే చాలా సంతోషంగా ఉంటుంది. రేపటి తెలంగాణ భవిష్యత్తు గొప్పగా తీర్చిదిద్దబడుతుందని తెలియజేస్తున్నాను. మేము గ్రామాలను దాటి చదువుకోవడానికి వచ్చేవాళ్లము కాదు. గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయాల కారణంగా ఢిల్లీ విశ్వవిద్యాలయాలలో, హార్వర్డ్ విశ్వవిద్యాలయం లండన్, అమెరికాకు వెళ్లి చదువుకోగలిగే గొప్ప అవకాశాలు ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్‌ల ద్వారా రాష్ట్రవిద్యార్థులకు వస్తున్నాయి. నిరుపేద విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ ఇచ్చి చదువుకోవడానికి గొప్ప అవకాశాన్ని ప్రభుత్వం కలుగజేస్తున్నది. మా నియోజకవర్గంలో గంగాధర మండలం కొడిమేల మండలంలో ఒక డిగ్రీ కాలేజీ మంజూరు చేయాలని గతంలో ప్రభుత్వానికి గౌరవ మంత్రిగారికి నివేదించాము. రామడుగులో ఒక జూనియర్ కళాశాల మంజూరు చేయాలని కోరాము. చొప్పదండికి ఒక ఐఐఐటి కాలేజీ కావాలని అడిగాము. రానున్న రోజులలో తప్పకుండా పూర్తి చేయాలని కోరుతున్నాను. కొడిమేల మండలంలో ఉన్న విద్యార్థులు జగిత్యాలకు వెళ్లాలంటే సుమారుగా 25 కిలోమీటర్లు ఉంటుంది. ఆడపిల్లలు చదువుకోవడానికి ఇబ్బంది అవుతుంది కాబట్టి ఈ విషయాన్ని ఆలోచించవని మంత్రిగారిని విజ్ఞప్తి

చేస్తున్నాను. గతంలో చొప్పదండి నియోజకవర్గ కేంద్రానికి ఒకటి స్టేడియం మంజూరు చేశారు. కానీ, ఎందుకో అక్కడ పనులు జరగడం లేదు. త్వరలోనే పనులు జరిగేట్లుగా చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్‌లు ఎంత మంది పొందారో ప్రజలకు కూడా సభ ద్వారా తెలియాలి. 1684 మంది మైనారిటీ విద్యార్థులకు రూ.290 కోట్లు, 1082 మంది బి.సీ విద్యార్థులకు రూ.1752 కోట్లు, 180 మంది ఎస్.టి. విద్యార్థులకు రూ.27.78 కోట్లు, 623 మంది ఎస్.సి.విద్యార్థులకు రూ.100.8 కోట్లు మంజూరు చేశారు. ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్లలో అంబేద్కర్ స్టడీ సర్కిళ్లు, బి.సి. స్టడీ సర్కిళ్లు ఏర్పాటు చేయడం జరిగింది. నిరుద్యోగ యువతకు స్కిల్స్ అండ్ డెవలప్‌మెంట్ కోచింగ్‌కు వెళ్లి చదువుకునే స్తోమత ఉండదు. అటువంటి వారికి ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్లలో ఈ స్టడీ సర్కిళ్లను ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చి తద్వారా అనేకమంది యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడం జరిగింది. డిఎస్ఇ పెట్టబోతున్నామని గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు. పాఠశాలలో అరకొరగా టీచర్లు ఉన్నారు. దీని ద్వారా అనేక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. గురుకుల పాఠశాలల స్వంత భవనాలకు సంబంధించి మా నియోజకర్గంలో ల్యాండ్స్ ఉన్నాయి. స్వంత భవనాలను ఏర్పాటు చేస్తే బాగుంటుంది. నిరుద్యోగులైన యువతకు ఉపాధి ఇస్తూ ప్రైవేటు పాఠశాలలను నడుపుతున్నారు. శ్రీచైతన్య, నారాయణ లాంటి స్కూళ్లతోపాటుగా జి.ఓలు ఉన్నాయి. తద్వారా వారికి కొంత అన్యాయం జరుగుతుంది. బడ్జెట్ స్కూళ్ల కోసం సపరేట్ క్యాటగిరిని ఏర్పాటు చేసి న్యాయం చేయాలని కోరుతున్నాను. కరోనా వల్ల పాఠశాలలన్నీ మూతపడినందున ప్రైవేటు పాఠశాలలోని టీచర్లకు ప్రభుత్వం ఏమైనా సహాయం చేస్తే బాగుంటుందని కోరుతున్నాను. బొమ్మలమ్మగుట్ట తెలుగుభాషకు ప్రాచీనమైన కందపద్యం ఉన్నది. దానిని, ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టును, మిడ్‌మానేరును కూడా పర్యాటక స్థలాలుగా కేటాయిస్తే బాగుంటుందని తమరి ద్వారా ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఏప్రిల్ 27వ తారీఖు నుంచి జూన్ 4వ తారీఖు వరకు కొండగట్టు ఆంజనేయ దేవస్థానానికి జయంతి ఉత్సవాలు జరుగుతాయి. భక్తుల కొంగుబంగారంగా కోరిన కోరికలు తీర్చే అంజన్న అని అందరూ అంటుంటారు. ముఖ్యమంత్రి గారు ఇటీవలే తప్పకుండా ఈసారి కొండగట్టు ఆంజనేయ దేవస్థానానికి వస్తామని చెప్పారు. తమరి ద్వారా సభ ద్వారా మంత్రులు, సభ్యులందరిని ఆహ్వానిస్తున్నాము. అందరూ వచ్చి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆశిస్తున్నాను.

మా నియోజకవర్గంలో అనేక ఇరిగేషన్ పనులు జరిగాయి. కొన్ని పనులు పెండింగులో ఉన్నాయి. నాలుగు ఎఫ్ఎఫ్‌సి క్రాసింగ్స్ అదే విధంగా నారాయణ్‌పూర్ పోతారంకు సంబంధించిన కుడి, ఎడమ కాలువ పనులు, కొన్ని లిఫ్ట్‌లు కూడా మంజూరు చేయాలన్న ప్రతిపాదన ప్రభుత్వం వద్ద ఉన్నది. వాటిని కూడా మంజూరు చేస్తే మా నియోజకవర్గంలో ఇరిగేషన్ సమస్యలన్నీ పూర్తిగా తీరుతాయని తెలియజేస్తున్నారు. మా నియోజకవర్గంలో కొన్ని రోడ్లు పెండింగులో ఉన్నాయి. వాటికి పరిష్కారం త్వరలోనే చేస్తారని భావిస్తూ పద్దుల మీద మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

2.10 మ. **శ్రీ ఒడితెల సతీష్ కుమార్ (హుస్నాబాద్) :-** హయ్యర్ ఎడ్యుకేషన్, టెక్నికల్ ఎడ్యుకేషన్ పద్దుల మీద మాట్లాడే అవకాశమిచ్చిన గౌరవ స్పీకర్ గారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఇంతకుముందు స్కూల్ ఎడ్యుకేషన్ గురించి మా మిత్రుడు మాట్లాడటం జరిగింది. దీంట్లో హయ్యర్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి మొదటిది ఇంటర్మీడియెట్. బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియెట్ ఎడ్యుకేషన్‌లో ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ క్లాసెస్ తీసుకోవడం జరుగుతుంది. ప్రభుత్వ పరిధిలో మొత్తం 404 జూనియర్ కాలేజీలు ఉండగా దాంట్లో 4 ఒకేషనల్ కాలేజీలు, 35 ఎయిడెడ్ కాలేజీలు ఉన్నాయని చెబుతున్నారు. అదేవిధంగా కన్వెన్షనల్ కోర్సులలో ప్రతి సంవత్సరం ఏదో విధంగా

అభివృద్ధి జరుగుతుంది కాబట్టి అభివృద్ధికి అనుగుణంగా చదువు చెప్పాలి. దాని ప్రకారంగా కన్వెన్షనల్ కోర్సులను తీసుకుని 175 కాలేజీలలో Engineering Technology, Agriculture, Home Science, Paramedical, Business & Commerce and Humanities వంటి కోర్సులు బోధిస్తున్నారు. ఆ విషయాన్ని మనందరం గమనించాలని మరొక్కసారి తెలియజేసుకుంటున్నాను. జూనియర్ కాలేజీల్లో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న వారి జీతాలు పెంచుకుంటూ వస్తున్నారు. వారందరూ పిల్లలకు విద్యాబోధన అందిస్తున్నారు. మన రాష్ట్రం మొత్తం మీద 1560 ప్రైవేటు జూనియర్ కాలేజీలు ఉన్నాయి. అవే కాకుండా కెజిబివి మోడల్ స్కూల్స్ మరియు పదవ తరగతి వరకు చెబుతున్న ఇతర ప్రైవేటు స్కూల్స్ అన్నింటికి ఇంటర్మీడియెట్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ అనుసంధానం చేసి మొత్తం 2,723 జూనియర్ కాలేజీలుగా రూపొందించి నిర్వహించడం జరుగుతున్నది.

ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో ట్యూషన్ ఫీజుకి సంబంధించి పాత జి.ఓ. ప్రకారమే నడుస్తున్నది. దానికి కొత్త జి.ఓ. అమలు చేసి విద్యాభ్యాసం మరింత మెరుగుపరిచే విధంగా చేయాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. అలాగే మన దగ్గర డిగ్రీ కాలేజీల్లో అడ్మిషన్లకు సంబంధించి ఆన్‌లైన్ ద్వారా అడ్మిషన్ తీసుకునే విద్యార్థులకు దోస్త్ అనే పోర్టల్‌ని ఇంట్రడ్యూస్ చేయడం జరిగింది. ఇది వరకు డిగ్రీ కాలేజీలలో అడ్మిషన్ అంటే మా కాలేజీకి రావాలి, మా దగ్గరే చదవాలని ఇంటింటికి తిరిగేది. ఆ విషయం ప్రభుత్వం దృష్టికి రాగానే వెంటనే దోస్త్ పోర్టల్‌ని ప్రవేశపెట్టి ఆన్‌లైన్‌లో అడ్మిషన్లు జరగాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగింది.

మన రాష్ట్రంలో దాదాపు 123 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు ఉన్నాయి. ఈ కాలేజీలల్లో NAAC ద్వారా గుర్తింపు పొందిన కాలేజీలు 66 ఉన్నాయని మీ అందరికీ సవినయంగా తెలియజేసుకుంటున్నాను. ముఖ్యంగా స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ద్వారా గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీలు, ఇంజనీరింగ్ కాలేజీలను కూడా అనుసంధానం చేసుకుంటూ యూనివర్శిటీల ద్వారా ఇంజనీరింగ్ కాలేజీలను కూడా ప్రతిసారి పర్యవేక్షణ చేసుకుంటూ ఉండటం జరుగుతోంది. టెక్నికల్ ఎడ్యుకేషన్‌లో మన రాష్ట్రానికి 54 గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీలు, ఒకటి ఎయిడెడ్ కాలేజీ, 9 అన్‌ఎయిడెడ్ కాలేజీలు, రెండు షిఫ్ట్ ద్వారా నడిచే కాలేజీలలో మొత్తం 30,760 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీలలో అధిక ఫీజుల గురించి చాలా మంది విద్యార్థులు రిక్వెస్ట్ చేయడం జరుగుతోంది. పాత జి.ఓ. ప్రకారమే ఫీజు వసూలు చేయవలసి ఉంది. ప్రభుత్వం తగిన శ్రద్ధ చూపించి, పాలిటెక్నిక్ కాలేజీలలో సర్వే చేయించి, నిర్ణీత ఫీజు మాత్రమే తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేసుకుంటున్నాను. ప్రత్యేకంగా ఇంజనీరింగు కాలేజీలకు సంబంధించి ప్రతి 3 సంవత్సరాలకు ఒకసారి AFRC ద్వారా ఫీజులను పెంచుకుంటూ వెళతారు. ఇంటర్మీడియెట్, పాలిటెక్నిక్ కాలేజీలకు ఆ విధమైన పరిస్థితి లేదు కాబట్టి తప్పకుండా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని తెలియజేసుకుంటున్నాను.

తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నాయకత్వంలో ఇంజనీరింగ్ కాలేజీలు, ఫార్మసీ కాలేజీలు, ఎం.బి.ఏ, ఎం.సి.ఏ కాలేజీల్లో టెక్నికల్ ఎడ్యుకేషన్ విభాగం ద్వారా విద్యాభ్యాసం జరుగుతోంది. ఇందులో మౌలిక సదుపాయాలు, తగిన సౌకర్యాలు ఏ విధంగా ఉన్నాయని ప్రత్యేకంగా ఒక కమిటీని ఏర్పాటు చేసి, ఆ కమిటీ ద్వారా అన్ని కాలేజీలను వెరిఫై చేయడం జరిగింది. దాంట్లో జెన్‌టియు చాలా పెద్ద పాత్ర వహించిందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అక్రిడిటేషన్ ఇవ్వడానికి గాని, అదేవిధంగా ప్రతి సంవత్సరం యూనివర్శిటీ ద్వారా మనకు రావలసిన Affiliationలో కూడా ఎక్కడెక్కడ సీట్లు తక్కువ చేయాలి, టెక్నికల్ ఎడ్యుకేషన్ బాగుందా, లేదా అనే విషయంలో చాలా శ్రద్ధ వహించిందని తెలియజేస్తున్నాను. ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో ఏ టెక్నికల్ ఎడ్యుకేషన్ చూసినా బ్రహ్మాండంగా అన్ని రకాల సదుపాయాలతో, అడ్వాన్స్

కోర్సులతో ముందుకు సాగుతున్నాం. Council for Higher Education వాళ్లు ఎడ్యుకేషన్ స్కీమ్‌లలో అన్ని ఎంట్రన్స్ ఎగ్జామినేషన్స్‌ను కండక్ట్ చేయడం జరుగుతోంది. EAMCET గాని అలాగే పాలిటెక్నిక్ కాలేజీ నుంచి ECET పాసైన వారికి గాని, వివిధ లా కోర్సులు, అగ్రికల్చర్ కోర్సులు వంటి వివిధ కోర్సులలో జాయిన్ అవడానికి ప్రతి సంవత్సరం కూడా ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ కండక్ట్ చేసి, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వం ముందుకు వెళుతున్నది.

ముఖ్యమంత్రి గారు పోయిన సంవత్సరం నా నియోజకవర్గంలో 30 నుంచి 50 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయడం జరిగింది. District Medical and Health Organisation (DMHO) నుంచి Diploma in Child Health (DCH)కి కన్వర్ట్ చేయాలని పలుమార్లు గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకురావడం జరిగింది. తప్పకుండా ఆ విషయంలో ఆలోచన చేయాలని మరొక్కసారి మనవి చేసుకుంటున్నాను. ఇదేకాకుండా స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం క్రింద విద్యాభ్యాసం చేస్తున్న వారే కాకుండా పారిశ్రామిక విభాగంలో శిక్షణ ఇచ్చే విధంగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లి చాలా మంది విద్యార్థులకు ఐ.టి.లో గాని కమ్యునికేషన్ స్కిల్‌లో గాని, ఎంట్రప్రెన్యువర్ షిప్, టెక్నికల్ స్కిల్, లైఫ్ స్టైల్‌లో ముందుకు తీసుకువెళ్లే విధంగా ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని తెలియజేసుకుంటూ హయ్యర్ ఎడ్యుకేషన్ మరియు టెక్నికల్ ఎడ్యుకేషన్‌కి పెట్టిన పద్దులను తప్పకుండా అనుమతించాలని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతూ, నాకు ఈ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. జై తెలంగాణ.

(గౌరవ డెప్యూటీ స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

శ్రీ ఎం. రఘునందన్ రావు (దుబ్బాక):- ధన్యవాదాలు అధ్యక్షా. గౌరవ విద్యాశాఖ మంత్రి గారికి సంబంధిత ప్రతిపాదిత బడ్జెట్‌లో తమరి ద్వారా కొన్ని విజ్ఞప్తులు తెలియజేస్తున్నాను. నా నియోజకవర్గం సిద్దిపేట, మెదక్ జిల్లాల్లో విస్తరించి ఉన్నది. మెదక్ జిల్లా పరిధిలో వచ్చే చేగుంట మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ప్రతిపాదన గత 5 సంవత్సరాలుగా రెండు అడుగులు ముందుకి, మూడు అడుగులు వెనుకకి పోతూ ఉన్నట్లుంది. అక్కడ జూనియర్ కళాశాల ప్రస్తుతం ఎగ్జిస్టెన్స్‌లో ఉంది. దానిలో కొన్ని గదులను ఇచ్చి డిగ్రీ కళాశాల నిర్వహించుకోవడానికి గతంలో పలుమార్లు శాసన సభ్యులుగా పని చేసిన పెద్దలకు వినతులు ఇవ్వడం జరిగింది. దయచేసి తమరి ద్వారా విద్యా శాఖ మంత్రి గారికి చేసే విజ్ఞప్తి ఏమిటంటే, చేగుంట నేషనల్ హైవే పైన ఉంటుంది. తుప్రాన్, గజ్వేల్, మెదక్, రామాయంపేట లాంటి నేషనల్ హైవే మీద ఉన్న అనేక మండలాలకు మధ్యలో కేంద్రీకృతమైన ప్రాంతం అది. కొంత పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన ప్రాంతం. విద్యార్థులు డిగ్రీ కళాశాల కోసం మెదక్ లేదా తుప్రాన్ వరకు వెళ్లవలసి ఉంటుంది. చేగుంట మండల కేంద్రంలో ఒక డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఈ సంవత్సరం ప్రతిపాదించిన బడ్జెట్‌లో విద్యా రంగానికి, మౌలిక వసతుల కల్పనకు పెద్ద మొత్తంలో డబ్బులు కేటాయించినట్లు కనబడుతోంది. స్వామి వివేకానంద గారు చెప్పినట్లు "The destiny of a nation is decided in the four walls of a class room". మంచినీళ్ల కోసం, వ్యవసాయం కోసం, కరెంటు కోసం ప్రతిపాదనలు గత బడ్జెట్‌లో బాగా కేటాయించి, ఈ సంవత్సరం విద్య కోసం బడ్జెట్‌లో నిధులు ఎక్కువగా కేటాయించడం జరిగింది. కాబట్టి తమరి ద్వారా మంత్రి గారికి చేసే విజ్ఞప్తి ఏమిటంటే, ఇప్పటికే చాలా చోట్ల తరగతి గదుల పై పెచ్చులు ఊడిపోతున్నాయని, కొన్ని సందర్భాలలో విద్యార్థుల మీద పై పెచ్చులు పడి గాయాలవుతున్నాయనే విషయాన్ని దినపత్రికలలో చూసినప్పుడు చిన్న పిల్లల విషయంలో కొంత బాధ కలుగుతుంది అధ్యక్షా. కాబట్టి ఈ మౌలిక వసతుల కల్పనలో ఎక్కడైతే అదనపు పాఠశాలలు అవసరముందో, ఎక్కడైతే పాఠశాలలు కూలిపోయే స్థితిలో ఉన్నాయో ఆ భవనాల నిర్మాణానికి నిధులు కేటాయించవలసిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

2.20 మ. అలా కాకుండా కాంపౌండ్ వాల్స్ కట్టడానికి, ఇతరత్రా వినియోగించడం వల్ల కొంత దుర్వినియోగం

జరుగుతుంది కాబట్టి మొదటి ప్రాధాన్యత క్రమంలో అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం నిధులను ఉపయోగిస్తే బాగుంటుంది.

హైస్కూల్స్ విషయానికి వస్తే, చాలా పాఠశాలల్లో గణనీయంగా శౌచాలయాల నిర్మాణం జరిగినప్పటికీ ఇంకా కొన్ని హైస్కూల్స్‌లో జరగాల్సి ఉంది. గర్ల్ స్టూడెంట్స్ ఎక్కువ ఉన్న పాఠశాలల్లో టాయిలెట్ వసతులు పూర్తి స్థాయిలో ఏర్పాటు కాలేదు. నిర్మాణాలు జరిగినప్పటికీ పైన వాటర్ ట్యాంకు ఏర్పాటు చేయకపోవడం, నీటి సరఫరా లేక శౌచాలయాల నిర్వహణ ఇబ్బందిగా కనబడుతోంది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఏమంటే, స్కూల్స్‌లో పని చేస్తున్న స్కావెంజర్స్‌ని తొలగించడం. ఆ పదం వాడడం అమానవీయమని అనుకుంటున్నాను. అమానవీయమని అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నాయి. స్వతంత్ర భారతావనిలో స్కావెంజర్ అనే పదం వాడడం కొంచెం ఇబ్బందికరంగా ఉందని ముఖ్యమంత్రి గారు మాట్లాడడం దినపత్రికలలో చూశాను. కానీ పేరు ఏదైనప్పటికీ, స్కావెంజర్స్‌ని పాఠశాలల నుంచి తొలగించడం వల్ల టాయిలెట్స్, శానిటేషన్‌కు సంబంధించి ఇబ్బంది వస్తోంది. ఎందుకంటే వాళ్లను తొలగించిన తర్వాత వాట్ నెక్స్ట్ అనే ప్రశ్న ఉత్పన్నం అయినప్పుడు, గ్రామ పంచాయతీలో పని చేస్తున్న ఒక పారిశుద్ధ్య కార్మికున్ని రెగ్యులర్‌గా పాఠశాలకు పంపించాలనే విషయాన్ని గౌరవ మంత్రులు, ఆయా జిల్లాలకు ప్రాతినిధ్యం వహించే వాళ్లు వివిధ సందర్భాలలో చెబుతున్నారు. కానీ ఆచరణలోకి వచ్చినపుడు, గ్రామ పంచాయతీల నుంచి పంపబడిన వాళ్లు కేవలం పాఠశాలలో ఊడవడం, తుడవడం, క్లీనింగ్ వరకే ఉపయోగపడి, శౌచాలయ పని చేయడానికి ఇబ్బంది పడుతున్నారు. అది మా పని కాదు, ఆ పని మేము చేయం అని చెప్పడం వల్ల బాగా ఇబ్బంది అవుతోంది కాబట్టి గౌరవ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు అయినప్పటికీ ఈ పదం వాడడం మంచిది కాదనుకుంటే పేరు మార్చండి, పదం మార్చండి కానీ పర్మనెంటుగా పాఠశాలల్లో పారిశుద్ధ్య పనులు చేయడానికి గతంలో ఏవిధంగానైతే మూడు వేలు ఇచ్చి పెట్టుకున్నామో దాన్ని అవసరమనుకుంటే ఆరు వేలు లేదా ఏడు వేలకు పెంచి పని చేసేలా చూడండి. గతంలో హైస్కూల్స్‌లో రూ.2500 లకు పని చేసిన మూడు వేల మంది ప్రస్తుతం ఉపాధి కోల్పోయిన వాళ్లను తిరిగి ఐడెంటిఫై చేస్తామా లేక వేరే పేరుతో ఏర్పాటు చేద్దామా అన్నది ఆలోచన చేయండి. మానవతా దృక్పథంతో పేరు మార్చి ఇంకొక ఉద్యోగిని ఏర్పాటు చేసి పాఠశాలల్లో పారిశుద్ధ్యం కోసం గతంలో ఉన్న రీతిగా ఏర్పాట్లు చేసి, పరిస్థితులు మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని గౌరవ మంత్రిగారికి, గౌరవ ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

పాఠశాలలకు సంబంధించి ఇంకొక ఇబ్బంది వస్తోంది. ఈ మధ్య ప్రతి గ్రామంలో పల్లె ప్రకృతివనం పేరిట పార్కులు, వాకింగ్ ట్రాక్స్ గ్రామ పంచాయతీలు చేపడుతున్నాయి. అయితే మేజర్ గ్రామ పంచాయతీలు గ్రామ మధ్యలో కానీ, గ్రామానికి దూరంగా కానీ స్థలాలు అందుబాటులో లేమనే సాకు చూపిస్తూ, ఎక్కడైతే పెద్ద హైస్కూల్స్ ఉండి, మంచి కాంపౌండు వాల్ ఉండి బాగా నిర్వహించబడుతున్నాయో, ఎలాగూ కోవిడ్ పాండెమిక్ సిచ్యుయేషన్‌లో స్కూల్స్ నడవడం లేదనుకుంటున్నారో ఏమో, ఆ సంబంధిత గ్రామ సర్పంచులు పల్లె ప్రకృతి వనాలను తీసుకొచ్చి ఆ స్కూల్ కాంపౌండులో పెడుతున్నారు. దాని వల్ల విద్యార్థులు క్రీడల కోసం, శారీరక దారుఢ్యం కోసం పాఠశాల ఆవరణలో ఉండే మైదాన ప్రాంతాన్ని ఉపయోగించుకోవడానికి నీలు లేకుండా పోతోంది. కాబట్టి భవిష్యత్తులో పల్లె ప్రకృతి వనాలను పాఠశాలల ఆవరణలో నిర్మించకుండా సంబంధిత డిఇఓలకు, జిల్లా కలెక్టర్లకు తగు ఆదేశాలు ఇవ్వాలని గౌరవ మంత్రి గారికి మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

అన్ని రకాలుగా గ్రామాలు డెవలప్ అవుతున్నపుడు, ముందుగా గ్రామాలలో మనకు బేసిక్‌గా కావలసింది ఎడ్యుకేషన్. ఉచిత నిర్బంధ విద్యను 14 సంవత్సరాల వరకు అందించాలనే భారత రాజ్యాంగం కల్పించిన హక్కు ప్రకారం చాలా వరకు గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థులకు

విద్యనందించడానికి ఉపాధ్యాయులు తోడ్పడుతున్నారు. కానీ దురదృష్టవశాత్తు చాలా సంవత్సరాలుగా డిఎస్‌సి లేకపోవడం, కొన్ని గ్రామాలలో ఉపాధ్యాయుల సంఖ్య తగ్గిపోయి, విద్యా వాలంటీర్లు, ఇతర ప్రైవేటు టీచర్సుని పెట్టడం వల్ల అక్కడ నాణ్యతా ప్రమాణాలు తగ్గిపోతున్నాయి కాబట్టి తమరి ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి, గౌరవ విద్యాశాఖ మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. గతంలో ఏ రకంగానైతే ప్రభుత్వాలు ప్రతి ఏటా డిఎస్‌సి నిర్వహిస్తూ వచ్చాయో, అదే మాదిరిగా దానికి ఒక క్యాలెండర్ పెట్టి ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయాలి. విద్యా ప్రమాణాలు పెరగాలంటే 40:1 రేషియోలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల నియామకాలను పెంచే ప్రక్రియను కొంచెం వేగవంతం చేయాలని గౌరవ విద్యాశాఖ మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. గతంలో జరిగిన ఒక డిఎస్‌సి సందర్భంగా టిఆర్‌టి ఉపాధ్యాయులకు సంబంధించి కొన్ని పర్సనల్ అబ్లిగేషన్స్ వచ్చాయని సుమారు 250 మంది టిఆర్‌టి ఉపాధ్యాయులు ఎవరైతే ఉన్నారో వారిని వివిధ కారణాల చేత ప్రక్కన పెట్టడం జరిగింది. గత మూడు, నాలుగు సంవత్సరాలుగా అవకాశాలు రాక, టిఆర్‌టి కోసం ఎగ్జాము రాసి ఉద్యోగాలు రాక ఇబ్బంది పడుతున్నారు కాబట్టి ఆ ప్రత్యేకమైన కేసులన్నింటికీ ఒక ఆరు మాసాల వ్యవధి పెట్టి, ఒక ప్రత్యేక అధికారిని ఏర్పాటు చేసి, అక్కడ ఉండే సమస్యలన్నీ పరిష్కరించి, if they are eligible, దయచేసి వారికి ఉపాధి అవకాశం కల్పించాలని కోరుతున్నాను. దాని వల్ల విద్యారంగం మరింత మెరుగవుతుంది. ఉపాధ్యాయుల నియామకం జరిపినప్పుడే విద్యార్థికి సరైన శిక్షణ లభిస్తుందని గౌరవ విద్యాశాఖ మంత్రి గారికి సూచిస్తున్నాం.

ప్రతి నియోజకవర్గం కేంద్రంలో ఒక ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలను ఏర్పాటు చేస్తామని గతంలో గౌరవ ముఖ్యమంత్రి గారు హామీ ఇచ్చి ఉన్నారు. వెనుకబడిన మా దుబ్బాక లాంటి నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతం ఎక్కువగా ఉంది కాబట్టి మొదటి ప్రాధాన్యతనిచ్చి ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. పట్టణ ప్రాంతంగా ఉండి, జిల్లా కేంద్రంగా ఉండి బాగా అభివృద్ధి చెందిన నియోజకవర్గాలలో ఏదో రకంగా, ప్రైవేటుగానో మరో రకంగానో ఇంజినీరింగ్ కాలేజీలు వస్తున్నాయి. కానీ గ్రామీణ ప్రాంతం అధికంగా ఉన్న నియోజకవర్గాలకు మొదటి ప్రాధాన్యతనిచ్చి ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలలను ఏర్పాటు చేయాలి. ప్రతి నియోజకవర్గంలో కాకపోయినా, ముందు గ్రామీణ ప్రాంతాలున్న నియోజకవర్గాలలో ఈ కళాశాలలను ఏర్పాటు చేస్తే విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉంటుందనే విషయాన్ని గౌరవ విద్యాశాఖామంత్రి దృష్టికి తీసుకొస్తున్నాను.

అన్ని రంగాలలో సమకాలీనమైన అభివృద్ధి జరగాలంటే ప్రజల దృష్టి ముందు విద్యవైపు మళ్లాలి. లిటరసీ శాతాన్ని పెంచాల్సిన అవసరముంది. కొత్తగా ఏర్పాటైన తెలంగాణ రాష్ట్రంలో వివిధ రంగాలకు కేటాయింపులు చేస్తూనే, ఈ ఆర్థిక సంవత్సరం బడ్జెటులో విద్యాభివృద్ధిపై దృష్టిసారించినందుకు సంబంధిత మంత్రివర్యులకు అభినందనలు తెలియజేస్తున్నాను. మౌలిక సదుపాయాల కల్పనకు, అదనపు గదుల నిర్మాణానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

వైద్య రంగానికి సంబంధించి గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక మాట చెప్పారు. ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ప్రస్తుతం ఉన్నటువంటి 30 పడకల ఆసుపత్రిని, గ్రామీణ వైద్య కేంద్రాలను అప్‌గ్రేడ్ చేస్తామన్నారు. ప్రతి నియోజకవర్గ కేంద్రలో ఒక వంద పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేసి, మెరుగైన వైద్య సేవలు కల్పిస్తామనే ప్రతిపాదనను ప్రభుత్వం ప్రజల ముందు ఉంచింది. దాంట్లో భాగంగా అనేక నియోజకవర్గ కేంద్రాలలో వంద పడకల ఆసుపత్రుల నిర్మాణం కొనసాగుతోంది, అది సాగుతూనే ఉంది, ఇది బాధాకరమైన విషయం. మూడు సంవత్సరాలు దాటినా ఇంకా వంద పడకల ఆసుపత్రుల నిర్మాణం సాగుతూనే ఉంది. వాటి నిర్మాణం మూడు సంవత్సరాలు, ఐదు సంవత్సరాల పాటు నత్త నడకన సాగితే, అది వినడానికి కూడా కొంచెం ఇబ్బందిగా ఉంటుంది కాబట్టి, ఆ విషయంపై దృష్టి సారించి వెంటనే ఆ వంద పడకల ఆసుపత్రుల నిర్మాణం పూర్తి చేయాలని వైద్యశాఖ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

30 పడకల ఆసుపత్రి నుంచి 100 పడకల ఆసుపత్రిగా స్థాయి పెంచినపుడు అక్కడ సూపర్ స్పెషాలిటీ డాక్టర్స్ ఉండవలసిన అవసరం వస్తుంది. రెగ్యులర్‌గా చూసే ఇద్దరు, ముగ్గురు డాక్టర్లు కాకుండా ఒక రేడియాలజిస్టు, ఒక గైనకాలజిస్టు, ఒక జనరల్ ఫిజీషియన్.. ఇలా కేటగిరివైజ్‌గా డాక్టర్లుండాలి. అంత పెద్ద ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇచ్చి, సుమారు 40 వేల చదరపు అడుగుల ఆసుపత్రిని కట్టి, కోట్లు వెచ్చించి, నియోజకవర్గాల కేంద్రాలలో వంద పడకల ఆసుపత్రులను నిర్మించాలనే ఒక మంచి లక్ష్యంతో ముందుకు సాగతున్నపుడు, అక్కడకి వచ్చే పేషంట్ల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని, ప్రస్తుతమున్న పోస్టులను పేషంట్ల సంఖ్యకు అనుగుణంగా పెంచాల్సిన అవసరం ఉంటుంది. ఈ మధ్య డెలివరీల కోసం ప్రజలు ప్రైవేటు ఆసుపత్రుల నుంచి ప్రభుత్వ ఆసుపత్రులవైపు మళ్లుతున్నారు కాబట్టి ప్రతి వంద పడకల ఆసుపత్రికి మూడు షిఫ్టులలో పని చేయడానికి ముగ్గురు గైనకాలజిస్టుల అవసరం ఉంటుంది. అదే విధంగా ఒక రేడియాలజిస్టు, ఒక జనరల్ ఫిజీషియన్ కావాలి.

అధ్యక్షా, తమరికి తెలియంది కాదు, మెజారిటీ సభ్యులకు కూడా తెలుసు, గౌరవ మంత్రిగారి దృష్టిలో కూడా ఇది ఉంటుందని అనుకుంటున్నాను. చాలా సంవత్సరాల నుంచి ఒక లక్ష మంది ప్యారామెడికల్ సిబ్బంది వివిధ ఆసుపత్రులలో పని చేస్తున్నారు. గత ఏడాది కరోనా ప్యాండమిక్ సిచ్యుయేషన్‌లో అనేక ఆసుపత్రులలో ప్యారామెడికల్ సిబ్బందిని టెంపరరీ ఉద్యోగాలలో తీసుకోవడం జరిగింది. ప్యారా మెడికల్ సిబ్బంది విషయంలో కేంద్ర ప్రభుత్వం కొన్ని సూచనలు ఇవ్వడం జరిగింది. టెర్మినాలజీ ఛేంజ్ చేయమని, నర్స్ అనే పదాన్ని మార్చమని, ప్యారా మెడికల్ సిబ్బందిని ఇంకొంచెం గౌరవించుకోవాలనే దృక్పథంతో కేంద్ర ఆరోగ్య శాఖ నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి ఇటీవల ఒక సర్క్యులర్ వచ్చింది. చాలీ చాలని వేతనాలతో, రూ.20 వేలతో అనేక సంస్థలలో పని చేస్తున్న ప్యారా మెడికల్ సిబ్బందికి ఇప్పటికీ కూడా ఉద్యోగ భద్రత లేకపోవడమన్నది బాధాకరం. గాంధీ, టిమ్స్‌లతోబాటు అనేక వంద పడకల ఆసుపత్రులు, జిల్లా కేంద్ర ఆసుపత్రులలో పని చేస్తున్న పారా మెడికల్ సిబ్బంది వేతనాలు, ఉద్యోగ భద్రత విషయంలో గౌరవ ముఖ్యమంత్రి గారు దృష్టిసారించి, విద్య వైద్యం పట్ల మనం చేసినటువంటి కేటాయింపులు గ్రామీణ భారతావనికి, పేద ప్రజలకు అందే రీతిలో సంబంధిత శాఖల మంత్రులకు సూచనలు ఇవ్వాలని మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

2.30 మ. మా దుబ్బాక నియోజకవర్గంలో కూడా వంద పడకల ఆసుపత్రిని 2017వ సంవత్సరంలో శంకుస్థాపన చేస్తే అది ఇంకా సాగుతూనే ఉన్నది. కాబట్టి దానిని కూడా సాధ్యమైనంత తొందరగా పూర్తి చేయాలని తమరి ద్వారా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- రఘునందన్‌రావు గారూ ఆల్‌రెడీ 15 నిమిషాలు పూర్తయింది. కాబట్టి త్వరగా పూర్తి చేయండి.

శ్రీ ఎం.రఘునందన్ రావు:- అధ్యక్షా, రెండు నిమిషాలల్లో పూర్తి చేస్తాను. వంద పడకల ఆసుపత్రిని ప్రమోట్ చేస్తునప్పుడు సిబ్బందితో బాటు కొంత మెడికల్ ఎక్విప్‌మెంటు కూడా అవసరముంటుంది. సి.టిస్కాన్‌లు, ఎక్స్‌రేలతోబాటు పారా మెడికల్ సిబ్బందిని కూడా పెంచి వారికి ఉద్యోగ భద్రత కల్పించాల్సిందిగా కోరుతున్నాను. అట్లాగే కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ జారిచేసిన సర్క్యులర్ ప్రకారం అనేక సంస్థలలో పనిచేస్తున్న పారా మెడికల్ సిబ్బంది గౌరవాన్ని పెంచడానికి ప్రస్తుతం వాడుతున్న టర్మినాలజీని మార్చి మరి కొంత మంచి పేర్లను కేంద్రం ఏదైతే ప్రతిపాదించిందో వాటిని ఈ రాష్ట్రంలో కూడా అమలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

ధూప, దీప నైవేధ్యాల పేరిట రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న అమౌంట్ విషయంలో గతంలో మొత్తానికే లేని అనేక గుళ్లు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్న పూజారుల యొక్క సేవలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ధూప, దీప నైవేధ్యాల పేరిట రూ.6000/- ఏదైతే ఇస్తున్నారో దానిని చిన్న గ్రామాలైతే రూ.10 వేలు, పెద్ద గ్రామ పంచాయతీలైతే రూ.15 వేలకు పెంచాలని కోరుతున్నాను. ఎందుకంటే ప్రభుత్వం నుంచి వేతనం వస్తున్నందున దాతలు పూజారులకెందుకు సహాయం చేయాలని గ్రామాలలోని పుణ్యాత్ములు ఆ పని చేయడం మానేశారు. గతంలో అయితే పూజారికి ఎలాంటి

డబ్బులు రావు గనుక ఎంతో కొంత ఇతోధికంగా సహాయం చేసే దాతలు కూడా ప్రస్తుతం ప్రభుత్వం నుంచే ధూప, దీప నైవేద్యాల పేరిట సొమ్ము వస్తున్నదనే ఆలోచనతో దాతలు కూడా పూజారులకు సహాయం చేయడం మానేశారు. కాబట్టి ఎంత చిన్న గ్రామంలోనైనా ప్రభుత్వమిస్తున్న రూ.6 వేలలో సగం ధూప, దీప నైవేద్యాలకు ఖర్చు కాగా మిగతా డబ్బుతో ఆ పూజారుల కుటుంబాలు గడవడం చాలా కష్టమవు తున్నందున దయగలిగిన గౌరవ ముఖ్యమంత్రి గారు గుళ్లు, గోపురాల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ చూపిస్తారనే పేరున్న ముఖ్యమంత్రి గారు పేద పూజారులకు ధూప, దీప నైవేద్యాల పేరిట ఇస్తున్న డబ్బులను రూ.10 వేల నుంచి రూ.15 వేలకు పెంచి ఆ పేద బ్రాహ్మణులందరినీ ఆదుకోవాలని మీద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. లేనిపక్షంలో దాతలు డబ్బులు ఇవ్వక ప్రభుత్వం పెట్టక వచ్చేటటువంటి రూ.2 వేల 500తో వారు వారి కుటుంబాలను నడుపుకోవడం కష్టంగా ఉన్నది.

అంతే కాకుండా అనేక గ్రామాలలో దేవుని పేరు మీద అంటే ఎండోమెంట్ భూముల విషయానికి సంబంధించి అనేక రకాలైన ఇబ్బందులొస్తున్నాయి. ప్రస్తుతం కొత్తగా ధరణి చట్టం వచ్చినందున గతంలో ఏ భూములైతే దేవాలయ భూములుగా గుర్తించబడి, ఆ తరువాత సదరు భూములు అన్యాక్రాంత మయ్యాయో ఆ భూములను తిరిగి ఆయా దేవస్థానాల పేరిట ప్రస్తుతమొచ్చిన కొత్త రెవెన్యూ చట్టం ద్వారానైనా కేటాయించి ఆ దేవాలయాల పునరుద్ధరణ కోసం వాటిని వాడుకోవాలని తమరి ద్వారా సంబంధిత మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. చివరికి దేవాలయ భూములను అమ్మేసి ఆ భూములను ఇతరులకు రిజిస్ట్రేషన్ చేయడంతోబాటు పట్టా మార్పిడి జరిగిన భూములు అనగా ఎండోమెంట్ భూమి అయినా వక్ఫ్ భూమి అయినా ఆ భూములను ఇతరులకు రిజిస్ట్రేషన్ చేయడం చట్టరీత్యా నేరం కాబట్టి ఆ భూములను తిరిగి రెజ్యూమ్ చేసుకొని ధరణి చట్టంలో కొత్త రికార్డు తయారవుతున్నందున అన్యాక్రాంతమైన భూములను తిరిగి ఆ దేవాలయాల పేరిట రిజిస్ట్రేషన్ చేసి ఆ పూజారులను, ఆ వ్యవస్థను మరింత మెరుగ్గా పనిచేసే రీతిలో చూడాలని కోరుతున్నాను.

చివరగా గౌరవ పురపాలక శాఖ మంత్రి గారు సభలోనే ఉన్నారు, వారు భాగ్యనగరంలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బాగా అభివృద్ధి చేస్తున్నారు, రింగ్ రోడ్డు కూడా బాగా అభివృద్ధి అయినందున రింగురోడ్డుకు కనెక్టివిటి ఇస్తూ వేయాల్సిన రోడ్డుకు రేడియల్ రోడ్ల నిర్మాణ విషయంలో కొంత జాప్యం జరుగుతున్నందున భాగ్య నగరంలో ట్రాఫిక్‌జాంలు తగ్గాలంటే కొత్తగా వేసిన రింగ్ రోడ్డు నూటికి నూరు శాతం ప్రజలకు ఉపయోగపడాలంటే ఆ రేడియల్ రోడ్డు కనెక్టివిటీని కొంచెం త్వరగా పూర్తి చేయాలని వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. నేను అయిదు సంవత్సరాల క్రితం ఆసియా ఖండంలోనే అతి పెద్ద పారిశ్రామికవాడగా గుర్తింపు పొందిన పటాన్‌చెరులో నివాసం ఉండేవాడిని. అక్కడ BHEL, BDL, ORDNANCE FACTORIES వంటివి పెద్ద పెద్ద జాతీయ స్థాయి కంపెనీలతోబాటు వేలాది మంది ఐ.టి ఉద్యోగులు అక్కడ పనిచేస్తుంటారు. బీరంగూడ కమాన్ దగ్గరి నుంచి పటేల్‌గూడ, కిష్టారెడ్డిపల్లి నేషనల్ హైవేకి ఒక కనెక్టివిటీ రోడ్డు కోసం ఉదయం మూడు గంటలు, సాయంత్రం మూడు గంటలు ట్రాఫిక్ జామ్ అవుతున్నందున వేలాదిమంది ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి ఐ.టి మరియు పురపాలక శాఖలు రెండు కేటీఆర్ గారివే కాబట్టి ఐ.టి ఉద్యోగులు ఇబ్బందులు పడకుండా వారి సమయం సేవయ్యే రీతిలో చూడాలి. ఎందుకంటే గత ఎన్నికలకు ముందు ఆ రోడ్డు నిర్మాణం పనులు మొదలయ్యాయి. మంత్రిగారు ఉత్సాహవంతులు, వేగంగా పని చేస్తారు కాబట్టి ఆ రోడ్డును తొందరగా పూర్తిచేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

డా.ఎం.సంజయ్ (జగిత్యాల):- అధ్యక్షా, ఈరోజు ఆరోగ్య శాఖ పద్దుపైన మాట్లాడే అవకాశం కల్పించినందుకు ముందుగా తమరికి, గౌరవ ముఖ్యమంత్రి గారికి, గౌరవ మంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఏర్పడిన తరువాత వైద్య రంగంలో ఎన్నో మార్పులొచ్చాయి. మొదటి నుంచి కూడా ఆరోగ్యమే మహాభాగ్యమనే సూక్తి అందరికీ తెలుసు. ఆరోగ్యం బాగుంటేనే

కుటుంబం అన్ని రకాలుగా బాగుంటుంది. మనలాంటి ఒక బీద దేశంలో అందరికీ పూర్తి స్థాయిలో వైద్యం అందకపోయినా మన రాష్ట్రంలో పేదలకు మంచి వైద్యం అందుతున్నది. ముఖ్యంగా మన గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రత్యేక దృష్టి పెట్టి గతంలో తెలంగాణ రాష్ట్రంలోని ఆసుపత్రులలో 17 వేల బెడ్లు మాత్రమే ఉంటే ఇప్పుడు వాటిని 23 వేలా 450కి పెంచడంతోబాటు అదనంగా 25 చోట్ల ఐసీయూలను ఏర్పాటు చేయగా ఇప్పుడు 29 ఇంటెన్సివ్‌కేర్ యూనిట్లను ఏర్పాటు చేయడం జరిగింది.

అదే విధంగా తల్లీ, పిల్లల మీద కూడా ప్రత్యేకమైన దృష్టి పెట్టి ఇంటెన్సివ్ కేర్ యూనిట్లను రెండు రెట్లు ఎక్కువ చేయడం జరిగింది. వీటితోబాటుగా వివిధ ప్రభుత్వాసుపత్రులలో గతంలో కేవలం మూడు డయాలసిస్ సెంటర్లు ఉంటే ఇప్పుడు అదనంగా 46 డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేయడం, దాంట్లో మా జగిత్యాల కూడా ఉన్నది. అందులో మంచి క్వాలిటీ ట్రీట్‌మెంటును అందిస్తున్నారు. అక్కడవాడే వస్తువులు కూడా డిస్‌పోజబుల్ వస్తువులను వాడుతూ ప్రతిరోజు 5వేల మందికి డయాలసిస్ ట్రీట్‌మెంటును అందజేస్తున్నారు. గతంలో కిడ్నీలు ఫెయిల్ అయిన పేషెంట్లు, షుగర్, బిపి వంటివి ఉండి ఇబ్బంది పడుతుంటే చాలా బాధ అనిపించేది. వీరు వారానికి రెండు, మూడు సార్లు ట్రీట్‌మెంట్ కోసం హైదరాబాదుకు వెళ్లడం కష్టతరంగా ఉండేది. ఇప్పుడు ప్రతి జిల్లా కేంద్రంలో డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు కావడం అనేది ముఖ్యమంత్రి గారి ముందు చూపుకు నిదర్శనం. మరీ ముఖ్యంగా పేదలకు బాగా ఉపయోగపడుతున్న ఈ డయాలసిస్ సెంటర్లు చాలా సమర్థవంతంగా నడుస్తున్నాయి. అయినప్పటికీ ఇంకా సరిపోవడం లేదు. కాబట్టి ఇప్పుడున్న డయాలసిస్ సెంటర్లలో ఇంకా మెషినరీ పెంచాలని కోరుతున్నాను.

అదే విధంగా డయాగ్నొస్టిక్ సెంటర్లు గతంలో మ్యాన్యువల్‌గా ల్యాబ్ టెక్నీషియన్లు చేసేవి ఉండేవి. కేవలం కొన్ని ఇన్‌స్టిట్యూషన్‌లలో మాత్రమే ఎక్విప్‌మెంట్‌లు ఉండేవి. కానీ ఇప్పుడు తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్స్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఇవి చాలా చోట్ల ఇప్పటికే ప్రారంభమయ్యాయి. జగిత్యాల జిల్లా కేంద్రంలో కూడా పూర్తి కావచ్చింది. సివిల్ వర్క్స్ పూర్తయ్యాయి. ఎక్విప్‌మెంట్ కూడా దాదాపుగా వచ్చిందని మా DMHO గారు చెప్పారు. ఆ డయాగ్నొస్టిక్ సెంటర్లను కూడా తొందరగా పూర్తిచేసి ప్రారంభించాల్సిందిగా తమరి ద్వారా వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి గారిని కోరుతున్నాను. నేను ఈ మధ్యనే డయాగ్నొస్టిక్ సెంటర్లను పరిశీలించినప్పుడు గమనించిన దాని ప్రకారం చాలా మంచి మెషినరీని అందుబాటులోకి తెచ్చినందుకు ముఖ్యమంత్రి గారికినా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గతంలో కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటు సెంటర్లుగానీ లివర్ ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్లు గానీ హార్ట్ ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్లు గానీ, బోన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ వంటి సెంటర్లు చాలా తక్కువ ఉంటే వీటిని పెంచడమే కాకుండా గతంలో ఎవరైనా కిడ్నీ సమస్యతో బాధపడుతూ కిడ్నీ మార్పిడి చేపించుకోవాలంటే వారి ఫ్యామిలీ సభ్యుల నుంచి ఏర్పాటు చేసుకొని ఆపరేషన్ చేయించుకున్నా దానికి జీవితాంతం మందులు వాడాల్సి ఉంటుంది కాబట్టి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత ఆరోగ్యశ్రీ పథకంలో ఈ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్, లివర్ ట్రాన్స్‌ప్లాంటేస్‌లు పొందుపర్చడంతోబాటు వారి జీవిత కాలం వాడాల్సిన మందులు కూడా ఉచితంగా అందజేయడం జరుగుతున్నది. ఇది చాలా గొప్ప విషయం. గతంలో అయితే అప్పో, సప్పో చేసి కిడ్నీ మార్పిడి చేసుకున్నా మళ్లీ మందులు వాడలేక ఆ ట్రాన్స్‌ప్లాంట్ రిజెక్షన్ అయి కిడ్నీ మరలా ఫెయిలయ్యేది. కాబట్టి ఇంత గొప్ప నిర్ణయాన్ని మన ముఖ్యమంత్రి గారు తీసుకున్నందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అదే విధంగా మన రాష్ట్రంలోని ఎన్నో ప్రభుత్వాసుపత్రులలో బెడ్స్ ఉండేవి, ట్రీట్‌మెంటు జరిగినప్పటికీ అక్కడ సరిగ్గా మనిషిబ్రతుకడానికి ప్రధానంగా అవసరమైన ఆక్సీజన్ ఫెసిలిటీ కూడా ఉండేది కాదు. కానీ ఇప్పుడు మన రాష్ట్రంలోని ప్రభుత్వాసుపత్రులలో 9 వేల 800 బెడ్స్‌కు డైరెక్ట్ కనెక్టివిటీ ఉండే విధంగా ఆక్సీజన్ సిలిండర్లను ఏర్పాటు చేయడం జరిగింది.

2.40 మ. అధ్యక్షా, ఈమధ్య నేను డయాలసిస్ సెంటర్స్‌ని పరిశీలించినప్పుడు చాలా మంచి ఇక్విప్‌మెంట్ తీసుకువచ్చినట్లుగా తెలిసింది. అందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గతంలో కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్స్ గానీ, లివర్ ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్స్ గానీ, హార్ట్ ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్స్ గానీ, బోన్ ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్స్ గానీ చాలా తక్కువగా ఉండేటివి. వీటన్నింటినీ కూడా పెంచడం జరిగింది. కొంతమంది కిడ్నీ తండ్రి కొడుకు ఇస్తానని, అన్నకు తమ్ముడు ఇస్తానో అంటుండేడివారు. వారు బీదవారు అయితే వారికి మేము చెప్పే వారిమి. ఆరోగ్యశ్రీలో చేస్తారు కదా, బయట నువ్వు అప్పో, సప్పో చేసి చేసుకుంటావు గానీ, జీవితాంతం మందులు వాడాలి మరి ఆ ఖర్చు ఎలా భరిస్తావని చెప్పి అడిగేవాళ్లం. కానీ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఆరోగ్యశ్రీలో ఈ కిడ్నీ మార్పిడి, లివర్ మార్పిడి ఒక్కటే పెట్టకుండా మందులు కూడా జీవిత కాలం ఉచితంగా ఇవ్వడం జరుగుతోంది, ఇది చాలా గొప్ప విషయం. అంతకుముందు అప్పో, సప్పో చేసి కిడ్ని మార్పిడి చేసుకునేవారు గానీ మళ్లీ మందులు వాడలేక ఆ ట్రాన్స్‌ప్లాంట్ రిజెక్షన్ అయి కిడ్ని ఫెయిల్ అయి అంతా ఒక్కదగ్గరకు వచ్చేది. కానీ, జీవితకాలం మందులు ఉచితంగా ఇవ్వాలని ప్రభుత్వం తీసుకున్న గొప్ప నిర్ణయానికి గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఎన్నో ప్రభుత్వ ఆసుపత్రుల్లో బెడ్స్ ఉండేటివి, ట్రీట్‌మెంట్ జరుగుతుండేది. కానీ, అక్కడ మనిషిబ్రతకడానికి ప్రధానంగా అవసరమైన ఆక్సీజన్ సౌకర్యాలు ఉండేటివి కాదు. అట్లాంటిది ఇవ్వాళ్ల, 9,088 బెడ్స్‌కి పైపుల ద్వారా డైరెక్ట్ కనెక్షినిటీ ఉండేవిధంగా ఆక్సీజన్ సిలిండర్స్ ఏర్పాటు చేశారు. ఇది చాలా గొప్ప విషయం. అదేవిధంగా ఒకప్పుడు 100 వెంటిలేటర్స్ బెడ్స్ ఉంటే, ఇప్పుడవి 1384కి పెంచడం జరిగింది. డెంగ్యూ గానీ, స్వైన్‌ఫ్లూ గానీ అదేవిధంగా ఇప్పుడు కొత్తగా వచ్చిన కరోనా మహమ్మారికి టెస్ట్‌లు చేయడానికి 17 వైరాలజీ ల్యాబ్స్ ఏర్పాటు చేశారు. ప్రభుత్వం వీటన్నింటికి నిధులు ఏర్పాటు చేయడం జరిగింది.

రాష్ట్రంలోని నాలుగున్నరకోట్ల జనాభాకు గ్రామీణ స్థాయి వరకు వైద్యం అందాలంటే గతంలో ఉన్న వైద్య కళాశాలలు గానీ, వైద్య కళాశాలల్లో ఉన్నటువంటి సీట్స్ గానీ పారా మెడకల్ కళాశాలలు గానీ సరిపోయేటివి కావు. వాటిపైన కూడా ప్రత్యేకమైన దృష్టి పెట్టి నూతనంగా వైద్యకళాశాలలు ఇచ్చి ఇవ్వాళ్ల దాదాపు 950 సీట్లు ఎం.బి.బి.ఎస్.లో, 300 పి.జి. సీట్లు 43 డి.ఎన్.బి. సీట్లు, 50కి పైగా సూపర్ స్పెషాలిటి సీట్స్ పెంచడం జరిగింది. దాంతోపాటుగా వైద్య విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని చెప్పి నిన్ననేమో రెగ్యులర్ ఎంప్లాయిస్‌కి వేతనాలు పెంచితే, గతంలోనే ముఖ్యమంత్రి గారు ఒక అడుగు ముందుకు వేసి వైద్య విద్య పట్ల ప్రత్యేకమైన దృష్టిపెట్టి వైద్య విద్యను భోదిస్తున్న ప్రొఫెసర్స్ యొక్క పదవీ విరమణ వయసు 58 నుండి 65కు పెంచడం జరిగింది. దీనిద్వారా మంచి నిపుణత గల ప్రొఫెసర్స్ ఇప్పటికీ కూడా ఉండడం జరిగింది.

కెసిఆర్ కిట్ విషయంలో దేశంలోనే ప్రప్రథమంగా ఉన్నామని గౌరవ మంత్రివర్యులు తెలియజేయడం జరిగింది. దానికి అనుగుణంగా తమరు మా నియోజకవర్గానికి వచ్చినప్పుడు కెసిఆర్ కిట్ ఓపెన్ చేసి అందరికి చూపెట్టడం జరిగింది. అది ఎంతో నాణ్యమైన వస్తువులతో ఏర్పాటు చేయబడ్డది. దానిద్వారా ప్రసవాలు పెరిగి, తల్లీ, పిల్లల మరణాలు తగ్గాయి. దాంతోపాటుగా మగపిల్లవాడు పుడితే రూ.12,000/-, ఆడపిల్ల పుడితే రూ.13,000/-లు ఇచ్చి 102 నెంబర్ అమ్మఒడి వాహనంలో ప్రసూతి అయిన తరువాత తల్లిగారు అమ్మాయిని అత్తగారి ఇంటివద్ద ఎలా అయితే దించి వస్తారో అట్లా మనం ఇవన్నీ కట్నకానుకలు పెట్టినట్టు పెట్టి కెసిఆర్ కిట్ ద్వారా బట్టలు, అదేవిధంగా డబ్బులు ఇచ్చి అమ్మఒడి వాహనంలో దించివస్తున్నారు. అట్లాంటి వాహనాలు 300 సమకూర్చినందుకు మన ముఖ్యమంత్రి గారికి మీద్వారా ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అదేవిధంగా బైక్ అంబులెన్స్‌లు ఏర్పాటు చేయడం. చెడిపోయినటువంటి 108 అబులెన్స్‌ల స్థానంలో నూతన

అంబులెన్స్‌లు తీసుకురావడం జరిగింది. అందులో కూడా గౌరవ మంత్రివర్యులు కె. తారక రామారావు గారు 'గిఫ్ట్ ఎ స్మైల్' ప్రోగ్రాం పెట్టి కొంతమంది దాతల ద్వారా అంబులెన్స్‌లను తీసుకొని 108కి ఇచ్చారు. అవి కూడా అడ్వాన్స్‌డ్ అంబులెన్స్‌లు. అవి రాష్ట్రమంతా కూడా తిరుగుతున్నాయి. ఈ విషయంలో కె. తారక రామారావు గారు ప్రత్యేకమైన చొరవ తీసుకున్నందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అలాగే, వైద్య రంగంపై ప్రత్యేకమైన దృష్టి పెట్టి, పోలీస్ శాఖ తరువాత దాదాపు 1200 అత్యధిక రిక్రూట్‌మెంట్ వైద్య శాఖలో జరిగింది. ఈహెచ్ఎస్, జెహెచ్ఎస్ స్కీంలో ఆరోగ్యశ్రీ పథకం. ఈ ఆరోగ్యశ్రీ పథకం ఎప్పుడో ప్రారంభమైనా గానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత దీనిని పకడ్బందీగా నిర్వహిస్తూ, అంతకుముందు ప్రైవేట్ ఆసుపత్రుల్లో లేని సౌకర్యాలు కూడా అదనంగా 130 డిసీజెస్‌కు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అలాగే ప్రైవేట్ మెడికల్ కళాశాలలకు కూడా వీటిని వర్తింపజేశారు. అవే కాకుండా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ప్రతిమ మెడికల్ కళాశాల గానీ, చెల్‌మెడ ఆసుపత్రిలో గానీ వీటన్నింటిలో కూడా ఈ అదనపు డిసీజెస్ వర్థింపజేయడం వల్ల ఆరోగ్యశ్రీ ద్వారా బిలో పావర్టీలైన్‌లో ఉన్న పేషెంట్స్‌కు దాంతోపాటుగా ఎంప్లాయీస్‌కు మరియు జర్నలిస్ట్‌లకు కూడా ఎంతో ఉపయోగపడుతోంది.

ఎంప్లాయీస్ హెల్త్ స్కీం విషయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నిన్న కొన్ని విషయాలు సభలో ప్రస్తావించడం జరిగింది. వారు సీనియర్ నాయకులు వారికి అన్ని తెలుసు. కానీ, ఎంప్లాయిస్ హెల్త్ స్కీం క్రింద తెలంగాణ రాష్ట్రం రాకముందు కేవలం రీఇంబర్స్‌మెంట్ మాత్రమే ఉండేది. కానీ, ఈనాడు క్యాష్‌లెస్ రూపంలో రూపాయి లేకుండా ఒక ఎంప్లాయి వెళ్లి ఆరోగ్యశ్రీ గుర్తింపు పొందిన ఆసుపత్రిలో వైద్యం తీసుకొనే అవకాశం కలిగింది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత వారికి, వారి కుటుంబ సభ్యులకు కూడాను ఆరోగ్యశ్రీ వర్థింపజేస్తున్నారు. అదేవిధంగా జర్నలిస్ట్‌లకు హెల్త్ కార్డ్స్ ఉండేటివి, వాటిద్వారా అరకొరగా వారికి వైద్యం అందుతుండేది. కానీ, ఈరోజు దాదాపు 20,000 మంది జర్నలిస్ట్‌లకు, వారి కుటుంబ సభ్యులకు, వారి తల్లిదండ్రులకు కూడా ఈ జర్నలిస్ట్ హెల్త్ స్కీంలో వైద్యం అందుతోంది. అది కూడా క్యాష్‌లెస్ వైద్యం. ఒక్కరూపాయి కూడా జేబులోంచి పెట్టకుండా జర్నలిస్ట్ సోదరులకు కూడా ఏర్పాటు చేసిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి గారిది.

అలాగే దీంతోపాటుగా prevention is better than cure అంటారు. గతంలో ఆశా వర్కర్లకు చాలీచాలని వేతనాలు ఉండేటివి. పాపం వారు తెల్లచీర కట్టుకొని గ్రామాల్లో, పట్టణాల్లో ఎన్నో సేవలు చేస్తారు. ముఖ్యంగా గర్భవతులను ఆసుపత్రులకు తీసుకువెళ్లడం గానీ, టీకాలు ఇప్పించడం కావచ్చు. వారు కూడా గౌరవప్రదంగా బ్రతకాలని గౌరవ ముఖ్యమంత్రి వారికి వేతనాలు పెంచి వారిని ఉత్సాహవంతులుగా చేశారు. ఆసుపత్రుల్లో ప్రసూతి కాన్పులు పెరిగాయి కాబట్టి, తల్లి-పిల్లల మరణాలు తగ్గాయి. ఒకప్పుడు ఇమ్యునైజేషన్ 68 శాతం ఉంటే, 96 శాతానికి వెళ్లడం వల్ల చాలా వ్యాధులు కూడా తగ్గాయి. వీటన్నింటిలో ఆశావర్కర్ల పాత్ర ఎంతో ఉంది. కాబట్టి, వారికి వేతనాలు పెంచే నిర్ణయం తీసుకున్నందుకు వైద్య శాఖ మంత్రివర్యులకు మరియు గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఇప్పుడు ఈ కరోన మహమ్మారి సందర్భంలో చాలామంది కొవిడ్ వ్యారియర్స్‌గా హెల్త్ డిపార్ట్‌మెంట్ వర్కర్స్ పనిచేశారు. ఫోర్త్‌క్లాస్ ఎంప్లాయిస్ నుండి డాక్టర్స్ వరకు మంచి సముచితమైన వేతనాలు పెంచాలని మీద్వారా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

జగిత్యాల నియోజకవర్గానికి సంబంధించి రెండు, మూడు అంశాలున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 2015లో నర్సింగ్ కళాశాలకు బడ్జెట్ సమకూర్చి నిర్మాణం ప్రారంభించారు, అది మధ్యలోనే ఆగిపోయింది. ఆ ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేసి దానికి సిబ్బందిని కూడా ఇవ్వాలని కోరుతున్నాను. జగిత్యాలలో నిర్మాణం ప్రారంభించిన తల్లి-పిల్లల ఆసుపత్రి ఇంకా పూర్తి కాలేదు.

దానిని కూడా వెంటనే పూర్తి చేసి ప్రారంభించాలని కోరుతున్నాను.

అదేవిధంగా జగిత్యాల జిల్లా రాయికల్‌లోని ప్రైమరీ హెల్త్ సెంటర్ 2006లో కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా అప్‌గ్రేడ్ అయింది. కానీ, అప్పుడున్న ప్రభుత్వాలు కూడా దానికి బడ్జెట్ కేటాయించలేదు. అది ఇప్పటికీ అట్లాగే పెండింగ్ ఉన్నది. అట్లాంటివి ఇంకా రాష్ట్రవ్యాప్తంగా కూడా ఉండవచ్చు. ప్రైమరీ హెల్త్ సెంటర్స్ ఏవైతే కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్‌గా అప్‌గ్రేడ్ అయిన వాటిలో ఒకప్పుడు ఒక్క డాక్టర్ మాత్రమే ఉండేది, ఇప్పుడు ఏడుగురు డాక్టర్లు ఉంటున్నారు. కానీ, వాటికి పూర్తి స్థాయిలో బడ్జెట్ కేటాయించబడలేదు. కాబట్టి, పూర్తిస్థాయిలో బడ్జెట్ కేటాయింపులు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నా నియోజకవర్గంలోని అత్యంత మారుమూల మండలమైన రాయ్‌కల్ మండలంలోని గిరిజన ప్రాంతంలో ఒక ప్రైమరీ హెల్త్ సెంటర్‌కు అనుమతులు ఇచ్చి భవన నిర్మాణం కూడా పూర్తి అయింది. కానీ, గత నాలుగు సంవత్సరాలుగా దానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించి ప్రారంభించలేదు. కాబట్టి, దానిని కూడా వెంటనే ప్రారంభించాలని గౌరవ మంత్రి వర్యులను కోరుతున్నాను.

దేశం మొత్తం మీద ఎన్నో మెడికల్ కళాశాలలు వచ్చాయని పత్రికల ద్వారా చూశాం. మన తెలంగాణ రాష్ట్రానికి మొండి చేయి చూపించింది కేంద్ర ప్రభుత్వం. నాది జగిత్యాల జిల్లా హెడ్‌క్వార్టర్. జగిత్యాల జిల్లాకే ప్రాతినిధ్యం వహించే ఇద్దరు భారతీయ జనతా పార్టీ నాయకులు పార్లమెంట్ సభ్యులుగా ఉన్నారు. అందులో ఒకరు రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్నారు. జగిత్యాలకు మెడికల్ కాలేజీ తీసుకురావాలనే ఆలోచన వారికి రాలేదు. జగిత్యాల జిల్లా హెడ్ క్వార్టర్ చాలా సెంటర్‌గా ఉంటుంది. అటు నిజామాబాద్ జిల్లా బార్డర్‌కి గానీ, మంచిర్యాల జిల్లా బార్డర్‌కి గానీ, పెద్దపల్లి జిల్లా బార్డర్‌కి గానీ, కరీంనగర్ జిల్లా బార్డర్‌కి గానీ, సిరిసిల్లా జిల్లా బార్డర్లయిన ఈ ఐదు జిల్లాలకు జగిత్యాల జిల్లా హెడ్‌క్వార్టర్‌గా ఉంటుంది. కాబట్టి, జగిత్యాల జిల్లా హెడ్‌క్వార్టర్‌లో మెడికల్ కళాశాల స్థాపించాల్సిందిగా మీద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని మరియు గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ, ముగిస్తున్నాను. జైహింద్, జై తెలంగాణ.

2.50 మ. **శ్రీ ఎస్. సైదిరెడ్డి (హుజూర్‌నగర్):-** అధ్యక్షా, తెలంగాణ పేరుని ఖండాంతరాలకు తీసుకుపోతున్న ఈ ఐ.టి. సబ్జెక్టుపైన మాట్లాడేందుకు నాకు ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రిగారికి మరియు మన ప్రియతమ ఐటి శాఖ మంత్రి కెటిఆర్‌గారికి, తమకు నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

ఐ.టి. అంటే హైదరాబాద్ అనేటట్లు గత ఆరు సంవత్సరాల నుండి అభివృద్ధి జరుగుతున్నది. ఎలా అంటే ప్రపంచంలో ఉన్న ప్రఖ్యాత సంస్థలన్నీ గూగుల్‌గాని, మైక్రోసాఫ్ట్ గాని మన నగరాన్ని తమ సెకండ్ బేస్‌గా ఏర్పాటుచేసుకున్నాయి. ఇందులో ఎగుమతులకు వచ్చేసరికి 2014కి ముందు ఎక్స్‌పోర్ట్స్ రూ.66 వేల కోట్లు ఉంటే, ఇప్పుడు 2020 నాటికి దాదాపు రూ.1.25 లక్షల కోట్లకి మన ఎగుమతులు వెళ్లాయి. అదే కాకుండా ఉద్యోగాల కల్పనలో కూడా మరి ఏ డిపార్టుమెంటు కూడా చేయని విధంగా ఈరోజు మన ఐ.టి. డిపార్టుమెంటు జాబ్ క్రియేషన్ చేస్తున్నది. నేషనల్ యావరేజ్ 2019-20కి దాదాపు 5.82 లక్షల ఉద్యోగాల ఈ ఐటి పరిశ్రమల ద్వారానే జరిగినాయని చెప్పడానికి చాలా గొప్పగా ఉంది. ఇది కాకుండా మన నేషనల్ ఏవరేజ్ 8.09 శాతం జాతీయ స్థాయిలో ఉంటే, మన హైదరాబాద్‌లో ఐటి గ్రోత్ 17.93 శాతం ఉన్నది. అంటే మన ఐటి డిపార్టుమెంటు ఇంత గొప్పగా పనిచేస్తున్నది. ఇదే కాకుండా ఈ దేశం మొత్తం మీద ఐటి జాబ్స్ 43 లక్షలు ఉంటే, అందులో 5.82 లక్షల ఐటి జాబ్స్ ఒక్క తెలంగాణలోనే క్రియేట్ చేయబడినాయి.

అలాగే పెట్టుబడుల విషయానికి వస్తే, ఎప్పుడు పేపరు చూసినా 20 వేల కోట్ల రూపాయలు, 10 వేల కోట్ల రూపాయలు, 5 వేల కోట్ల రూపాయలు అని ఒక దానిని మించి ఒకటి మన దగ్గరకు తరలివస్తున్నాయి. దిన పత్రికల్లో

మొన్ననే చూశాము- అమేజాన్ ద్వారా దాదాపు 20 వేల కోట్ల రూపాయలు మన హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టడం జరిగింది. దీని అంతటికి కారణం మన దగ్గరున్న వ్యవస్థ. మన ఐటి శాఖ పనిచేస్తున్న విధానం. 2014లో ఎప్పుడైతే తెలంగాణ వచ్చిందో, రాగానే మన ఐటి శాఖామాత్యులు కెటీఆర్‌గారు మొత్తం ఐటివాళ్లతోను, ఇతర పెద్దలందరితో చర్చించి, గొప్ప స్కీంని తీసుకువచ్చారు. అదే టి-హబ్. టి-హబ్ ద్వారా ఒక మంచి సిస్టం రావాలి. మన దగ్గర చదువుకున్న వాళ్లంతా ప్రపంచంలో ఉన్నారు. సత్యా నాదెళ్లగాని, సుందర పిచాయ్‌గాని, హాట్ మెయిల్ స్టార్ట్ చేసిన భాటియాని తీసుకున్నా అందరూ కూడా మన దేశంలో చదువుకుని, వెళ్లినవారే. అందరూ అమెరికాకి వెళ్లిన తరువాత పెద్ద స్థాయికి చేరుకున్నారు. ఎందుకంటే అక్కడున ఎకో సిస్టం. ఆ ఎకో సిస్టం మన దగ్గర కూడా రావాలన్న ఉద్దేశంతో మన కెటీఆర్‌గారు దూరదృష్టితో ఈ టి-హబ్‌ని తీసుకొచ్చి, దానికి కేటలిస్ట్ అనే పేరు పెట్టి, దాని ఓపెనింగ్‌కి రతన్ టాటాని తీసుకొచ్చారు. రతన్ టాటాగారు వచ్చినరోజు చెప్పారు- ఈ టి-హబ్ అనేది న్యూ ఫేస్ ఆఫ్ ఇండియా అని చెప్పారు. ఇంత గొప్ప పథకాన్ని ఆలోచించినందుకు మరొకసారి ఐటి మంత్రిగారిని నేను అభినందిస్తూ, ఆ శాఖలో పనిచేస్తున్న అందరికీ నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

దాదాపు 337 మంది కొత్త పారిశ్రామికవేత్తలకు అవకాశం కల్పించడం జరిగింది. ఫేజ్-1 పూర్తయింది. ఫేజ్-2 కూడా దాదాపు 4 లక్షల ఎస్ఎఫ్‌టిలో నిర్మాణం జరుగుతున్నది. దీనితోపాటు టి-వర్క్స్ అని ఎలక్ట్రానిక్స్ అండ్ హార్డ్‌వేర్ పారిశ్రామికవేత్తలకు ఊతమిచ్చేటట్లు ఈ టి-వర్క్స్‌ని మొదలుపెట్టడం జరిగింది. అందువల్ల ఏం జరిగిందంటే వెంటిలేటర్స్ ధర ఇంతకుముందు లక్షల్లో ఉండేది. అటువంటి దానిని నేడు ఈ టి-వర్క్స్ ద్వారా కేవలం 35 వేల రూపాయలకే అందిస్తున్న ఘనత మన తెలంగాణ రాష్ట్రప్రభుత్వానిదని తెలియజేసుకుంటున్నాను.

ఇది కాకుండా ఉమెన్ ఎంపవర్‌మెంట్ క్రిందవారి కొరకు వి-హబ్ అని ఒకటి క్రియేట్ చేసి, ఈరోజు దాదాపు 4725 మంది మహిళా పారిశ్రామికవేత్తలకు లోన్లు ఇచ్చి, వారు ఎంటర్‌ప్రెన్యూర్స్‌గా ఎదిగే విధంగా చేసింది ఈ తెలంగాణ ప్రభుత్వం అని చెప్పుకుని, గర్వపడుతున్నాము. ఇది కాకుండా, లుక్ ఈస్ట్ అనే విధానంతో ఎక్కడైతే సంస్థలు ఒకే చోట కేంద్రీకృతమై ఉన్నాయో వాటిని చుట్టుపక్కలకు విస్తరించేటట్లు కొంపల్లి, ఉప్పల్, శంషాబాద్, కొల్లూరు వంటి నలుదిశలా ఐటిని నగరం చుట్టుపక్కలకు తీసుకుపోయి, వాటిని ఫీజిబుల్ అయ్యేటట్లు చేశారు. అంటే దగ్గరున్న ఉద్యోగస్తులకుగాని, పరిశ్రమలు పెట్టేవారికి గాని చాలా తేలిగ్గా, తక్కువ రేటులో రావడానికి ఇవన్నీ ఉపయోగపడుతున్నాయి. దానితోపాటు సిటీ కూడా డెవలప్ కావడానికి ఈ చర్య ఉపయోగపడుతుంది.

దీనితోపాటు విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి టాస్క్ అని క్రియేట్ చేసి, దాని ద్వారా వేలాదిమందికి కోచింగ్‌లు ఇచ్చిన ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానిదని తెలియజేసుకుంటున్నాను. ఇదే కాకుండా, టి-శాట్ అని ఒక డిజిటల్ ప్లాట్‌ఫాం క్రియేట్ చేయడం జరిగింది. ఇలా ప్రతి పథకానికి ముందు తెలంగాణ అని పేరు పెట్టి, తెలంగాణ పేరుని ప్రపంచం మొత్తం వినబడేటట్లు చేస్తున్న ఘనత మన ముఖ్యమంత్రిగారికి చెందుతుంది. అలాగే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సు అంటే, కృత్రిమ మేధస్సులో 2030 నాటికి ఈ ప్రపంచం జిడిపిలో 40 శాతం జిడిపి ఈ కృత్రిమ మేధస్సుకే ఉంటుందని అంటున్నారు. అందులో భాగంగా జనవరి 2020లో జరిగిన వరల్డ్ ఐ.టి. కాంగ్రెస్‌లో మన ఐటి మంత్రిగారు సమాలోచనలు జరిపి, అనేకమంది పారిశ్రామికవేత్తలతో చర్చించి, టాప్ 25 కృత్రిమ మేధస్సు సంస్థలు మన హైదరాబాద్‌లో ఉండేటట్లు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈరోజు వ్యవసాయం అంటే అందరికీ మన తెలంగాణానే గుర్తుకువస్తుంది. ఈ దేశంలో వ్యవసాయానికి మనం ఇస్తున్న విలువ గురించి అన్ని రాష్ట్రాలకు తెలుసు. ఈ కృత్రిమ మేధస్సుని వ్యవసాయపరంగా వాడుకునేటట్లు అగ్రిహబ్‌ని క్రియేట్ చేసి, అందుకు సంబంధించిన ఎరువులుగాని, సాయిల్స్‌గాని, వాటర్‌గాని అందుకు

సంబంధించిన పరిజ్ఞానాన్ని సంక్షిప్తం చేసి, అందరికీ ఉపయోగపడేటట్లు ఒక పైలెట్ ప్రాజెక్టుని రూపొందించిన గొప్ప విజనరీ లీడర్‌షిప్ మనకు ఉన్నందుకు నిజంగా నేను గర్వపడుతున్నాను.

ఇదే కాకుండా ఎల్ఇడి టి.వి. లంటే శ్యామ్‌సంగో, లేదా మరెక్కడో బయట తయారుచేసేవారు. అయితే నేడు అటువంటి ఎల్ఇడి టి.వి.లను కూడా మన దగ్గర రేడియంట్ అప్లయన్సెస్ అనే సంస్థ కొన్ని వేల కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టి, ఎల్ఇడి టివిలను పూర్తిగా మన హైదరాబాద్‌లోనే తయారవుతున్నాయని చెప్పుకోవడానికి నేను గర్వపడుతున్నాను.

టి-శాట్ ద్వారా విద్యార్థులకు విద్య నేర్పడానికి, పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నవారికి కోచింగ్ ఇవ్వడానికి, అంగన్‌వాడీల్లో కూడా ఈ టి-శాట్ అనే డిజిటల్ ప్లాట్‌ఫాంని ఉపయోగిస్తున్నాము. మొన్న కరోనా సమయంలో ఇది ఎంత ఉపయోగపడిందంటే మనం విద్యార్థులకు 4 వేలకు పైగా పాఠశాలల్లో ఈ టి-శాట్ ద్వారా పాఠాలు చెప్పగలిగాము. అలాగే యానిమేషన్ అనేది కూడా ఒక పెద్ద ఇండస్ట్రి. దీని ద్వారా కొన్ని వేల ఉద్యోగాలు కల్పించవచ్చని ఆలోచించి, యానిమేషన్ టవర్స్‌ని నిర్మించడం కొరకు ఇమేజ్ టవర్స్ పేరు మీద రెండు టవర్స్ నిర్మించడానికి మన ప్రభుత్వం ఒప్పందాలు చేసుకోవడం జరిగింది. 2022 నాటికి ఇవి పూర్తి కావడానికి అవకాశం ఉంది. రూ.900 కోట్ల వ్యయంతో, 16 లక్షల ఎస్ఎఫ్‌టితో వీటి నిర్మాణం జరుగుతున్నది.

(బెల్)

అధ్యక్షా, ఇంకొక రెండు నిమిషాలు. ఐ.టి. రంగంలో మనం చేస్తున్నది బయటికి తెలియాల్సిన అవసరం ఉంది. ఇన్ని వేల ఉద్యోగాలు క్రియేట్ చెయ్యాలంటే మనకొక ఐడియా ఉండాలి. దయచేసి వీటిని వివరించడానికి నాకు కొద్దిగా సమయం ఇవ్వండి.

దానితోపాటు మనం ఇ-ఆఫీసులను కూడా ఏర్పాటుచేశాం. గత రెండు సంవత్సరాల్లో దాదాపు రూ.45 వేల కోట్ల పెట్టుబడులు ఒక్క యానిమేషన్ ఇండస్ట్రీకి తీసుకువచ్చాము. 1.6 లక్షల డైరెక్ట్ ఎంప్లాయ్‌మెంట్, 5 లక్షల ఇండైరెక్ట్ ఎంప్లాయ్‌మెంట్ తీసుకువచ్చిన ఘనత మన కెటీఆర్‌గారికి చెందిందని తెలియజేసుకుంటున్నాను. ఎక్కడా అవినీతికి అవకాశం లేకుండా, పారదర్శకంగా ఉండేటట్లు పథకాలు తీసుకువచ్చాము. ఇ- ఆఫీస్ అనే విధానం గత సంవత్సరం జూలై నుండి ప్రారంభమయింది. ప్రస్తుతం కొన్ని డిపార్టమెంట్లలోనే ఉంది. ప్రతి ఒక్కరూ సమాచారం తెలుసుకోవడానికి ఇ-ఆఫీస్ విధానం ఉపయోగపడుతున్నది. దానితోపాటు మన దగ్గర భూములకు సంబంధించిన పూర్తి సమాచారం అందుబాటులో ఉండే విధంగా ఇ-ఆఫీస్ ద్వారా చేస్తున్నారు. అలాగే టి-వ్యాలెట్ ద్వారా 4500 మీ సేవా కేంద్రాల ద్వారా రోజుకి 1.5 లక్షల ట్రాన్జాక్సన్స్ జరుగుతున్నాయి. ఈ టి-వ్యాలెట్ అనే యాప్ ద్వారా ప్రజలు బయటకు వెళ్లకుండా, ఇంటి దగ్గర నుండే అన్ని రకాల సౌకర్యాలు పొందేటట్లు ఏర్పాటుచేయడం చాలా గొప్పగా ఉందని తెలియజేసుకుంటున్నాను.

3.00 మ. టి-వెబ్‌ను మనం క్రియేట్ చేశాము. ఈ వెబ్ ద్వారా దాదాపు 125 డిపార్టుమెంట్లు ఒక్క వెబ్‌సైట్లో ఉంటాయి. ఇది ఒక నిఘంటువుగా, డైరెక్టరీగా ఉంటుంది. టి-వెబ్‌లోకి వెళితే అన్ని డిపార్ట్‌మెంట్లకు వెళ్లే విధంగా, దివ్యాంగులు కూడా వెబ్ ద్వారా పని చేసే విధంగా ఈ టి-వెబ్‌ను తయారు చేశారు. అందుకు నేను చాలా గర్వపడుతున్నాను. టి-ఫైబర్ ద్వారా ప్రతి గ్రామానికి కనెక్టివిటీ ఇచ్చే విధంగా ఐటి విధానాన్ని తయారు చేస్తున్నాము. 8,877 గ్రామ పంచాయతీలకు అతి త్వరలో ప్రతి ఊరికి మంచి ఇంటర్‌నెట్ సదుపాయం అందించే విధంగా చూస్తున్నాము. అంతే కాకుండా, టి-శాట్ ద్వారా అన్ని రకాలుగా పనులు చేస్తున్నాము. దీనికి సైబర్ సెక్యూరిటీ కావాలి. ఆ సెక్యూరిటీ గురించి ముందే ఆలోచించి సచివాలయానికి గానీ, ఐటి డిపార్ట్‌మెంట్‌కి గానీ సెక్యూరిటీ కోసం టి-శాట్ అనే సెక్యూరిటీ ఆపరేషన్ సెంటర్‌ను తీసుకురావడం జరిగింది. టి-శాట్ అనేది భారత దేశం మొత్తం మీద ఒకట్రెండు రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్రం ఒకటి అని చెప్పడానికి నేను గర్వ పడుతున్నాను.

టిఎస్ఐపాస్ అనేది పరిశ్రమలకు సంబంధించినా ఐపాస్ అనే ఐడియాను ఐటి రంగం ద్వారా తీసుకువచ్చారు. ఐపాస్ అనేది దేశం మొత్తానికి ఆదర్శంగా తయారైంది. టిఎస్ఐపాస్ ద్వారా కొత్త పరిశ్రమలకు అనుమతులు ఇస్తున్నాము. పాత పరిశ్రమలకు కూడా టిఎస్ఐపాస్ ద్వారా ఒక ఐడి ఇస్తే, ఆయా పరిశ్రమలకు సంబంధించిన మొత్తం సమాచారం మన వద్ద ఉంటుంది. ఇప్పటికే పని చేస్తున్న పరిశ్రమలు ఎక్స్టెన్షన్స్కి వెళినప్పుడు టిఎస్ఐపాస్ ద్వారా తొందరగా అనుమతులు ఇచ్చే విధంగా చేయాలని కోరుతున్నాను. స్థానికులకు 70 శాతం ఉద్యోగాలు కల్పించాలని నిన్ననే పేపర్లో చూశాము, మంత్రిగారు కూడా చెప్పారు. అది చాలా సంతోషకరమైన పరిణామం. దానికి పారితోషకాలు కూడా ఇస్తామని అన్నారు. పారితోషకాలే కాకుండా కంపల్షన్ చేయాలని కోరుతున్నాను. హుజూర్నగర్ నియోజకవర్గంలో దాదాపు 14 సిమెంటు ఫ్యాక్టరీలు ఉన్నాయి. అందులో 20 శాతం కూడా స్థానికులకు ఉద్యోగాల కల్పన లేదు. దీనిని కంపల్షన్ చేసి స్థానికులకు 70 శాతం ఉద్యోగాల కల్పన చేయాలని కోరుతున్నాను.

మా నియోజకవర్గం మొత్తం మీద 2 జూనియర్ కళాశాలలు మాత్రమే ఉన్నాయి. మేళ్లచెరువు మండలానికి మహిళా జూనియర్ కళాశాలను మంజూరు చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. 2017-18 సంవత్సరంలో జరిగిన మూడు అతి పెద్ద ఓల్డ్ ఐటి కాన్ఫెరెన్స్ గానీ, ఓల్డ్ ఇండస్ట్రియల్ కాన్ఫెరెన్స్ గానీ, ప్రపంచ తెలుగు మహాసభలు గానీ, మూడు నెలలోనే నిర్వహించి తెలంగాణ రాష్ట్ర పేరును ప్రపంచం మొత్తం వినపడే విధంగా చేస్తున్నందుకు నీతిఆయోగ్, టాటా, యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్ అందరూ చాలా గొప్పగా పొగుడుతున్నారు. ఐటి అంటే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న హైదరాబాదు నగరమని ప్రపంచం మొత్తం తెలియజేస్తున్న మంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

JANAB JAFFAR HUSSAIN, (جناب جعفر حسین NAMPALLY CONSTITUENCY):

عزت مآب اسپیکر صاحب!..... بہت بہت شکریہ! کہ مجھے ڈیمانڈس پر بات کرنے کا موقع دیا۔ ایم.اے. یو.ڈی جیسا کہ آپ جانتے ہیں کہ 2021-22 ریاستی میونسپل ایڈمنسٹریشن اور اربن ڈیولپمنٹ کا بجٹ 15,030 کروڑ روپئے مختص کیا گیا ہے، آپ کے علم میں ہوگا کہ جون 2014ء میں تلنگانہ کی تشکیل عمل میں آئی، اس وقت 52 میونسپلٹیز تھے، اب 129 میونسپلٹیز ہیں۔ 6 میونسپل کارپوریشنس تھے اور آج 13 میونسپل کارپوریشنس ہیں۔ جس طرح جی.ایچ.ایم.سی 625 مربع میٹرس پر پھیلی ہوئی ہے اس لئے 15,030 کروڑ روپئے کے بجٹ کو بڑھایا جائے تو بہتر ہوگا، آج میونسپل کارپوریشنس اور میونسپلٹیز کے لئے بہت ضروری ہے۔

میرا پہلا موضوع یہ ہے کہ گریٹر حیدرآباد میونسپل کارپوریشن میں سینی ٹائزیشن کے لئے جو کوڑے دان تھے آج منسٹر صاحب نے کوڑے دان سے پاک بنانے کیلئے بہت اچھا اقدام اٹھایا ہے کہ اُس کے لئے ایک زمانہ سے کوشش کی جارہی تھی بہت اچھی بات ہے، مگر میں آپ کے ذریعہ منسٹر صاحب سے یہ کہنا چاہتا ہوں کہ کچرے سے پاک شہر بنایا جارہا ہے یہ بہت بہتر اقدام ہے، زمینی سطح پر احتیاطی تدابیر اختیار نہیں کیئے جارہے ہیں، کچرے سے پاک شہر بنانا تھا تو گھر گھر اس کو جامع انداز میں اکھٹا کرنا چاہئے تھا، اس کے بعد کچرے دان رکھے گئے اگر جب ان میں کچرا نہیں ڈالا جارہا ہے، تو ہمیں اس میں کامیابی سمجھنا چاہئے۔

میرے حلقہ میں مہدی پٹنم کارپوریٹر کا ڈیویژن ہے جس کو پائلٹ

لیں گے تو مُر کی نالہ ڈیولپ ہوگا، اِسی طرح گُرم چیرو نالہ کو فروغ دینے کی ضرورت ہے۔ پلّے چیرو کی ڈرین NP-9 ریگل گارڈن ورک سے ہے ابھی تک شروع نہیں ہوا ہے، ان کو بکس ڈرین بنانے کی ضرورت ہے، چونکہ آپ دیکھ رہے ہیں کہ گُرم چیرو، سُنم چیرو یا پھر اور کوئی ہی کیوں نہ ہو سب کے سب سے گزشتہ سال موسمِ بارش میں کافی پریشانی ہوئی ہے، میں آپ کے ذریعہ میونسپل منسٹر صاحب سے گزارش کرنا چاہتا ہوں کہ منسٹر صاحب نے جب سے یہ قلمدان سنبھالا ہے اللہ کے فضل سے کام تو بہت اچھا ہو رہا ہے، اگر آپ تھوڑی اور توجہ دیں گے تو حیدرآباد ایک خوبصورت شہر بن جائے گا۔ میونسپل منسٹر صاحب سے میرا یہ سوال ہے کہ 2016ء میں بہادر پورہ فلائی اوور کا سنگِ بنیاد رکھا گیا تھا، مگر اس کا کام جوں کا توں رُکا ہوا ہے، جس کی وجہ سے حکومت کی بدنامی ہو رہی ہے اور مقامی ایم.ایل.اے سے عوام یہ سوال کر رہے ہیں کہ کے ٹی راماراؤ صاحب، سنگِ بنیاد رکھنے کے باوجود کیوں تاخیر ہو رہی ہے؟ ہمارے پاس اِس کا جواب نہیں ہے، آپ اس پر تفصیلی روشنی ڈالیں تو مہربانی ہوگی۔ فلک نماء برج آر اے بی نے بنانے کے لئے جو 6 ماہ کا وقت لیا گیا ہے اس کیلئے وہ برج بند کر دیا گیا ہے۔ وہاں ٹریفک کے لئے متوازی سڑکیں موجود ہیں جنہیں ابھی تک کلیئر نہیں کیا گیا، اس کو بھی ہمیں کلیئر کرنا ضروری ہے۔ ہاشم آباد نالہ کو حالیہ بارش میں جو بھی مسائل پیش آئے عوام کی جانب سے رضا کارانہ طور پر زمین دی جا چکی ہے مگر معاوضہ کی ہم کو امید ہے، آپ ضرور بہ ضرور معاوضہ دیں گے؛ لیکن کام کو تو فوری شروع کر دیا جائے، آپ کے پاس زمین دستیاب رہنے کے باوجود کام میں تاخیر ہو رہی ہے!؟۔

پراجکٹ کے طور پر کچرے دان سے پاک کیا گیا، جس میں دو کچرے دان (ڈبے) رکھے گئے تھے، مگر بدقسمتی سے پورے حیدرآباد میں بن فری کی وجہ آدھی سڑک کچرے ڈھنک چکی ہے اِس کی مکمل صفائی ضروری ہے۔ میں ایک مثال پیش کرتا ہوں کہ اسمبلی حلقہ نامپلی میں 72,224 مکانات ہیں، جس میں 141 سوچھ آٹوز کی ضرورت ہوتی ہے، پچھلے مرتبہ 71 سوچھ آٹوز دیئے گئے تھے، مگر مزید 70 سوچھ آٹوز کی ضرورت ہے، اگر 500 مکانات کا احاطہ کیا جاتا ہے، اگر 250 مکانات کا احاطہ کریں گے تو سیدھے سیدھے 280 سوچھ آٹوؤں کی ضرورت ہوگی؛ جبکہ ہمارے حلقہ میں 71 سوچھ آٹوز تھے اور تقریباً پُرانے اور ناکارہ ہو چکے ہیں، جیسا کہ آپ جانتے ہیں کہ حلقہ اسمبلی نامپلی میں 140 کوڑے دان تھے اور 60 آر ایف سی کو بھی نکال دیا گیا ہے، کچرا اُٹھانے کے لئے صرف 10 پُرس دیئے گئے ہیں جبکہ 45 پُرس کی ضرورت ہے، میری نمائندگی پر ابھی میونسپل کمشنر صاحب نے دو جے سی بی اور باب کارڈ کلینگ مشین دیئے اور 5 پُرس دیئے ہیں۔ میں یہ کہنا چاہتا ہوں کہ ہمارے پاس اس کی شدید قلت ہے، اس پر ضرور بہ ضرور منسٹر صاحب توجہ دیں۔

ہمارے فلور لیڈر جناب اکبرالدین اویسی صاحب نے چندرائن گٹہ علاقہ میں 130 کروڑ روپیوں کے کاموں کو ترتیب دیئے تھے، ابھی تک اس کی منظور نہیں دی گئی، اس کی بھی منظوری ضروری ہے، مُر کی نالہ کا کام ہے، سُنی گارڈن سے شیواجی نگر نالہ کے توسیع کا کام ہے، اِس کام کیلئے عوام زمین دینے کیلئے تیار ہیں، مگر ہم آج تک ان جائیدادوں کو حاصل کرنے کی کوشش نہیں کی، اگر فوری طور پر چیکس دیکر جائیدادیں

کریں۔ آنے والے موسم برسات کے دوران اسٹرام واٹر ڈرینس کو فوری ڈی سلٹنگ کریں اور اس کو درست کیجئے۔ نالوں کی توسیع کے کاموں کے لئے اچھا موقع ہے، پچھلے سال بارش ہوئی تھی' کشادگی کے کاموں کو شروع کیا جائے۔ بلکا پور نالہ کا کام کیا جانا ہے، تالابوں کے کام بھی فوری کیجئے اور ہماری جوموسیٰ ندی ہے، میں ہمیشہ کہہ رہا ہوں، ہماری پارٹی کی جانب سے ہمارے فلور لیڈر اکبرالدین اویسی صاحب نے بھی کہا ہے، جس سٹی سے ندی بہتی ہے' وہ سٹی بہت خوبصورت ہوتی ہے، اگر آپ لوگ اُس کے لئے 200 کروڑ روپئے دیں گے تو کام فوری طور پر کیا جائے گا' بہت اچھا رہے گا۔

میری آپ سے خواہش ہے کہ رمضان کا مہینہ 18 یا 20 دن کے بعد شروع ہونے والا ہے، ہمیشہ رمضان میں جتنے مساجد کے لئے جو approach road دی جاتی تھی' وہ بھی آپ کو کرنا ضروری ہے اور رمضان کے دوران ایسی کوئی غیر موزوں چیز نہیں ہونی چاہئے، سیوریج، کچرے کی نکاسی کے کاموں کو بھی شروع کرنا ضروری ہے اور قلی قطب شاہ اربن ڈیولپمنٹ اتھاریٹی کو صرف 15 کروڑ روپئے ہی دیئے گئے کم از کم 200 کروڑ روپئے دیجئے، تاکہ وہ بھی ڈیولپ ہو، میٹرو ریل کے سلسلہ میں بھی ہمیشہ سے کہتے آرہے ہیں، پُرانے شہر کے میٹرو ریل کاموں کو شروع کیجئے۔

آپ کے ذریعہ میری ذاتی طور پر منسٹر صاحب سے گزارش ہے ای وی ڈی ایم کا قیام عمل میں لاکر ایک آئی پی ایس عہدیدار کا تقرر کیا گیا' اچھی بات ہے، اگر اِس کا تھوڑا سا جائزہ لیں گے تو کئی مقامات پر چالانات بہت زیادہ ہورہے ہیں، ایک شخص جو کہ ٹیوشن انسٹی ٹیوٹ چلا رہا تھا' اس نے ایک پوسٹر لگایا تھا، اگر اِسی طریقہ سے 15 پوسٹرس لگائے جائیں تو 15 چالانات ہورہے ہیں۔ 4 اور 5 لاکھ روپئے کے واٹرورکس میں سیوریج کا کام ہے، آج زون تھری ماسٹر پلان میں 297 کروڑ روپئے سیوریج کا ایک جی او جاری کیا گیا، اس میں حلقہ کاروان' حلقہ نامپلی میں آتا ہے، اگر آپ فوری فنڈس دیں گے تو کام شروع ہوجائے گا اور شاہ حاتم تالاب جو حلقہ کاروان میں آتا ہے، بارش میں مسائل پیش آئے تھے، اُس تالاب کے ٹنل کا جو کام ہے' اسے بھی کریں، سیلاب سے متاثرہ عوام کو پیسے دینے کا وعدہ کیا، ان پیسوں کا بھی انتظام کردیجئے۔ سی ایم صاحب نے اعلان کیا تھا، 50,000 اور ایک لاکھ روپئے دیئے جائیں گے اُس کا معائنہ بھی ہوچکا ہے، اس کو بھی پورا کریں، کافی روڈوں کی کشادگی کے کام باقی ہیں، روڈ کی کشادگی کے کام کو بھی شروع کریں اور جنکشن میں بہتری لائیں، کافی جگہ پر سڑکوں کی کشادگی کی جاچکی ہے، مگر سڑک کی کشادگی کے کام کو جنکشن میں بہتر نہ کرنے اور ٹھیک طرح سے نہ کرنے سے کھمبوں کو نہیں ہٹانے سے وہاں دوبارہ قبضے ہورہے ہیں، آج سڑکوں کی حالت بہتر ہوئی ہے' مگر اسسٹنٹ ایگزیکٹو انجینرس اور ڈپٹی ایگزیکٹو انجینرس کی بھی جو کمی ہے اُسے بھی مکمل کرنا ضروری ہے۔ آپ نے شہر کے مین روڈس کو سی آر ایم پی پر دیا ہے، سی آر ایم پی کی جانب سے کووڈ۔ 19 کے دوران کافی تیزی کے ساتھ کام کیا گیا' مگر جو فٹ پاتھ ہیں اُن کے ٹنڈرس میں درج ہے کہ اُنہیں سوپنگ کرنا ہوگا، اس کی دیکھ بھال اور خراب مین ہولس کی درستگی بھی شامل ہے ملبہ بھی اُٹھانا ہے، مگر اس میں پہلو تہی سے کام لیا جارہا ہے، سیدھے سیدھے روڈ کو بچا کر یوں ہی چھوڑ دیا گیا ہے' اُسے بھی پورا کرنا ضروری ہے۔ ریتی باؤلی انڈر پاس اور کاریڈور کے کاموں کو بھی شروع کریں، جس کا ٹنڈر بھی ہوا اور فنڈس بھی ریلیز ہوچکے ہیں' کئی دنوں سے تاخیر ہورہی ہے، اس پر میں نے بھی اور ہمارے کاروان کے ایم ایل اے صاحب نے بھی توجہ دلائی تھی، یہ کام مکمل کریں۔

واٹرورکس کے مین ہولس کے مینٹننس سے متعلق کام شروع

چالانات کیئے جارہے ہیں اس پر بھی توجہ دیجئے۔ آپ اپنی ذاتی دلچسپی لیجئے! آپ کو خود ہی پتہ چل جائے گا کہ اس سے کیا مسائل ہیں اور کیا نہیں ہے۔ آپ سے ہماری یہ خواہش ہے۔

وائرورکس کے ذریعہ بی پی ایل فیملی کو 20,000 لیٹرس فری پانی دیا جارہا ہے' اُسے آدھار کارڈ سے لنک کرنے کے لئے 30/اپریل کا جو وقت دیا گیا ہے اس کو آگے بھی جاری رکھئے' تا کہ ہر شخص اپنا آدھار لنک کرا سکے۔

حکومت کی خواہش ہے کہ مفت پانی دیا جائے' بہت اچھی بات ہے۔ میرے پاس موضوع تو بہت ہیں مگر وقت کی کمی ہے، ہمارے اسپیکر صاحب نے اضافی 5 منٹ کا جو وقت دیا ہے' میں آپ کا شکریہ ادا کرنا چاہتا ہوں اور اُمید کرتا ہوں کہ ہماری پارٹی کی جانب سے جتنے بھی مسائل اٹھائے گئے' اُنہیں پورا کیا جائے گا؛ باقی جو چھوٹ گئے' ہم خود ذاتی طور پر منسٹر صاحب سے ملاقات کرکے واقف کروائیں گے اور اُن سے گزارش بھی کریں گے۔ بہت بہت شکریہ

3.10 మ. **శ్రీ బీగాల గణేష్ (నిజామాబాద్):-** అధ్యక్షా, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు ఐ.టి. పద్దుపై మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు గౌరవ ముఖ్యమంత్రిగారికి మంత్రిగారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. ప్రపంచమంతా అర్బనైజేషన్ వైపు పోతున్నది. దీనికి కారణాలు వెతకాలి, అర్బనైజేషన్ కాకుండా ఏమి చేయాలి, ఒకవేళ అర్బనైజేషన్ జరుగుతుంటే వారికి కల్పించాల్సిన సౌకర్యాలేమిటి అనే దాని మీద చర్చించాల్సిన అవసరం ఉన్నది. ప్రపంచంలో చాలా దేశాలు అర్బనైజేషన్ వైపు వెళుతున్నాయి. కువైట్, మొరాకో లాంటి దేశాలైతే వందకు వందశాతం అర్బన్ ప్రాంతాలలో నివసిస్తున్నారు. మన దేశ జనాభా యొక్క అర్బన్ పాపులేషన్‌ను చూసినట్లయితే రాష్ట్రయావరేజ్ చాలా ఎక్కువగా ఉన్నది. 40 శాతం పైచిలుకు తెలంగాణ రాష్ట్రంలో అర్బన్ ప్రాంతంలో నివసిస్తున్నారు. అతి త్వరలో 50శాతానికి చేరువ కాబోతున్నామని లెక్కలు అంచనాలు ఉన్నాయి. సుమారు 40శాతం అర్బన్ పాపులేషన్‌లో కేవలం హైదరాబాద్ సిటిలోనే 30శాతం జనాభా నివసిస్తున్నారు. హైదరాబాద్ లాంటి నగరాలలో ఇతర కార్పోరేషన్ లాంటి నగరాలలో నివసిస్తే పిల్లల కాన్వెంట్ స్కూళ్ల నుంచి మొదలుపెడితే ఉన్నత విద్య , ఉద్యోగ అవకాశాలు కానీ మంచి వ్యాపారాలు ఉంటాయని అర్బన్ ప్రాంతాలకు తరలివెళ్లాలని ప్రజలంతా ఆలోచిస్తున్నారు. ముఖ్య మంత్రిగారు ప్రజలు అర్బన్‌వైపు మొగ్గుచూపకుండా గ్రామాలలోనే ఉండే విధంగా సౌకర్యాలను కల్పించడం జరిగింది. రైతులకు కూడా మద్దతు ధరను మరియు అనేక సౌకర్యాలను కల్పిస్తూ గ్రామాలలో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. ఒకవేళ అర్బన్ పాపులేషన్ ఇంకా పెరుగుతూ ఉంటే వాళ్లకు కావలసిన సౌకర్యాలు ఏ విధంగా సమకూర్చాలనే కార్యక్రమం మీద దృష్టిపెట్టాలి. ఈ బడ్జెట్‌లో రూ.15030 కోట్లు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కోసం కేటాయించడం జరిగింది. గ్రామాల నుంచి పట్టణాలకు వచ్చిన వాళ్లు 24 గంటలు విద్యుత్తు ఉండాలని, డ్రైనేజ్ సిస్టమ్ బాగుండాలని, నీటి సదుపాయం ఉండాలని, రోడ్ నెట్‌వర్క్ బాగుండాలి, ఆరోగ్య సమస్యలు వస్తే ఆసుపత్రులు అందుబాటులో ఉండాలి, ఇతరత్రా సౌకర్యాలు ఉండాలని కోరుకుంటారు. 30 శాతం నివసిస్తున్న హైదరాబాద్ నగరం గురించి కొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను. కేవలం హైదరాబాదు మాత్రమే కాదు రాష్ట్రవ్యాప్తంగా 24 గంటల విద్యుత్తు ఉన్నది. హైదరాబాద్ నగరంలో అడుగడుగునా అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టమ్ ఉన్నది.

3.20 మ. ఎన్నో రోజుల నుంచి ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజి సిస్టం పెరుగుతున్న కొద్ది ఆ డ్రైనేజి వ్యవస్థ కూడా పెరుగుతూ పోతున్నది. అదేవిధంగా మంచి నీటి వ్యవస్థను చూసినట్లయితే మొట్టమొదటగా హుసేన్‌సాగర్ నుంచి

త్రాగునీరు సరఫరా చేసేవారు. దాని తర్వాత గండిపేట్, దాని తర్వాత మంజీర, దాని తర్వాత కృష్ణా ఫేస్-1, ఫేస్-2, ఫేస్-3 తర్వాత గోదావరి నుంచి కూడా మనకు నీళ్లు వస్తున్నాయి. కాని ఎక్కడా కూడా ఒక డెడికేటెడ్ సోర్స్ అనేది లేదు. హైదరాబాద్ నగరానికి రిజర్వాయర్ అనేది లేదు. నాగార్జునసాగర్ దగ్గర ఉన్న సుంకిశాల డెడికేటెడ్ రిజర్వాయర్ హైదరాబాద్ నగరంలో డ్రింకింగ్ వాటర్ కోసం రూ.1,450 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసి ఈ బడ్జెట్‌లో రూ.725 కోట్లు కేటాయించడం జరిగింది.

అదే విధంగా రోడ్ నెట్‌వర్క్ చూసినట్లయితే రోడ్లకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా రోడ్లతోపాటు అండర్‌పాస్‌లు గాని, ఫ్లైఓవర్‌లు గాని, ఆర్ఓబిలు గాని, ఆర్‌యుబిలు గాని ఇవన్నీ నిర్మాణాలు జరుగుతున్నాయి. ఇంతకుముందు ప్రభుత్వాలలో కేవలం ఒక ప్రాంతాన్నే తీసుకుని అభివృద్ధి చేసే వారు. కాని మన డైనమిక్ ఐటి మినిస్టర్ గారి ఆధ్వర్యంలో అన్ని ప్రాంతాలు ఒకటే అనే ఉద్దేశంతో హైటెక్ సిటీలో అండర్‌పాస్ ఉంటే, వనస్థలిపురంలో ఉన్న చింతల్‌కుంటలో కూడా అండర్‌పాస్ ఉన్నది. గచ్చిబౌలి, కొండాపూర్ వంటి ప్రాంతాల్లో ఫ్లైఓవర్లు ఉంటే, అదేవిధంగా ఎల్బీనగర్, బాలానగర్, టోలిచౌకి వంటి ప్రాంతాలలో పెద్ద పెద్ద ఫ్లైఓవర్లు నిర్మిస్తున్న పరిస్థితి హైదరాబాద్‌లో ఉంది. అలాగే ఒక అడుగు ముందుకు వేసి దుర్గంచెరువు పైన నిర్మాణమైన కేబుల్ బ్రిడ్జి ఒక కొత్త అందాన్నే హైదరాబాద్‌కి తీసుకువచ్చి ఒక టూరిజం స్పాట్‌గా రూపుదిద్దుకుందని మనం చెప్పుకోవచ్చు.

అదేవిధంగా ఒక మంచి లా అండ్ ఆర్డర్ కావాలని ప్రజలు కోరుకుంటారు. గతంలో బడ్జెట్ సమావేశాల్లో చూసినప్పుడు సడెన్‌గా సభ ముగిసింది. ఎందుకంటే కరోనా పెరుగుతుందని. అందరూ కూడా వెళ్లి ఒక రెండు, మూడు నెలలకు సరిపోయే కిరాణ సామాన్లను కొని ఇంట్లో పెట్టుకున్నారు. కాని ఈ పరిస్థితి మనం ఎప్పుడు చూసే వాళ్లమంటే, హైదరాబాద్‌లో ఎప్పుడు కర్ఫ్యూ వస్తుందో తెలియనటువంటి పరిస్థితుల్లో చాలా మంది ఇంట్లో స్టాక్ మెయిన్‌టెయిన్ చేసుకునే వాళ్లు. కాని ఈరోజు ఆ పరిస్థితి లేదు. ఎలాంటి మతకలహాలు లేవు. ఎలాంటి గూండాయిజం గాని, రౌడీయిజం లేదు. లా అండ్ ఆర్డర్ కోసం ప్రత్యేకంగా ఒక మంచి World Class Commissionerate నిర్మాణం చేపడుతున్నారు. అతి త్వరలో ఇనాగ్యురేషన్ కూడా చేయబోతున్నారు.

ప్రభుత్వం మహిళల భద్రత కోసం 'షీ టీమ్స్' ను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. హైదరాబాద్ నగరంలో బ్యూటిఫికేషన్‌లో భాగంగా సెంటర్ మీడియన్లు కావచ్చు, గ్రీనరీ కావచ్చు, పార్కులు కావచ్చు, లేక్ బ్యూటిఫికేషన్లు కావచ్చు ఇవన్నీ జరుగుతున్నాయి. ఇవి ఒక ప్రాంతానికే కాకుండా సిటీకి నలుమూలలా జరుగుతున్నాయి. మూసీ నది పునరుద్ధరణ, సుందరీకరణ కోసం రూ.200 కోట్ల కేటాయింపులు మొన్ననే ప్రవేశపెట్టడం జరిగింది. అదే విధంగా మెట్రో రైళ్ల కోసం రూ.1,000 కోట్లు, ఔటర్ రింగురోడ్డు పరిధిలో కొత్తగా చేరిన గ్రామాల కోసం రూ.250 కోట్ల నిధులు ఈ బడ్జెట్‌లో ప్రవేశపెట్టారు. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ నగరంతోపాటు చాలా నగరాలు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మిగతా మున్సిపాలిటీ వాళ్లు ఏమి కోరుకుంటారు? వారు కోరుకునేది 24 గంటల కరెంటే. వారు కూడా కోరుకునేది మంచి డ్రైనేజి సిస్టమే. మంచి లా అండ్ ఆర్డర్ కావాలని. మంచి రోడ్డు నెట్‌వర్క్ కావాలని. ఇవన్నీ కూడా ప్రతీ నగరంలో ఇచ్చే విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారు పట్టణ ప్రగతి అనే కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగింది. కేవలం ఈ సౌకర్యాలే కాకుండా మిగతా సౌకర్యాలు కూడా బాగుండాలనే ఉద్దేశంతో పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని తీసుకువచ్చి తలసరి ప్రాతిపదికన, జనాభా ఆధారంగా ప్రతి మున్సిపాలిటీకి క్రమం తప్పకుండా ప్రతి నెలా డబ్బులు జమ అవుతున్నాయి. దాంట్లో ఈ రోడ్లు, డ్రైనేజీలు అనేవి కాకుండా మంచి మంచి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని గౌరవ ముఖ్యమంత్రి గారు కొన్ని నిబంధనలు పెట్టారు. దాంట్లో హరితహారం కార్యక్రమం ద్వారా గ్రీనరీని పెంచాలి. మంచి పార్కుల నిర్మాణం జరగాలి. మినీ ట్యాంకుబండ్ల నిర్మాణం జరగాలి. మంచి ఇంటిగ్రేటెడ్ మార్కెట్లు కట్టాలి. వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ల కోసం మున్సిపల్

అడ్మినిస్ట్రేషన్‌లో కాకుండా రూ.500 కోట్లు బడ్జెట్‌లో ప్రతిపాదించిన విషయం మనకు తెలుసు అధ్యక్షా.

మరణించిన వ్యక్తిని గౌరవంగా సాగనంపాలంటే ఈరోజు గ్రామీణ ప్రాంతాలలో వైకుంఠధామాలు కడుతున్నారు. కేవలం పట్టణాల కోసమే రూ.200 కోట్లు ఈ బడ్జెట్‌లో ప్రతిపాదించడం జరిగింది. పబ్లిక్ టాయ్‌లెట్ల నిర్మాణం కూడా చేయాలి. పట్టణ ప్రగతి అంటే రోడ్లు, డ్రైనేజీలు వేసి చేతులు దులుపుకోవడం కాదు, సిటీ అంతా అందంగా తీర్చిదిద్దాలంటే ఇవన్నీ కూడా ఉండాలనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి గారు వీటన్నింటికి ఎంతో ప్రాధాన్యమిస్తున్నారు. చెత్తను ఇంటి నుంచి సేకరించి, చివరి పాయింట్ వరకు కూడా శానిటేషన్ వ్యవస్థ బాగుండాలి. దానికోసం అవసరమైన వాహనాలు కూడా కొనాలని పట్టణ ప్రగతి కార్యక్రమం ద్వారా వారు చెబుతున్నారు. Modernization of Slaughter Houses గురించి ఈ కార్యక్రమంలో చెప్పడం జరిగింది.

సెంటర్ మీడియన్లు అంటే కేవలం హైదరాబాద్, బెంగళూరు నగరాలలో మాత్రమే మనం చూసే వాళ్లం. ఈ విషయం తమరికి కూడా తెలుసు అధ్యక్షా. తమరు చాలా సీనియర్ సభ్యులు. ఇంతకుముందు నిజామాబాద్ ఏ విధంగా ఉండెనో తమరికి తెలుసు. ఈరోజు నిజామాబాద్ నగరం ఎంత అందంగా మారిందో మీరు చూస్తున్నారు. నిజామాబాద్ గాని, కామారెడ్డి గాని, ఆర్మూర్ గాని, బోధన్ గాని అన్ని పట్టణాలలో సెంటర్ మీడియన్లు, సెంటర్ లైటింగ్లు, చెట్లు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. దీనంతటికి కారణం మన తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మనకు వచ్చే నిధుల ద్వారా ఇంత అందంగా చేయగలిగామని నేను గర్వంగా చెప్పగలుగుతున్నాను. అదే విధంగా ప్రభుత్వానికి నేను కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. ఒకటి, ప్రతి మున్సిపాలిటీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి సిస్టం ఏర్పాటు చేయాలి. శానిటేషన్ కలెక్షన్ నుంచి డిస్పోజల్ వరకు సక్సెస్‌ఫుల్‌గా ఒక కార్యక్రమం చేపట్టాలి. Disaster Response Forceని హైదరాబాద్‌లో ఏ విధంగానైతే ఏర్పాటు చేశారో, అదేవిధంగా వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, ఖమ్మం లాంటి పట్టణాలలో కూడా ఏర్పాటు చేయాలి. ఎందుకంటే అవి పాత కార్పోరేషన్లు కాబట్టి. అలాగే చిన్న చిన్న ఐటి కంపెనీలు కూడా ఏర్పాటు చేయాలి. బస్తీ దవాఖానాలు హైదరాబాద్‌లో చాలా విజయవంతమైనాయి. వాటిని కూడా ఈ నగరాలకు విస్తరింపజేయాలని తమరి ద్వారా నేను కోరుకుంటున్నాను.

హైదరాబాద్ తర్వాత అతి పెద్ద పట్టణమైన వరంగల్‌కు రూ.250 కోట్ల నిధులు కేటాయింపులు జరిగాయి. అలాగే ఖమ్మం జిల్లాకు రూ.250 కోట్ల నిధులు కేటాయింపులు జరిగాయి. నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలకు 2016-2017, 2017-2018, 2018-2019 సంవత్సరాలలో వంద కోట్ల రూపాయల చొప్పున క్రమంగా కేటాయింపులు జరిగాయి. ఖమ్మం, కరీంనగర్ జిల్లాలలో గ్రామీణ ప్రాంతాలు కూడా ఉన్నాయి. నిజామాబాద్ నియోజకవర్గం మాత్రం నూటికి నూరు శాతం పట్టణ ప్రాంతం. కరీంనగర్ స్మార్ట్‌సిటీగా ఉంది కాబట్టి నిజామాబాద్‌కి ఎక్కువ నిధులు మంజూరు చేయాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

ఈరోజు ప్రపంచమంతా ఐ.టి. రంగం వైపు వడివడిగా అడుగులు వేస్తోంది. మనిషి యొక్క జీవన విధానం సులభతరం చేయడం కోసం పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకోవలసిన అవసరముంది. ఎందుకంటే కొత్త కొత్త సాఫ్ట్‌వేర్లు గాని, కొత్త కొత్త యాప్‌లు డెవలప్ చేయడం గాని, ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ గాని ఇవన్నీ అందుబాటులోకి వస్తున్నాయి. ప్రపంచానికి ఐ.టి. రాజధాని అమెరికా దేశంలోని కాలిఫోర్నియా రాష్ట్రంలో ఉన్న సిలికాన్ కౌంటీ అయితే, రెండవ రాజధానిగా మన హైదరాబాద్ ఉన్నందుకు చాలా గర్వపడుతున్నాం. ప్రపంచ సంస్థలు అయిన మైక్రోసాఫ్ట్, గూగుల్, ఐబిఎం, ఒరాకిల్, డెలైట్, డెల్, మోటరోల, అమెజాన్ లాంటి సంస్థలు హైదరాబాద్‌లో వాళ్ల రెండవ ఆఫీసులను పెట్టడం కూడా మనకు చాలా గర్వకారణం.

అదేవిధంగా దేశీయ కంపెనీలు అయిన ఇన్ఫోసిస్, విప్రో, టిసిఎస్, టెక్ మహేంద్ర లాంటివి చిన్నవి, పెద్దవి కలిపి మొత్తం

1500 కంపెనీలు హైదరాబాద్ నగరంలో ఉన్నాయి. ప్రత్యక్షంగా 6 లక్షల ఉద్యోగాలు, పరోక్షంగా 8 లక్షల మందికి ఉపాధి ఐ.టి. ద్వారా కల్పిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఎగుమతులలో 50 శాతం పైచిలుకు కూడా ఐ.టి. ఎగుమతులే ఉన్నాయి. ఈనాడు ఎందుకు ఐ.టి. కంపెనీలు హైదరాబాద్ నగరం వైపే చూస్తున్నాయి? అంటే దీనికి కారణం స్థానికంగా అందుబాటులో ఉండే ట్యాలెంట్ ఒక కారణంగా చెప్పుకోవచ్చు. మనం ఒక ఫ్యాక్టరీ కట్టాలంటే ఆ ఫ్యాక్టరీకి రా మెటీరియల్ ఉందా, అక్కడ ఎలక్ట్రిసిటీ ఉందా, నీటి వసతి అందుబాటులో ఉందా అని చూస్తాం. ఐ.టి. కంపెనీ పెట్టే మన తెలంగాణ సోదరులు కూడా ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలలో పని చేస్తున్నారు.

3.30 మ. ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు కూడా మనకుంది. మంచి జీవన ప్రమాణాలున్నాయి. ఇక్కడ మంచి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. బెస్ట్ స్కూల్స్, బెస్ట్ హాస్పిటల్స్, బెస్ట్ హోటల్స్ ఉన్నాయి. మంచి సెక్యూరిటీ సిస్టం ఉంది. గ్లోబల్ స్టాండర్డ్స్, ఎక్స్‌లెంట్ లివింగ్ స్టాండర్డ్స్ హైదరాబాదులో ఉన్నాయి. ప్రకృతి వైపరీత్యాలు లేవు, భూకంపాలు లేవు, వరదలు లేవు . సముద్రం లేదు కాబట్టి సునామి సమస్యే లేదు. ఫ్రెండ్లీ గవర్నమెంటు ఉంది. డైనమిక్ ఐ.టి. మినిస్టర్ ఉన్నారు, మంచి ఐ.టి.పాలసీ ఉంది కాబట్టే ఐ.టి. కంపెనీలు హైదరాబాదు వైపు మొగ్గు చూపుతున్నాయి. టి-హబ్ ఫేజు-1ను 65 వేల చదరపు అడుగులతో ప్రారంభం చేసుకున్నాం, విజయవంతంగా నడుస్తోంది. పెద్ద ఎత్తున డిమాండుంది కాబట్టి 3.50 లక్షల చదరపు అడుగులతో ఫేజు-2 కూడా అందుబాటులోకి వచ్చింది. గేమింగ్ జోన్, మల్టీ మీడియా, యానిమేషన్ కొరకు ఎంఏసిటిని 16 లక్షల చదరపు అడుగులలో రూ.900 కోట్లతో నిర్మాణం జరిగింది. టి-ఫైబర్ లో మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి వెళ్లిన నల్లా ద్వారా ఫైబర్ ఆప్టిక్ లే చేసి పేదలకు ఇంటర్నెట్ అందుబాటులో ఉండాలని, టెక్నాలజీ అందుబాటులో ఉండాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో చేసిన ప్రయత్నం ఏదైతే ఉందో అది చాలా గొప్ప విషయం. చాలా పాలసీలున్నాయి. ఎలక్ట్రానిక్ పాలసీ ఉంది, ఇమేజ్ పాలసీ ఉంది, రూరల్ డెవలప్‌మెంటు పాలసీ ఉంది, సైబర్ సెక్యూరిటీ పాలసీ ఉంది. టాస్క్ ద్వారా ఎంప్లాయిస్‌కి కానీ, రాబోయే ఒక లక్ష మందికి ఇక్కడ శిక్షణ ఇస్తారు.

అధ్యక్షా, ఈ సందర్భంగా ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేయదలుచుకున్నాను. కేవలం హైటెక్ సిటీ, మాదాపూర్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌కే పరిమితం కాకుండా వేరే ప్రాంతాలలో కూడా ఐటి కంపెనీలను ఏర్పాటు చేయాలి. నేను చూశాను, అక్కడ దాదాపు చుట్టు ప్రక్కలంతా కడుతున్నారు. కాబట్టి ఓఆర్ఆర్ చుట్టూ కూడా ఐటి కంపెనీలకు భూ కేటాయింపులు జరిగినట్లయితే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కి ఇబ్బంది లేకుండా, ట్రాఫిక్ సమస్య లేకుండా, ఒక ప్రాంతంపైనే లోడ్ పడకుండా, అక్కడ నివశిస్తున్న వారికి ఇబ్బంది లేకుండా ఉంటుందని ఈ సూచన చేస్తున్నాను.

శాటిలైట్ టౌన్‌షిప్స్ నిర్మాణం జరగాలి. వంద కిలోమీటర్ల దూరంలో ఉండే నల్గొండ, మహబూబ్‌నగర్, మెదక్, సిద్ధిపేట, సంగారెడ్డి పట్టణాలలో శాటిలైట్ టౌన్‌షిప్పులను నిర్మాణం చేసి అక్కడ ఐటిని విస్తరింపజేస్తే హైదరాబాదు మీద లోడ్ తగ్గే అవకాశం ఉంది. ఉదాహరణకు బెంగుళూరు నగరాన్ని తీసుకుంటే, కళ్లు తెరచి కళ్లు మూసే లోపల నగరమంతా ఐటి డెవలప్ అయింది. దేశ వ్యాప్తంగా ప్రజలందరూ అక్కడికి వచ్చారు, అక్కడ పని చేస్తున్నారు. కానీ అక్కడ చాలా తీవ్రమైన ట్రాఫిక్ సమస్య వచ్చింది. అలాంటి సమస్య మనకు రాకూడదనే ఈ సూచన చేస్తున్నాను. ప్రపంచంలోని ఐటి కంపెనీలన్నీ కూడా హైదరాబాదు వైపే చూస్తున్నాయంటే దానికి కారణం - హైదరాబాదులో మంచి లివింగ్ స్టాండర్డ్స్ ఉన్నాయి, మంచి ట్యాలెంట్ ఉందని వస్తున్నారు. భారత దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి ఇక్కడికి వస్తున్నారంటే, హైదరాబాదు మీద ఉన్న నమ్మకంతో ఇక్కడికి వస్తున్నారు. వాళ్ల నమ్మకాన్ని దృష్టిలో పెట్టుకొని హరిజంటల్‌గా డెవలప్ చేయాలని గౌరవ మంత్రిగారికి సూచిస్తున్నాను. ఐటి మీద మాట్లాడడానికి అవకాశం ఇచ్చిన మీకు, గౌరవ మంత్రివర్యులకు, గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను. జైహింద్, జై తెలంగాణ!

శ్రీ డి.శ్రీధర్‌బాబు (మంథని):- అధ్యక్షా, ధన్యవాదాలు. విద్యారంగం యొక్క బడ్జెటరీ ఎస్టిమేట్స్‌కి సంబంధించి ఒక రెండు విషయాలు ప్రస్ఫుటంగా ఈ సభ దృష్టికి తీసుకురాదలచాను. 2014-15 నుంచి మొదలుపెట్టి ఈసంవత్సరం వరకు విద్యకు సంబంధించిన బడ్జెట్ కేటాయింపులను క్రమేణా తక్కువ చేస్తూ ముందుకు నడుస్తున్నారు. 2014-15లో విద్యకు 10.8శాతం, 2015-16లో 9.6 శాతం, 2016-17లో 8.23 శాతం, 2017-18లో 8.49 శాతం, 2019-20లో 6.7శాతం, 2020-21లో 6.63 శాతం కేటాయింపులు చేశారు. గత ఏడాది కంటె ఈ సంవత్సరం నిధులు పెరిగాయి కానీ శాతం రూపంలో తక్కువ రావడమన్నది చాలా దురదృష్టకరం. విద్యకు జిడిపి/ జిఎస్‌డిపి లో 30 శాతం కేటాయించాలని కొఠారి కమిషన్ రికమెండేషన్ ఉన్నప్పటికీ ఈరోజు 6 శాతం దాటలేదంటే అది చాలా దురదృష్టకరం. మన తెలంగాణ రాష్ట్రంలో విద్యకు అత్యధిక నిధులు ఇస్తారని ఆశించాం. కానీ ఒక మంచి పరిణామం. పాఠశాల విద్యకు సంబంధించి రాబోయే రెండేళ్లలో సర్కారు బడుల్లో సౌకర్యాల కోసం ప్రతి సంవత్సరం రూ.2వేల కోట్లు ప్రతిపాదన చేయడం జరిగింది. ప్రతిపాదన వరకే పరిమితం కాకుండా పూర్తి స్థాయిలో ఖర్చు చేసి, సర్కారు బడులన్నింటినీ కూడా ఉన్నత ప్రమాణాలతో తీర్చిదిద్దుతారని ఆశిస్తున్నాం.

ఈరోజు రాష్ట్రంలో మనకు 404 జూనియర్ కళాశాలలు, దాదాపు 35 ప్రైవేటు ఎయిడెడ్ కాలేజీలున్నాయి. వీటికి సంబంధించిన ప్రధాన సమస్య ఏమంటే - 6008 జూనియర్ లెక్చరర్స్ పోస్టులుంటే అందులో 5403 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 3599 మంది కాంట్రాక్ట్ లెక్చరర్స్ పని చేస్తున్నారు. గెస్ట్ లెక్చరర్స్, జూనియర్ లెక్చరర్స్ మినిమమ్ టైమ్ స్కేల్‌లో పని చేస్తున్నారు. జూనియర్ లెక్చరర్స్ కొరత కనబడుతోంది. పరిస్థితి ఈవిధంగా ఉంటే ఇక మనం ఏవిధంగా నాణ్యమైన విద్యను అందిస్తామో ఒకసారి ఆలోచన చేయాలి. మరొకవైపు ప్రైవేటు ఎయిడెడ్ జూనియర్ కళాశాలలకు సంబంధించి ఇప్పటి వరకు గ్రాంట్స్ రిలీజ్ చేయడం లేదు. పాఠశాల విద్యకు సంబంధించి డిఎస్‌సి అనలే లేదు. జూనియర్ లెక్చరర్స్ రిక్రూట్‌మెంటు లేదు, అదే విధంగా ఎయిడెడ్ జూనియర్ కళాశాలలకు గ్రాంట్స్ రిలీజ్ చేయకపోవడం వల్ల క్లాస్-1 నుంచి క్లాస్-12 వరకు మనం ఉన్నత విద్యా ప్రమాణాలను కాపాడలేకపోతున్నాం. నాణ్యమైన విద్యను అందించలేకపోతున్నామనే ఆలోచన మనందరికీ ఉంది. కెజి నుంచి పిజి వరకు ఐసిటిసి ని ఉపయోగించాలని, దాని వరంగా విద్యను అభివృద్ధి చేయాలని ఆలోచిస్తున్న తరుణంలో మార్కెట్ లక్ష్యంగా ఉండే కోర్సులను జూనియర్ కళాశాలల్లో ప్రవేశపెట్టవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

స్కిల్ డెవలప్‌మెంటులో మనం గత పద్ధతుల్లోనే ముందుకు వెళుతున్నాం. ఆ పద్ధతులను మార్చుకోవాలి. టార్గెట్ చూపెడుతున్నాం కానీ అచీవ్‌మెంటు చూస్తే జీరోగా ఉంటోంది. 2019-20లో కనీసం ఆరు వేల మందికి స్కిల్ డెవలప్‌మెంటు ఇవ్వాలని టార్గెట్ పెట్టుకుంటే, అచీవ్‌మెంటు జీరో. అలాగే 2020-21లో స్కిల్ డెవలప్‌మెంటుకి టార్గెట్ పెట్టాం కానీ అచీవ్‌మెంటు జీరో. ఈ సంవత్సరం 8 వేల మందికి స్కిల్ డెవలప్‌మెంటు చేయాలని మీరు ప్రతిపాదించారు, అందులో కనీసం 50 శాతం పైచిలుకు అచీవ్‌మెంటు సాధిస్తారని ఆశిస్తున్నాను. ఐటిఐలలో, పాలిటెక్నికల్ కళాశాలల్లో మైనింగ్ డిప్లొమాకి సంబంధించిన విషయాలలో, మీరు ఈరోజు ప్రతిపాదించిన ప్రతి అంశాన్ని సరైన విధానంలో ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తారని ఆశిస్తున్నాను. మీ పద్దు పుస్తకాలలో చాలా విషయాలు చెబుతున్నారు, అవన్నీ నేను ఇప్పుడు ప్రస్తావించడం లేదు. పని చేయాలని తృష్ణఉన్న మంత్రిగారున్నారు కాబట్టి, చెప్పిన వాటన్నింటినీ ఆచరణలో పెట్టి పూర్తి స్థాయిలో ముందుకు వెళ్లే ప్రయత్నం చేయాలి. ఆర్ఐడిఎఫ్ ద్వారా వచ్చే నిధులతో మీరు బిల్డింగులు కడుతున్నారు. స్టేట్ బడ్జెటు నుంచి ఫర్నిచర్‌కు, అదనపు గదుల నిర్మాణం కోసం అరకొర నిధులు ఇవ్వడంతో ఇబ్బంది పడుతున్నారు. ప్రతి పాలిటెక్నికల్ కాలేజీ, ప్రతి ఐటిఐలో ఫర్నిచర్ కావాలని, అదనపు గదులు కావాలని అనేక సందర్భాలలో మేము రిప్రజెంటేషన్స్ ఇచ్చినా, అరకొర

నిధులుండడం వల్ల వాటిని ప్రొవైడ్ చేయలేకపోతున్నారు. ఉదాహరణకు నా నియోజకవర్గంలో కాటారం మండలంలో గవర్నమెంటు పాలిటెక్నికల్ కళాశాల ఉంది. దానికి ఫర్నిచర్ కావాలని, అదనపు గదులు కావాలని ప్రతిపాదించాం, రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. రెండు, మూడు సంవత్సరాల నుంచి దాని పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. ఈరోజు గవర్నమెంటు పాలిటెక్నికల్ కళాశాలల్లో బ్రాడ్ స్కేల్‌లో ఇ-లెర్నింగ్స్ ఇవ్వాలని, ఇ-లైబ్రరీస్ ప్రొవైడ్ చేయాలని, ఐసిటిసిని ప్రొవైడ్ చేయాలని, ల్యాబ్ ఎక్విప్‌మెంటు ప్రొవైడ్ చేయడానికి రూ.2కోట్లు ఇవ్వాలని మీరు ప్రతిపాదించడం జరిగింది.

3.40 మ. అంటే ఇన్ని పాలిటెక్నిక్ కళాశాలలకు కేవలం రెండు కోట్ల రూపాయలు సరిపోతాయా అని అడుగుతున్నాను. చాలా పాలిటెక్నిక్ కళాశాలల్లో హాస్టల్ బిల్డింగ్స్ లేవు. ఈ ప్రభుత్వం ప్రతిపాదించింది రూ.3 కోట్ల 24 లక్షలు, ఇవి కొత్త హాస్టల్ భవనాల నిర్మాణాలకు ఏ రకంగా సరిపోతాయనేది ఆలోచన చేయాలని కోరుతున్నాను.

డిగ్రీ కళాశాలలకు సంబంధించి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రతి నియోజకవర్గానికి కనీసం ఒక డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇప్పటివరకు ఎన్ని నియోజకవర్గాలలో డిగ్రీ కళాశాలలు లేవు? ఉన్న డిగ్రీ కళాశాలల్లో కూడా వసతులు లేకుండా ఇబ్బంది పడుతూ అనేక సందర్భాలలో అక్కడ కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ గురించి మాట్లాడటంతోబాటు రిప్రజెంటేషన్ కూడా ఇవ్వడం జరిగింది. కాబట్టి ఒక్కసారి ప్రభుత్వం ఆలోచన చేసి దానికి కూడా పూర్తి స్థాయిలో నిధులు కేటాయించాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. మా మంథని డిగ్రీ కళాశాలకు సంబంధించి బిల్డింగు నిర్మాణానికి కావలసిన నిధులు మంజూరు చేసినప్పటికీ సంవత్సరంన్నర కాలం నుంచి పనులు మొదలు పెట్టలేదు. దీని గురించి కూడా సంబంధిత సెక్రటరీ, మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా అక్కడ కావలసిన అవసరాల గురించి కూడా వారి దృష్టికి తీసుకెళ్లాము.

పోస్ట్ గ్రాడ్యుయేషన్‌కు సంబంధించి డిగ్రీ కళాశాల ఉన్నచోట పోస్ట్ గ్రాడ్యుయేషన్ అప్‌గ్రడేషన్ చేయాల్సిన అవసరం మన తెలంగాణ రాష్ట్రంలో ఉన్నది. ఆ క్రమంలో కూడా మా మంథని హెడ్‌క్వార్టర్స్‌లో పీజీ కళాశాలను ప్రభుత్వపరంగా ఏర్పాటు చేయాలని రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. ఇదే సందర్భంలో మొన్న మా గౌరవ సహచర శాసనసభ్యుడు మునుగోడుకు సంబంధించి మాట్లాడుతూ చండూరులోని డిగ్రీ కళాశాలలో కేవలం మూడు సెక్షన్‌లే ఉన్నాయి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ ఇబ్బంది పెడుతున్నారు, సెక్షన్స్ పెంచాలని రాజగోపాల్ రెడ్డిగారు సైన్స్ మరియు సైన్స్‌కు సంబంధించిన సెక్షన్‌ల ఏర్పాటుకు ప్రత్యేకమైన అనుమతినివ్వాలని వారు కోరడం జరిగింది.

విశ్వ విద్యాలయాలకు సంబంధించి అరకొర నిధులిస్తున్నారు. విద్యార్థులు తెలంగాణ ఉద్యమంలో కూడా కీలక పాత్ర పోషించారు. ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు మన రాష్ట్రం ఏర్పడితే రాష్ట్రానికి చెందిన మన యూనివర్సిటీలకు నిధులొస్తాయి, పోస్టులు మంజూరవుతాయి, విద్యా ప్రమాణాలు పెరుగుతాయి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విద్యా ప్రమాణాలకు సంబంధించి పోటీ ప్రపంచంలో మనం ఎదుర్కోవచ్చని అనేక మంది విద్యార్థులు బలిదానాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధిస్తే అరకొర నిధులను విశ్వ విద్యాలయాలకు కేటాయించడం బాధాకరం. ఉస్మానియా విశ్వ విద్యాలయానికి సంబంధించి ఈ బడ్జెట్‌లో 353 కోట్ల రూపాయలను ప్రతిపాదించడం జరిగింది. ఉస్మానియా విశ్వ విద్యాలయం నిర్వహణ ఖర్చే దాదాపు రూ.500 కోట్ల పైచిలుకు ఉంటుంది. రూ.300 కోట్లు జీతాలకు చెల్లిస్తే రూ.200 కోట్లు పెన్షన్‌లకు చెల్లిస్తే, రెగ్యులర్ ఎంప్లాయీస్ 450 మందికి సంబంధించి చెల్లించాల్సి ఉంటే కూడా ఇంకా అరకొర నిధులను ఈ ప్రభుత్వం కేటాయిస్తున్నది. వీరే కాకుండా ఇంకా కాంట్రాక్టు ఎంప్లాయీస్ ఉంటారు. నాన్ టీచింగ్, కాంట్రాక్ట్, అకాడమిక్ ఎంప్లాయీస్‌తోబాటు కంటింజెన్సీ అంటే ఎలక్ట్రిసిటీ, వాటర్‌కు

సంబంధించిన ఖర్చును దీంట్లో పెట్టకుండా ఏ విధంగా డెఫిసిట్‌తో ఈ ఉస్మానియా విశ్వ విద్యాలయ అడ్మినిస్ట్రేషన్‌ను నడిపిస్తారనేది ఆలోచించాలని కోరుతున్నాను. గత సంవత్సరం రూ.70 కోట్ల డెఫిసిట్‌తో ఉస్మానియా విశ్వ విద్యాలయం నడుస్తున్నప్పుడు గౌరవ ముఖ్యమంత్రి గారు సెంటెనరీ సెలబ్రేషన్స్ సందర్భంగా రూ.200 కోట్లు ప్రకటించినప్పటికీ దాంట్లో కేవలం రూ.15 కోట్లు మాత్రమే ఇవ్వడం జరిగింది. ఇదే విధంగా కాకతీయ, శాతవాహన, నిజామాబాద్ యూనివర్సిటీ, పాలమూరు యూనివర్సిటీ లన్నింటిని కేవలం జీతాల వరకే పరిమితం చేసి అభివృద్ధికి ఆస్కారం లేకుండా ఉన్నత విద్యకు సంబంధించిన బడ్జెట్ కేటాయింపులను చూస్తున్నాము.

ఉస్మానియా విశ్వ విద్యాలయానికి సంబంధించి రెగ్యులర్ టీచింగ్ స్టాఫ్‌తోబాటు అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు మొదలైనవి 1267 ఉంటే 845 పోస్టులు వేకెంటుగా ఉన్నాయి. నాన్ టీచింగ్ స్టాఫ్‌కు సంబంధించి శాంక్షన్డ్ పోస్టులు 3 వేలా 212 ఉంటే, వేకెంటు పోస్టులు 2 వేలా 33 వేకెంటుగా ఉన్నాయి. పూర్తి స్థాయి అడ్మినిస్ట్రేషన్ నడపడానికి వైస్ ఛాన్సలర్లు లేకపోవడం, ప్రభుత్వం దానిపైన దృష్టి పెట్టకపోవడం, నిధులు కేటాయించకపోవడం వలన విశ్వవిద్యాలయాలన్నీ కుంటుపడి నాణ్యమైన విద్యను అందించలేకపోతున్నారు. ఒక హ్యూమన్ రిసోర్సును రాష్ట్రం ప్రొడ్యూస్ చేయలేకపోవడం చాలా దురదృష్టకరం, బాధాకరమని ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను.

ప్రస్తుతం కరోనా ప్యాండమిక్ సిచ్యూయేషన్ ఉన్న సందర్భంలో కరోనాను దృష్టిలో పెట్టుకొని పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. కరోనాను అదుపు చేయాలి, ఆ అదుపుకు సంబంధించి ప్రభుత్వం తీసుకున్న ప్రతి చర్యలో మేం పూర్తి స్థాయిలో సహకరించే బాధ్యతలో మేం ముందుకు నడుస్తామని మంత్రిగారికి తెలియజేస్తూ, ఇప్పుడు కేజీ నుంచి పీజీ వరకు ప్రైవేటుపరంగా నడుస్తున్న పాఠశాలలు గానీ, కళాశాలలు గానీ, ఇతర ఇన్‌స్టిట్యూషన్‌లలో గానీ, 64 లక్షల మందికిపైగా టీచర్లు పనిచేస్తున్నారు. ఈ 64 లక్షల మందిలో దాదాపు 75 శాతం మంది ఈ కరోనా ప్రభావంతో చాలా మందికి ఉద్యోగాలు పోయి ఇబ్బంది పడుతున్న తరుణంలో పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలు తెరుస్తున్నారంటే వారికి తిరిగి ఉపాధి దొరికే కార్యక్రమంతోబాటు వారు ఎదురు చూస్తున్న ఆలోచనకు విరుద్ధంగా ఈ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కొద్దిగా ఆలోచన చేయాలి. ఎందుకంటే రాబోయే కాలంలో ICSE ఎగ్జామ్ ఏప్రిల్,18నాడు ఉన్నది. జేఈఈ ఎగ్జామ్ ఏప్రిల్,27నాడు ఉన్నది. CBSE ఎగ్జామ్ మే, 4నాడు ఉన్నది. జేఈఈ మెయిన్స్ ఎగ్జామ్ మే,24 నుంచి మొదలు కాబోతున్న తరుణంలో మన తెలంగాణ విద్యార్థి జాతీయ స్థాయిలో ఉన్న ఈ ప్రవేశ పరీక్షలో ముందుండాలంటే వారికి ఆన్‌లైన్‌లో విద్యతోబాటు ఫిజికల్ ఎడ్యుకేషన్ కూడా చాలా ముఖ్యమైనది. మన రాష్ట్రంలో బార్లు తెరిచాము, థియేటర్లు తెరిచాము, వివిధ రకాల ఎలక్షన్‌లను నిర్వహిస్తున్నాము, వేలు, లక్షల మందితో ఎలక్షన్ మీటింగులు నడుస్తున్నాయి. విద్యకు సంబంధించిన అంశం వచ్చినప్పుడు స్ట్రింజెంట్ ప్రికాషన్స్ తీసుకొని లేదంటే, స్ట్రిక్ట్ కండీషన్స్ పెట్టి ప్రభుత్వపరంగా ఉన్న టీచర్లను, ప్రిన్సిపల్స్‌కు ఇన్‌స్ట్రక్షన్స్‌నిచ్చి పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు ఉపయోగించకుండా ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తూ, మన విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రవేశ పరీక్షలలో ముందు నిలవాలంటే ప్రభుత్వం మంచి ఆలోచనచేసి విద్యార్థులు పాఠశాలలకు వెళ్లడానికి వారానికి మూడు రోజులో, నాలుగు రోజులో లేదంటే రెండు రోజులో అనేది ఆలోచన చేయడంతోబాటు మిగతా రోజులకు ఆన్‌లైన్ పెడతారా అనేది ఆలోచన చేసి విద్యార్థులను ఇంకా పటిష్టంగా ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేయాలి.

3.50 మ. | అధ్యక్షా, గౌరవ వైద్య శాఖ మంత్రి గారు కూడా ఉన్నారు. I stand for correction because, ఈ కరోనా వల్ల child mortality rate జీరో పర్సంటేజ్ ఉంది. 10 నుండి 18 మధ్య వయస్సు ఉన్నవారు 0.1 శాతం చనిపోయారు. 30 కంటే ఎక్కువ వయస్సు ఉన్న వారు 14 శాతం చనిపోవడం జరిగింది. వీటన్నింటినీ ఆలోచించి, అవగాహన చేసుకొని విద్యార్థులు, విద్యా సంస్థలకు

సంబంధించిన విషయంలో ప్రభుత్వం ముందుకుపోవాలని కోరుతున్నాను.

ఎమ్ఏ అండ్ యుడి శాఖకు సంబంధించిన విషయంలో ఒకసారి మనం ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. కొద్ది మాసాల క్రితం హైదరాబాద్‌లో పెద్దఎత్తున వరదలు వచ్చిన విషయం మనకు తెలిసిందే, ఎప్పుడో ఒకసారి అనుకోకుండా వచ్చిన వరదల వలన ఇబ్బందులు పడ్డామని, గౌరవ మంత్రివర్యుల స్టేట్‌మెంట్ కూడా చూడడం జరిగింది.

మన రెవెన్యూకి సంబంధించిన అంశం వచ్చేవరకు లైయన్ షేర్ హైదరాబాద్ పట్టణం నుండి వస్తున్న తరుణంలో జిహెచ్ఎంసి పరిధిలో ఐదు సంవత్సరాల కాలంలో మొత్తం యాభై వేల కోట్లు మనం ఖర్చు చేసి తీరాలి, ప్రతి సంవత్సరం పది వేల కోట్లు ఖచ్చితంగా ఖర్చు చేస్తామని గౌరవ ముఖ్యమంత్రి గారు ఇదే ఫ్లాట్‌ఫాంపైన చెప్పడం జరిగింది. 2014 నుండి 2021 పూర్తవుతున్నప్పటికీ జిహెచ్ఎంసికి రావాల్సిన బకాయిలే రావడం లేదు. కనీసం వేయి కోట్లు ఉంటే ఆ బకాయిలే ఇవ్వడం లేదు. దానివల్ల కనీస మౌలిక వసతులు కల్పించడానికి నిధులు లేకపోవడం వల్ల ఆవిధమైన వరదలు వచ్చినప్పుడు ప్రజలు ఇబ్బంది పడ్డారు, ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం అయ్యాయి. అనేకమంది ఇబ్బందిపడ్డవైనం మనమందరం చూశాం.

ఎన్నికలకు ముందు ఆ వరదల్లో నష్టపోయిన కుటుంబాల్లో కొందరికి కుటుంబానికి పదివేల రూపాయలు ఇవ్వడం జరిగింది. ఎన్నికల తరువాత ఆ పదివేల ఊసేలేదు. ఆ పదివేల రూపాయలు పొందడానికి అర్హతగల కుటుంబాలు ఉన్నప్పటికీ, వారు అనేక సందర్భాల్లో రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నప్పటికీ ఆ పదివేల రూపాయలు ఎందుకు ఇవ్వడం లేదని మేము అడుగుతున్నాం.

హైదరాబాద్ ఫ్లడ్స్‌కి సంబంధించిన విషయంలో అనేక నష్టం వచ్చిన తరుణంలో కేంద్ర ప్రభుత్వం కూడా సహాయం చేయడానికి ముందుకు రావాల్సిన ధర్మం, ఆవశ్యకత ఉందని తెలియజేస్తున్నాను. మనం కూడా జాతిలో ఒక భాగం. కాబట్టి, ఎన్డిఏ ప్రభుత్వం ముందుకు వచ్చి ఈ రాష్ట్ర ప్రభుత్వానికి, పట్టణాభివృద్ధికి రావాల్సిన నిధుల్లో పెద్ద శాతం ఇవ్వాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానికి ఉన్నప్పటికీ విస్మరించడం జరిగిందని తెలియజేస్తున్నాను.

సబర్మతి నది తరహాలో మూసీ నదిని సుందరీకరిస్తామని గౌరవ ముఖ్యమంత్రి గారు అనేక సందర్భాల్లో చెప్పడం జరిగింది. ఈ మూసీనది సుందరీకరణ కొరకు గత బడ్జెట్‌లో రూ.377కోట్లు నిధులు కేటాయించడం జరిగింది. కానీ, ఆ నిధులు ఖర్చు చేయలేదని తెలుస్తుంది. అదేవిధంగా ఈ సంవత్సరానికి గానూ రూ.200కోట్లు ప్రతిపాదించడం జరిగింది. ఇందులో ఎన్ని నిధులు ఖర్చు చేస్తుంది ఈ ప్రభుత్వం? ఏ సంవత్సరానికి సబర్మతి నది లాగా అవుతుంది? పది సంవత్సరాలకు అవుతుందా? రెండు దశాబ్దాలకు అవుతుందా? మూడు దశాబ్దాలకు అవుతుందా? తెలియజేయాలని కోరుతున్నాను.

అదేవిధంగా మనం ఉస్మానియా ఆసుపత్రిని చూసుకుంటే, నిజంగానే మనం సిగ్గుపడాలి. మొన్న అంతగా వరదలు వచ్చినప్పుడు ఉస్మానియా ఆసుపత్రి ముంపుకు గురైంది. మెషినరీ పాడైపోయింది. రోగులు ఆసుపత్రి లోనికి పోకుండా ఉండేది. డాక్టర్లు కూడా లోనికి పోలేకుండా ఉన్నటువంటి పరిస్థితుల్లో ఉస్మానియా ఆసుపత్రి పాత భవనమైన హెరిటేజ్ స్ట్రక్చర్ ఏదైతే ఉందో దానిని బాగు చేసేందుకు నిధులు దీనిలో ఏర్పాటు చేయలేదు. కొత్త భవనాల నిర్మాణాలకి నిధులు కేటాయింపు చేయలేదు. కాబట్టి, ఈ విషయాలు మీద్వారా గౌరవ మంత్రివర్యుల దృష్టికి తీసుకువస్తున్నాను.

ఈరోజు పట్టణాభివృద్ధికి సంబంధించి గానీ, వైద్యం విషయంలో గానీ వేలాది, లక్షలాది మందికి ఉపయోగపడే ఉస్మానియా ఆసుపత్రి హెరిటేజ్ స్ట్రక్చర్‌ను కాపాడుతూ, కొత్త భవనాలు నిర్మించాల్సిన ఆవశ్యకత ఉంది. ఏ ఆవశ్యకతతో ఈరోజు మంచిగా ఉన్న సచివాలయ భవనాలను కూలదోసి, కొత్త సచివాలయాన్ని నిర్మిస్తున్నారో అంత ఆవశ్యకత ఉస్మానియా హెరిటేజ్ స్ట్రక్చర్‌ను మరియు దానికి

సంబంధించిన నూతన భవనాలు నిర్మించడానికి లేదా అని అడుగుతున్నాను.

మహాత్మాగాంధీ బస్ స్టేషన్ మరియు సాలార్‌జంగ్ మ్యూజియానికి మధ్యలో డంపింగ్ యార్డ్ ఉంటుంది. ఆ డంపింగ్ యార్డ్ అక్కడ ఉండడం వలన మహాత్మాగాంధీ బస్ స్టేషన్‌కు వస్తున్న లక్షలాది మంది ప్రయాణికులు ఆ వాసనతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి, ఆ డంపింగ్ యార్డ్‌ని అక్కడినుండి తరలించేందుకు గౌరవ మంత్రివర్యులు ప్రత్యేక చొరవ చూపించాలని కోరుతున్నాను.

ఐటి సర్వీసులో భాగంగా రెవెన్యూ రాబడికి పెద్ద ఎత్తున కృషి జరుగుతోంది. ఖచ్చితంగా వేవను దానిని ఆహ్వానిస్తున్నాము. కానీ, దాని వెనుక ఉన్న కృషి, ఆలోచన, కార్యక్రమం. ఆరోజు మా ప్రభుత్వ హయాంలో మౌలిక సదుపాయాలు కల్పించడం, కంపెనీలను స్థాపించడం జరిగింది. అలాగే, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో హ్యూమన్ రిసోర్సింగ్‌ని తీసుకొచ్చి సాఫ్ట్‌వేర్స్ ఇంజనీర్‌ని ఇవ్వాలా? కన్సల్టెంట్‌ను ఇవ్వాలా అనే ఆలోచన చేసి ఆ విధమైన కోర్సులు తీసుకురావడం జరిగింది. ఆ విధంగా ఈ సిటీని గ్లోబల్ స్టాండర్డ్స్‌కి రూపకల్పన చేసి ఆరోజే మేము ఆటోమోడ్‌లో పెట్టడం జరిగింది. ఆ విధంగా ఆటోమోడ్‌లో పెట్టడం వలనే ఈరోజు రెవెన్యూ జనరేషన్ అవుతుందనే విషయాన్ని గౌరవ మంత్రివర్యుల దృష్టికి తీసుకువస్తున్నాను.

టిఎస్ ఐపాస్‌లో భాగంగా 14 ప్రధాన రంగాల కోసం ప్రత్యేక పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం చెప్పింది. వాటికి సంబంధించిన నిధుల ప్రస్తావన బడ్జెట్‌లో ఎక్కడా కనిపించలేదు. జాతీయ పెట్టుబడులకి సంబంధించి నిమ్‌హ్యాన్స్(NIMHANS – National Institute of Mental Health and Neuro-Sciences)కు సంబంధించిన భూ సేకరణ గురించి కేవలం రూ.2కోట్లు మాత్రమే కేటాయించడం జరిగింది. ఈ భూసేకరణకు సంబంధించిన కేటాయింపులో ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపించి వేవను ఇచ్చినటువంటి కట్‌మోషన్స్‌కి సంబంధించిన ప్రస్తావన తీసుకొని ముందుకు వెళ్లాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు రాబట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందని మా అభిప్రాయం. మనకు కావాల్సిన చక్కరకు గానీ, గనులకు గానీ, భూగర్భ గనులకు సంబంధించిన విషయంలో ప్రస్తావన లేకపోవడం ప్రత్యేకించి పూర్వపు కరీంనగర్ జిల్లా గానీ, నిజామాబాద్ జల్లాకు గానీ, మెదక్ జిల్లాకు సంబంధించిన నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ గురించి ప్రస్తావన లేదు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరికి సంబంధించిన విషయంలో మాట్లాడలేదు. అశ్వారావు పేటకు సంబంధించిన పామోలిన్ ఫ్యాక్టరీ మూతపడే ప్రమాదం ఉంది, దాంతో వేలాది మంది ఉద్యోగులు రోడ్డుపై పడే ప్రమాదం ఉంది.

తెలంగాణ ఇండస్ట్రియల్ హెల్త్ క్లినిక్‌కు సంబంధించి గౌరవ మంత్రివర్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. పార్లమెంట్‌లో మన రాష్ట్ర ఎంపీలు అడిగిన ప్రశ్నకు సమాధానంగా దాదాపు మూడువేల సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు మూతపడేలా ఉన్నాయని గౌరవ కేంద్ర మంత్రివర్యులు తెలపడం జరిగింది. ఇలా సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు మూతపడితే వేలాదిమంది ఉద్యోగులు రోడ్డుపై పడే ప్రమాదం ఉంది. ఈ విషయంలో కూడా ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరుతున్నాను.

4.00 సా. ఆరోగ్య రంగం గురించి చెప్పుకోవాలంటే నేషనల్ హెల్త్‌పాలసీ 2017 ప్రకారం కనీసం 8 శాతం నిధులు ఆరోగ్య రంగం కొరకు ఖర్చు చేయాలని నిర్ణయం చేయడం జరిగింది. అటు కేంద్రము, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా దానిని పెడచెవిన పెడుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కూడా గత బడ్జెట్‌లో కంటే కూడా ఈ సారి నిధులు చాలా తక్కువ శాతం కేటాయించడం జరిగింది. ఒక కొత్త ఆసుపత్రికి ప్రపోజల్ లేదు. ఏడు సంవత్సరాల కాలంలో ఉస్మానియా, గాంధీ ఆసుపత్రుల వంటి వాటిని ఎందుకు నిర్మాణం చేయలేకపోయారని మేము ప్రభుత్వాన్ని అడుగుతున్నాము.

కొత్త బిల్డింగ్స్‌కి శాంక్షన్ లేదు. మనకు చాలా ప్రిస్టీజియస్‌గా అనేక ఆసుపత్రులు ఉన్నాయి. అటువంటి వాటికి మీరు అత్యధిక నిధులు ఇచ్చి, వాటికి అవసరమైన టెక్నాలజీని ఇచ్చి, కార్పొరేట్ రంగం కంటే మెరుగైన సేవలు అందిస్తున్నామని నిరూపించుకునే ప్రయత్నం చేసే అవకాశం ఉన్నప్పటికీ, మీరు ఎందుకు చేయలేకపోతున్నారని మేము గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాము. ENT Health profile గురించి ప్రస్తావనే లేదు. వచ్చే గోదావరిఖనిలో మెడికల్ కాలేజీని ఏర్పాటుచేస్తామని అనేక సందర్భాల్లో హామీని ఇచ్చారు. అది పక్కన పెట్టారు.

సిఎల్‌పి పక్షాన మేము దాదాపు అన్ని ఆసుపత్రులను విజిట్ చేశాము. గత సెషన్‌లో ఇన్ని ఖాళీలున్నాయి, ఇంత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అవసరముంది, సీటీ స్కాన్స్ అవసరముంది, ఎంఆర్ఐ అవసరముంది, ఎక్స్‌రే మిషన్ల అవసరముంది అని మేము స్పీకర్‌గారికి, మంత్రిగారికి కూడా మాకు వచ్చిన అనేక రిప్రజంటేషన్లు కూడా వారికి ఇవ్వడం జరిగింది. ఈరోజు ఎన్ని ఖాళీలు భర్తీ చేశారు, వౌలిక వసతులను మెరుగుపరచడానికి ఎన్ని నిధులు ఇవ్వడం జరిగిందో ఒక్కసారి మంత్రిగారు చెప్పాలని కోరుకుంటున్నాను. ఈ బడ్జెట్‌లో సర్జికల్ ఐటమ్స్ కొనుగోలు చేయవలసిన అవసరం ఎంతో ఉంది. ఎందుకంటే ఇప్పుడున్న ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా, డిమాండ్ ఉన్నప్పటికీ ఆ ప్రతిపాదనలు పూర్తి స్థాయిలో లేవు. కాబట్టి ఈ అంశం పై దృష్టి సారించాలని కోరుతున్నాను.

అలాగే టిమ్స్ ఆసుపత్రి విషయానికి వస్తే కరోనాకి సంబంధించి ఒక ప్రత్యేక ఆసుపత్రిగా అది నడుస్తున్నది. దానికి కూడా నిధులు అరకొరగా ఉన్నాయి. ఫ్యామిలీ వెల్ఫేర్ కొరకు గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం తక్కువ స్థాయిలో ప్రతిపాదనలు చేశారు. జాతీయ ఆరోగ్య మిషన్ క్రింద కేంద్రం నుండి రావలసిన నిధులు తక్కువైనాయి. మంత్రిగారూ మీరు పోరాటం చేయటం లేదా, ప్రభుత్వం ఎందుకు ఊరుకుంటున్నది? ఉన్న ఆసుపత్రులను సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులుగా అప్‌గ్రేడ్ చేసే కార్యక్రమం తీసుకుంటామని చెప్పారు. కాని ఆ విధమైన ప్రయత్నం ఇందులో కనబడలేదు. మనకున్న ప్రధానమైన ఆసుపత్రి నిమ్స్ ఆసుపత్రి. నిమ్స్‌కి సంబంధించి పూర్తి స్థాయిలో నిధులు కేటాయించి, బకాయిలు చెల్లించడం ధర్మం. ఈరోజు ఇక్కడున్న మనందరం వారానికి ఒకసారైనా నిమ్స్ ఆసుపత్రికి వెళుతున్నప్పుడు అక్కడ వారు ఏ విధమైన ఇబ్బందిని ఎదుర్కొంటున్నారో తెలుసు. ఈరోజు ప్రభుత్వం నిమ్స్‌కి చెందిన బకాయిలు ఇవ్వకపోవడం వల్ల ఇబ్బంది జరుగుతున్నది. రోగుల విషయంలోగాని, మన నియోజక వర్గానికి చెందిన ప్రజల విషయంలో కాని ఎంతో ఇబ్బంది ఎదురవుతున్నదని మనవి చేసుకుంటున్నాను.

డయాలసిస్ సెంటర్లకి మీరు ఏ విధంగానైతే పరికరాలనిచ్చారో, ఐసియు సెంటర్స్ గురించి మీరు ఒక ఆలోచన చేశారు. ప్రతి జిల్లా కేంద్రంలో ఒక డయాలసిస్ సెంటర్‌ని ఏర్పాటు చేస్తామన్నారు. ఇందులో అటువంటి ప్రతిపాదన ఏదీ లేదు. పెద్దపల్లిలో అనేక సందర్భాల్లో మేము డయాలసిస్ సెంటర్ కావాలని కోరాము. అలాగే భూపాలపల్లి జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో కూడా ఇటువంటిది కావాలని కోరాము. మారుమూల ప్రాంతాలనుండి కరీంనగర్‌కు రావడానికి చాలా ఇబ్బందిగా ఉందని చెప్పాము. ఈ రోజు కొత్త జిల్లాలు ఏర్పడిన తరుణంలో ప్రజలందరికీ తమకు వసతులు చేకూరుతాయని ఆశలు కలుగుతాయి. అలాగే ఈరోజు సిహెచ్‌సి, పిహెచ్‌సికి సంబంధించి డాక్టర్ల సంఖ్య తక్కువగా ఉంది. ఖాళీలు చాలా ఉన్నాయి. నాన్ మెడికల్ స్టాఫ్‌కి సంబంధించి కూడా ఖాళీలు ఉన్నాయి. వాటిని భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

అదే విధంగా ఎండోమెంట్స్‌కి సంబంధించి దేవాలయ భూములకు చెందిన 84,185 ఎకరాలకు గాను దాదాపు నాలుగవ వంతు కబ్జాదారుల ఆక్రమణలో ఉన్నాయి. దాదాపు పది వేల కోట్ల విలువ చేసే ఆలయ భూములు వివాదాల్లో ఉన్నాయి. వీటిని వెంటనే పరిష్కారం చేసి, మీరు కొత్తగా తెచ్చిన ధరణిలో కబ్జాదారుల భూములు ఎంటర్‌కాకముందు పరిష్కరించే విధంగా కార్యక్రమం చేయాలని కోరుతున్నాను.

దేవాలయాల పునరుద్ధరణ కార్యక్రమంలో భాగంగా, యాదగిరి దేవాలయంతో పాటు ఎప్పుడో ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చిన వేములవాడ టెంపుల్ అభివృద్ధి విషయంలోగాని, కొండగట్టు విషయంలోగాని, కాళేశ్వరంకి నిధులు ఇచ్చి కూడా పనులు జరగకపోవడంలో ఉన్న లోపాల గురించి ఆలోచన చేయాలి. అలాగే భద్రాచలం గుడి, ధర్మపురి దేవాలయం, బాసర గుడికి సంబంధించి నిధులు ఇచ్చే ప్రస్తావన ఎక్కడా లేదు. ధూప,దీప, నైవేద్యం గురించి సహచర శాసన సభ్యులు చెప్పారు. ఈరోజు అధిక ధరలను దృష్టిలో పెట్టుకుని ఈ మొత్తాన్ని 15, 20 వేల రూపాయలకు పెంచాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

అడవుల పునరుద్ధరణకు సంబంధించి పోడు భూముల పునరుద్ధరణ పేరు మీద ఆక్రమణలు చేస్తూ, గిరిజనుల జీవితాలను నాశనం చేస్తున్నారు. ఈ విషయంలో నిన్న మాట్లాడాను కనుక ఈ విషయాన్ని మరొకసారి అటవీ శాఖ మంత్రిగారి దృష్టికి తీసుకువస్తూ, కొత్త పర్యాటక కేంద్రాల గుర్తింపు విషయంలో కూడా ఈ బడ్జెట్‌లో ఎక్కడా ప్రస్తావించలేదని తెలియజేసుకుంటున్నాను. దాని గురించి కూడా ప్రభుత్వం ఆలోచన చేయాలి. ఈ పర్యాటకకేంద్రంలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులకు సంబంధించిన విషయంలో ఒక విధాన నిర్ణయం తీసుకుని, ప్రభుత్వం వారికి అండగా నిలబడాలని తమరి ద్వారా కోరుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

4.10 సా. **శ్రీ నన్నపనేని నరేందర్ (వరంగల్ ఈస్ట్):-** అధ్యక్షా, వరంగల్ మహా నగర కార్పొరేషన్ కార్పొరేటర్‌గా, మేయర్‌గా పట్టణ పరిపాలనలో దశాబ్ద కాలం పాటు కేసీఆర్‌గారు మరియు కేటీఆర్‌గారి ఆశీస్సులతో రాజకీయాల్లో అనుభవాన్ని గడించి నేడు శాసనసభ సభ్యునిగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పట్టణ పరిపాలన మరియు అభివృద్ధి పద్దుపై మాట్లాడే అవకాశం కల్పించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్‌గారికి, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ గారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. నేడు వారిరువురి పరిపాలనా దక్షత వలన పట్టణాభివృద్ధికి ముందుగానే ప్రణాళికలు రచించి బడ్జెట్ కేటాయింపుల ద్వారా సమగ్ర పట్టణాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం బాటలు వేసిన కారణంగా ఇకపై పట్టణ ప్రజలు సౌకర్యవంతంగా పట్టణాలలో మనుగడ సాగించవచ్చని తెలియజేస్తున్నాను. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో 3.52 కోట్ల ప్రజలు ఉంటే అందులో 1.32 కోట్ల ప్రజలు పట్టణాల్లో నివసిస్తున్నారు. భారత దేశంలో అర్బన్ పాప్యులేషన్ 31.16 శాతం ఉంటే, మన రాష్ట్రంలో 38.4 శాతం ప్రజలు పట్టణాల్లో నివసిస్తున్నారు. జాతీయ ఆదాయానికి పట్టణాలు పట్టు కొమ్మలుగా నిలుస్తూ, జాతీయ ఆదాయాన్ని పెంపొందించే ఎకనామిక్ ఇంజన్లుగా పట్టణాలు మారాయి.

నేడు జాతీయ సంపదను పెంపొందించే నూతన వనరులుగా పట్టణాలు మారుతున్నాయి. కాబట్టి, వచ్చే రోజుల్లో పట్టణాభివృద్ధి కేంద్రంగా పని చేస్తూ, పట్టణాల్లో నివసించే వారికి నాణ్యమైన జీవన ప్రమాణాలు అందించే పట్టణాలు దేశానికి ఆర్థిక వనరులుగా కలకాలం విలసిల్లే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. ముఖ్యంగా 74వ రాజ్యాంగ సవరణ ద్వారా 1992 పురపాలిక స్వయం పరిపాలనగా గుర్తిస్తూ, మెరుగైన అధికారాలను మరియు బాధ్యతలను పట్టణ ప్రజలకు సౌకర్యవంతమైన సేవలను అందజేయుటకు కట్టబెట్టింది. శరవేగంగా జరుగుతున్న పట్టణీకరణకు అనుగుణంగా ఈ బడ్జెట్‌లో సరైన కేటాయింపులు జరిపి న్యాయం చేశారని నేను భావిస్తున్నాను. గత దశాబ్ద కాలంలో పట్టణ పరిపాలనలో నేను చూసిన అనేక సమస్యలకు సరళీకృత నూతన మున్సిపాలిటీ చట్టం ద్వారా పరిష్కారం లభించింది. ఏదైతే నూతన పరిపాలనా విధానానికి శ్రీకారం చుట్టారో, చట్టాలను అమెండ్‌మెంటు చేసి పౌర సేవలు అందిస్తూ, తెలంగాణ పట్టణీకరణ శరవేగంగా జరుగుతుందనడానికి పౌర సేవలు మెరుగుపరచేందుకు ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పించడానికి పట్టణ సర్వేసులను ఏకీకృతం చేయడం జరిగింది.

నీటి యొక్క ఉపయోగం, ఫలితాలు మున్సిపల్ శాఖలో వివిధ విభాగాల సేవల్ని ఏకీకృత పురపాలక సేవ చేస్తూ, డిసెంబరు, 2016 సంవత్సరంలో ప్రభుత్వం శాసనసభలో ఈ బిల్లును ప్రవేశ పెట్టి తెలంగాణ ప్రభుత్వ అమలుతో అధికారులు, సిబ్బందిలో జవాబుదారీతనం పెరిగి ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా చేశారు. దీని వలన సిడిఎమ్ఏ, డిటి&సిపి, జిహెచ్ఎమ్సి, కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ, వైటిడిఆర్, టిఎమ్డిపిలతోబాటు కొత్తగా రానున్న 24 పట్టణాభివృద్ధి సంస్థలకు ఉద్యోగులు మరియు సిబ్బంది సర్వీసులను ఏకీకృతం చేయడానికి వీలవుతుంది.

మున్సిపల్ కమీషనర్లకు మెజిస్ట్రేట్ అధికారాలను ఇవ్వడానికి అవసరమైతే బిల్లును తీసుకువస్తామని ప్రభుత్వం వెల్లడించింది. త్వరలో ప్రతి మున్సిపాలిటీలో సిటిజన్ కౌన్సిల్ ఏర్పాటు చేయనున్నారు. ఏకీకృత సర్వీసు ఆమోదం పొందిన తరువాత సర్వీసు రూల్స్ రూపొందించడం జరుగుతుంది. ఈ విధంగా సర్వీసు రూల్స్‌ను పొందుపరచుకుంటూ కొత్త మున్సిపాలిటీ కార్పోరేషన్లను ఏర్పరచుకుని, మౌలిక వసతుల కోసం రూ.3,498 కోట్లు బడ్జెట్‌లో పెట్టడం జరిగింది. పట్టణ ప్రగతి పథకం అమలు ద్వారా పట్టణాలకు క్రమం తప్పకుండా నెలకు రూ.148 కోట్లు మంజూరు చేయడం వలన పట్టణాభివృద్ధితో విప్లవాత్మకమైన మార్పులు వచ్చి అనేక అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ విషయంలో మన రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు మార్గదర్శిగా మారింది. దీని ద్వారా ప్రజలకు ఉపాధి అవకాశాలు మరియు ఆర్థిక అభివృద్ధి శరవేగంగా జరుగుతుంది. ఈ కార్యక్రమం చేపట్టిన తరువాత మన రాష్ట్రంలోని పట్టణాల్లో 4,804 పబ్లిక్ టాయిలెట్స్ మాత్రమే ఉండేవి. కానీ, ఈ ఒక్క ఆర్థిక సంవత్సరంలో 9,216 పబ్లిక్ టాయిలెట్లు నిర్మించడం ద్వారా మొత్తంగా 14,020 టాయిలెట్లను ప్రభుత్వపరంగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. ఇది ప్రతి సామాన్యుడికీ సేవ చేయాలనే ప్రభుత్వ చిత్తశుద్ధికి, కార్యశుద్ధికి నిదర్శనం. పట్టణాలలో మార్కెటింగ్ వసతులు లేకపోవడం వలన మురికి కాలువల పక్కన చేపలు, రోడ్ల పక్కన కూరగాయలు అమ్ముకుంటున్నారు. ప్రజలకు మరియు వ్యాపారులకు సౌకర్యవంతంగా ఉండే విధంగా సమీకృత వెజ్ మరియు నాన్‌వెజ్ మార్కెట్లను నిర్మించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుని రూ.500 కోట్లు బడ్జెట్‌లో కేటాయించారు.

పట్టణంలోని ప్రతి సామాన్యుడి ఆకలి తీర్చాలనే సదుద్దేశంతో, మహా సంకల్పంతో మహానగరంలో 179 అన్నపూర్ణ సెంటర్లను ఏర్పాటు చేసి ప్రతిరోజూ 55 వేల మందికి రూ.5లకే భోజనం అందిస్తున్న దేశం మొత్తం మీద ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని తెలియజేస్తున్నాను. ఇదంతా పురపాలక శాఖ ఆధ్వర్యంలో జరుగుతుంది. వరంగల్ నగరంలో ప్రతిరోజూ 3,500 నుండి 4,000 మంది సామాన్య ప్రజలకు రూ.5లకే భోజనం అందించడం జరుగుతున్నది. ఇటీవల జరిగిన జిహెచ్ఎమ్సి ఎన్నికల్లో మంచినీటి గురించి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, ప్రతి కుటుంబానికి 20 వేల లీటర్ల మంచినీటిని ఉచితంగా అందజేస్తున్నది. మనం చెప్పిన మాట నిలబెట్టుకోడానికి ఇది చేతల ప్రభుత్వమే కానీ, మాటల ప్రభుత్వం కాదని తేల్చి చెప్పేందుకే రూ.250 కోట్లు ఉచిత మంచినీటి కోసం ప్రతిపాదించారు. మహానగర ప్రజల భవిష్యత్ తాగునీటి అవసరాల కోసం రూ.1,450 కోట్లతో నాగార్జునసాగర్ వద్దనుంకిశాల నుండి హైదరాబాదు నగరానికి నీటిని తరలించడానికి ప్రాజెక్టు నిర్మాణానికి ఈ బడ్జెట్‌లో రూ.725 కోట్లు కేటాయించారు.

ఔటర్ రింగు రోడ్డు వద్ద ఏర్పడిన కొత్త కాలనీలకు మంచినీటి సరఫరా కోసం రూ.250 కోట్లు కేటాయించారు. ఇంతకు ముందు ఒక శాసనసభ్యుడు హైదరాబాదు నగరాన్ని పట్టించుకోవడంలేదని చెప్పారు. హైదరాబాదు నగర ప్రజల చిరకాల వాంఛ అయిన తాగు నీటి సమస్యను పరిష్కరించే దిశగా ఈ బడ్జెట్‌లో రూ.250 కోట్లు కేటాయించారనే విషయాన్ని శాసనసభ్యునికి గుర్తు చేయడం జరుగుతుంది. అనేక ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేసిన మూసీ నదికి పునర్వైభవం తీసుకువచ్చే దిశగా అడుగులు వేయడం, నది పునరుజ్జీవం

మరియు సుందరీకరణకు రూ.200 కోట్లు కేటాయించారు. నిజంగా ఈ ప్రభుత్వ హయాంలోనే ఈ మహా నగరానికి మంచి రోజులు వచ్చాయి. గత సంవత్సరం రూ.300 కోట్లు కేటాయించి, ఆ డబ్బులను ఖర్చు చేయలేదని కొంత మంది చెప్పడం ఇంతకు ముందు విన్నాము. దేశానికే కాకుండా ప్రపంచం మొత్తానికీ తెలుసు. కరోనా సమయంలో ఆర్థికమాంద్యం దెబ్బతిని ఈ రాష్ట్రానికి లక్ష కోట్ల రూపాయల నష్టం జరిగిందని ముఖ్యమంత్రిగారే శాసనసభలో చెప్పినప్పటికీ వారి చెవిన పడడంలేదు. ఇంత కష్ట కాలంలో కూడా ప్రభుత్వానికి ఎన్ని ఇబ్బందులు ఉన్నా అన్న మాటను నిలబెట్టుకోడానికి ఈ బడ్జెట్‌లో రూ.200 కోట్లు మూసీ నదికి కేటాయించారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత హైదరాబాదు మహా నగరాన్ని విశ్వ నగరంగా తీర్చిదిద్దుటకు ఈ ప్రభుత్వం వేస్తున్న ప్రణాళికలు ఫలితాలు ఇవ్వడం ఆనందదాయకం. సామాజిక, ఆర్థిక, స్థిరాస్తి, వ్యాపార, ఉపాధి అనేక అంశాల ప్రాతిపదికన జరిగిన అధ్యయనాల్లో హైదరాబాదు నగరం రెండవ సారి అగ్ర భాగంలో నిల్చుంది. కరోనా సమయంలో కూడా హైదరాబాదు నగరంలో 9 ఫ్లైఓవర్లు, 4 అండర్‌పాస్‌లు, 3 ఆర్వోబీలు పూర్తి కావడమే కాకుండా, రూ. 2000 కోట్లు వెచ్చించి, ఫ్లైఓవర్లు, 300 కిలో మీటర్ల రోడ్లు, 29 లింక్ రోడ్ల నిర్మాణాలు పూర్తి చేయడం అనేది మహానగర అభివృద్ధిపై ఈ ప్రభుత్వం చూపిస్తున్న చిత్తశుద్ధిని నిరూపిస్తుంది. హైదరాబాదు నగరానికి ఏమీ ఖర్చు చేయడంలేదని ఇంతకు ముందు శాసనసభ్యులు చెప్పారు. కరోనా సమయంలో రూ.2000 కోట్లు ఖర్చు చేశాము అంటే ప్రభుత్వ చిత్తశుద్ధి ఏ స్థాయిలో ఉన్నదనేది అర్థమౌతుంది. మనం మాటలు చెప్పడం కాకుండా సంపూర్ణంగా, సూక్ష్మ దృష్టితో ఒకసబ్జెక్టును అవగాహన చేసుకుని ప్రజలకు చెప్పాల్సిన ధర్మం శాసనసభ్యునిగా మీకు ఉంది.

4.20 సా. | మాటలు చెప్పడం కాదు, సంపూర్ణంగా, సూక్ష్మ దృష్టితో ఒక సబ్జెక్టు మీద అవగాహన చేసుకుని ప్రజలకు చెప్పాలి. సభను తప్పుదారి పట్టించే విధంగా మాట్లాడకూడదు. అలా మాట్లాడితే వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని తెలియజేస్తున్నాను. ఇటీవల దుర్గం చెరువుపై నిర్మించిన కేబుల్ బ్రిడ్జ్ నగరానికి కొత్త అందాలు తీసుకువచ్చి అనేక మంది పర్యాటకులను ఆకర్షిస్తున్నది. బంజారాహిల్స్ మరియు హైటెక్ సిటీల మధ్య ఉన్న దూరాన్ని తగ్గిస్తూ ప్రయాణికులకు అత్యంత సౌకర్యవంతంగా రూపుదిద్దుకుంటున్నది. భవిష్యత్తులో ఇలాంటి మరికొన్ని ప్రాజెక్టులను చేపట్టవలసిందిగా మంత్రిగారికి మనవి చేస్తున్నాను. టూరిజం అభివృద్ధి జరగలేదని కొంత మంది చెబుతున్నారు. దుర్గంచెరువు బ్రిడ్జ్ పైకి సాయంత్రం పూట వెళితే టూరిజం ఏ విధంగా అభివృద్ధి చెందుతుంది, పర్యాటకులు ఏ విధంగా వస్తున్నారో అక్కడకు వచ్చి చూడమని గుర్తు చేస్తున్నాను. మహానగర రూపురేఖలు సమూలంగా మార్చి వేసి, ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నారు. మెట్రో రైలు ప్రాజెక్టు కోసం రూ.1,000 కోట్లు బడ్జెట్‌లో కేటాయించినందుకు శిరస్సు వంచి ముఖ్యమంత్రిగారికి, పురపాలక శాఖ మంత్రిగారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను. వరంగల్ మహానగర రవాణా సౌకర్యం కోసం మెట్రో రైలు ఏర్పాటులో భాగంగా రూ.150 కోట్లు, ముఖ్యంగా మెట్రో ప్రాజెక్టు కోసం రూ.1100 కోట్ల నిధులతో డిపిఆర్ ప్రిపేర్ చేయడం జరిగింది. ఇది వరంగల్ నగర ప్రజలకు మెట్రో రైలు ఏర్పాటు చేయడం వల్ల సౌకర్యవంతంగా రవాణా సౌకర్యాలు మెరుగ్గా ఉంటాయి కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం స్వయంగా ఈ బడ్జెట్‌లోరూ.150 కోట్ల నిధులను కేటాయించడం జరిగింది.

వరంగల్ నగర ప్రజల తరఫున నగర ప్రజాప్రతినిధుల తరఫున ముఖ్యమంత్రిగారికి, కేటీఆర్‌గారికి, ప్రత్యేకంగా కృతజ్ఞతలు. కొంత మంది మేము నిధులు ఇచ్చాము మీరు పని చేయడం లేదని అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పురపాలకశాఖ మంత్రిగారు కేంద్రప్రభుత్వానికి మీరు కూడా 10 శాతం పేర్ ఇవ్వండి వరంగల్ నగరానికి మెట్రో రైలును ఏర్పాటు చేస్తామని ముందుగానే రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్‌లో పెట్టడం జరిగింది. నిజంగా కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రంలో

ఉన్న కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులకు సభ ద్వారా కోరేదేమంటే మంత్రిగారు కేంద్రానికి లేఖ రాయడం జరిగింది. వరంగల్ నగరానికి మెట్రో రైలుకోసం 10 శాతం నిధులు కేటాయించమని కేంద్రాన్ని అడగడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం మాట మీద నిలబడి రూ.150 కోట్లు బడ్జెట్‌లో నిధులు కేటాయించినందుకు మంత్రిగారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, కేంద్ర ప్రభుత్వం కూడా వరంగల్ నగరానికి 10 శాతం నిధులు కేటాయించాలని అసెంబ్లీ సాక్షిగా అడుగుతున్నాను. వరంగల్ కార్పొరేషన్ అభివృద్ధి కోసం ఎన్నో రకాలుగా ప్రభుత్వం సహాయం చేయడం జరిగింది. ఆ వివరాలు నేను చివర్లో చెబుతాను. రాష్ట్రంలో టిఎస్‌బిపాస్ ద్వారా 14,000 మందికి పర్మిషన్లు ఇవ్వడం జరిగింది. ఇది ఒక నూతన శ్రీకారానికి, నూతన అధ్యయనానికి చిహ్నంగా చెప్పవచ్చు. కేటీఆర్‌గారి పరిపాలనకు, రాష్ట్రఅభివృద్ధికి ఇది నిదర్శనం. టిఎస్‌బిపాస్ ద్వారా ఎవ్వరికి ఇబ్బంది లేకుండా నేరుగా ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవచ్చును. మున్సిపల్ శాఖ నుంచి నర్సరీలను ఏర్పాటు చేయడం వల్ల కాలుష్య రహితంగా నగరాలను అభివృద్ధి చేసుకోవచ్చును.

మిషన్ భగీరథ ద్వారా త్రాగునీటి సౌకర్యాన్ని ఈ ప్రభుత్వం కల్పిస్తున్నది. అందించడం జరుగుతున్నది. రేషన్ ఎపిఎల్ కార్డు ఉన్న వారికి రూ.100లకే నల్లా కనెక్షన్లు ఇవ్వడం, బిపిఎల్ కార్డు ఉన్న వారికి రూ.1కి నల్లా కనెక్షన్లు ఇవ్వడమనేది ఏ ప్రభుత్వాలు చేయలేదు, ఆ చరిత్ర తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, తెలంగాణ మున్సిపల్ శాఖకే దక్కిందని తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో కొత్త మున్సిపాలిటీలను ఏర్పాటు చేసుకుని క్షేత్రస్థాయి ఉద్యోగులకు కానీ, అధికారులకు కానీ, క్రింది స్థాయి నుంచి పిహెచ్ వర్కర్ల నుంచి మొదలుకుంటే మున్సిపల్ కమీషనర్, కలెక్టర్ వరకు రీసోర్స్ పర్సన్స్‌కి కానీ, కమ్యూనిటీ ఆర్గనైజేషన్స్‌కు కానీ మున్సిపల్ శాఖలో ఉద్యోగ ప్రమోషన్ల విషయంలో ఒక నూతన శకానికి, నూతన అధ్యయనానికి నాంది పలకడం జరిగింది. 15 సంవత్సరాల నుంచి పెంచని పిహెచ్ వర్కర్ల జీతాలు తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత వారికి జీతాలు పెంచిన చరిత్ర తెలంగాణ ప్రభుత్వానిది అని ప్రతిపక్షాలందరికి గుర్తు చేస్తున్నాను. ఒకవైపు కార్మికులకు జీతాలు పెంచుతూ వారి భద్రతకు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఉద్యోగులకు ప్రమోషన్లను ఇస్తూ అడ్మినిస్ట్రేషన్‌ను గాడిలో పెట్టడం జరుగుతున్నది. ఇప్పటివరకు చరిత్రలో రీసోర్స్ పర్సన్స్‌కు ఎవ్వరూ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రీసోర్స్ పర్సన్స్‌కి గౌరవ వేతనం ప్రకటించి వారందరికి బాసటగా నిలచిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రప్రభుత్వంలోని మున్సిపల్ శాఖ అని తెలియజేస్తున్నాను.

వరంగల్ నగరానికి సంబంధించి కొత్తగా 450 మంది ఔట్‌సోర్సింగులో ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత కార్పొరేషన్‌గా ఉన్న వరంగల్‌ను2016వ సంవత్సరంలో గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్‌గా చేసిన తర్వాత 42 గ్రామాలను విలీనం చేయడం జరిగింది. రాష్ట్రముఖ్యమంత్రిగారు ఏటా రూ.3,00 కోట్లు బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. ఆ విధంగా రూ.900 కోట్ల నిధులతో వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేయడం జరిగింది. రూ.900 కోట్ల నిధులతో నగరాన్ని అభివృద్ధి చేయడమే కాదు ఇన్నర్ రింగ్‌రోడ్ రూ.212 కోట్ల కుడా నిధులతో ల్యాండ్ అక్విజేషన్ కూడా చేయడం జరిగింది. టెండర్ కూడా పూర్తి అయినప్పటికీ ఇంకా పూర్తి కావల్సిన పనులు ఉన్నాయి. వరంగల్ నగరానికి మెడలో హారంగా ఇన్నర్ రింగ్ రోడ్ ఉండబోతుందని రాష్ట్రప్రభుత్వం వరంగల్ నగరానికి ఆ ఇన్నర్ రింగ్ రోడ్‌ను కానుకగా ఇచ్చిందని తెలియజేస్తున్నాను. ఈ బడ్జెట్‌లో రూ.250 కోట్లు ప్రత్యేకంగా వరంగల్ నగరానికి కేటాయించి నగర అభివృద్ధికి చేయూతనివ్వడం జరుగుతున్నది. పట్టణ ప్రగతిలో రూ.148 కోట్లలో వరంగల్ నగరానికి ప్రతి నెల ఏడు కోట్ల ముప్పై నాలుగు లక్షల రూపాయలు, ఏడాదికి సుమారు వంద కోట్ల దాక ఖర్చు అవుతుంది.

4.30 సా. ఈ విధంగా మౌలిక వసతుల కోసం స్మశాన వాటికలు, డంపింగ్ యార్డ్, శానిటేషన్, హరితహారం వంటి కార్యక్రమాలకు సంబంధించి పది శాతం నిధులను బడ్జెట్‌లో కేటాయించిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర

ప్రభుత్వమని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఈరోజు దేశంలోనే ప్రయోగాత్మకంగా Faecal Sludge Treatment Plant (FSTP) ని వరంగల్ నగరంలో ఏర్పాటు చేయడం జరిగింది. దానిని రాష్ట్రం మొత్తానికి మున్సిపల్ శాఖ అడాప్ట్ చేసుకుని అన్ని మున్సిపాలిటీలలో ఉండే విధంగా శ్రీకారం చుట్టినందుకు వరంగల్ నగర ప్రజల తరఫున గౌరవ మున్సిపల్ శాఖ మాత్యులకు, గౌరవ ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాం. వరంగల్ నగరంలో మేము సాధించిన లక్ష్యాలను ఈ సందర్భంగా చెప్పడం జరుగుతుంది. ఈరోజు FSTP ఏర్పాటు చేయడమే కాకుండా ఆనాడు జాతీయ స్థాయిలో టూరిజం క్రింద ప్రెసిడెంట్ అవార్డును కూడా వరంగల్ నగరం నుండి తీసుకోవడం జరిగింది. ఇది స్వచ్ఛ సర్వేక్షన్ క్రింద తీసుకోవడం జరిగింది. ఆనాడు గుజరాత్ ముఖ్యమంత్రిగా ఎవరైతే ఉన్నారో, వారి ద్వారా కూడా ఈరోజు అవార్డును తీసుకోవడం జరిగింది. ఒక ప్రెసిడెంట్ అవార్డు, ఒక చీఫ్ మినిస్టర్ అవార్డు జాతీయ స్థాయిలో తీసుకున్నామంటే వరంగల్ నగరాన్ని ఏ స్థాయిలో అభివృద్ధి దిశగా తీసుకు పోతున్నామనేది ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

అదేవిధంగా 40 సంవత్సరాల నుంచి ఖాజీపేట రైల్వే బ్రిడ్జిని ఏ ఒక్క రాజకీయ పార్టీలు పట్టించుకోలేదు. తెలంగాణ ప్రభుత్వం కేసీఆర్ గారి నాయకత్వాన, మున్సిపల్ శాఖామాత్యులు కేటీఆర్ గారి నాయకత్వాన వరంగల్ నగరానికి రైల్వే బ్రిడ్జిని శాంక్షన్ చేసి రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఈరోజు on-going works కడుతున్నాం. ఇది నిజం అధ్యక్షా. అన్ని లెక్కలు సమగ్రంగా తీసుకుంటే రూ.3,000 కోట్లతో ఈరోజు వరంగల్ నగరం అభివృద్ధి చెందుతుంది. ముఖ్యమంత్రి గారి నిధులు క్రింద రూ.900 కోట్లు బడ్జెట్‌లో ప్రతిపాదిస్తే, ఈసారి బడ్జెట్‌లో రూ.200 కోట్లు ఇచ్చారు. రూ.100 కోట్లు రింగురోడ్డుకు, రూ.600 కోట్లతో మిషన్ భగీరథ పనులు ఈ విధంగా లెక్కలు చేసుకుంటూ పోతే చాలా ఉన్నాయి. వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రజలు చెల్లించే ట్యాక్సులు రూ.160 కోట్లు ఉంటే, రూ.120 కోట్లు ఎక్స్‌పెండీచర్ ఉంటుంది. అంటే అక్కడి నుంచి వచ్చే నిధులు రూ.40 కోట్లు మాత్రమే. అయినా గాని పురపాలక శాఖామాత్యులు వరంగల్ మీద ఉన్న ప్రేమతో రూ.3000 కోట్ల నిధులతో ఆ నగరాన్ని బాగు చేసే దిశగా ఈరోజు తీసుకుపోతున్నారు.

మొన్న కురిసిన భారీ వర్షాల వల్ల వరదలు వస్తే, అది చేయలేదు, ఇది చేయలేదని వారు మాట్లాడుతున్నారు. ఆరోజు వారు ఇళ్లల్లో గజ గజ వణుక్కుంటూ పడుకున్నారు గాని వరదలు వచ్చినప్పుడు చూసిన నాధుడు లేడు. కరోనా వచ్చినప్పుడు చూసిన నాధుడు లేడు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, మంత్రి కేటీఆర్ గారు బాజప్తా వరదలు వచ్చినప్పుడు ప్రజా క్షేత్రంలోకి వచ్చి, ముంపుకు గురైన ప్రాంతాలలో ఎక్కడైతే ముంపుకి నీళ్లు, storm water drainages ఉన్నాయో, వాటిని ఇరిగేషన్ మరియు మున్సిపల్ శాఖల నుండి పబ్లిక్ హెల్త్ ద్వారా ఒక సమగ్ర సర్వే చేసి రూ.510 కోట్లతో వాటిని కట్టే విధంగా అనుమతులు మంజూరు చేశారని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఒక వైపు వరంగల్ నగరం ముంపుకు గురి కాకుండా చూడటం, మరోవైపు జంక్షన్లు మరియు స్మశాన వాటికలను అభివృద్ధి చేయడంతోపాటు మోడల్ మార్కెట్‌కు రూ.24 కోట్ల నిధులు కూడా కేటాయించడం జరిగింది. వెజ్, నాన్‌వెజ్ మార్కెట్లు, చేపల మార్కెట్ అన్నీ కూడా ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లో ఏర్పాటు చేయడానికి అనుమతులు మంజూరు చేయడం జరిగింది. అతి త్వరలో ఆ పనులు కూడా ప్రారంభమవుతాయి.

అలాగే వరంగల్‌లో ఉన్న కూరగాయల మార్కెట్‌లో వ్యాపారస్థులకు అడ్డా సరిపోకపోవడం వల్ల ఆయుర్వేదిక్ హాస్పిటల్ నుండి వెయ్యి గజాల స్థలాన్ని తీసుకుని పూర్తి చేసి, మార్కెట్లో ఉన్న వ్యాపారులకు ఆ నూతన భవనాన్ని అతి త్వరలో ముఖ్యమంత్రి గారు, పురపాలక శాఖ మాత్యుల ఆశీస్సులతో ప్రారంభించడం జరుగుతుంది. కరోన సమయంలో frontline warriors ఎవరైతే ఉన్నారో, శానిటైజేషన్ కార్మికుల నుంచి మొదలు పెడితే మున్సిపల్ కమీషనర్ల వరకు ప్రతి ఉద్యోగి వారి వారి ప్రాణాలను లెక్క చేయకుండా పని చేయడం వల్ల ప్రజలందరూ భద్రంగా

ఉన్నారు. అసెంబ్లీ సాక్షిగా వారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. అదేవిధంగా ఖమ్మం జిల్లాకు ఏటా రూ.100 కోట్లు మూడు సంవత్సరాలు ఇవ్వడం జరిగింది. అలాగే మిషన్ భగీరథకు నిధులు కేటాయించడం జరిగింది. రెండు పడకల ఇళ్ల నిర్మాణం కొరకు ప్రభుత్వం నిధులు కేటాయించడం వలన ఆ పనులు కూడా దాదాపు పూర్తి కావొస్తున్నాయి.

ఖమ్మం జిల్లాకు కావలసిన మౌలికసదుపాయాలకు అన్ని రకాలుగా నిధులు కేటాయించి, రమారమి ఇప్పటి వరకు రూ.1000 కోట్లతో అభివృద్ధి చెందడం జరిగింది. ఈ విధంగా సిద్ధిపేట, సూర్యాపేట, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలతోపాటు ప్రత్యేకించి గద్వాల్, సిరిసిల్ల వంటి జిల్లాలు అన్నీ ప్రత్యేకంగా అభివృద్ధి చెందడం జరుగుతోంది. పట్టణ ప్రగతి కార్యక్రమం ద్వారా ప్రజలను భాగస్వాములను చేసి, పురపాలక శాఖ నుండి ఈరోజు యువతను గాని, వయోవృద్ధులను గాని అదేవిధంగా ప్రముఖులను అందరినీ ఇన్వాల్వ్ చేసి కమిటీలుగా వేసి, పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం ద్వారా డెబ్రిస్ గాని, పోల్ షిఫ్టింగ్ గాని, హరితహారం గాని ఇతర అవసరాలు ఏమేమి ఉంటాయో వాటన్నింటికి ఒక కొత్త సంస్కరణలు తీసుకువచ్చి, ఎన్నో సంవత్సరాల నుంచి ఉన్న సమస్యలను ఈరోజు పట్టణ ప్రగతి కార్యక్రమం ద్వారా మున్సిపల్ శాఖ తీర్చడం జరిగింది. ఈ విధంగా మున్సిపల్ శాఖ పని చేసుకుంటూ పోతుంటే ఓర్వలేని వారు, చేతగాని వారు, వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఏమి చేయలేని వారు ఈరోజు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు.

ఒకటి మాత్రం నిజం అధ్యక్షా. ఏ ప్రభుత్వాలు అధికారంలో ఉన్నా రాష్ట్రంలో వచ్చే సంపదను బట్టే మన ఖర్చు ఉంటుంది. ఆ ఖర్చు ప్రయారిటీని బట్టి ఉంటుంది. కాబట్టి ఈరోజు రైతాంగానికి గాని, విద్యుత్తుకు గాని నీళ్ల విషయంలో గాని మనం మొదటి ప్రాధాన్యతగా తీసుకోవడం జరిగింది. అదే కోవలో ఈరోజు మున్సిపాలిటీలలో అడుగడుగున ముందుకు పోతున్నాం. వారికి సూటిగా చెబుతున్నాను. పుట్టగానే మనిషి నడవడు. పుట్టగానే మనిషి అంబాడుతాడు, నిలబడతాడు, నడుస్తాడు, ఎదుగుతాడు. అలాగే ఆర్థిక వ్యవస్థ కూడా దేశవ్యాప్తంగా గాని, ప్రపంచవ్యాప్తంగా గాని కొత్తగా ఉన్న రాష్ట్రాలు నిలబడాలంటే చాలా గోస ఉంటుంది. తెలంగాణ రాష్ట్ర బిడ్డగా సపోర్ట్‌గా ఉండి ఈరోజు నిలబడాలే గాని ప్రతీ దానికి వెకిలి వేషాలు వేస్తే, ప్రజలు గమనించి సరైన బుద్ధి చెబుతారు. పురపాలక శాఖ మీద, అడ్మినిస్ట్రేషన్ మరియు డెవలప్‌మెంట్ మీద నాకు మాట్లాడే అవకాశం కల్పించినందుకు తమరికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ప్రత్యేకించి ముఖ్యమంత్రి గారికి, పురపాలక శాఖ మాత్యులకు పేరు పేరున కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. జై తెలంగాణ.

4.40 సా. **శ్రీమతి గొంగిడి సునీత (ఆలేరు):-** ధన్యవాదాలు అధ్యక్షా. ఎండోమెంట్స్, రెలిజియస్ పద్దుల మీద మాట్లాడడానికి నాకు అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో రాష్ట్రంలో అన్ని రంగాలు కూడా అభివృద్ధి పథంలో నడుస్తున్నాయనడానికి ఎటువంటి సంకోచం లేదు. అన్ని రంగాలతోబాటు దేవాదాయ, ధర్మాదాయ శాఖను ప్రగతి పథంలో నడిపించుకుంటూ, ఆశాఖకే మన్నె తెచ్చే విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారి డైరెక్షన్లో మంత్రివర్యులు అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి గారు దేవాలయాలకు పూర్వ వైభం తీసుకురావడానికి అకుంఠిత దీక్షతో ముందుకెళుతున్నారు. ఈ తెలంగాణ రాష్ట్రంలో అన్ని దేవాలయాల ప్రతిష్ట పెరిగే విధంగా, పూర్వవైభవం తెచ్చే విధంగా పని చేస్తున్నారు. పెద్ద దేవాలయలే కాదు, గ్రామ స్థాయిలో ఉండే దేవాలయాలు కావచ్చు, వీకర్ సెక్షన్స్ కాలనీలలో ఉండే చిన్న చిన్న దేవాలయాలు కావచ్చు, వాటి పునర్నిర్మాణానికి/పునరుద్ధరణకు కావలసిన నిధులు కేటాయించుకుంటూ ఈరోజు అన్ని దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నారు. మనందరికీ తెలుసు, దేవాలయాలంటేనే ఎప్పుడో వెనుకటికి కట్టిన దేవాలయాలే కాదు, అక్కడక్కడ చిన్న చిన్న గ్రామాలలో, గూడేలాలలో, గ్రామ పంచాయతీలలో కూడా వాళ్ల నమ్మకాన్ని బట్టి, వారికుండే

విశ్వాసాన్ని బట్టి దేవాలయాల నిర్మాణాలు జరుగుతుంటాయి. చిన్న చిన్న గూడేలలో, ఎస్సీ కాలనీలలో, వీకర్ సెక్షన్స్‌లో వారికున్న నమ్మకాలు, విశ్వాసాలను బట్టి బీరప్ప, మారెమ్మ వంటి దేవాలయాలను నిర్మాణం చేసుకొని, ఆ దేవాలయాలలో భక్తి శ్రద్ధలతో పూజలు చేసుకుంటుంటారు. వాళ్ల నమ్మకాలను, కాన్ఫిడెన్స్‌ను పెంచుకోవడానికి ఈ దేవాలయాలు బాగానే ఉపయోగపడతాయి. అటువంటి కొత్త దేవాలయాల నిర్మాణానికి, పాత దేవాలయాలను పునరుద్ధరించడానికి దేవాదాయ శాఖ నుండి కామన్ గుడ్ ఫండ్ పథకం ద్వారా నిధులు అందిస్తున్నారు. అందుకు గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారికి, మంత్రివర్యులు ఇంద్రకరణ్‌రెడ్డి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఏ దేవాలయమైనా సరే, ఆ దేవాలయ నిర్మాణ అంచనా విలువ రూ.50 లక్షలుంటే, అందులో 25 శాతం కంట్రిబ్యూషన్ ఆ దేవాలయ కమిటీ ఇవ్వడానికి సిద్ధపడితే, రూ.50 లక్షల వరకు ఈ పథకం ద్వారా ఇవ్వడానికి అస్కారం ఉంది. వీకర్ సెక్షన్స్‌లో చిన్న చిన్న దేవాలయాలను రెండు లక్షల కంట్రిబ్యూషన్‌తో కట్టడానికి ముందుకు వస్తే రూ.10 లక్షల వరకు మంజూరు ఇచ్చే అస్కారం ఉంది. దేవాలయాలు కట్టిన తర్వాత, పరిసరాలలో ఉండే ప్రజలు ఆ దేవాలయ స్థలాన్ని కబ్జా చేసే పరిస్థితులున్నపుడు దాన్ని పరిరక్షించుకోవడానికి ప్రహరీగోడ నిర్మాణం చేపట్టడానికి 20 శాతం కంట్రిబ్యూషన్‌తో ముందుకొస్తే, దానికి కూడా ఈ కామన్ గుడ్ ఫండ్ పథకం ద్వారా ప్రయారిటీ బేసిస్ మీద నిధులు ఇవ్వడానికి అస్కారం ఉందని మీద్వారా సభకు, ఈ రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తున్నాను.

మనందరికీ తెలుసు, గతంలో దేవాలయాలు ఏవిధంగా ఉండేవో. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలనలో తెలంగాణ ప్రాజెక్టులు కాదు కదా, తెలంగాణ ప్రాంతంలోని దేవాలయాలు కూడా కనీస అభివృద్ధికి నోచుకోలేదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఒక్కనయాపైసా కూడా తెలంగాణ దేవాలయాలకు, గుళ్లకు ఖర్చు పెట్టిన దాఖలాలు కనబడవు. కానీ ఈరోజు మన ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి దేవాలయాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తోందని చెప్పడానికి గర్విస్తున్నాను. మనందరికీ తెలుసు, దేవాలయాలకు ఆదాయం ఎలా వస్తుందో. హుండీల ద్వారా, అనేక సేవా కార్యక్రమాల ద్వారా వచ్చే రుసుము, ప్రసాదాల విక్రయాల ద్వారా, దాతల విరాళాల ద్వారా , దేవాలయ భూములను లీజుకు ఇవ్వడం ద్వారా, షాపులను నిర్మించి లీజుకు ఇవ్వడం ద్వారా దేవాలయాలు ఆదాయాన్ని సమకూర్చుకుంటున్నాయి. గతంలో ధూపం, దీపం, నైవేద్యం పెట్టడానికి కూడా నోచుకోలేని చిన్న చిన్న దేవాలయాలకు గతంలో కేవలం రూ.2500 ఇచ్చి చేతులు దులుపుకున్నారు. కానీ మన రాష్ట్రం వచ్చిన తర్వాత పూజారి చేయి ఖర్చులకు కొంత ఉండాలని ఉద్దేశంతో, పూజారిని గౌరవించుకుంటూ వారికి ఆనరోరియం రూపేణా రూ.6 వేలను ధూప, దీప, నైవేద్యం పథకం క్రింద ఇవ్వడం జరుగుతోంది. దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఈ మొత్తాన్ని మంజూరు చేయడం జరిగింది. ఇంకా మంజూరీ ఇవ్వడానికి ఈ శాఖకు బడ్జెటు కేటాయించినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి, ఈ విషయాలన్నీ తీసుకెళ్లి మంజూరీ తీసుకొన్న మంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

సీనియర్ శాసనసభ్యులు, గతంలో మంత్రిగా చేసిన వారు మాట్లాడుతూ, చాలా దేవాలయాలున్నాయి, ఎప్పుడు కూడా వీటిని పట్టించుకున్న దాఖలాలు లేవు, ఒక్క యాదాద్రి దేవాలయం తప్ప వేటినీ పట్టించుకోలేదన్నారు. వాస్తవంగా చెప్పాలంటే, బాసర, వేములవాడ, కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి దేవాలయం, మీ నిజామాబాదు జిల్లాలోని తిమ్మాపూర్ దేవాలయం, కొరివి దేవాలయం, మా సిద్ధిపేట జిల్లాలోని కొమరెల్లి మల్లన్న దేవాలయం, మన ముఖ్యమంత్రి నియోజకవర్గంలోని కొండపోచమ్మ దేవాలయం మొదలైన వాటికి నిధులు కేటాయించిన ఘనత ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమున్నపుడు మన చరిత్ర ఎలా ఉండెనో దేవాదాయ, ధర్మాదాయ శాఖలో ఒక్క ఉదాహరణ

చెబుతాను. యాదాద్రి దేవాలయానికి సంబంధించి బంజారాహిల్స్‌లో భూములుంటే, వాటిని పరులకు కట్టబెట్టి అన్యాక్రాంతం చేసిన ఘనత అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానిది. ఇప్పుడు కూడా కోర్టుల చుట్టూ తిరుగుతూ మా భూములను రక్షించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాం. దేవాలయాల భూములను ఇతరులకు కట్టబెట్టిన ప్రభుత్వాలు అప్పటివైతే, ఈరోజు దేవాలయ భూములు అన్యాక్రాంతం కాకుండా వాటిని కాపాడుతూ, ఎప్పటికప్పుడు ఒక డ్రైవ్ నిర్వహించి, భూములను గుర్తించి కబ్జాకు గురికాకుండా సంరక్షించే బాధ్యతను ఈశాఖ చేపట్టింది. అష్టకష్టాలకోర్చి, కోర్టుల ద్వారా దేవాలయ భూములను సంరక్షించడానికి ఈ శాఖ, మన ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నాయని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

దేవాలయాలు కట్టడం, దేవాలయాలలో పూజలు నిర్వహించడమే కాదు, మన ప్రాంతాన్ని సుభిక్షంగా ఉంచడానికి, అభివృద్ధి చేయడానికి స్వామివారిని ప్రసన్నం చేసుకోవడానికి నిత్యం కైంకర్యాలు చేసే పూజారులు కావచ్చు, అందులో పని చేస్తున్న ఉద్యోగులు కావచ్చు, ఒక్క మాట వారంతా కోరగానే, ప్రభుత్వ ఉద్యోగులకు సమానంగా వేతనాలు అందేలా మన గౌరవ ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకున్నారు. అన్ని దేవాలయాలలో పని చేస్తున్న ఉద్యోగులకు, అర్చకులకు నిజంగా ఒక గొప్ప అవకాశం కలిగించినట్లయిందని నేను భావిస్తున్నాను.

నాదైతే యాదాద్రి. యాదాద్రి గురించి తప్పకుండా చెప్పవలసిన అవసరం ఉంది. ప్రపంచంలో సెవెన్ వండర్స్ ఉన్నాయని చెప్పుకుంటుంటాం. భవిష్యత్తులో యాదాద్రి దేవాలయం ఒక పెద్ద వండర్. మూడంటే మూడు సంవత్సరాల స్వల్ప కాలంలో ఇంత గొప్పగా నిర్మాణమైన దేవాలయం ఏదైనా ఉందంటే అది యాదాద్రి దేవాలయమే. ఈ 50 సంవత్సరాల కాలంలో ఎక్కడా కూడా ఇంత గొప్ప నిర్మాణం జరగలేదని ఈ సందర్భంగా మీద్వారా సభ దృష్టికి, రాష్ట్ర ప్రజల దృష్టికి తీసుకొస్తున్నాను. మనకి తెలుసు, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం మొదలుపెట్టి శంఖుస్థాపన చేసిన రోజు ఉన్న ఇంజినీర్లే ప్రాజెక్టు పూర్తయిన రోజు కూడా ఉన్నారు. అంటే మూడు సంవత్సరాల అనతి కాలంలో ఈ ప్రాజెక్టును పూర్తి చేసి వినియోగంలోకి తీసుకొచ్చిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది తెలంగాణ ప్రభుత్వమే. అనతి కాలంలో మూడంటే మూడు సంవత్సరాలలోనే యాదాద్రి పుణ్యక్షేత్ర దేవాలయాన్ని పునర్నిర్మాణం చేయడమన్నది ఒక చరిత్ర. వందల సంవత్సరాలు నిలిచిపోయే విధంగా ఈ దేవాలయ నిర్మాణం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

దేవాలయ నిర్మాణంలో శిల్పకళ ప్రత్యేకమైందని చెప్పుకోవాలి. శిల్పకళ అంటే ఒక విషయం గుర్తుకొస్తోంది. శిల్ప కళలు అనేకం. ఒక్కొక్క ప్రాంతాన్ని బట్టి, ఆ ప్రాంతానికి సంబంధించిన కళ చాలా వినూత్నంగా, గొప్పగా ఉంటుంది. మన కాకతీయుల కాలంలో అప్పటి రాజులు నిర్మాణం చేసిన దేవాలయాలు కానీ, గుళ్లు కానీ చూస్తే, వాటికి సంబంధించి ప్రత్యేకమైన కాకతీయ శిల్పకళ అని పేరు చెప్పుకుంటాం. పల్లవ రాజులున్నపుడు నిర్మాణం చేసిన మహాబలేశ్వర దేవాలయంలో వాడిన డిజైన్‌ను పల్లవుల కళ అంటారు, పల్లవ ఆర్కిటెక్చర్ అని చెప్పుకుంటాం. అదే విధంగా ద్రావిడన్ ఆర్కిటెక్చర్ అని చెప్పుకుంటాం. చాళుక్యుల పాలనలో నిర్మాణం చేసిన దేవాలయాలకు వాడిన డిజైన్‌ను చాళుక్యుల డిజైన్ అని చెప్పుకుంటాం. ఈ ఆర్కిటెక్చర్స్ అన్నీ కూడా ఒక్క యాదాద్రి దేవాలయంలో మనకు కనిపిస్తాయి. యాదాద్రి దేవాలయ ప్రాకారాలకు పల్లవ ఆర్కిటెక్చర్ వాడుకున్నాం. విమాన గోపుర నిర్మాణాలకు ద్రావిడన్ ఆర్కిటెక్చర్ వినియోగించుకున్నాం, ముఖ మండపానికి కాకతీయ ఆర్కిటెక్చర్‌ను ఉపయోగించుకున్నాం.

4.50 సా. అదే విధంగా చాణుక్యులకు సంబంధించిన ఆర్కిటెక్చర్‌ను మనం వాడుకున్నాం. ముఖ్యంగా మనం జైన ఆర్కిటెక్చర్‌ను కూడా ఇక్కడ అడాప్ట్ చేసుకున్నాం. జైన్ ఆర్కిటెక్చర్‌ను బ్రాస్‌కోటింగ్‌తో చాలా గొప్పగా మలచి తోరణాలతో క్యూలైన్ నిర్మాణం జరుగుతున్నది. ఇప్పుడు గనుక మీరు యాదాద్రి పుణ్యక్షేత్రం దర్శనానికి వస్తే వైకుంఠం

ఎలా ఉంటుందో తెలియదు, కానీ చిన్నప్పటి నుంచి విన్న దాని ప్రకారం వైకుంఠం అంటే చాలా గొప్పగా ఉంటుందని చెబుతుంటారు. అందువల్ల ఇప్పుడు మీరు యాదాద్రి పుణ్యక్షేత్రం దర్శనానికి వస్తే నిజంగానే వైకుంఠం మాదిరిగా ఉంటుంది. వైకుంఠం అంటే ఇలాగే ఉంటుందా అని అబ్బురపరిచే విధంగా దేవాలయ నిర్మాణం జరుగుతున్నది. ఎక్కడ చూసినా శిల్పకల ఉట్టిపడుతూ ఉంటుంది.

ఈ దేవాలయం పూర్తిగా క్రిష్ణ శిలతో నిర్మించబడింది. ఇటుకగానీ, సిమెంటు గానీ, కెమికల్ గానీ వాడకుండా పునాది రాయి నుంచి గోపురం వరకు పూర్తిగా క్రిష్ణశిలతోనే నిర్మితమైన నిర్మాణమేదైనా ఈ ప్రపంచంలో ఉందా అంటే అది యాదాద్రి దేవాలయ నిర్మాణం మాత్రమేనని చెప్పక తప్పదు. దీంట్లో కేవలం సున్నం, బెల్లం, తేనె మాత్రమే వాడటం జరిగింది. ఇంత గొప్ప నిర్మాణం మన రాష్ట్రంలో మన కళ్ల ముందు కనిపిస్తున్నది. వందల సంవత్సరాలైనా కరిగిపోని శిల్పకళ యాదాద్రిలో ఉట్టిపడుతున్నది. దాదాపు 2వేల మంది శిల్పులు మూడు సంవత్సరాలపాటు పనిచేసి ఒక అద్భుతమైన దేవాలయాన్ని మనకు నిర్మించి ఇచ్చారు. యాదాద్రి దేవాలయ నిర్మాణ డిజైనర్ ఎవరని అందరూ అడుగుతుంటారు. ఈ నిర్మాణంలో అనేక మంది ఆర్కిటెక్చర్‌లున్నా నిజమైన ఆర్కిటెక్ట్ గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు, వారి అద్భుతమైన ఊహల్లోనుంచి ఒక సృజనాత్మకమైన రూపశిల్పిగా ఈరోజు ఈ దేవాలయానికి సంబంధించిన డిజైన్స్ అన్నింటిని వారే స్వయంగా ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలిస్తూ ఆర్కిటెక్ట్‌లను కూడా అబ్బురపరిచే విధంగా ఆర్కిటెక్ట్‌లను తన ఆలోచనలకు తగినట్లుగా వారి ఆలోచనలను రూపొందించే విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారు డిజైన్ చేసిన దేవాలయం యాదాద్రి దేవాలయం. పూర్తిగా ఆగమశాస్త్ర ప్రకారం ఈ నిర్మాణాన్ని చేపట్టడం మరీ ముఖ్యంగా వైష్ణవ దేవాలయం కాబట్టి చిన్నజీయర్ స్వామి సలహాలు, సూచనలతో ఈ దేవాలయ నిర్మాణాన్ని పూర్తి వాస్తు శాస్త్ర ప్రకారం, ఆగమ శాస్త్ర ప్రకారం నిర్మాణం చేసుకున్నాము.

యాదాద్రి దేవాలయం ఎలా ఉందనేది సభ్యులకు కళ్లకు కట్టినట్లుగా, చూసినట్లు చెప్పదల్చుకున్నాను. యాదాద్రి దేవాలయం ఎంత అద్భుతమైన కట్టడం అంటే ముఖమండపంలోకి వెళితే ముఖమండపంలో గతంలో ఏడడుగుల ద్వారముండేది. చాలా మందికి ఉన్న అపోహ ఏమిటంటే స్వామివారు స్వయంభు కదా, ఈ స్వయంభు ఉన్న గర్భగుడిని డిస్టబ్ చేశారేమోననే అపోహ ఉన్నది. ఆ గర్భగుడిని ఎక్కడా డిస్టబ్ చేయకుండా ఏ గుహలో, ఏ రాతిమీదనైతే స్వామివారు వెలిశారో ఆ విగ్రహాన్ని అలాగే ఉంచి కేవలం ఎకరం మూడు గుంటల భూమిలో దేవాలయం ఉంటే ఇప్పుడు ఆ దేవాలయాన్ని పెద్దగా చేస్తూ నాలుగెకరాల ఇరవై గుంటలలో ఈ దేవాలయ నిర్మాణాన్ని చేపట్టడం జరిగింది. వుంచి వుఖ వుండపాలతో దేవాలయ నిర్మాణం చేపట్టబడింది. అదే విధంగా గతంలో ద్వారం కేవలం ఏడడుగులు ఉండేది. ఇప్పుడు ఆ ద్వారాన్ని ఏడడుగుల నుంచి 13 అడుగులకు పెంచడం జరిగింది. ఆ ద్వారానికి కూడా బంగారు తాపడాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారు తయారు చేయిస్తున్నారు. అంతే కాకుండా ఆ ద్వారంపైన ఉన్న మొత్తం కట్టడమంతా చూస్తే నిజంగా నరసింహ్మ స్వామివారు ఉగ్రరూపం ఎందుకు దాల్చారనేది మనందరికీ తెలుసు. ప్రహ్లాద చరిత్ర గురించి మనకు తెలుసు. ప్రహ్లాదుడు గట్టిగా వచ్చి నీ రూపాన్ని చూపించి ఈ రాక్షసుడిని వధించు అని ఆయన ప్రార్థించినప్పుడు విష్ణుదేవుడు నరసింహ్మావతారం ఏ విధంగా వెలిశారనేది మనందరికీ తెలుసు. ఈ ప్రహ్లాద చరిత్రను ఆ ద్వారంపైన, ఆ గోడపైన మొత్తం చరిత్రను శిల్పరూపంలో పుత్తడిలాంటి ఇత్తడితో రూపుదిద్దుకున్నది.

అదే విధంగా మన చరిత్ర ప్రకారం వైష్ణవ దేవాలయాలలో ద్వారపాలకులుగా జయ, విజయలుంటారు. ఆ జయ, విజయుల విగ్రహాలు ద్వారానికి ఇరువైపులా నిలబెట్టడం, ఆ విగ్రహాల యొక్క హైటు కూడా దాదాపు ఏడు ఫీట్లు ఉంటాయి. వీటితోబాటు ఇరువైపులా ఐరావతాలుంటాయి. అదే విధంగా ముఖ మండపంలోనే ఆ క్షేత్రానికి పాలకుడైన

ఆంజనేయ స్వామివారి దేవాలయం, ఆండాలు అమ్మవారి దేవాలయం, ఆల్వార్ స్వామివారి దేవాలయం, రామానుజ దేవాలయం ఆ ముఖమండపంలోని ఆలయంలోనే ఉంటాయి. అదే విధంగా ధ్వజ స్తంభం కూడా 36 అడుగుల ఎత్తులో ఉంటుంది.

ముఖ్యంగా దేవాలయాల నిర్మాణాలను చాలా ప్రాంతాలలో చూశాం కానీ యాదాద్రి దేవాలయానికి ఉన్న ప్రత్యేకత ఏమిటంటే ఒక గుట్టపైన వంద అడుగుల ఎత్తులో ఈ దేవాలయాన్ని నిర్మించడంతోబాటు రీటెయిన్ వాల్ అంటే ఇప్పుడున్న త్రిదండి చినజీయర్ స్వామిగారి తాతగారైన జీయర్ స్వామివారు గతంలో నలభై సంవత్సరాల క్రితం ఈ దేవాలయానికి వచ్చినప్పుడు వారొక సూచన చేశారట, అది ఏమిటంటే ఈ దేవాలయం గనుక దక్షిణంవైపు మంచిగా ఎక్స్‌టెండ్ చేస్తే తప్పకుండా ఈ దేవాలయానికి గొప్ప వైభవం వస్తుందని వారు చెప్పారట. కానీ అప్పటి పాలకులు అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వం ఈ దేవాలయాన్ని పట్టించుకోలేదు. కానీ మన గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఆ క్షేత్రానికి వైభవం తీసుకురావడమే కాకుండా స్వామి వారిని ప్రసన్నం చేసుకొని ఈ తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలనే ఒక ఆకాంక్షతో దక్షిణాన్ని ఎక్స్‌టెండ్ చేయడమే కాకుండా రీటెయినింగ్ వాల్‌ను వంద అడుగుల ఎత్తుకు నిర్మాణం చేయించి దక్షిణం వైపు దేవాలయాన్ని విస్తరించడమంటే చాలా గొప్ప విషయంగా చెప్పుకోవచ్చు.

ఈ దేవాలయం గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. ఆల్వార్ స్వాములు 12 మంది ముఖ మండపంలోనే కూర్చొని ఉంటారు. కానీ యాదాద్రిలో మాత్రం ఆల్వార్ స్వాములు నిల్చుని ఉన్న విగ్రహాలు 16 అడుగుల ఎత్తులో ఉంటాయి. అదే మాదిరిగా ప్రాకారాలకు అంటే అవుటర్ ప్రాకారానికి బాలపాదం స్థంభాలుంటాయి. ఒక్కొక్క స్థంభం 10 అడుగుల ఎత్తున 158 స్థంభాలుంటాయి.

5.00 సా. | అధ్యక్షా, ముఖ మండపం కూడా అంత గొప్ప ప్రాకారం. కనీసం అక్కడిదాకా వచ్చి చూడకపోయినా, నా మాటల ద్వారానైనా చూపించే ప్రయత్నం చేస్తాను. అందరు రావాలనే, అందరినీ అక్కడిదాకా తీసుకువెళ్లాలనేదే నా ప్రయత్నం. విమాన గోపురానికి కూడా బంగారు తాపడం చేసుకుంటున్నాం. విమాన గోపురంతోపాటు, తితిల గోపురాలు, పంచతల గోపురాలు, సప్త తల గోపురాలు ఇవన్నీ కూడా శిల్పకళతో గొప్పగా ఆకట్టుకుంటాయి. దేవాలయం ముంగిట్లోకి వెళితేనే చాలాపెద్దగా ఉన్నటువంటి ఏడడుగుల ఎత్తులో ఐరావతాలు కనిపిస్తాయి. అదేవిధంగా ఉత్తర, దక్షిణం వైపు ఏడడుగుల ఎత్తులో సింహం విగ్రహాలు కనిపిస్తాయి. అంతగొప్ప నిర్మాణం అక్కడ జరుగుతోంది.

అధ్యక్షా, ఏం పట్టించుకొంటలేరు, ఏం చూస్తలేరు, ఏం చేస్తలేరు అని కొందరు చెబుతుంటారు. వాస్తవంగా ఎప్పుడు కూడా మనకి చందాలు అడిగే అలవాటు లేదు. ఎవరైనా దాతలు ముందుకు వస్తే, వారిద్వారా మనం దేవాలయాలు నిర్మించాం. కానీ, ఎప్పుడు కూడా చందాలకు ఇళ్ల వెంబడి తిరగలేదు. ఇది మన ప్రభుత్వానికి ఉన్న చరిత్ర. అనేకమంది చాలారకాల మాట్లాడుకొంటూ, దేవుడి పేరు చెప్పుకొంటూ ఏమేమి కార్యక్రమాలు చేస్తున్నారో మనందరికీ తెలుసు. దేవాలయం మాత్రమే కాదు, దేవాలయానికి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు అందించే విధంగా 143 ఎకరాల్లో నిత్యం ఎంతమంది భక్తులు వచ్చినా అన్నం పెట్టే విధంగా అన్నదాన సత్రం, మహిళలకు, పురుషులకు వేరుగా తల నీలాలు సమర్పించే సాంప్రదాయం మన దగ్గర ఉంటుంది. దాని కొరకు కళ్యాణకట్ట నిర్మాణం, పుష్కరిణి నిర్మాణం. అదేవిధంగా అన్నదాన సత్రం గురించి ఒక విషయం తెలియజేస్తాను.

గౌరవ ముఖ్యమంత్రి గారు మార్చి 4వ తేదీన యాదగిరి గుట్టను పర్యటించినప్పుడు రాజు నక్సేనా అనే ఒక ఆర్గనైజేషన్ వారు అడగకున్నా అక్కడికి వచ్చి మా అందరిముందు రూ.10 కోట్ల చెక్కును దేవాలయానికి అన్నదానం కొరకు ఇచ్చారు. అన్నదాన సత్రంలో నిత్యం అన్న వితరణ జరుగుతూనే ఉండాలని ఆ ఆర్గనైజేషన్ వారు వచ్చి చెక్కును ఇచ్చి వెళ్లారు.

వారికి ప్రభుత్వం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

దేవాలయానికి వచ్చే భక్తులకి, అదేవిధంగా వి.ఐ.పి.లు ఎవరు వచ్చినా వారికి మంచిగా అకామడేట్ సౌకర్యాలు కల్పించాలంటే, చాలా గొప్పగా కాటేజెస్ నిర్మాణం చేయాల్సిన అవసరం ఉంది. ఒకే ఒక పిలుపులో రెండు కోట్ల నిధులు విరాళాలు ఇస్తామని చెప్పి 43 మంది డోనర్స్ ముందుకు వచ్చారు. ఇంతగొప్పగా నిర్మాణం చేసుకొని, ఇంత గొప్పగా అభివృద్ధి చేసుకొన్న దేవాలయాన్ని తొందరలోనే, చాలా పెద్ద ఎత్తున ప్రారంభించాలన్న ఆలోచన గౌరవ ముఖ్యమంత్రి గారికి ఉంది. వేయి ఎనిమిది హోమ గుండాలు ఏర్పాటు చేసుకొని ప్రపంచ వ్యాప్తంగా ఉన్నటువంటి గొప్ప, గొప్ప స్వామీజీలను, పీఠాధిపతులను, ఋత్వికులను పిలుచుకొని ఈ దేవాలయాన్ని గొప్పగా ప్రారంభించుకోవాలనే ఆలోచన గౌరవ ముఖ్యమంత్రి గారికి ఉంది.

ముఖ్యంగా, స్వామి వారి బ్రహ్మోత్సవాల సమయంలో జరిగే తెప్పోత్సవం అనేది కేవలం ఆంధ్ర ప్రాంతంలో ఉన్నటువంటి దేవాలయాల్లో మాత్రమే చూడడం జరిగింది. కానీ, రేపు భవిష్యత్తులో యాదాద్రి పుణ్యక్షేత్రంలో కూడా లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాల సమయంలో కింద ఉన్నటువంటి గండి చెరువును గొప్పగా అభివృద్ధి చేసుకొని, ఆ చెరువులోనికి గోదావరి జలాలు వారానికి ఒకసారి వచ్చి వెళ్లిపోయే విధంగా గొప్పగా డిజైన్ చేసుకోవడం జరిగింది. అందులోనే స్వామివారి తెప్పోత్సవ కార్యక్రమం చేసుకొనే విధంగా ఈ నిర్మాణం చేపట్టడం జరిగింది. ఏవిధంగా, ఏ కోణంలో చూసినా వెయ్యికోట్లు ఖర్చయినా సరే, ఖర్చుపెట్టి దేవాలయాన్ని గొప్పగా అభివృద్ధి చేయాలనే ఆలోచన గౌరవ ముఖ్యమంత్రి గారికి ఉంది.

కాబట్టి, ఈ దేవాలయాన్ని తప్పకుండా అందరూ సందర్శించాలని, స్వామివారి దీవెనలు పొందాలని, ఈ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, కరవు, కాటకాలు పోయి, ముఖ్యంగా కరోనా మహమ్మారి లాంటి వ్యాధులు ఈ తెలంగాణ రాష్ట్రానికి రావద్దని మనందరి తరఫున స్వామివారిని వేడుకొంటూ ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకొంటూ సెలవు తీసుకుంటున్నాను.

MR. SPEAKER:- Second day discussion, on Demands for Grants for 2021-2022 is over.

I request the Minister for Finance, on behalf of the Chief Minister, to move the motion for leave to introduce the Telangana Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2021.

SRI T. HARISH RAO:- (Deputizing the Hon'ble Chief Minister) Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2021."

MR.SPEAKER:- Motion moved. The question is:

"That the Telangana Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2021, be introduced."

(PAUSE)

The Motion was carried and the Bill was introduced.

గౌరవ సభ్యులందరికీ మనవి. 13 డిమాండ్స్ మీద ఆరుగురు మంత్రులు సమాధానం ఇవ్వాలి. ఐదు గంటల ఐదు నిమిషాలు అయింది. దయచేసి సభ్యులు మరియు గౌరవ మంత్రులందరు కూడా సహకరించాలని కోరుతున్నాను. Now, I request the Minister for Municipal Administration and Urban Development, on behalf of the Chief Minister, to give reply to Demands for Grants pertaining to Information Technology and Communications and Public Enterprises.

SRI K. TARAKA RAMA RAO (SIRCILLA):- Sir, with your permission, I would also like to continue with other subjects. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, ఇండస్ట్రీస్, ఐటి, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ అన్నీ

ఉన్నాయి. తమరి అనుమతితో అన్ని అంశాలు కూడా ఒకేసారి తెలియజేస్తాను.

MR.SPEAKER:- Ok you can proceed. Now, reply by Minister for Municipal Administration and Urban Development on Demands for Grants pertaining to Municipal Administration and Urban Development, Industries and Commerce, Information Technology and Communications and Public Enterprises.

శ్రీ కె. తారక రామారావు:- ధన్యవాదాలు అధ్యక్షా. ఈరోజు పద్దుల చర్చలో భాగంగా చాలామంది గౌరవ సభ్యులు పాల్గొన్నారు. చాలామంది చాలా ప్రశ్నలు అడిగారు. కొంతమంది మిత్రులు విలువైన సూచనలు కూడా ఇచ్చారు. గౌరవ సభ్యులు డి. శ్రీధర్‌బాబు గారు, బిగాల గణేష్ గారు, కె.పి. వివేక్ గారు, జాఫర్ హుస్సేన్ మిరాజ్ గారు, నన్నపనేని నరేందర్ గారు, అహ్మద్ బలాల గారు, సైదిరెడ్డి గారు, ఇంకా చాలామంది మిత్రులు చాలా విషయాలు ప్రస్తావించారు. గౌరవ ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో పౌరుడే కేంద్రంగా, పౌర సేవలే ప్రధాన ఇతివృత్తంగా పురపాలక శాఖలో ఒక నవీనమైన ఆలోచనను తీసుకువస్తూ, ఒక కొత్త పురపాలక చట్టాన్ని కూడా ఇదే శాసనసభలో ఆమోదించి గత రెండు, మూడు సంవత్సరాలుగా ఒక ప్రత్యేకమైన దృష్టిని కేంద్రీకరించి పట్టణాలు, నగరాల్లో ఒక గుణాత్మకమైన మార్పును తీసుకురావడమే ఒక లక్ష్యంగా ముందుకు పోతున్నాం.

అధ్యక్షా, అందులో కేవలం ప్రజాప్రతినిధులకి విధులు నిర్దేశించడమే కాకుండా, అధికారులకు బాధ్యతలను గుర్తు చేయడమే కాకుండా ఎప్పటికప్పుడు వారికి వారి కార్య నిర్వహణలో భాగంగా ప్రభుత్వం నిధులను సైతం అందిస్తూ పురపాలనలో ప్రజాసేవలో అందరు కూడా కలిసి వచ్చేవిధంగా అటు అధికారులు గానీ, ఇటు ప్రజాప్రతినిధులం గానీ కలిసి ముందుకు పోతున్నాం.

పట్టణీకరణ అత్యంత వేగంగా జరుగుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి. ఈరోజు మన జనాభా చూసినట్లయితే రాబోయే ఐదు నుంచి ఏడేళ్ల కాలంలో ఒక అంచనా ప్రకారం majority population of Telangana might actually be in towns. అంటే, రాబోయే ఏడేళ్ల తరువాత 51 శాతం జనాభా తెలంగాణలో పట్టణ ప్రాంతాలకే వచ్చే అవకాశం ఉంది. కాబట్టి, దానికి అనుగుణంగా పట్టణీకరణ పెద్ద ఎత్తున జరుగుతున్నది. కాబట్టి, పట్టణాల్లో మౌళిక వసతులు గానీ, జీవన ప్రమాణాలు గానీ, జీవన ప్రమాణాలను నిర్దేశించే ముఖ్యమైన తాగునీరు గానీ, పారిశుధ్య నిర్వహణను గానీ ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకు పోతున్నాం.

గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో వారి ఆలోచన మేరకు గౌరవ ఆర్థిక మంత్రి గారి సహకారంతో ప్రతినెల టంచన్‌గా, ఒక్కనెల తప్పకుండా రూ.148 కోట్లు ప్రభుత్వం విడుదల చేస్తుంది. ఇందులో జిహెచ్ఎంసికి రూ.78 కోట్లు అయితే, రాష్ట్రంలోని ఇతర పురపాలికలన్నింటికి కలిపి మరొక రూ.70 కోట్లు ప్రతినెల టంచన్‌గా విడుదల చేస్తున్నాం.

గత సంవత్సరం కరోన సంక్షోభంతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కొంత ఇబ్బంది పాలు అయినప్పటికీ కూడా ఎక్కడా కూడా ఒక నెల కూడా ఆగకుండా ఆర్థిక మంత్రి గారి మరియు ముఖ్యమంత్రి గారి మార్గ నిర్దేశంలో రాష్ట్రంలోని అన్ని పురపాలికలకు కలిపి రూ.1,766 కోట్లు గత సంవత్సరం విడుదల చేసిన మాట గౌరవ సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను.

5.10 సా. ఈ నిధులతో పారిశుధ్య నిర్వహణగాని, పార్కులుగాని, మార్కెట్ల నిర్మాణం, క్రీడా స్థలాలు, వైకుంఠధామాలు వంటి ప్రజా ఉపయోగ కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ బడ్జెట్‌లో ప్రత్యేకంగా ఒక ఆలోచనతో, ఒక దృక్పథంతో ఆరు నెలల కాలంలో 2,600 రైతు వేదికలను నిర్మించడం జరిగింది. ఈ సంవత్సరం కూడా మేము ఒక ఛాలెంజ్‌గా తీసుకున్నాము. అందుకు తగిన నిధులను రూ.500 కోట్లను ఆర్థిక శాఖా మంత్రిగారు కేటాయించడం జరిగింది. రాబోయే

ఆరు నెలల కాలంలో ప్రతి మున్సిపాలిటీలో ఒక ఇంటిగ్రేటెడ్ వెజ్ మరియు నాన్-వెజ్ మార్కెట్‌ను కట్టబోతున్నామని నేను గౌరవ సభ్యులందరికీ తమరి ద్వారా తెలియజేసుకుంటున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారి నియోజకవర్గమైన గజ్వేల్ కేంద్రంలో ఏ విధంగానైతే పట్టణం నడిబొడ్డులో, ప్రజలందరికీ సౌకర్యవంతంగా ఉండేలా ఒక అత్యంత ఆధునికమైన పద్ధతుల్లో మార్కెట్ నిర్మాణం చేశామో, అదే పద్ధతిలో, అన్ని హంగులతో, అత్యంత నాణ్యమైన రీతిలో ఒక వెజ్, నాన్-వెజ్ మార్కెట్‌ని నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. దానికి రూ.500 కోట్లు ఈ బడ్జెట్‌లో కేటాయించుకోవడం జరిగింది. దాని ఫలితాలు మనం ఈ ఆర్థిక సంవత్సరంలోనే చూస్తాము.

అలాగే ప్రతి మున్సిపాలిటీలో రాబోయే ఆరు నెలల కాలంలో ఏ రకంగా నైతే గజ్వేల్ మరియు ఇతర మున్సిపాలిటీల్లో ఆధునిక వైకుంఠ ధామాలు అభివృద్ధి చేసుకున్నావెో, అదే పద్ధతుల్లో రాష్ట్రంలోని ప్రతి మున్సిపాలిటీలో కూడా ఆధునికంగా, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వైకుంఠ ధామాలను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. ఇందుకు రూ.200 కోట్లు బడ్జెట్‌లో కేటాయించుకోవడం జరిగింది.

ఇందాకనేను చెప్పినట్లు పట్టణాల్లో పారిశుధ్య నిర్వహణ మీద దృష్టి పెట్టాము. పట్టణ ప్రగతి కార్యక్రమం ఎప్పటినుండయితే ప్రారంభమయిందో అప్పటి నుండి ఒక విధానపరమైన ఆలోచనతో, నిర్దుష్టమైన ప్రణాళికతో పారిశుధ్య నిర్వహణ కొరకు చర్యలు తీసుకుంటున్నాము. చెత్తను సేకరించడానికి గతంలో 2613 వాహనాలు ఉంటే, ఆ సంఖ్యను పెంచుకుని ప్రస్తుతం 4975 వాహనాలు ఏర్పాటుచేసుకున్నాము. ఈ సంఖ్య మరింత పెరగబోతున్నది. ఈరోజు డంపింగ్ యార్డు లేని మున్సిపాలిటీ రాష్ట్రంలో లేదని గౌరవ సభ్యులకు తమరి ద్వారా తెలియజేసుకుంటున్నాను. అక్కడక్కడా డంపింగ్ యార్డు పేరిట మనం స్థలాన్ని గుర్తించినప్పటికీ , రెండు చోట్ల చిన్న సమస్య ఉన్నప్పటికీ, రాష్ట్రంలో డంపింగ్ యార్డు లేని మున్సిపాలిటీలు, కొత్తగా ఏర్పడినవి కాని లేదా గతంలో ఏర్పాటు చేసిన మున్సిపాలిటీలు గాని, ఎక్కడా ఇబ్బంది లేని పరిస్థితుల్లో మనం ఈ రోజు ఉన్నామని తెలియజేసుకుంటున్నాను.

రాష్ట్రంలో పారిశుధ్య నిర్వహణ విషయంలో ప్రభుత్వానికి ఉన్న కమిట్‌మెంటు ఏమిటంటే మనకు దేశంలో ఎక్కడా లేని విధంగా మానవ వ్యర్థాల శుద్ధీకరణ ప్లాంట్లను అన్ని పురపాలికల్లో కూడా ఏర్పాటుచెయ్యాలన్న ప్రయత్నానికికేంద్ర ప్రభుత్వం నుండి, ఇతర సంస్థల నుండి ప్రశంసలను అందుకుంటున్నాము. ఇప్పటికే 71 మున్సిపాలిటీల్లో రూ.251 కోట్ల నిధులతో ఈ ప్లాంట్ల నిర్మాణం ప్రారంభమయింది. 11 చోట్ల ఇప్పటికే ప్లాంట్ల నిర్మాణం పూర్తిచేయడం జరిగింది. మిగిలిన చోట్ల పనులు జరుగుతున్నాయి. ఈ 71 కాకుండా, మిగిలిన 68 మున్సిపాలిటీల్లో కూడా ట్రీట్‌మెంట్ ప్లాంట్ల నిర్మాణానికి ప్రణాళికలను రూపొందించుకుంటున్నాము. త్వరలోనే వీటి నిర్మాణం కూడా పూర్తి చేస్తాము.

పబ్లిక్ టాయ్‌లెట్ల ఏర్పాటు కూడా జరుగుతున్నది. పురపాలన అన్న పదంలోనే పౌరుల భాగస్వామ్యంతో కూడిన పాలన అనే ఒక అర్థం స్ఫురిస్తుంది. కాని ఆ పౌరుల అవసరాలకు తగిన విధంగా మౌలిక వసతులు ఉండాలన్న ఉద్దేశంతో గత ఆర్థిక సంవత్సరంలో ఒక టార్గెట్ పెట్టుకుని, పబ్లిక్ టాయ్‌లెట్ల నిర్మాణం ఒక ప్రయారిటీగా పెట్టుకుని అక్టోబర్ 2 గాంధీ జయంతి కల్లా రాష్ట్రవ్యాప్తంగా 14,020 ప్రజా మరుగు దొడ్లనిర్మాణం పూర్తి చేశాము. ఈ సంవత్సరం కూడా పారిశుధ్యం కొరకు ప్రత్యేకంగా శానిటేషన్ మీద ఒక ప్రయారిటీ ఫోకస్ పెట్టి రూ.783.75 కోట్లు ఈ బడ్జెట్‌లో కూడా కేటాయించుకున్నాము. తద్వారా నగరాల్లో పారిశుధ్య నిర్వహణ మరింత మెరుగు పరిచే ప్రయత్నం చేస్తున్నామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను.

మనం ఈరోజు దేశవ్యాప్తంగా చూసినట్లయితే చెన్నై, లాతూర్ లాంటి పట్టణాల్లో రైళ్ల ద్వారా ట్యాంకర్లను పెట్టి మంచినీటి సరఫరా చేసే ఒక దుస్థితి ఉంది. కాని మన రాష్ట్రంలో, గౌరవ ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో ఇటు

పల్లెలుగాని, అటు పట్టణాలు గాని ఎక్కడా కూడా తాగునీటికి ఈ దురవస్థ లేదు. ఇది మేము చెబుతున్న మాట కాదు, మన ప్రభుత్వం చెబుతున్న మాట కాదు. కేంద్ర ప్రభుత్వమే స్వయంగా ఈరోజు పార్లమెంట్‌లో ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా నేను గౌరవ సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. మున్సిపాలిటీల్లో మిషన్ భగీరథ కార్యక్రమాన్ని ఏ విధంగానైతే చేపట్టామో, అందులో పనులన్నీ కూడా తుది దశకు చేరుకున్నాయి. బల్క్ సప్లై ఇప్పటికే ఇచ్చి ఉన్నాము. కాబట్టి ఈ బల్క్ సప్లై విషయంలో ఇబ్బంది లేదు. కాని ఇంట్రావర్క్స్ చేయవలసి ఉంది. దాదాపుగా అన్ని ఇతర పనులు 90 శాతం వరకు పూర్తయినాయి. రాబోయే నెల, రెండు నెలల కాలంలో మిగిలిన అన్ని పనులను పూర్తిచేసి, బ్రహ్మాండంగా రూపాయికే నల్లా కనెక్షను ఇస్తూ, ఇంటింటికి తాగునీరు ఇవ్వబోతున్నాము. ఆ కార్యక్రమం కొరకు ఈ బడ్జెట్‌లో రూ.800 కోట్లు అర్బన్ మిషన్ భగీరథ కొరకు కేటాయించుకున్నామని కూడా గౌరవ సభ్యులకు నేను తెలియజేస్తున్నాను.

రాష్ట్రప్రభుత్వం వచ్చిన తరువాత ఒక ప్రత్యేకమైన సంస్థను ఏర్పాటు చేయడం జరిగింది. పట్టణాలు బాగుండాలి, పట్టణాల్లో మౌలిక వసతులు బాగుపడాలి అనే ఉద్దేశంతో తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అనే ఒక సంస్థను ఏర్పాటు చేసుకుని, ఆ సంస్థ ద్వారా ఈరోజు మనం పట్టణాల్లో మురుగునీటి కాల్వలుగాని, డ్రైనేజిలుగాని, పార్కులుగాని, కొన్ని చోట్ల ప్రధాన రహదారులుగాని, కొన్నిచోట్ల అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలు వంటి పనులు చేపట్టడం జరుగుతున్నది. ఆ సంస్థకు ఈ బడ్జెట్‌లో రూ.1925.66 కోట్లు మనం కేటాయించుకున్నాము. దీని వల్ల ఈ కార్యక్రమాలను వేగవంతం చేయడానికి అవకాశం ఉంటుంది.

మనం ఇదే శాసనసభలో ఆమోదించుకున్న పురపాలక చట్టంలో భాగంగా పదిశాతం బడ్జెట్ గ్రీన్ బడ్జెట్ క్రింద ప్రతి పట్టణంలో, ప్రతి పల్లెలో మనం కేటాయించుకున్న విషయం తమకు తెలిసిందే అధ్యక్షా. ఆ క్రమంలో భాగంగా నేడు ఎంత గొప్ప మార్పు వచ్చింది అంటే ఈ పదిశాతం రాష్ట్రంలో ఉన్న 142 మున్సిపాలిటీల్లో ఈరోజు దేశంలో ఎక్కడా లేని విధంగా, గర్వంగా చెప్పుకునే విధంగా 1618 నర్సరీలను మనం ఏర్పాటు చేసుకుని, స్వయం సమృద్ధిని సాధించడమే కాకుండా, అవసరమైతే మనం ఇతరులకు కూడా మొక్కలను అందించే విధంగా ఏర్పాటుచేసుకున్నామని తెలియజేసుకుంటున్నాను. తద్వారా ఈరోజు రూ.256 కోట్లు అన్ని పురపాలకసంఘాల్లో, అదే రకంగా జిహెచ్ఎంసిలో రూ.357 కోట్లు పట్టణాల్లో హరితాన్ని పెంచడానికి గ్రీన్ బడ్జెట్‌ను కేటాయించుకోవడం జరిగిందని నేను ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలను ఒక వైపు సమగ్రంగా అభివృద్ధి చేస్తూనే, మరొక వైపు కొన్ని ప్రత్యేకమైన కార్పొరేషన్లు, హైదరాబాద్ తరువాత అంతటి ప్రాముఖ్యతను కలిగి ఉన్నవాటి కొరకు ముఖ్యమంత్రిగారు ఆలోచన మేరకు రాష్ట్ర బడ్జెట్‌లో ప్రత్యేకంగా నిధులు కేటాయించుకున్నాము.

అందులో భాగంగా హైదరాబాద్ తరువాత అంతటి ప్రాశస్త్యం కలిగిన ఒకనాటి కాకతీయుల రాజధాని అయిన వరంగల్ మున్సిపాలిటీకి రూ.250 కోట్ల ప్రత్యేక నిధులను ఈ బడ్జెట్‌లో కేటాయించడం జరిగిందని తమరి ద్వారా మిత్రులందరికీ తెలియజేస్తున్నాను. దాంతోపాటు వరంగల్ పట్టణంలో మెట్రో నియో అనే ఒక కొత్త కార్యక్రమం చేపట్టాము. అది ప్రజా రవాణా కొరకు ఉపయోగపడే ప్రాజెక్టు. పెరుగుతున్న వరంగల్ జనాభాను దృష్టిలో పెట్టుకుని, పెరుగుతున్న పట్టణ విస్తృతిని దృష్టిలో పెట్టుకుని రూ.150 కోట్లు ఈ మెట్రో నియో కొరకు కేటాయించుకున్న విషయాన్ని కూడా ఈ సందర్భంగా నేను శాసన సభ్యులందరికీ తెలియజేస్తున్నాను.

వరంగల్ లాంటి పట్టణమే కాకుండా ఇంకా ఇతర కొన్ని పట్టణాల్లో కూడా మౌలిక సదుపాయాల కొరకు, ముఖ్యంగా ఎయిర్ స్ట్రిప్స్ కొరకు ఈ బడ్జెట్‌లో రూ.75.47 కోట్లు కేటాయించుకున్నాము.

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌కి కూడా ఈ బడ్జెట్‌లో రూ.150.94 కోట్లు ప్రత్యేక నిధులను కేటాయించిన విషయాన్ని ఈ సందర్భంగా తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మౌలికమైన సంస్కరణలు చట్టాల రూపంలో తీసుకొని రావడమే కాకుండా, ఆదర్శవంతమైన పాలనా సంస్కరణలు కూడా ఎన్నో తీసుకువచ్చాము. అందులో భాగంగా టిఎస్-బి.పాస్ అంటే భవన నిర్మాణ అనుమతుల్లో జాప్యం లేకుండా, స్వీయ ధృవీకరణ అనే కార్యక్రమాన్ని అమలు చేశాము. దీని ప్రకారం 21 రోజుల్లో అనుమతి రాకపోతే, 22వ రోజు ఆటోమాటిక్ అప్రూవల్ అనే ఒక కొత్త విధానాన్ని భారతదేశానికే ఆదర్శవంతంగా తీసుకువచ్చిన ఘనత కూడా గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారికే దక్కుతుందనే మాట కూడా ఈ సందర్భంగా నేను తెలియజేసుకుంటున్నాను.

5.20 సా. టిఎస్‌బిపాస్ తెలంగాణ శాసనసభలో ఆమోదం పొందిన తరువాత మొత్తం రాష్ట్రవ్యాప్తంగా 14,408 భవన నిర్మాణ అనుమతులు టిఎస్‌బిపాస్ చట్టం ద్వారా వేగంగా అవినీతి రహితంగా ప్రజలు ఒక్కపైసా కూడా లంచం ఇచ్చే ఆస్కారం లేకుండా అనుమతులు ఇవ్వడం జరిగింది. మన రాష్ట్రానికి ఆర్థిక చోదక శక్తి అయిన రాజధాని నగరమైన హైదరాబాదు నగర అభివృద్ధికి సంబంధించి ప్రత్యేకమైన ఆలోచనతో, ప్రత్యేకమైన అజెండాతో గౌరవ ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో ముందుకు పోతున్నాము. గతంలో ఇదే శాసనసభలో నేను చెప్పాను. మరొకసారి పునరుద్ఘాటిస్తున్నాను. మిత్రులు శ్రీధర్‌బాబుగారు మాట్లాడుతూ, సంవత్సరానికి రూ.10 వేల కోట్లు ఖర్చు పెడుతున్నామని అన్నారు. ఎక్కడ ఖర్చు పెట్టారని ఆయన అడిగారు.

నేను తమరి ద్వారా శ్రీధర్ బాబు గారికి ఈ లెక్కలను పంపిస్తాను. గత ఆరు సంవత్సరాల కాలంలోనే ఒక్క హైదరాబాదు మహా నగరంలోనే జిహెచ్ఎంసిలో రూ.32,532 కోట్లు, హెచ్ఎండబ్ల్యుఎస్ఎస్‌బి ద్వారా రూ.9,764 కోట్లు, హెచ్ఎండిఏ ద్వారా రూ.1,067 కోట్లు, టిఎస్ఐఐసి ద్వారా రూ.2,115 కోట్లు, టిఎస్ఆర్టీసీ ద్వారా రూ.156 కోట్లు, మిషన్ కాకతీయ (అర్బన్)లో భాగంగా రూ.376 కోట్ల 80 లక్షలు, మెట్రో రైల్‌కి రూ.17 వేల, 290 కోట్ల 31 లక్షల, అర్బన్ లంగ్ స్పేసెస్ కోసం రూ.309 కోట్ల 48 లక్షలు, టిఎస్ఎస్పిడిసిఎల్ ద్వారా హైదరాబాదు నగర పరిధిలో అండర్ గ్రౌండ్ కేబ్లింగ్ మరియు ఇతర కార్యక్రమాలకు రూ.2,374 కోట్ల 36 లక్షల రూపాయలు, ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంటు ద్వారా రూ.866 కోట్ల 19 లక్షలు, హైదరాబాదు నగరంలోని మార్కెటింగ్ డిపార్ట్‌మెంటు ద్వారా రూ.106 కోట్ల 29 లక్షలు, టూరిజం డిపార్ట్‌మెంటు ద్వారా 36 కోట్ల 66 లక్షలు ఈ రకంగా హైదరాబాదు మహా నగరంలో ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత వివిధ రూపాల్లో గత ఆరు సంవత్సరాల్లో రూ.67 వేల 149 కోట్ల, 23 లక్షలు ఖర్చు చేయడం జరిగింది. ఇందులో మేము దాచింది ఏమీ లేదు. ఈ లెక్కలను తప్పకుండా మిత్రులు శ్రీధర్‌బాబు గారికి పంపిస్తాము. ఇది సాధికారికంగా ప్రభుత్వ పరంగా మేము చెప్తున్న లెక్క.

సంవత్సరానికి రూ.10 వేల కోట్లు ఎక్కడ ఖర్చు పెట్టారని వారు అడిగారు. ఆరు సంవత్సరాల్లో రూ.66 వేల కోట్లు ఖర్చు పెట్టామంటే, వారు చెప్పిన దాని కంటే, ఎక్కువే ఖర్చు పెట్టాము తప్ప తక్కువ ఖర్చు పెట్టలేదని శ్రీధర్‌బాబు గారు ఇంకా ఇతర మిత్రులు కూడా గుర్తించాలని కోరుతున్నాను. హైదరాబాదు మహా నగరం రకరకాల హంగులతో ఒకవైపు పరిశ్రమలను ఆహ్వానిస్తూ, మరొకవైపు ఉపాధి కల్పనలో, విద్యారంగంలో బ్రహ్మాండంగా అవకాశాలు కల్పిస్తూ, మొత్తం దేశానికే ఒక ఆదర్శవంతమైన నగరంగా ముందుకు పోతున్నాము. ఇందులో భాగంగా రహదారులను అభివృద్ధి చేసే దిశగా ఎస్ఆర్డిపి పేరిట స్ట్రేటజిక్ రోడ్ డెవలప్‌మెంటు పేరిట ప్రాజెక్టును చేపట్టడమైనది. ఇందులో భాగంగా అనేక ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు, ఆర్‌యుబిలు, ఆర్వోబీలు అన్నీ 19 నిర్మాణం చేసుకున్నాము. నిరంతరంగా జరిగే ఇతర కార్యక్రమాలు జరుగుతూనే ఉన్నాయి.

గత సంవత్సరం ఇదే మార్చి మాసంలో టెండరు ప్రక్రియ పూర్తి చేసి కాంప్రహెన్సివ్ రోడ్ మెయింటెనెన్స్ ప్రోగ్రామ్ (సిఆర్ఎమ్‌పి) పేరిట నగరంలోని 710 కిలోమీటర్ల రహదారులను చేపట్టడమైనది. తద్వారా ఐదు సంవత్సరాల పాటు వాటి మెయింటెనెన్స్‌ని ప్రైవేటు సంస్థలకు అప్పజెప్పే కార్యక్రమం చేపట్టి, రూ.18 కోట్లు ఖర్చు చేస్తున్నాము. వీటితోబాటు కొత్తగా మిస్సింగ్ రోడ్లు, లింక్ రోడ్ల పనులు చేపట్టి 132 రోడ్లు ఇప్పటికే ప్రారంభించాము. అందులో 23 రోడ్ల పనులు పూర్తి అయ్యాయి. దుర్గంచెరువు బ్రిడ్జి లాంటి అందమైన టూరిస్ట్ అట్రాక్షన్‌తోబాటు ప్రజలకు ఉపయోగపడే విధంగా చక్కని నిర్మాణాలు కూడా చేసుకున్నాము. హైదరాబాదులో జిహెచ్ఎమ్‌సి ఆధ్వర్యంలో దాదాపు లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయ్యాయి. కొన్ని ఇళ్లు నిర్మాణానికి చివరి దశలో ఉన్నాయి. త్వరలో వాటిని ప్రజలకు అందిస్తాము. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణానికి రూ.9,714 కోట్లతో భారత దేశంలోని ఏ నగరంలో చేయని విధంగా స్లమ్‌రీ డెవలప్‌మెంటు ప్రోగ్రామ్ చేస్తున ఘనత కూడా తెలంగాణ ప్రభుత్వానికి, కేసీఆర్ గారి నాయకత్వానికే దక్కుతుంది.

అధ్యక్షా, బస్తీలో ఉండే పేదలకు సుస్తీ చేస్తే వారు ఎక్కడికో వెళ్లాల్సిన దుస్థితి లేకుండా ఇప్పటికే 229 బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేశావము. వాటిని త్వరలోనే 300లకు పెంచుకోబోతున్నాము. వాటికోసం ఈసారి బడ్జెట్‌లో రూ.107 కోట్లు కేటాయించుకున్నాము. గత సంవత్సరం బడ్జెట్ సమావేశాలను అర్ధాంతరంగా ముగించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడడం అందరికీ తెలిసిన విషయం. కోవిడ్-19 రావడం, దానివలన లాక్‌డౌన్ జరగడం, మొత్తం ప్రపంచ వ్యాప్తంగా అల్లకల్లోలం అయిన విషయం మనందరికీ తెలుసు. ఆనాడు కూలీలు ఎక్కడెక్కడికో సుదూర ప్రాంతాలకు నడుచుకుంటూ పోయే దుస్థితి ఏర్పడింది. ఆనాడు గ్రేటర్ హైదరాబాదు మున్సిపల్ కార్పోరేషన్ మాత్రమే కాకుండా హైదరాబాదు చుట్టూ ఉండే కార్పోరేషన్లలో కూడా ముఖ్యమంత్రి గారు ప్రారంభించిన 292 అన్నపూర్ణకేంద్రాల ద్వారా 90 లక్షల మందికి కడుపు నిండా ఉచితంగా భోజనం పెట్టిన ఘనత కూడా తెలంగాణ ప్రభుత్వానికే దక్కుతుందని గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

ఆనాడు ఉచిత భోజనం పెట్టినా, ఈనాడు 70 వేల మందికి ప్రతి రోజూ ఐదు రూపాయలకే నాణ్యమైన భోజనం పెట్టినా హైదరాబాదు నగరంలోని పేద ప్రజలందరికీ అండగా ఉన్నా, ఇది కచ్చితంగా ఒక సంస్కారవంతమైన ప్రభుత్వం కాబట్టి, మానవీయ కోణం ఉన్న ప్రభుత్వం కాబట్టే ఇటువంటి వంచి ఆలోచనలు చేస్తున్నామని మిత్రులకు తెలియజేస్తున్నాను. హైదరాబాదు నగర భవిష్యత్ విస్తరణను దృష్టిలో పెట్టుకుని హైదరాబాదు మెట్రో డెవలప్‌మెంటు అథారిటీ ఆధ్వర్యంలో ఇప్పటికే చాలా కార్యక్రమాలు చేస్తున్నాము. బాలానగర్ ప్రాంతంలో అటు కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, కంటోన్మెంట్ ఈ విధంగా మూడు నియోజకవర్గాలకు లాభమయ్యే విధంగా రూ.387 కోట్లతో చేపట్టిన ఫ్లైఓవర్ నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయి. రాబోయే రెండు నెలల్లో ఆ ఫ్లైఓవర్‌ను ప్రారంభించుకోబోతున్నాము.

ఔటర్ రింగు రోడ్డులో కూడా కొత్తగా ఎగ్జిట్స్, కొత్త ఇంటర్ చేంజెస్ ఏర్పాటు చేయమని ఇద్దరు ముగ్గురు మిత్రులు అడిగారు. మెట్రో ఫిట్టింగ్ చేస్తాము. కోకాపేటలో ఇప్పటికే ఒక మెట్రో ఫిట్టెడ్ ఇంటర్ చేంజ్‌కి అనుమతి ఇచ్చాము. మల్లంపేట, బౌరంపేట ప్రాంతాల్లో కూడా కొత్తగా ఎగ్జిట్స్, కొత్త ఇంటర్ చేంజెస్ కావాలని సభ్యులు కె.పి. వివేకానంద్‌గారు అడిగారు. తప్పకుండా చేస్తాము. ఇప్పుడు ఉన్న 19 ఇంటర్ చేంజ్‌లకు అదనంగా ఇంకా ఎక్కడెక్కడ ప్రజలకు అవసరమున్న వాటిని కూడా హెచ్ఎమ్‌డిఏ ద్వారా తప్పకుండా చేస్తాము. భూముల అమ్మకాలు కూడా చేయబోతున్నామని చెప్పాము. అందులో భాగంగా కోకాపేటలో ఒక కొత్త లేఔట్ అభివృద్ధి చేస్తున్నాము. దానికి రూ.268 కోట్లు కేటాయించి హెచ్ఎమ్‌డిఏ ద్వారా అభివృద్ధి చేస్తాము. దాని ద్వారా దాదాపు రూ.2,500 కోట్ల ఆదాయం ప్రభుత్వానికి సమకూరుతుందని అంచనా

వేస్తున్నాము. ఇది మాత్రమే కాకుండా విశ్వ నగరం అంటే అన్ని రకాల హంగులు ఉండాలి కాబట్టి, మెహిదీపట్నం, ఉప్పల్ వంటి ప్రాంతాల్లో రెండు ఆధునికమైన స్కైవాక్ నిర్మాణాలను ఇప్పటికే ప్రారంభించాము. వీటిని కూడా కొనసాగిస్తాము. ఉప్పల్ నుండి నారాపల్లి వరకు ఉండే స్కైవే నిర్మాణం కూడా చేస్తున్నాం. దానితోబాటు పలు చోట్ల రోడ్ల అభివృద్ధి, ఫుట్‌ఓవర్ బ్రిడ్జెస్, ఔటర్ రింగు రోడ్డు మీద 137 కిలోమీటర్ల పొడుగున ఎల్ఇడి లైట్లను అమర్చే కార్యక్రమం ఈ విధంగా అన్ని పనులను చేసుకుంటున్నాము.

హైదరాబాదు నగరంలోని ఔటర్ రింగురోడ్డులోనే కాకుండా రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో 5,90,000 ఎల్ఇడి లైట్లను అమర్చడం ద్వారా పురపాలిక సంఘాలకు రూ.81 కోట్లు విద్యుత్తు చార్జీల రూపంలో ప్రతి సంవత్సరం ఆదా చేస్తున్నాము. పురపాలక సంఘాలకు ఎటువంటి క్రమశిక్షణను ఈ ప్రభుత్వం నేర్పిస్తుందంటే, చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడం, వారికి ప్రతి నెలా నిధులు కేటాయించడమే కాకుండా ఒక్కసారి కూడా క్రమం తప్పకుండా ప్రతి నెలా అటు కార్మికులకు వేతనాలు చెల్లించే విధంగా నిబంధనలు తీసుకుని వచ్చాము. మొదటి వారంలోనే వారికి జీతాలు ఇప్పిస్తున్నాము. గతంలో ఉన్న ప్రభుత్వాల్లో 3 నెలలు, 4 నెలలు జీతాలు రాక కార్మికులు మున్సిపల్ ఆఫీసుల ముందు ధర్నాలు చేసేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. గత ప్రభుత్వాల హయాంలో విద్యుత్తు బిల్లుల బకాయిలు పడి ఆనాడు మున్సిపల్ ఆఫీసుకు కూడా విద్యుత్తు కట్ అయ్యే పరిస్థితి కూడా ఉండేది. ఈరోజు ఆ పరిస్థితి తెలంగాణలో లేదు. ప్రతి నెల ఏమాసానికి ఆ మాసం విద్యుత్తు చార్జీలను అప్ టు డేట్ కడుతున్నాము. కార్మికులకు జీతాలు చెల్లిస్తున్నాము. మినిమమ్ వేజెస్ కచ్చితంగా అమలు చేయడం వలన ఈరోజు పట్టణాల్లో పారిశధ్యం కూడా మెరుగు పడింది.

అధ్యక్షా, 10 శాతం హరిత బడ్జెట్ పెట్టుకున్నాము. అందులో భాగంగా హెచ్ఎమ్‌డిఏలో 35వేల కోట్ల మొక్కలను నాటాము. ఈరోజు ఔటర్ రింగు రోడ్డు మీద ఎటుమైపు నుండి వెళ్లినా పచ్చదనంతో చూడముచ్చటగా, కనులకు ఇంపుగా ఉన్న వాస్తవాన్ని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. హెచ్ఎమ్‌డిఏ పరిధిలో సుమారు 6వేల హెక్టార్లలో 16 అర్బన్ లంగ్ స్పేసెస్‌ని 16 బ్లాకులుగా 6వేల హెక్టార్లలో అభివృద్ధి చేస్తున్నాము. ఫారెస్ట్ బ్లాక్స్‌కి సంబంధించి ఫారెస్ట్ డిపార్ట్‌మెంటుతో కలిసి సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని చేస్తున్నాము. చెన్నై వంటి కొన్ని పట్టణాల్లో ట్యాంకర్ల ద్వారా రైళ్ల ద్వారా మంచి నీళ్లు తెచ్చుకునే దుస్థితి ఉంది. ఆ దుస్థితి హైదరాబాదు నగర ప్రజలకు రాకూడదని చెప్పి నగర ప్రజల దాహార్తిని తీర్చడానికి 2050వ సంవత్సరం వరకు ఈ పట్టణ జనాభా ఎంత పెరిగినా, పట్టణ విస్తృతి ఎంత పెరిగినా, రీజనల్ రింగు రోడ్డు వచ్చిన తరువాత పట్టణం మరింత విస్తరించినా, ఎంత పట్టణీకరణ జరిగినా తట్టుకునే ఒక ఆలోచన ఉండాలనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రిగారు ముందు చూపుతో ఈ బడ్జెట్‌లో కూడా హెచ్ఎమ్‌డబ్ల్యుఎస్ఎస్‌బి కోసం రూ.2,381 కోట్ల, 52 లక్షలను కేటాయించడం జరిగింది.

5.30 సా. ఇందులో భాగంగా ఔటర్‌రింగురోడ్ లోపల ఉన్న అన్ని గ్రామాలకు త్రాగునీటి సౌకర్యం కల్పించాలనే లక్ష్యం పెట్టుకోవడం జరిగింది. ఆ పని ఇప్పటికే జరుగుతున్నది. నాగార్జునసాగర్‌లో ఒకవేళ నీటిమట్టం పడిపోయినా కృష్ణా నీళ్లను తెచ్చే విషయంలో నగరానికి ఏలాంటి ఇబ్బంది ఉండకూడదనే ఉద్దేశంతో సుంకిశాల వద్ద మరొక ప్రాజెక్టును రూ.1450 కోట్లతో ప్రతిపాదించాము. ఈ బడ్జెట్‌లో ఈ సంవత్సరం కోసం రూ.725 కోట్లు కేటాయించడం జరిగింది. జిహెచ్ఎంసి ఎన్నికల సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రిగారు నగర ప్రజలకు ఒక హామీ ఇవ్వడం జరిగింది. 20,000 లీటర్ల వరకు వుంచి నీటిని హెచ్ఎండబ్లూఎస్ నుంచి పొందుతున్న వినియోగదారులకు ఉచితంగా ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఆ హామీని ఇప్పటికే అమలులోకి తేవడమే కాకుండా ఆ భారాన్ని హెచ్ఎండబ్లూఎస్ మీద వదిలివేసి ప్రభుత్వం పట్టించుకోకుండా ఉండడం కరెక్ట్ కాదని ఆ భారాన్ని ప్రభుత్వమే భరిస్తుంది. సంవత్సరానికి సుమారు రూ.480

కోట్ల భారం పడుతుంది. ఆ భారం మొత్తం ఈ సంవత్సరానికి గానూ రూ.250 కోట్లు జల మండలికి 20,000 లీటర్ల ఉచిత మంచి నీటి పథకం కోసం ప్రభుత్వం సహాయం అందించబోతున్నది.

ఇందాక మిత్రులు మాట్లాడుతూ, చరిత్రలో ఎన్నడూ లేని వరదలు హైదరాబాద్‌కు వచ్చాయన్నారు. 1916వ సంవత్సరంలో వచ్చింది, మళ్లీ 104 సంవత్సరాల తర్వాత ఇలాంటి ఉపద్రవం వచ్చింది. 104సంవత్సరాల తరువాత వరదలు వచ్చాయి, చాలా పెద్ద ఉపద్రవం వచ్చింది దానికి తగ్గ విధంగా మీరు ఆలోచన చేయలేదు అని శ్రీధర్‌బాబు గారు అన్నారు. ఏరకంగా అయితే Strategic Road Development Programm (SRDP) తీసుకున్నామో, ఈ సంవత్సరం కొత్తగా Strategic Nala Development programme (SNDP) ని తీసుకున్నాము. దాని కోసం కేంద్ర ప్రభుత్వానికి ఉత్తరం రాశాము. దురదృష్టమేమంటే, మిత్రులు శ్రీధర్‌బాబుగారితో ఈ విషయంలో నేను ఏకీభవిస్తున్నాను. ఇంత పెద్దఎత్తున వరదలు వచ్చినప్పుడు స్వయంగా గౌరవ ముఖ్యమంత్రిగారు ఇక్కడి పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని కేవలం హైదరాబాద్ పట్టణమే కాదు, చుట్టుపక్కల ఉండే 13, 14 మున్సిపాలిటీలలో పెద్దఎత్తున ఎక్కడికక్కడ జనజీవనం స్థంభించిపోయే దిశలో కొన్ని కాలనీలు సబ్‌మర్జ్ అయ్యే పరిస్థితి ఏర్పడింది. లక్షల మంది నష్టపోయారు. వారికి సహాయపడాలన్న ఉద్దేశంతో తక్షణ సహాయం కోసం కేంద్ర ప్రభుత్వాన్ని నిధులు ఇవ్వమని అడిగాము. చాలా పెద్దఎత్తున నష్టం జరిగిందని రూ.1350 కోట్లు తక్షణ సహాయం కింద ఇవ్వండని అడగగా, కేంద్రం నుంచి ఏ మాత్రం స్పందన లేదు. ఒక్కపైసా కూడా ఇవ్వలేదు. దానితోపాటు ధీర్ఘకాలిక పరిష్కారాలు ఉండాలి, హైదరాబాద్‌లాంటి మహానగరం ఇక్కడి ఐ.టి. రంగంలోకానీ, ఏరోస్పేస్‌లో కానీ ఈ రోజు దేశ అభివృద్ధిలో కూడా కీలకమైన పాత్ర పోషిస్తున్నది. ప్రపంచాన్ని కరోనా కుదిపేస్తున్న సమయంలో కరోనా వ్యాక్సిన్ తయారీకి హైదరాబాద్ ప్రపంచ రాజధానిగా ఉన్నది. అలాంటి ఈ నగరానికి అండగా నిలబడండి, కేంద్ర ప్రభుత్వ బాధ్యత కూడా ఇందులో ఉండాలనీ నేను స్వయంగా గౌరవనీయులు హర్‌దీప్‌సింగ్‌పూరీ గారికి ఉత్తరం రాశాను. ఎస్ఎన్‌డిపి అనే స్కీమ్ తీసుకుంటున్నాము, హైదరాబాద్‌లో భవిష్యత్తులో ఈ పరిస్థితి రాకూడదు కాబట్టి కేంద్రం పాత్ర కూడా ఉండాలి, దేశాభివృద్ధికి తోడ్పడుతున్న నగరం కాబట్టి రూ.832 కోట్లు కేటాయించమని అడిగాము. "Request is rejected. It is not feasible to support under any scheme." అని కేంద్రం నుంచి సమాధానం వచ్చింది. ఇంత ముఖ్యమైన నగరంలోని అత్యుత్తమమైన కార్యక్రమానికి సంబంధించి ఎటువంటి existing schemeలో ఫిట్ కావట్లేదు కాబట్టి మేము రిజెక్ట్ చేస్తున్నామని కేంద్రప్రభుత్వం సమాధానం ఇచ్చింది. అంటే ఫ్లడ్ వస్తే ఏ వరదసహాయం చేయరు. భవిష్యత్తులో ఇలాంటివి రాకుండా విపత్తు నిర్వహణ కోసం ఏర్పాటు చేసుకుంటాము, సహకరించండి అంటే వారికి ఎందుకో మనసురావడం లేదు. వారి మనసంతా వేరేవైపు ఉంది తప్ప హైదరాబాద్ వైపు లేదు.

మిత్రులు శ్రీధర్‌బాబు గారు రూ.10,000ల ఆర్థిక సహాయం గురించి ప్రస్తావించారు. గతంలో వారి ప్రభుత్వం ఉన్నప్పుడు కూడా చాలా సార్లు వరదలు వచ్చాయి కానీ ఎప్పుడైనా కాంగ్రెస్ ప్రభుత్వం పారపాటునైనా సంస్కారవంతంగా అయ్యో పాపం పేదవారి బియ్యం మునిగింది, పేదవారి ఇండ్లల్లో అన్ని వస్తువులు కొట్టుకొని పోయాయి కొంతసహాయం చేయాలన్న ఆలోచన ఎప్పుడైనా చేశారా? రూ.10,000ల చొప్పున ఆరు లక్షల ఆరవై ఏడు వేల కుటుంబాలకు, ఆరు వందల అరవై ఏడు కోట్ల రూపాయలు సాయం చేసిన ఘనత ఈ ప్రభుత్వంలోని కేసీఆర్‌గారి నాయకత్వానిదని తెలియజేస్తున్నాను. శ్రీధర్‌బాబుగారు నీలాపనిందలు వేస్తున్నారు. అయన ఏమంటున్నారంటే, ఎన్నికల ముందు చెప్పారు, ఎన్నికల తర్వాత కూడా సహాయం చేస్తావున్నారు మరచిపోయారన్నారు. అది పూర్తి సత్యదూరమైన మాట శ్రీధర్‌బాబుగారు, I request you to correct yourself.

What I am telling you is an official statistics. డిసెంబర్ 7వతారీఖు నుంచి తిరిగి మళ్లీ రూ.10,000ల పంపిణీ ప్రారంభమవుతుందని ముఖ్యమంత్రిగారు చెప్పారు. మా ముఖ్యమంత్రిగారు ఒక మాట చెబితే, we will stand by it and this Government will deliver the promises made by it. అందుకే డిసెంబర్, 8వ తారీఖు నుంచి మళ్లీ ప్రారంభించాము. మళ్లీ రూ.69కోట్లు పంపిణీ చేశాము. దయచేసి, I request my friend Sridhar Babu garu to kindly correct himself and appreciate the Government. ఎందుకంటే మంచి పని చేసినప్పుడు అభినందించాలి. మీరున్నప్పుడు చేయలేదు. మేము చేస్తున్నప్పుడు కనీసం అభినందనలు తెలిపే వాతావరణం ఉండాలి తప్ప విమర్శ కోసం విమర్శ అన్నట్లు చేయడం మంచిది కాదు శ్రీధర్‌బాబుగారు. I request you to correct yourself. Once again, I would like to appeal to my friend.

ఇది బడ్జెట్ సమావేశం, కేంద్రంలో కూడా బడ్జెట్ సమావేశం నడుస్తున్నది. హైదరాబాద్ అంతర్జాతీయ ప్రాముఖ్యత కలిగిన నగరం. హైదరాబాద్ కేవలం జాతీయంగానే ప్రాముఖ్యత కలిగి ఉండడమే కాకుండా వ్యాక్సిన్ తయారీకి ప్రపంచ రాజధానిగా ఉన్నది. 34% of world vaccines ఇండియాలో వ్యాక్సిన్స్ కాదు ప్రపంచ వ్యాప్తంగా మానవులకి ఉపయోగించే వ్యాక్సిన్లలలో మూడో వంతు వ్యాక్సిన్లకు హైదరాబాద్ తయారీ కేంద్రంగా ఉన్నది. ఇటీవల 70దేశాల రాయబారులు హైదరాబాద్‌లోని జీనోవ్యాలీకి వచ్చి ఇక్కడి Bharat Biotech ఎక్కడెక్కడ అయితే వ్యాక్సిన్లు ఉత్పత్తి అవుతున్నాయో వాళ్ల వాళ్ల దేశాల కోసం మనల్ని కలిసి మా దేశానికి సహకరించి త్వరగా వ్యాక్సిన్లు పంపించమని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇలాంటి అంతర్జాతీయ ప్రాముఖ్యత కలిగిన హైదరాబాద్ నగరానికి మీరు రూల్స్ పేరిట, మరో పేరుతో మీకు మనసు లేక సహాయం చేయడం ఇష్టం లేక ఈ రకంగా చేయడం కేంద్రప్రభుత్వానికి మంచిది కాదు. I once again appeal to Government of India to Hon'ble Minister for Urban Affairs Hardeep Singh Puri Ji, Please come to our rescue. The Hyderabad like City contributes to the growth of this Country. తప్పకుండా మీరు కూడా ఇతోధికంగా సహాయం చేసి ముందుకు రావాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కొన్ని విషయాలు చెబితే బాధ అనిపిస్తుంది. మెట్రో ఫేజ్-2కి సంబంధించి డిపిఆర్‌ను సబ్మిట్ చేశాము. ఇప్పుడు కాదు దాదాపు రెండు, మూడు సంవత్సరాల నుంచి కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు చేస్తూనే ఉన్నాము. నిధులు కేటాయించమని అడిగాము కానీ, ఎందుకో మెట్రో రైలు కూడా ఎన్నికలు ఎక్కడ ఉంటే అక్కడికే పరుగులు పెడుతుంది తప్ప మన దగ్గరకు రావడం లేదు. చెన్నైలో మెట్రో రైలు కోసం 192 కిలోమీటర్లు అని రూ.63 కోట్లు కేటాయించారు. ఇంకా వేరే చోట్ల కొన్ని నిధులు కేటాయించారు తప్ప హైదరాబాద్ నగరం కోసం అడిగినా అరపైసా కూడా ఇవ్వలేదు. ప్రపంచంలోనే అతిపెద్ద పబ్లిక్, ప్రైవేటు పార్టనర్‌షిప్‌లో హైదరాబాద్‌లో మన ఇంజనీర్లు, నిపుణులు ఒక విశిష్టమైన, విభిన్నమైన ఆలోచన చేసి పిపిపి ప్రాజెక్టులు నడవవు మెట్రో రైలు రూపంలో అని ఎందరు చెప్పినా మన వాళ్లు ఒక ప్రయత్నం చేసి విజయవంతం చేసి రూ.17,000 కోట్లతో మెట్రో రైలును నడుపుతుంటే, అందులో కేంద్ర ప్రభుత్వ వాటా VGF (Viability Gap Fund) కేవలం రూ. 1450 కోట్లు. దురదృష్టమేమంటే, మనం ఇది వరకే వాళ్లు చెప్పిందంతా చేశాము. ఇంకా రూ.250 కోట్లు ఇవ్వకుండా రెండు సంవత్సరాల నుంచి సతాయిస్తున్నారు. చెన్నైలో ఎన్నికలు ఉన్నాయి కాబట్టి రూ.63 వేల కోట్లు కేటాయించారు. వచ్చేది ఎంతో పోయేది ఎంతో తెలియదు కానీ, హైదరాబాదుకు నిధులు అడిగితే మాత్రం వారికి ఎందుకో మనసు రావడం లేదు. ఇది మంచిది కాదు. ఇది దేశాభివృద్ధిలో పెరుగుతున్న రాష్ట్రం. నేను నిన్న గౌరవ ఆర్థిక మంత్రిగారి ఎకనామిక్ అవుట్‌లుక్‌లో చూశాను. దేశాభివృద్ధిలో తెలంగాణ వాటా మన జనాభా తక్కువ ఉన్నప్పటికీ 5శాతం జిడిపి తెలంగాణ రాష్ట్రం కాంట్రిబ్యూట్

చేస్తున్నది. ఒక రాష్ట్రంగా ఈ రోజు తెలంగాణ దేశాభివృద్ధికి తోడ్పడుతున్నప్పుడు మీరెందుకు తోడ్పడరని ఈ విషయం తప్పకుండా కేంద్ర ప్రభుత్వం ఆలోచించాలని నేను కోరుతున్నాను. మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఏర్పాటు చేశాము. గత సంవత్సరం రూ.300 కోట్లు కేటాయించారు. కానీ ఖర్చు పెట్టలేదని మిత్రులు శ్రీధర్‌బాబుగారు అన్నారు. గత సంవత్సరం పరిస్థితులు ఏ విధంగా ఉండేనో మీకు, నాకు తెలుసు. పేదవాళ్లు కష్టంలో ఉంటే వారిని ఆదుకోవడానికే చాలా నిధులు వెచ్చించడం జరిగింది. ఒక వైపు ఆర్థిక వ్యవస్థ దివాలా తీసే పరిస్థితి ఉన్నది. మీరు ఒక విషయం గుర్తించాలి శ్రీధర్‌బాబుగారు. ఇంతటి సంక్షోభంలో కూడా ఎన్ని వేల కోట్లు నష్టపోయినా, బడ్జెట్ పెట్టుకున్న తర్వాత వెంటనే అర్థాంతరంగా మనం ఫీల్డ్‌కు వెళ్లాల్సి వచ్చినా, ఆర్థికంగా నష్టపోయినా, ఈ ప్రభుత్వం ఇంత సంక్షోభంలో కూడా ఎక్కడా ఒక్క సంక్షేమ కార్యక్రమాన్ని ఆపలేదు.

5.40 సా. కళ్యాణలక్ష్మి ఆగలేదు, ఆసరా ఆగలేదు, రైతుబందు, రైతుబీమా ఆగలేదు. పేదవాడికి సంబంధించిన ఏ ఒక్క కార్యక్రమం ఆగలేదు. ఈ ప్రభుత్వం కేసీఆర్ గారి ప్రభుత్వం. ఎక్కడెక్కడి నుంచో ఇతర రాష్ట్రాల వారు ఇక్కడకు వచ్చి స్థిరపడడం వలన కార్మికులు హైదరాబాద్ నిర్మాణ రంగంలో పనిచేస్తూ ఉంటారు. కరోన సమయంలో వారు దారి వెంబడి నడుచుకుంటూ పోతూ ఉంటే, అంతర్జాతీయ పత్రికలు ఫొటోలు వేశాయి. హృదయ విదారకమైన దృశ్యాలు. కాళ్లకు బొబ్బలు కట్టి, నెత్తిన పిల్లోడిని పెట్టుకుని ఒక్కొక్కారు ఒక్కో రకంగా పోతూ ఉంటే, హృదయం చలించి పోయే దృశ్యాలు. అది చూసి కూడా కేంద్ర ప్రభుత్వం అలాంటి వాళ్లకు కూడా రైలు చార్జీలు చెల్లించాలని ఒక హృదయం లేని నిబంధన పెడితే కూడా ఒక మానవీయ ముఖ్యమంత్రిగా గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో మొన్న గవర్నర్ అడ్రస్‌లో చెప్పినట్లు, 191 శ్రామిక రైళ్లను ఏర్పాటు చేసిన ఘనత ఈ ప్రభుత్వానిది.

(అధికార సభ్యుల నుండి హర్షధ్వానాలు)

వాళ్లు తిరిగి రావడానికి, పోవడానికి మొత్తం చార్జీలు ప్రభుత్వమే చెల్లించింది. మొత్తం వారి ఆహార ఖర్చులు కూడా ప్రభుత్వమే చెల్లించింది. అదే గుజరాత్‌లో గాని ఇంకో రాష్ట్రంలో గాని అటువంటి కార్మికుల దగ్గర కూడా రైల్వే శాఖ డబ్బులు వసూలు చేసింది. కాబట్టి ఇది సంస్కారవంతమైన ప్రభుత్వం శ్రీధర్‌బాబు గారు. మూసీ కొరకు అప్పుడు రూ.300 కోట్లు పెట్టిన మాట వాస్తవం. కాని పోయిన సంవత్సరంలో ఉన్న పరిస్థితిని చూసిన వారెవరైనా అర్థం చేసుకోగలుగుతారు. పోయిన సంవత్సరం నిజంగా డబ్బులు ఖర్చు పెడదామంటే ప్రజల సంక్షేమం చూడాలా? లేకపోతే ఈ కార్యక్రమాలు చూడాలా? అర్థం కాని పరిస్థితి నెలకొంది. అందుకే పోయిన సంవత్సరం ఎక్కువ డబ్బులు ఖర్చు పెట్టలేక పోయాం. ఈ సంవత్సరం ఒక రూ.200 కోట్లు దాని కొరకు ఖర్చు చేసే విధంగా టార్గెట్ పెట్టుకున్నాం. తప్పకుండా ముందుకు పోతాం. వారు ఒక మాట అన్నారు. ఇది సబర్మతి లాగా 10 సంవత్సరాలకు పూర్తవుతుందా, 20 సంవత్సరాలకు పూర్తవుతుందా, 30 సంవత్సరాలకు పూర్తవుతుందా అన్నారు. శ్రీధర్‌బాబు గారు, నేను మీకు వాగ్దానం ఇస్తున్నాను. మీరు అక్కడ కూర్చోండి, మేము ఇక్కడే కూర్చుంటాం. తప్పకుండా మీరు అక్కడ ఉండగానే కచ్చితంగా పూర్తి చేసి మిమ్మల్ని ఆ తీరానికి కూడా తీసుకుపోతాం. మీకేమి అనుమానం కూడా వద్దని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. తప్పకుండా మీకు చేసి ఇస్తాం. మీరు అక్కడ ఉండగానే చేస్తామని చెబుతున్నాను. మీరు కుక బయటికి పోతే నాకు తెలియదు. కాని మీరు అక్కడ ఉన్నప్పుడే ఆ పని పూర్తి కావాలని నేను కోరుకుంటున్నాను.

(ప్రతిపక్ష సభ్యులు శ్రీధర్‌బాబు గారి నుండి అంతరాయం)

అయ్యా! శ్రీధర్‌బాబు గారు, మీది వంథని నియోజకవర్గం. What you should appreciate is - వారు 60 సంవత్సరాలు ప్రభుత్వంలో ఉన్నారు. అసలు ఎంత అప్రిషియేట్ చేయాలి. కాళేశ్వరం అనేది ఈరోజు World's largest multi-stage lift irrigation project.

3 సంవత్సరాలలో ప్రపంచంలోనే అతి పెద్ద multi-stage lift irrigation projectను మీ నియోజకవర్గంలోని 82 మీటర్ల ప్రాంతంలో ఉండే నీటిని 610 మీటర్లకు తీసుకువచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ గారిని అభినందించే సంస్కారం మీకు లేకపోతే ఇది కరెక్టు కాదు శ్రీధర్‌బాబు గారు. It is a matter of pride for Telangana. పార్టీలు పక్కన పెట్టండి. It is a matter of development of the State. 3 సంవత్సరాలలో ఎక్కడి నుండి ఎక్కడికి నీళ్లు వచ్చాయి? ఎక్కడ కొండపోచమ్మ సాగర్, ఎక్కడ కాళేశ్వరం? ఆలోచించమని మిత్రులను నేను కోరుతున్నాను. ఇది నేను చెబుతున్న మాట కాదు you can search it out in Google. World's largest multi-stage lift irrigation project, which has been executed in three years. It is a matter of pride for this nation and it is a matter of pride for our State. కచ్చితంగా మనందరం గర్వపడాల్సిన పరిస్థితి శ్రీధర్‌బాబుగారు. కాబట్టి మీకు ఏమి అనుమానం వద్దు. ఇది కూడా జరుగుతుంది. మీరు అక్కడ ఉండగానే జరుగుతుంది. అనుమాన పడొద్దని నేను వారిని కోరుతున్నాను. పట్టణాభివృద్ధికి సంబంధించి ఇంకా చాలా చెప్పవచ్చు. చాలా మంది మిత్రులు ఉన్నారు. అధ్యక్షా, మా క్యాబినెట్ కొలీగ్స్ ఇంకా ఆరుగురు మాట్లాడవలసి ఉందని మీరే చెప్పారు. కాబట్టి నేను ఎక్కువగా వాటి లోతుల్లోకి పోను. మిత్రులు కొన్ని ప్రశ్నలు లేవనెత్తారు. వారికి కూడా చెప్పాలి. ఫ్లడ్ రిలీఫ్‌లో భాగంగా Direct Benefit Transfer (DBT) ద్వారా ఇందాక నేను చెప్పినట్లు 64.9 Crores of rupees (I stand for correction) have been disbursed after 8th of December. You should know this. ఇది కూడా చెప్పాలని అనుకున్నాను. అది కూడా తమరికి విజ్ఞప్తి చేస్తున్నాను.

కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద గారు మాట్లాడుతూ, కొన్ని విషయాలు పాయింట్ అవుట్ చేశారు. Hyderabad Metropolitan Water Supply and Sewerage Board (HMWS&SB)లో అక్కడ ఉండే జనరల్ మేనేజర్స్‌కి కొంత సాంక్షన్ లిమిట్స్ పెంచమని అన్నారు. తప్పకుండా దీనిని కన్సిడర్ చేస్తాం. We have been trying all along to decentralize. తప్పకుండా శాంక్షన్ చేస్తామని మీద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. జాఫర్ హుస్సేన్ గారు మాట్లాడుతూ, రూ.297 కోట్లతో మా నియోజకవర్గంలో సివరేజ్ ప్యాకేజ్ మంజూరు చేశారు. కాకపోతే ఇంకా టేకాఫ్ చేయలేదని అన్నారు.

ہاں صاحب آپ نے ٹھیک کہا، گذشتہ سال مالی حالت ابتر ہوگئی تھی، اس کی وجہ پچھلے سال جو کام نہیں کر پائے، اس سال بہر صورت کریں گے، اس کا ٹنڈر بھی ہو چکا ہے، ضرور ان کاموں کا آغاز کیا جائے گا اور انہیں مکمل کرنے کی کوشش کریں گے۔

దీనితోపాటు ఇంకొక మాట కూడా చెప్పాలి. HMWS&SB లో భాగంగా నగరవ్యాప్తంగా పోయిన సంవత్సరం భారీ వర్షాలు కురిసి వరదలు ముంచెత్తాయి. మన దగ్గర చూస్తే, రోడ్డు ఒక లెవల్లో ఉంటుంది, మ్యాన్‌హోల్ ఒక లెవల్లో ఉంటుంది. ఉంటే క్రిందికి ఉంటుంది లేకపోతే పైకి ఉంటుంది. అట్లాంటి పరిస్థితి ఉండకూడదనే ఉద్దేశంతో పోయిన ఒక సంవత్సరంలోనే ఒక పది వేల మ్యాన్‌హోల్స్‌ని రోడ్డు లెవల్‌కి తీసుకువచ్చే విధంగా రిఫైన్‌మెంట్ చేసి, మెయిన్‌రోడ్లు అన్ని పూర్తి చేశాం. ఈ రకంగా చేయాల్సినవి చాలా ఉన్నాయి. ఈ కార్యక్రమం కూడా తీసుకుంటాం. వారు అది పాయింట్ అవుట్ చేశారు.

అలాగే ఆధార్ లింకేజ్‌కి సంబంధించి కూడా వారు అడిగారు. 20 వేల లీటర్లకి సంబంధించి

صاحب اس کو مربوط کرنا ضروری ہے، ہم نے اس کے وقت میں اضافہ کیا ہے، 31/مارچ تک کی مہلت تھی، مگر ہم نے اس کی تاریخ میں 30/اپریل تک توسیع کی ہے، اس سے آپ کو مزید ایک ماہ کا اضافی وقت ملے گا، اس میں جتنے بھی غریب شامل ہوں گے اتنا اچھا ہوگا، ہم لوگ ایک مہم بھی شروع کر رہے ہیں اور ایچ ایم ڈبلیو ایس کے ذریعہ ہم نے 500 ٹیموں کو متحرک کیا ہے، میں امید کرتا ہوں کہ اس کے نتائج برآمد ہوں گے۔

శ్రీధర్‌బాబు గారు మాట్లాడుతూ, ఇంకా కొన్ని విషయాలు చెప్పారు. మన ఎంజిబిస్ దగ్గర డంపింగ్ యార్డ్స్ షిఫ్టింగ్ గురించి చెప్పారు. We have gone in a new model under which we are creating Collection and Transfer Points (CTP). తప్పకుండా అక్కడి డంపింగ్ యార్డ్స్ షిఫ్ట్ చేస్తాం. మీకు ఏమి అనుమానం అవసరం లేదు. కాకపోతే అక్కడి వారు అనారోగ్యకరమైన వాతావరణంలో ఇబ్బంది పడుతున్నారు. సాధ్యమైనంత వేగంగా చర్య తీసుకుని ఆ డంపింగ్ యార్డ్‌ని షిఫ్ట్ చేయడం జరుగుతుంది. అలాగే మల్లంపేటకు సంబంధించి వివేకానంద గారు అడిగారు. హెచ్ఎండిఏ కొత్త ర్యాంప్ ఒకటి, అలాగే ఇంటర్ చేంజ్ కావాలన్నారు. తప్పకుండా చర్య తీసుకుంటాం. సభ్యులు రఘునందన్‌రావు గారు మాట్లాడుతూ, రేడియల్ రోడ్ల నిర్మాణంలో జాప్యం జరుగుతుందన్నారు. పోయిన సంవత్సరం జాప్యం జరిగిన మాట వాస్తవం. అందులో ఏమి అనుమానం లేదు. ఎందుకంటే ఇంతకుముందు నేను చెప్పినట్లు పోయిన సంవత్సరంలో ఆర్థిక పరిస్థితి ఇబ్బందుల దృష్ట్యా ఈ నిర్మాణాలు కొంత ఆలస్యమైన మాట వాస్తవం. కాని వారు చెప్పిన మాట ఏదైతే ఉందో, బీరంగూడ నుంచి కిష్టారెడ్డిపేట వరకు ఉండేది. అది హెచ్ఎండిఏ నే మంజూరు చేసింది. దాని పనులు ఆల్‌రెడీ జరుగుతున్నాయి. దానిని కూడా వేగవంతం చేస్తాం. రూ.49 కోట్లతో శాంక్షన్ చేశాం. దానిని కూడా తప్పకుండా పూర్తి చేస్తామని మిత్రులకు నేను తెలియజేస్తున్నాను.

ایک نہیں بلکہ وہاں 14 پلوں کی تعمیر کا منصوبہ ہے جس میں آپ کا برج بھی شامل ہے، آپ کا اسپیشل برج جس کا پلان پہلے ہی بنایا گیا تھا، اس کا کام جلد شروع ہو جائے گا، کل ہماری اس پر بحث بھی ہوئی تھی، 14 پلوں کے ساتھ ساتھ آپ کا برج بھی مکمل ہو جائے گا، آئی کان برج کی بات کہی گئی اس کا بھی جلد افتتاح کریں گے۔

హైదరాబాద్‌లో డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ అనే ఒక కొత్త యూనిట్ పెట్టాం. వరదల సమయంలో గాని ఇతరత్రా సమయాల్లో గాని డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ చాలా బ్రహ్మాండంగా పని చేసింది. ఈ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ కరోన సమయంలో కూడా నగరం అంతా ఒక కాన్ఫిడెన్స్ కల్పించింది. వీళ్లు ఎంత బాగా పని చేశారంటే మిగతా నగరాల నుండి కూడా డిమాండ్స్ వచ్చింది. మాకు కూడా పెట్టాలి, మా దగ్గర కూడా ఉండాలని అడిగారు. అందుకే ఇప్పటికే కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లోని కార్పోరేషన్లలో ప్రారంభించాం. త్వరలోనే నిజామాబాద్ మరియు ఇతర కార్పోరేషన్లలో కూడా దీనిని విస్తరించే ప్రయత్నం తప్పకుండా చేస్తాం. అలాగే మిత్రులు నిజామాబాద్ ఎమ్మెల్యే గారు UGD స్కీమ్ గురించి అడిగారు. తప్పకుండా ఆలోచిస్తాం. ఎందుకంటే నిధుల లభ్యతను బట్టి తీసుకోవలసి ఉంటుంది. క్లస్టర్ అప్రోచ్‌లో తీసుకోవలసి ఉంటుంది. దానిని కూడా పరిశీలన చేస్తాం. అలాగే మిత్రులు legacy dump గురించి అడిగారు. దానిలో భాగంగా మొన్న నేను మిత్రులు ఆరూరి రమేష్ గారు వరంగల్, వర్ధన్నపేట శాసన సభ్యులకు ఇదివరకే నివేదించినట్లు అక్కడ బయో మైనింగ్ కూడా చేస్తున్నాం. భువనగిరిలో కూడా ప్రారంభించాం. ఇంకా చాలా మున్సిపాలిటీలలో ప్రారంభిస్తున్నాం. ఈ legacy dumps ఎక్కడెక్కడ ఉన్నాయో, వాటిని కూడా తప్పకుండా తొలగించే ప్రయత్నం సిస్టమాటిగ్గా చేస్తున్నాం. రాష్ట్రమంతటా కూడా చేస్తాం. మిత్రులు వివేకానంద గారు ఫాక్స్ సాగర్ చెరువు పనుల వేగాన్ని పెంచండి అన్నారు. మిషన్ కాకతీయ అర్బన్ ఏదైతే ఉందో దానిని వేగవంతం చేయమని అన్నారు. తప్పకుండా చేస్తాం.

అలాగే సుచిత్ర సర్కిల్ గురించి కూడా వారు ప్రస్తావించారు. ఇక్కడ కూడా SRDP లో భాగంగా జంక్షన్ ఇంప్రూవ్‌మెంట్ తీసుకోమన్నారు. అది జిహెచ్ఎంసి బయట ఉంటుందని అనుకుంటున్నాను. కాకపోతే నేషనల్ హైవే అధికారులతో మాట్లాడి, ఆర్ అండ్ బి మినిస్టర్ గారితో కూడా సంప్రదించి ప్రయత్నం చేస్తాం. తప్పకుండా

తీసుకుంటాం. మిత్రులు అబ్దుల్లా బలాలా గారు మాట్లాడుతూ, చార్మినార్ pedestrianisation ప్రాజెక్టులో రెండు డిపార్ట్‌మెంట్‌లు అంటే MA&UD and Tourism కలిసి సంయుక్తంగా పని చేయాలని అన్నారు. ఆ పనులు కొంతవరకు జరిగాయి. మిగతా పనులను కూడా పూర్తి చేయమన్నారు. మిత్రులు శ్రీనివాస్ గౌడ్ గారితో మాట్లాడి తప్పకుండా చేయడం జరుగుతుంది.

5.50
సా.

درگم چیرواور پلے چیرو کی بات کی ، discharge sluicesوہ blockedہوگیا، میں نے آپ کے حلقہ میں دورہ بھی کیا تھا، وہاں کے جو sluices ہیں اس کے بحالی کا کام شروع ہو چکا ہے، جلد سے جلد اس کو مکمل کرنے کی کوشش کریں گے۔

آپ نے کہا کہ رمضان آرہا ہے، اپروچ روڈ کا بھی کام جلد سے جلد مکمل کیا جائے، آپ کی تجویز ہم نے سن لی اس کام کو بھی کردیں گے، اپریل میں رمضان ہے، اس سے پہلے کرنے کی کوشش کریں گے، آپ نے یہ بھی کہا کہ بہادر پورہ فلائی اوور میں تھوڑی تاخیر ہوئی ہے، اس کی بنیاد کے ٹی آر صاحب رکھنے کے باوجود کیوں دیر ہورہی ہے، میں پھر سے وہی کہنا چاہتا ہوں کہ پچھلے سال زیادہ کام نہیں کرسکے۔ کیونکہ رقم کا مسئلہ تھا، فنڈس نہیں تھے، اس کیلئے فلک نماء آر او بی میں ٹریفک تو موڑدی گئی ہے اور کام بھی شروع ہو چکا ہے، مگر اس کام کو تیزی سے آگے لیجانا ہے ، نانل نگر فلائی اوور کے بارے میں آپ کو معلوم ہے کیونکہ آپ وہاں کے ایم ایل اے ہیں، پی وی نرسمہاراؤ ایکسپریس وے پر بھی ہم نے 2 ریمپ بنادیا ہے، ایک کارکرد ہو چکا ہے، دوسرا شروع کرنا ہے، اور نانل نگر فلائی اوور میں ایک چھوٹا مسئلہ فوج کی زمین کا ہے اس کو بھی حل کرنے کی کوشش کررہے ہیں، جیسا کہ میں نے کہا کہ Strategic Nala Development Programme کے تحت ہم کوشش کریں گے ، برکاپور نالہ ہو یا کوئی اور نالے شہر میں اس کو بھی ترجیح دی جائے گی، آج ہی فینانس منسٹر صاحب سے اس تعلق سے بات کی گئی، رقم کا فوری انتظام کرتے ہوئے اس کو جتنا جلد ہوسکے مکمل کرنے کی کوشش کریں گے۔

املی بن ٹرانسفر اسٹیشن کا آپ نے اور سری دھر بابو نے بھی تذکرہ کیا، وہاں پر ضیا گوڑا کا اپ گریڈیشن بھی ہوجائے گا، وہاں سے منتقل کریں گے، جلد سے جلد کام کرنے کی کوشش کریں گے، موسیٰ ندی برج کی بات کہی گئی، جیسا کہ میں نے کہا کہ ایچ آر ڈی سی ایل کے تحت ٹنڈر تو ہوگیا، جلد سے جلد کام شروع کرنے کی تیاری کریں گے اور ایم ایل اے نامپلی جعفر حسین صاحب نے کہا کہ کچرے دانوں کی برخواستگی کا عمل جاری ہے تو اس کو scientifically کرنا چاہئے۔ گھر گھر حصولی کی کارکردگی میں اضافہ ہوتا جائے گا، این جی ٹی (نیشنل گرین ٹریبونل) کا ایک آرڈر بھی ہے ہمارے پاس اور سوچھ بھارت رہنمایانہ خطوط کے تحت ہم لوگ 650 سوچھ آٹوز میں مزید اضافہ کیا ہے تاکہ جلد سے جلد کچرا اٹھا سکیں، حالانکہ حیدرآباد میں 300 سوچھ آٹوز متعارف کررہا ہوں، کل اس کو جھنڈی بھی دکھائی جارہی ہے، اس کی وجہ سے اس کے احاطہ میں اضافہ ہوگا تاکہ کچرے کی نکاسی آسانی سے ہوسکے، جلد سے جلد کچرا بھی اکھٹا ہوجائے گا ، مگر یہ ایک ایسا مسئلہ ہے جعفر صاحب اس میں تھوڑا سا وقت لگے گا، کیونکہ شہروں کی شراکت داری ضروری ہے، ہمارے لوگ گاڑی سے آکر پھینک کر چلے جاتے ہیں، یہ اچھی بات نہیں ہے، کچرے دان ہے تو بن کے اندر کچرا ڈالنا چاہئے۔ آج زیادہ تر لوگ باہر پھینک رہے ہیں، اگر ہم گھر گھر مہم کو وسعت دیں گے کچرے دانوں یا کچرے کے ڈبوں کی ضرورت ہی محسوس نہیں ہوگی۔ ایسا ہمارا خیال ہے۔

మిత్రులు బలాల గారు ఇంకొక విషయం అడిగారు. మలక్‌పేటలో ఆర్ అండ్ బి చెందిన 35 ఎకరాల భూమి ఉంది, దానిని వాడుకోండని చెప్పారు. మిత్రులు ఆర్ అండ్ బి మినిస్టర్ గారితో మాట్లాడి–

اس میں اگر کچھ ہوسکتا ہے میں کوشش کروں گا، آئی ٹی ٹاورس کے لئے میں ضرور کوشش کروں گا۔

మిత్రులు వివేకానంద గారు మాట్లాడుతూ, బాచుపల్లిలో ఇండస్ట్రియల్ పొల్యూషన్ కొంచెం తగ్గింది, పిసిబిని ఎఫెక్టివ్‌గా పని చేయించి ఇంకా తగ్గించాలని కోరారు. పరిశ్రమలను తరలించాలన్నారు, తప్పకుండా తరలిస్తాం. రాకంచెర్ల వంటి రెండు ప్రాంతాలలో ఈ తరలింపు ప్రక్రియ కొంత చేశాం, మిగతా కార్యక్రమం కూడా చేస్తాం. బాలానగరులో ఉన్న మైక్రో ఇండస్ట్రీస్ వాళ్లు ఎంఎస్ఎంఇ పార్కు కావాలని అడుగుతున్నారని చెప్పారు. ఇది వరకు చెర్లపల్లిలో స్మాల్ యూనిట్స్ కోసం దండుమల్కాపురంలో ఒక పెద్ద పార్కు పెట్టాము. బాలానగర్‌లో ఉన్న మైక్రో ఇండస్ట్రీస్ వాళ్ల కోసం కూడా పార్కు ఏర్పాటు చేస్తాం, మాతో వాళ్లు ఎప్పటికప్పుడు టచ్‌లో ఉన్నారు. నేతన్నకు చేయూత పేరిట థ్రిఫ్ట్ స్కీమును కొనసాగిస్తారా అని పైళ్ల శేఖర్ రెడ్డి గారు అడిగిన విషయాన్ని మిత్రులు వివేకానంద గారు ప్రస్తావించారు. తప్పకుండా కొనసాగిస్తాం. దానికి డబ్బులు కూడా కేటాయించుకున్నాం.

చాలా మంది మిత్రులు మైన్స్, పరిశ్రమల గురించి అడిగారు. వాటి గురించి కూడా క్లుప్తంగా మాట్లాడి నేను ముగిస్తాను. పారిశ్రామికీకరణలో గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో కొత్త పుంతలు తొక్కుతూ టిఎస్ఐపాస్ లాంటి విధానాలతో ముందుకుపోతున్న విషయం తమరికి తెలుసు. ఇదే శాసనసభలో నేను నిన్న చెప్పినట్లుగా, పోయిన ఆరు సంవత్సరాలలో టిఎస్ఐపాస్ ద్వారా 15 వేల పైచిలుకు అనుమతులు ఇచ్చుకున్నాం. 15 లక్షల మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు కూడా కల్పించాము. రూ.2.13 లక్షల కోట్ల పెట్టుబడులు మనం సాధించాం. మన డబ్బా మనం కొట్టుకోవడం కాదు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మనకు ఎన్నో రకాలుగా అవార్డులు, ప్రశంసలు ఇప్పటికే వస్తున్నాయి. అవన్నీ చెప్పాలంటే చాలా సమయం పడుతుంది. గౌరవనీయులు ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో చక్కగా పారిశ్రామికీకరణ జరుగుతోందని గౌరవ మిత్రులందరికీ తెలియజేస్తున్నాను. 14 ప్రయారిటీ సెక్టార్స్ పెట్టుకున్నాం. అందులో భాగంగా కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు, మెడికల్ డివైజెస్ పార్కు, ఫార్మాసిటీ, ఇంకా ఇతర ఇండస్ట్రియల్ పార్కులను పెద్ద ఎత్తున ప్రారంభించాం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇప్పటి వరకు స్థాపించిన పారిశ్రామిక పార్కుల వివరాలు కావాలంటే సభ్యులందరికీ అందజేస్తాను. ఒక 54 కొత్త పార్కులను పెట్టుకున్నాం, అవన్నీ కూడా రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో టిఎస్ఐఐసి ద్వారా ఏర్పాటు చేసుకున్నాం. దీంతోపాటు చాలా కార్యక్రమాలు చేస్తున్నాం.

పారిశ్రామికీకరణకు సంబంధించి మన గవర్నమెంటు ఒక నినాదం తీసుకున్నది. Minimum inspection – Maximum facilitation అనే నినాదం తీసుకొని, పరిశ్రమలు పెట్టే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సులభతరంగా అనుమతులు ఇవ్వడం, కావలసిన మౌలికసదుపాయాలు కల్పించడం జరుగుతోంది. గౌరవ సభ్యులు శ్రీధర్‌బాబు గారి పార్టీకి చెందిన ప్రభుత్వ హయాములో వారానికి మూడు రోజులు పవర్ హాలిడేస్ ఉండేవి. పారిశ్రామికవేత్తలు ఇందిరాపార్కు దగ్గర ధర్నాలు చేసిన పరిస్థితి ఉంది. వారి హయాములో వారానికి మూడు రోజులు పవర్ హాలిడేస్ ఉంటే ఈరోజు మా ప్రభుత్వ హయాములో, గౌరవనీయులు కెసిఆర్ గారి నాయకత్వంలో రోజు మూడు పిష్టలలో ఫ్యాక్టరీలు పని చేస్తున్నాయనే విషయాన్ని శ్రీధర్‌బాబు గారు గుర్తించాలని కోరుతున్నాను. పారిశ్రామికీకరణకు అనువుగా ఉన్న 1.50 లక్షల ఎకరాల భూమిని రాష్ట్రంలో గుర్తించాం. వికేంద్రీకరణలో భాగంగా గ్రామీణ ప్రాంతాలలో ఆహార శుద్ధి పరిశ్రమలను ప్రోత్సహించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అదే రకంగా

తాగునీరు కోసం అమలు చేస్తున్న మిషన్ భగీరథలో పది శాతం నీటిని ఇండస్ట్రియల్ యూజ్ కోసం పెట్టుకున్నాం. ఎందుకంటే రాష్ట్రంలో పరిశ్రమ ఎక్కడ పెట్టినా సమీపంలో మంచినీటి లభ్యత ఉండాలనే ఉద్దేశంతో ఆ రకమైన కార్యక్రమం తీసుకున్నాం.

పారిశ్రామికీకరణ అంటే కేవలం పెద్ద వారికే పెద్ద పీట వేయడం కాదు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు కూడా బాగుండాలి, దళిత పారిశ్రామికవేత్తలు ఉండాలి, గిరిజన పారిశ్రామికవేత్తలు ఉండాలి, బలహీన వర్గాల పారిశ్రామికవేత్తలు ఉండాలి, మహిళా పారిశ్రామికవేత్తలు ఉండాలనే ఉద్దేశంతో రకరకాల కార్యక్రమాలు తీసుకొచ్చాము. ఉదాహరణకు దళితపారిశ్రామికవేత్తల కోసం టిప్లైడ్ పథకం క్రింద 20657 అప్లికేషన్స్‌కి గాను రూ.1054.09 కోట్ల రాయితీల రూపంలో, గిరిజన పారిశ్రామికవేత్తలకు సంబంధించి 18933 అప్లికేషన్స్‌కి గాను రూ.864.54 కోట్లను రాయితీలుగా మంజూరు చేసుకున్నాం. ఇది మాత్రమే కాకుండా ప్రతి ఇండస్ట్రియల్ పార్కులో మహిళా పారిశ్రామికవేత్తల కోసం పది శాతం ప్లాట్లను రిజర్వ్ చేయడం జరిగింది. మహిళా పారిశ్రామికవేత్తల కోసం ఎక్స్‌క్లూజివ్‌గా మూడు ప్రత్యేక పార్కులను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. Ease Of Doing Businessలో భాగంగా ఎవరైనా కొత్త పెట్టుబడిదారు ఇక్కడికి రావాలంటే, స్థానికంగా ఉపాధి కల్పన జరగాలంటే, స్థానిక యువతకి ఉపాధి అవకాశాలు రావాలంటే సంస్కరణలు తీసుకురావాలి కాబట్టి 2016లో 340 సంస్కరణలు, 2017-18లో 372 సంస్కరణలు, 2019లో 80 సంస్కరణలు, 2020లో 301 సంస్కరణలు అమలు చేసి ఇఓడిబిలో మన రాష్ట్రం దేశంలో అత్యున్నత స్థానంలో ఉంది.

వ్యాక్సిన్ మాన్యుఫ్యాక్చరింగ్/టెస్టింగ్‌కి సంబంధించి కానీ, ఇతరత్రా గానీ కేంద్రప్రభుత్వాన్ని ఎన్నోసార్లు అడిగినా, మొరపెట్టుకున్నా, ఎన్నోసార్లు సంప్రదించినా స్పందన లేదు. ఇండస్ట్రియల్ కారిడార్స్ కావాలంటే స్పందన ఉండదు. ఇక్కడ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు కోసం సహకరించండంటే స్పందన ఉండదు. వరంగల్‌లో మెగా టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు చేస్తున్నాం, దానికి సహాయం చేయండంటే, సాయం చేయరు. హైదరాబాదులో ఫార్మాసిటీ ఏర్పాటు చేస్తున్నాం, దానికి సహకరించండంటే, దానికీ సహకారం ఉండదు. హైదరాబాదు-వరంగల్, హైదరాబాదు-బెంగుళూరు, హైదరాబాదు-విజయవాడ మధ్యన ఇండస్ట్రియల్ కారిడార్‌ను ఏర్పాటు చేయాలనుకుంటున్నాం, సహకరించండంటే స్పందించరు. 2014లోనే ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో వారు ఒక మాట ఇచ్చారు. స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్-సెయిల్ ద్వారా బయ్యారంలో ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంటు ఏర్పాటు చేస్తామన్నారు. దాదాపు ఆరున్నర, ఏడు సంవత్సరాలైంది, పట్టించుకోవడం లేదు. దీని గురించి ఎన్నోసార్లు అడిగినా, ఎన్నోసార్లు చెప్పినా, గొంతు చించుకున్నా, పార్లమెంటులో గొడవ చేసినా స్పందన లేదు. ఇప్పటి వరకు కనీసం ఉలుకు పలుకు లేదు. ఈరోజు హైదరాబాదు వ్యాక్సిన్ తయారీలో అంతర్జాతీయ హబ్‌గా ఉంది, కాబట్టి ప్రధానమంత్రి గారు స్వయంగా ఇక్కడికి వచ్చారు. ఈరోజు ప్రపంచంలోనే మూడో వంతు వ్యాక్సిన్లు హైదరాబాదులో తయారవుతుంటే, విచిత్రం ఏమంటే, ఈ వ్యాక్సిన్లను టెస్టు చేయడానికి సంబంధించిన ల్యాబ్ 1200 కిలోమీటర్ల దూరంలో ఉండే హిమాచల్‌ప్రదేశ్‌లోని కసౌలి ప్రాంతంలో ఉంది. మొత్తం వ్యాక్సిన్ తయారీ ఇక్కడ అవుతోంది కాబట్టి ఇక్కడ ల్యాబ్ పెట్టాలి కానీ మీరు అక్కడ పెట్టడమేమిటని అడిగాం. పెడతాం, చూస్తాం అంటారే తప్ప దాని మీద ఉలుకు పలుకు లేదు, స్పందన లేదు, కార్యాచరణ లేదు. ఇలా చెప్పాలంటే చాలా ఉన్నాయి. వరంగల్ రైల్ కోచ్ ఫ్యాక్టరీ పెడతాం, రాష్ట్రప్రభుత్వం సహకరించాలన్నారు. దానికి 150 ఎకరాల స్థలం కేటాయించాం. ఎండోమెంట్స్ భూములుంటే, ఎండోమెంట్స్ డిపార్టుమెంటుకి మరీ రూ.350 కోట్ల డబ్బులు కట్టి 150 ఎకరాలను కేటాయించాం. కానీ పెట్టే ఛాన్స్ లేదని పీయూష్‌గోయల్ గారు చెబుతున్నారు. ప్రక్కన మరాట్వాడా/మహారాష్ట్రలో రైల్ కోచ్ ఫ్యాక్టరీకి 2018లో ప్రతిపాదన వచ్చింది. అక్కడ ఫ్యాక్టరీ పెట్టారు.

నిన్న, మొన్న పూర్తి చేశారు, అక్కడ వాళ్లు ప్రారంభం చేశారు. కానీ తెలంగాణకు వచ్చేసరికి మాత్రం ఎందుకో వారికి మనసు రావడం లేదు. కారణాలేమిటో వారికే తెలియాలి. తెలంగాణ ఈదేశ అభివృద్ధి కోసం ఇంత పాటుపడుతుంటే వాళ్లు మాత్రం ఈ విషయంలో చిన్నచూపు చూస్తున్నారు. ఎందుకో వివక్ష చూపెడుతున్నారు.

బయో టెక్నాలజీకి సంబంధించి ఇక్కడ చాలా కంపెనీలున్నాయి. అందుకే పలుమార్లు అడిగాం, ఇక్కడ దానికి సంబంధించి సంస్థలు ఏర్పాటు చేయండని అడిగాము. వాటికి రకరకాల అప్రూవల్స్ ఇక్కడే ఇవ్వాలి, బయో టెక్నాలజీ హబ్‌గా ఉన్నపుడు ఇక్కడే అప్రూవల్స్ ఇవ్వాలని అడిగితే స్పందన లేదు. ఇంకొకవిచిత్రం ఏమంటే, రక్షణ రంగానికి సంబంధించిన సంస్థలు హైదరాబాదులో కోకొల్లలు ఉన్నాయి. కేంద్రంలో గతంలో ఉన్న ప్రభుత్వాలు ఇక్కడ రక్షిత రంగానికి సంబంధించిన డిఆర్‌డిఎల్, ఆర్‌సిఐ ఇతరత్రా ల్యాబ్స్‌ను ఏర్పాటు చేశాయి. వాటి వల్ల ఈరోజు రక్షణ రంగంలో వెయ్యికి పైగా ఎస్ఎంఎస్ఇ పరిశ్రమలు వచ్చాయి. ఇంత పెద్ద ఎకో సిస్టం ఇక్కడ ఉంది కాబట్టి ఇక్కడ డిఫెన్స్ ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ కారిడార్‌ను పెట్టండని అడిగావు. బెంగుళూరులో కూడా హిందుస్థాన్ ఎయిరోనాటిక్స్ లాంటి సంస్థలున్నాయి. ఇక్కడ పెడితే హైదరాబాదు - బెంగుళూరు కారిడార్‌కి అనువుగా ఉంటుందని చెప్పాం. మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం లాంటి వ్యక్తులు ఇక్కడ రక్షణ రంగసంస్థలలో పదిహేనేళ్లపాటు పని చేశారు. మినిస్టర్ ఫర్ డిఫెన్స్‌కి సైంటిఫిక్ చీఫ్ అడ్వయిజర్‌గా పని చేస్తున్న సతీష్‌రెడ్డి గారు కూడా హైదరాబాదులో పని చేస్తున్నారు. కాబట్టి హైదరాబాదు – బెంగుళూరుల మధ్య డిఫెన్స్ ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ కారిడార్‌ను పెట్టమని అడిగాము. కానీ తీసుకెళ్లి రక్షణ రంగానికి సంబంధించిన ఒక్క సంస్థ లేని, పరిశ్రమ లేని బుందేల్‌ఖండ్ ప్రాంతంలో డిఫెన్స్ ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ కారిడార్‌ను పెట్టారు. అదేమి లాజిక్కో, కేంద్ర ప్రభుత్వ ఆలోచన విధానం ఏమిటో మాకైతే అర్థం కావడం లేదు. ఎన్నోసార్లు డైరెక్టుగా కేంద్ర మంత్రులను కలిశాము, నివేదించాం. పార్లమెంటులో క్వశ్చన్ చేశాం, కానీ ఎందుకో వారికి మనసు రావడం లేదు.

6.00 సా. తప్పకుండా దీని గురించి కేంద్ర ప్రభుత్వం కూడా పునరాలోచించాలి. ఎందుకంటే దేశంలో అత్యంత కీలకంగా దేశాభివృద్ధిలో ఎదుగుతున్న రాష్ట్రం. ఎదుగుతున్న రాష్ట్రం, దేశాభివృద్ధికి దోహదపడుతున్న రాష్ట్రాన్ని ఈ రకంగా చిన్నచూపు చూడటం మంచిది కాదు. నిజామాబాద్ జిల్లాకు సంబంధించి దేశంలో పండే పసుపులో దాదాపు 35 శాతం పసుపు మన దగ్గరే పండుతుంది. టర్మరిక్ బోర్డును ఏర్పాటు చేస్తామని తమిళనాడు ఎన్నికల ప్రణాళికలో పెట్టారు. మన రాష్ట్రంలోనేమో కొంత మంది ఎన్నికల ముందు మేం పసుపు బోర్డును ఏర్పాటు చేయకపోతే రాజీనామా చేస్తామని బాండు పేపర్ల మీద రాసిచ్చారు. కానీ ఇప్పుడు పసుపు బోర్డు లేదు, అతీ లేదు, గతీ లేదు. తమిళనాడులో మాత్రం పసుపు బోర్డును ఏర్పాటు చేస్తామని ఎన్నికల ప్రణాళికలో పెట్టారు. ఇదేం లాజిక్ అనేది అర్థం కావడం లేదు. పసుపు ఇక్కడ పండుతుంది కానీ బోర్డు ఇక్కడ ఏర్పాటు చేయరు. రక్షణ రంగం ఎకో సిస్టం ఇక్కడ ఉంటుంది, డిఫెన్స్ ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ కార్యాలయాలు బుందేల్‌ఖండ్‌కు పోతాయి. అదే రకంగా వ్యాక్సిన్‌లు ఇక్కడ తయారవుతాయి, కసోలిలో ల్యాబ్ ఉంటుంది. ఇదేం లాజిక్ అనేది అర్థం కాదు. "సబ్‌కా సాథ్ సబ్‌కా వికాస్" అంటారు కానీ ఇక్కడ మాత్రం ఆ స్ఫూర్తి కనబడటం లేదు.

కేంద్ర ప్రభుత్వ వైఖరి గురించి చెప్పాలంటే ఇంకా చాలా చెప్పొచ్చు. కానీ నేను దాని జోలికి వెళ్లను. మిత్రులు గణేష్ గారు మరియు సైదిరెడ్డి గారు మాట్లాడుతూ ఐ.టి హబ్స్‌ను మనం ద్వితీయశ్రేణి పట్టణాలకు తీసుకొనిపోవాలన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా హైదరాబాదు నగరానికే పరిమితమైన ఐ.టి హబ్స్‌ను ఖమ్మం, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, తొందరలోనే నల్గొండలో, రామగుండం, సిద్ధిపేటలో కూడా ఐ.టి హబ్స్‌ను ఏర్పాటు చేస్తున్నాం. ఈ రకమైన ఆలోచనా విధానం గతంలో ఏ ప్రభుత్వం చేయలేదనేది మిత్రులందరూ అర్థం చేసుకోవాలని నేను కోరుతున్నాను.

ద్వితీయ శ్రేణి పట్టణాలకు ఐ.టిని తీసుకెళ్లడమే కాకుండా అక్కడే నైపుణ్య శిక్షణా కేంద్రాలను పెట్టి, అదే హబ్‌లో టాస్క్ సెంటర్లను కూడా పెట్టి మన పిల్లలకే ఉద్యోగావకాశాలు కల్పించే విధంగా ఈ ప్రభుత్వం సిన్సియర్ ప్రయత్నం చేయడం వల్ల సాధ్యమైంది. మొన్న నేను ఖమ్మంలోని ఐ.టి హబ్ ప్రారంభోత్సవానికి వెళ్లినప్పుడు ఒకటే రోజు 19 కంపెనీలు స్థానికులైన అయిదారు వందల మంది పిల్లలకు కాల్ లెటర్స్ ఇస్తుంటే చాలా సంతోషమనిపించడమే కాకుండా హృదయం సంతోషంతో ఉప్పొంగింది. ఇలాంటి కార్యక్రమాలు ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత తీసుకున్నాం, ఇంకెక్కడైనా అవకాశముంటే తప్పకుండా చేస్తామని తెలియజేస్తున్నాను.

మిత్రులు శ్రీధర్‌బాబు గారు నిజాం షుగర్ ఫ్యాక్టరీ గురించి మాట్లాడారు. వారు గత శాసనసభలో సభ్యులుగా లేరు. అనాడు పెద్దలు జీవన్‌రెడ్డిగారు ఇక్కడ ఉన్నారు. జీవన్ రెడ్డిగారు మీరు లేవనెత్తిన ప్రశ్ననే లేవనెత్తితే ముఖ్యమంత్రి గారే స్వయంగా we are committed అని చెప్పారు కానీ నిజాం షుగర్ ఫ్యాక్టరీని రైతులే ముందుకొచ్చి నడుపుకుంటే మేం రెడీగా ఉన్నాం, 250 కోట్ల రూపాయలు ఖర్చయినా సరే సిద్ధం చేసి ఇస్తామని చెప్పారు. కావాలంటే దానికి జీవన్ రెడ్డిగారినే చైర్మన్‌గా ఉండమని ముఖ్యమంత్రి గారు కోరారు. కానీ ఎందుకో స్పందన రాలేదు. ఈ అంశం గురించి బయట కూడా మాట్లాడారు, శాసనసభలో కూడా మాట్లాడారు. సభాపతి గారు గతంలో వ్యవసాయశాఖ మంత్రిగా, జిల్లా మంత్రిగా ఉన్నారు. కాబట్టి ఇది చర్వితచరణం శ్రీధర్ బాబుగారు. విమర్శ కోసం విమర్శ అని కాకుండా ఇప్పటికి కూడా రైతులు సానుకూలంగా ముందుకొస్తే కో ఆపరేటివ్ ఫార్మాట్‌లో పక్కనుండే మహారాష్ట్రలో స్వయంగా ఆనాటి వ్యవసాయ శాఖ మంత్రిగారైన పోచారం శ్రీనివాసరెడ్డి గారి నేతృత్వంలో అనాడు రైతులందరూ lead a delegation నాలుగు రోజుల పర్యటనను శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, పార్లమెంటు సభ్యులు, రైతులను తీసుకొని స్వయంగా నాలుగు రోజులపాటు మహారాష్ట్రలో వివిధ ఫ్యాక్టరీలను సందర్శించి వచ్చారు. అక్కడ కో ఆపరేటివ్ ఫార్మాట్‌లో షుగర్ ఫ్యాక్టరీలు నడుస్తున్నాయి. మా గౌరవ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డిగారు కూడా మహారాష్ట్ర, బారామతి మరియు ఇతర ప్రాంతాలకు అధ్యయనం కోసం వెళ్లి వచ్చారు. అక్కడకో ఆపరేటివ్‌ఫార్మాట్‌లో నడుస్తున్నాయి, ఇక్కడ ఎందుకు నడవదనే ప్రశ్నను అనాడు గౌరవ ముఖ్యమంత్రి గారు జీవన్‌రెడ్డి గారిని ఉద్దేశించి అడిగారు. కానీ విమర్శ కోసం విమర్శ కాదు. ఇప్పటికి కూడా ఆ విషయంలో సానుకూల స్పందన ఉంటే ప్రభుత్వం సిద్ధంగానే ఉన్నది. మాకేమీ భేషజాలు లేవు.

కాంగ్రెస్ హయాంలో మూతబడిన సిర్పూర్ పేపర్ మిల్లును కూడా మా ప్రభుత్వం వచ్చిన తరువాతనే తెరిపించాం. కాబట్టి మా కమిట్‌మెంటు విషయంలో ఎలాంటి అనుమానాలు ఉండాల్సిన అవసరం లేదు. We are committed for reviving sick units. But, the question is how we do it? కో ఆపరేటివ్ ఫార్మాట్‌లో ప్రభుత్వమే నడపాలా లేదంటే రైతులు నడపాలా అనే విషయంలోనే ఇక్కడ ఇష్యూ తప్ప ఇంకొకటి కాదు. వీటితోబాటు ఇంకా చాలా విషయాలు చెప్పారు. 3వేల పైచిలుకు MSMEలు సిక్ అయ్యాయాని చెప్పారు. This number in Telangana is highly exaggerated but through Telangana Industrial Health Clinic దేశంలో ఎక్కడా లేదు శ్రీధర్ బాబుగారూ. No other State in India including Gujrat, Maharastra anywhere తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఈ హెల్త్ ఇండస్ట్రియల్ క్లినిక్ కాన్సెప్ట్ దేశంలో ఎక్కడా లేదు, కేంద్ర ప్రభుత్వంలో కూడా లేదు. కేవలం మన తెలంగాణ రాష్ట్రంలోనే పెట్టుకున్నాం. చిన్న, సూక్ష్మ పరిశ్రమల కోసం వాళ్లకు అండగా నిలబడాలని అనుకున్నాం, నిలబడ్డాం, దాదాపు 271 MSMEలను ఆదుకున్న ఘనత కూడా తెలంగాణ ప్రభుత్వానికే ఉన్నది. సభ్యులు శ్రీధర్‌బాబు గారు చెప్పిన మూడు వేల సంఖ్య తప్పు. దయచేసి దానిని సవరించుకోవాలని కోరుతున్నాను. బయ్యారం స్టీల్ ప్లాంటు గురించి చెప్పారు. నేను దానికి సమాధానం కూడా చెప్పాను. కావాలంటే కాంగ్రెస్ పార్టీ తరఫున మీరు కూడా కేంద్రంలో

కలిసి వస్తే తప్పకుండా కలిసి పోరాడుదాం, తప్పకుండా కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుదాం.

ఐ.టి అభివృద్ధి ఆటోమోడ్‌లో నడుస్తున్నదని అన్నారు. అయ్యా అందుకే ప్రజలకర్థమయ్యే ఆటోమోడ్‌లో నడుస్తున్నది ఆటో ఎటూ పోవడం లేదని అర్థమయ్యే అధికారం కారుకిచ్చారు. కారు బ్రహ్మాండగా దూసుకుపోతున్నది. కేసీఆర్ గారి నాయకత్వంలో ఐ.టి రంగం భారతదేశంలో ఎంతైతే 8 శాతం వేగంగా దేశంలో పోతుందో తెలంగాణ రాష్ట్రంలో 17 శాతం వేగంతో ముందుకు పోతున్నది. ఈరోజు ప్రపంచంలోనే టెక్నాలజీ పరంగా మోస్ట్ ఆఫ్ ఫైవ్ కంపెనీలైన అమేజాన్, ఫేస్‌బుక్, గూగుల్, ఆపిల్ వంటివన్నీ గడచిన ఆరు సంవత్సరాలలోనే తెలంగాణ రాష్ట్రానికి వచ్చాయి. మైక్రోసాఫ్ట్ ఎప్పుడో మా ప్రభుత్వం రాకముందే వచ్చింది. మిగతా నాలుగు కంపెనీలు కూడా గడచిన ఆరు సంవత్సరాలలోనే వచ్చి ప్రపంచంలోనే their second largest centre in the world after their Head Quarters. హైదరాబాదులో పెట్టారు. ఇది కేసీఆర్ గారి ప్రభుత్వం ఘనత కాదా అనేది ఆలోచించాలని కోరుతున్నాను. గత పాలకులు ఏం చేయలేదని నేను అనడం లేదు. గత ప్రభుత్వం చేసిన దానికంటే మా ప్రభుత్వం బాగా చేస్తున్నది కాబట్టే పెద్దఎత్తున పరిశ్రమలు రాష్ట్రానికి వస్తున్నాయి. వాటిని దయచేసి స్వాగతించమని కోరుతున్నాను.

సభ్యులు వెంకట వీరయ్య గారు మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాలకు సంబంధించిన గ్రానైట్ పరిశ్రమలలో కొన్ని ఇబ్బందులున్నాయి, వారిని ఆదుకోవాలని కోరారు. గతంలో గౌరవ ముఖ్యమంత్రి గారు వారిని స్వయంగా కలిసి, వారికి రాయితీలిచ్చి, వారి కోసం ప్రత్యేక విద్యుత్తు రాయితీ ఇచ్చారు, మైనింగ్ రాయల్టీలో కూడా 40 శాతం ఎంగ్టెంప్షన్ ఇచ్చాం, కాబట్టి తప్పకుండా మళ్లీ కన్‌సిడర్ చేస్తామని తెలియజేస్తున్నాను. బుగ్గపాడులో ఒక ఫుడ్ పార్కు ఉన్నది. దాని గురించి కూడా వారు ఎక్స్‌పిడైట్ చేయాలని కోరారు, అది కూడా చేస్తాము. గ్రానైట్ పార్కును కూడా పరిశీలించాలని వారు కోరారు, తప్పకుండా పరిశీలిస్తాము.

సభ్యులు ఒడితెల సతీష్ బాబుగారు మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంను డెవలప్ చేస్తే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయని చెప్పారు. This Government is providing employment to locals. ఇతర రాష్ట్రాలు ఎలాంటి ఆలోచన చేసినా కూడా మన రాష్ట్రంలో మనం ఒక కండీషన్ పెట్టాము. 70 శాతం ఉద్యోగాలు స్థానికులకిస్తే టిఎస్ఐపాస్ నుంచి ఇచ్చే రాయితీకంటే అదనంగా 5శాతం క్యాపిటల్ సబ్సిడీ రాయితీ నివ్వడంతోబాటు 10 శాతం అదనంగా SGST రీయింబర్స్‌మెంటు ఇవ్వడం అంటే ఒక పాజిటివ్ అప్రోచ్‌తో మనం దేశవ్యాప్తంగా విదేశాల నుంచి వచ్చే కంపెనీలను ఆకర్షించి అందులో మన పిల్లలకే సింహభాగం అవకాశాలు రావాలనే విధంగా ప్రయత్నం చేస్తున్నాం. తప్పకుండా ఇది ఫలిస్తుందని ఆశిస్తున్నాము. సతీష్ బాబుగారు మాట్లాడుతూ ఐ.టి రంగమే కాకుండా సైన్స్, ఏరోస్పేస్ ఇంకా ఇతర రంగాలకు కూడా అనుసంధానం చేయాలని కోరారు. ఇవన్నీ ఇప్పటికే చేస్తున్నాము. ఎలక్ట్రానిక్ సిస్టం, డిజైన్ మాన్యుఫ్యాక్చరింగ్ వంటివన్నీ స్కిల్ డెవలప్‌మెంటు చేస్తున్నాము.

సభ్యులు సైదిరెడ్డి గారు మాట్లాడుతూ ఎగ్జిస్టింగ్ ఇన్‌వెస్టర్లకు కూడా ఒక ఐ.డి ఇవ్వండి, తద్వారా వారికి కూడా ఎప్పటికప్పుడు వెసులుబాటు ఉంటుందని చెప్పారు. నేను ఒక ఉదాహరణ చెబుతాను. నిన్న సందీప్ సోమాని గారనే వ్యక్తి ఉత్తర భారత దేశంలోని ఎక్కడి నుంచో వచ్చారు. వారి కంపెనీని HSIL అంటారు. హిండ్‌వేర్ అనే ప్రొడక్ట్స్, శానిటరీ ప్రొడక్ట్స్ తయారు చేస్తుంటారు. ఇది చాలా పాపులర్ బ్రాండు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో HSILకు సంబంధించి ఒక యూనిట్ ఉండేది. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత నిన్న వారు తొమ్మిదవ యూనిట్‌ను పెట్టడానికి వచ్చారని చెబితే నాకు చాలా గర్వంగా అనిపించింది. ఈ మధ్య కాలంలోనే ఏడు యూనిట్లు పెట్టి నిన్న తొమ్మిదవ యూనిట్‌ను పెడుతున్నాను, కొత్తగా ఈ వ్యాక్సిన్ తయారీకి సంబంధించిన గ్లాస్ వయల్స్ తయారీని

తెలంగాణ రాష్ట్రంలోని భువనగిరిలో రూ.230 కోట్లతో పెడుతున్నానని చెబితే చాలా సంతోషం అనిపించింది.

6.10 సా. అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు ఒకటే చెబుతుంటారు. If your existing Investor is happy, he will be the biggest Brand Ambassador to you. సందీప్ సోమాని గారు లాంటి ఎంతోమంది వ్యక్తులు ఈరోజు రిపీట్ ఇన్‌వెస్ట్‌మెంట్స్ పెట్టడం వల్లే , మనకు వస్తున్న పెట్టుబడుల్లో సింహభాగం రిపీట్ ఇన్‌వెస్ట్‌మెంట్సే ఉంటున్నాయి. ఇన్‌వెస్టర్ మీతో సంతోషంగా ఉంటే, మీ రాష్ట్రంలో ప్రశాంతత ఉంది. కాబట్టి, able leadership and stable Government ఉంటే ఏ రకంగా పారిశ్రామికీకరణ జరుగుతుందో కెసిఆర్ నాయకత్వమే దానికి ఒక తార్కాణమని చెప్పి కూడా మిత్రులకు నేను తెలియజేస్తున్నాను.

మిత్రులు సండ్ర వెంకట వీరయ్య గారు జర్నలిస్టుల గురించి కూడా అడిగారు. అక్రెడిటేషన్ కార్డుల గురించి చెప్పాలి. దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా మన రాష్ట్రంలో ఉన్నటువంటి అక్రెడిటేషన్ కార్డులు ఎక్కడా లేవు. చాలామంది ఎంతో గొప్పలు చెబుతుంటారు. మనకంటే, తమిళనాడు డబుల్‌సైజ్ ఉంటుంది. అక్కడ ఉన్నటువంటి మొత్తం అక్రెడిటేషన్ జర్నలిస్టులు రెండు వేలు. ప్రధానమంత్రి గారి హోంస్టేట్ గుజరాత్‌లో, సైజ్ పరంగా మనకంటే పెద్ద రాష్ట్రం. అక్కడ ఉన్నటువంటి మొత్తం అక్రెడిటేషన్ జర్నలిస్టులు కేవలం వేయి. తెలంగాణలో ఉన్నటువంటి మొత్తం అక్రెడిటేషన్ జర్నలిస్టులు కెసిఆర్ గారి నాయకత్వంలో 19వేలు అని ఈసందర్భంగా నేను తెలియజేస్తున్నాను. జర్నలిస్టుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం వంద కోట్ల నిధిని ఏర్పాటు చేసింది. కరోన సమయంలో వారి కోసం ప్రత్యేక కార్యాచరణ చేసి వారి కుటుంబానికి బీమా కల్పించడమే కాకుండా వృత్తి నిర్వహణలో భాగంగా ఎవరైనా జర్నలిస్టులు చనిపోతే వారిని ఆదుకొంటున్నాం. మొన్న నేనే స్వయంగా వెళ్లి 91 కుటుంబాలకు చెక్కులు అందించాను. దాంతోపాటు కరోనా సమయంలో కూడా వేలమంది జర్నలిస్టులను ఆదుకోవడం జరిగింది. కాబట్టి, జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించి కూడా తప్పకుండా ఈ ప్రభుత్వం నిబద్ధతతో ఉంది. జర్నలిస్టుల కొరకు ఇంటి స్థలాల విషయం వారు ప్రస్తావించారు. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్తాను. ఎందుకంటే, సుప్రీంకోర్టులో ఒకకోర్టు తీర్పు ఆటంకంగా ఉంది. కాబట్టి, ఈ సమస్యను కూడా వారి దృష్టికి తీసుకువెళ్లి జిల్లా, మండలాల్లో జర్నలిస్టులకు ఇళ్లస్థలాల కేటాయింపు విషయాల్లో చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

సావధానంగా అన్ని ప్రశ్నలకు గౌరవ సభ్యులు శ్రీ డి. శ్రీధర్‌బాబు మరియు ఇతర మిత్రుల సందేహాలు నివృత్తి అయినాయని భావిస్తూ గౌరవ సభ్యులు ఇచ్చినటువంటి కట్‌మోషన్స్‌ని ఉపసంహరించుకొని ఈ పద్దులన్నింటిని ఆమోదించాలని తమరి ద్వారా వారికి నిజ్ఞప్తి చేస్తున్నాను.

MR. SPEAKER:- I request the Minister for Education to give Replies to the Demands for Grants in respect of School Education, Higher Education and Technical Education.

శ్రీమతి పి.సబిత (మహేశ్వరం):- అధ్యక్షా, పాఠశాల విద్య, ఉన్నత విద్య, సాంకేతిక విద్య పద్దులపైన గౌరవ శాసనసభ్యులు బలాల గారు, పోడెం వీరయ్య గారు, సండ్ర వేంకట వీరయ్య గారు, రవిశంకర్ గారు, సతీష్ గారు, శ్రీధర్‌బాబు గారు చర్చలో పాల్గొన్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు.

రాష్ట్రంలో విద్య అభివృద్ధి కోసం ప్రభుత్వం చేస్తున్న కృషిని గుర్తించి సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. తప్పకుండా సలహాలు, సూచనలు స్వీకరిస్తామని తెలియజేసుకొంటూ, గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో రాష్ట్రంలో విద్యాభివృద్ధి మరింత జరిగేందుకు కలిసి కృషిచేద్దామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ముందుగా మార్చి నెల తలచుకోగానే, సరిగ్గా ఏడాది క్రితం ఈ నెలలో కొవిడ్ కారణంగా ఏర్పడిన లాక్‌డౌన్ పరిస్థితులు, ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన చర్యలు జ్ఞాపకాలుగా ముసురుకుంటాయి. ఆనాటి క్లిష్ట పరిస్థితుల్లో వైరస్ వ్యాప్తి నియంత్రణ చర్యలు, రోగ నిరోధక శక్తి పెంపుదల అంశాలపైన గౌరవ ముఖ్యమంత్రి గారు స్వయంగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా తెలంగాణ ప్రజలను అప్రమత్తం చేస్తూ వారిలోని భయాందోళనలను దూరం చేయడానికి చొరవ చూపడాన్ని ఖచ్చితంగా అందరం గమనించాలని ఒకసారి గుర్తు చేస్తున్నాను.

అధ్యక్షా, కరోనాతో ప్రపంచం అంతా అతలాకుతలం అయింది. లాక్‌డౌన్ ప్రభావానికి అన్ని రంగాలు కుదేలయ్యాయి. విద్యారంగం కూడా దాని ప్రభావానికి గురైంది. కొవిడ్ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సూచన ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం గత మార్చి 16 నుండి విద్యా సంస్థలను మూసివేయడం జరిగింది. ఆ సమయంలో పాఠశాల విద్యలో పదవ తరగతి పరీక్షలు జరుగుతున్నాయి. లాక్‌డౌన్ సమయంలో పరీక్షల నిర్వహణపై సర్వత్రా ఆందోళన నెలకొన్న నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ కె. చంద్రశేఖర్ రావు గారు విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా పదవ తరగతితో సహా మిగతా అన్ని తరగతులకు చెందిన 67.57 లక్షల మంది విద్యార్థుల పరీక్షలను రద్దు చేసి పై తరగతులకు ప్రమోట్ చేయడం జరిగింది. పక్క రాష్ట్రాలు పరీక్షల నిర్వహణపై తర్జన భర్జనలు పడుతున్న సమయంలో మన రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి గారు విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సాహసోపేతమైన నిర్ణయం సమయానుకూలంగా ఖచ్చితమైన, స్పష్టమైన నిర్ణయం తీసుకోవడం జరిగింది. అప్పటికే ఇంటర్ పరీక్షలు పూర్తయిన క్రమంలో సప్లిమెంటరీ పరీక్షలు కూడా నిర్వహించడానికి వీలుకాని పరిస్థితుల్లో వారిని కూడా ఉత్తీర్ణులు చేయడం జరిగింది. లాక్‌డౌన్ సమయాన్ని పొడగించడంతో విద్యా సంవత్సరం ప్రారంభం ఆలస్యం కావడంతో ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని దూరదర్శన్, టిస్యాట్ ఛానెల్స్ ద్వారా డిజిటల్ విద్యను బోధించాలని గౌరవ ముఖ్యమంత్రి గారు ఆదేశించడం జరిగింది.

అప్పటికే ప్రైవేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో ఆన్‌లైన్ క్లాసులు జరుగుతున్న సందర్భంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలందరు పేదవాళ్లు ఉంటారు. విద్యనందించాలంటే, దూరదర్శన్ లాంటివి తీసుకుంటే, ఎక్కువమందికి ఉపయోగకరంగా ఉంటుందని గౌరవ ముఖ్యమంత్రి గారు ఇచ్చిన డైరెక్షన్‌తో విద్యా శాఖ ఒక సర్వే నిర్వహించడం జరిగింది. అందులో 80 శాతం మంది విద్యార్థుల వద్ద టి.వి. ఉందని, 50 శాతం మంది విద్యార్థుల వద్ద స్మార్ట్‌ఫోన్స్ ఉన్నాయని తేలడంతో సెప్టెంబర్ 1 నుండి డిజిటల్ విద్యను బోధించడం ప్రారంభించడం జరిగింది. విద్యార్థుల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూనే వారి విద్య కుంటుపడకుండా ప్రాథమిక స్థాయిని మొదలుకొని ఆపై తరగతులకు టిశాట్, దూరదర్శన్ ద్వారా పాఠాలు ప్రసారం చేయడం జరిగింది.

దీని కోసం దాదాపుగా కోటి పదిహేడు లక్షలు ఖర్చు చేసి పేద విద్యార్థులందరికీ కూడా విద్యనందించడానికి కృషి చేయడం జరిగింది. టి.వి. లేని వారికి ఆయా ప్రాంతాల్లోని కమ్యూనిటీ హాల్స్‌లో గానీ, లేదంటే టి.వి. ఉన్నటువంటి పక్కింటి వారితో అనుసంధానం చేసుకునేట్లు ఏర్పాటు చేయడం జరిగింది. దాదాపు ఒక పదిహేను జిల్లాల్లో జిల్లా డిఈఓలు స్థానికంగా ఉన్నటువంటి ప్రసార మాధ్యమాలు అంటే, కేబుల్ టి.వి. గానీ, యూట్యూబ్ ఛానెల్స్ గానీ, దాదాపు ఒక నలభై యూట్యూబ్ ఛానెల్స్ ద్వారా పాఠాలు బోధించేందుకు చర్యలు చేపట్టడం జరిగింది.

ఈ సందర్భంగా డిఈఓలను గానీ, ఉపాధ్యాయులను గానీ అభినందిస్తున్నాను. మ్యాగ్జిమమ్ కింది స్థాయి వరకు ఉన్నటువంటి పిల్లలకు విద్యనందించేందుకు ప్రయత్నం చేసిన వారందరికీ అభినందనలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా ఈ డిజిటల్ బోధన చేయాలంటే, కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టినట్లు అయింది. ఉపాధ్యాయులందరికీ కూడా వెబ్‌నార్ ద్వారా ఉపాధ్యాయుల సామర్థ్యాన్ని పెంచే ప్రయత్నం కూడా

చేశాం. దాదాపు 55వేల మంది ఉపాధ్యాయులకి డిజిటల్ బోధనలో శిక్షణను ఇవ్వడం జరిగింది. అదేవిధంగా విద్యార్థులను ఏదో విధంగా ఎంగేజ్ చేయాలనే ఉద్దేశంతో విద్యతోపాటు నైతిక విలువలను పెంపొందించేందుకు ఎస్సిఈఆర్టికి సంబంధించిన వెబ్‌సైట్‌లో కూడా శతక పద్యాల ఆడియోను ఉంచడం జరిగింది. ఇది దేశ, విదేశాల్లోని తెలుగువారి ప్రశంసలను చూరగొనడం జరిగింది. యోగ, సంగీతం పాఠాలను కూడా ఆన్‌లైన్‌లో పెట్టడం జరిగింది. ప్రత్యక్షంగా బోధన చేయలేకపోయినా విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా, నష్టం కలగకుండా ఇవన్నీ కూడా ప్రభుత్వపరంగా చేయడం జరిగిందని గౌరవ సభ్యులందరికీ తెలియజేస్తున్నాను.

అదేవిధంగా 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులకు ఏదైతే బోధిస్తున్నామో దానిని తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్ భాషల్లో బోధించడం జరిగింది. పాఠాలు బోధించిన తరువాత పిల్లలకు అర్థం అవుతుందా, లేదా తెలుసుకోవడానికి వర్క్‌షీట్స్ కూడా రూపొందించి అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. వీటిని ప్రభుత్వ పాఠశాలలతోపాటు, ప్రైవేట్ పాఠశాలలు కూడ ఉపయోగించుకోవడం అభినందనీయం. అధ్యక్షా, ఇవే కాకుండా ఈ వర్క్‌షీట్స్ అన్నీ కూడా ఎస్సిఈఆర్టి వెబ్‌సైట్‌లో కూడా పెట్టడం జరిగింది. అవకాశం ఉన్నప్పుడు పిల్లలు చూసుకునేందుకు అందుబాటులో ఉండేటట్లు ఆ వెబ్‌సైట్‌లో టెక్స్ట్‌బుక్స్‌ని కూడా పెట్టడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

దేశంలో మొదటిసారి ఈ వర్క్‌షీట్స్‌ని రూపొందించిన ఘనత ఖచ్చితంగా తెలంగాణ రాష్ట్రప్రభుత్వానికే దక్కుతుందని తెలియజేస్తున్నాను. ఇదే కాకుండా టీచర్స్‌కి, పిల్లలకి వాట్సప్ గ్రూప్స్ కూడా క్రియేట్ చేయడం జరిగింది. ఎందుకంటే, టీచర్స్ పిల్లలతో వర్క్‌షీట్స్ చేయించి వాళ్లకున్న అనుమానాలను నివృత్తి చేయడానికి ఈ గ్రూప్స్‌ని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. దాదాపుగా 67,446 గ్రూప్స్‌ని టీచర్స్‌తో అదేవిధంగా విద్యార్థులతో కలిపి ఏర్పాటు చేయడం జరిగింది. దూరదర్శన్, టిశాట్‌లో ప్రసారం అవుతున్న డిజిటల్ క్లాసెస్‌ని విద్యార్థులు చూడలేని సమయంలో టిశాట్‌లోని యాప్‌లో కూడా ఈ పాఠాలను ఉంచడం జరిగింది. దాదాపు 7,760 పాఠాలను ఈ యాప్‌లో అప్‌లోడ్ చేయడం జరిగింది. టిశాట్ యాప్‌ని దాదాపుగా 12,00,005 మంది విద్యార్థులు డౌన్‌లోడ్ చేసుకోవడం జరిగింది. దాదాపుగా 5లక్షల మంది విద్యార్థులు రెగ్యులర్‌గా ఈ డిజిటల్ పాఠాలను వీక్షించడం జరిగింది.

డిజిటల్ విద్యా రంగంలో లక్షలాది మంది డౌన్‌లోడ్ చేసుకున్న టిశాట్ యాప్ దేశంలోనే మొదటిగా గుర్తింపు పొందింది. విద్యార్థుల సామర్థ్యాన్ని ఇంటివద్దనే పెంపొందించడం కొరకు ఇంటింట చదువుల పంట పేరుతో ప్రభుత్వం ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందుకోసం ఒక ఫోన్ ద్వారా, 8595524405 ఫోన్ ద్వారా వాట్సప్ గ్రూప్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ గ్రూప్‌లో 2,29,000 మంది విద్యార్థులు ఆ గ్రూప్‌లో రిజిస్టర్ చేసుకొని టీచర్స్‌తో టచ్‌లో ఉండివారి సందేహాలని క్లియర్ చేసుకోవడం జరుగుతుంది.

ఇదే కాకుండా ఒక కెరియర్ గైడెన్స్, ఎందుకంటే, పాఠశాలల్లో 10వ తరగతి చదివిన తరువాత విద్యార్థులకి ఏ గ్రూప్ తీసుకోవాలి? ఎటు వెళ్లాలి? ఏ కళాశాలల్లో చేరాలనే ఆలోచనతో ఎవరిని అడగాలనే పరిస్థితుల్లో ఉంటారు. అలాంటివారి కోసం రాష్ట్రప్రభుత్వం యునిసెఫ్ సహకారంతో కెరియర్ గైడెన్స్ పోర్టల్ అనే ఒకదానిని రూపొందించడం జరిగింది. ఈ పోర్టల్‌లో దాదాపు 21,000 కళాశాలల వివరాలు అందులో పెట్టడం జరిగింది. 2,09,000 కోర్సుల వివరాలు కూడా ఆ పోర్టల్‌లో పొందుపరచడం జరిగింది. 11,050 ఎంట్రెన్స్ పరీక్షలు ఏవైతే ఉన్నాయో, వాటన్నింటి వివరాలు అందులో పొందుపరచడం జరిగింది.

6.20 సా. దాదాపుగా 12 వేల రకాల స్కాలర్‌షిప్స్‌కి సంబంధించిన వివరాలు అందులో ఉన్నాయి. 555 భవిష్యత్ విద్యావకాశాలకు సంబంధించిన సమాచారాన్ని కూడా ఆ పోర్టల్‌లో పెట్టడం జరిగింది. పదవ తరగతి పూర్తి

చేసుకున్న పిల్లలందరికీ ఉపయోగపడుతుందన్న ఆలోచనతో దీనిని ఏర్పాటు చేయడం జరిగింది.

డిజిటల్ బోధన పిల్లలకు ఎంతవరకు అందుతుందనే విషయాన్ని సర్వే చేయిస్తే, 88 శాతం పిల్లలు ఎంతో ఉత్సాహంగా ఈ డిజిటల్ క్లాసులకి అటెండ్ కావడం జరుగుతున్నదని తెలిసింది. టీచర్స్ నిరంతరం పిల్లలతో టచ్‌లో ఉండడం, హాజరు కాని పిల్లలను ఇంటివరకు వెళ్లి పలకరించడం వలన ఈ కార్యక్రమం ఇంత విజయవంతం కాగలిగిందని తెలియజేసుకుంటున్నాను. కరోనా సమయంలో ప్రత్యక్షంగా బోధన చేయలేని సమయంలో ఈ డిజిటల్ బోధన ఎంతో ఉపయోగపడిందని తెలియజేసుకుంటున్నాను. టి-శాట్ ద్వారా దేశంలో మొట్టమొదటిసారిగా డిజిటల్ పాఠాలు బోధించిన రాష్ట్రం ఏది అంటే అది ఖచ్చితంగా తెలంగాణ రాష్ట్రం అని గర్వంగా తెలియజేసుకుంటున్నాను. ఆ విధంగా సలహా ఇచ్చి, మమ్మల్ని ముందుకు నడిపించిన గౌరవ ముఖ్యమంత్రిగారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు చెబుతున్నాను.

అలాగే దూరదర్శన్ యాదగిరి ద్వారా ఈ పాఠాలు చూస్తున్న వారి సంఖ్య ఒకేసారి 200 శాతానికి పెరగడం జరిగింది. దేశవ్యాప్తంగా ఇచ్చిన రేటింగ్‌లో మన యాదగిరి ఛానల్ నెంబర్-1గా నిలిచిందని తెలియజేయడానికి నేను ఎంతో సంతోషిస్తున్నాను. ఆ విధంగా పిల్లలందరూ దీనిని ఉపయోగించుకునే అవకాశం ఏర్పడింది. ముఖ్యంగా ఈ డిజిటల్ క్లాసులని విజయవంతం చేయడానికి విద్యాశాఖ రాష్ట్రస్థాయి అధికారులతో పాటు, డిఇఓలు, ఉపాధ్యాయులు, లెక్చరర్లు, ప్రొఫెసర్లందరికీ అభినందనలు తెలియజేస్తూ, ఇంకా కోవిడ్ నిబంధనలు పాటించవలసి ఉంది కాబట్టి, బాధ్యతగా విద్యను పిల్లలకు అందించే ప్రయత్నం చేయాలని నేను ఈ సందర్భంగా తమరి ద్వారా వారందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. హైదరాబాద్‌లో మొన్న భారీ వర్షాలు పడ్డప్పుడు టెంత్ మరియు ఇంటర్ చదివిన పిల్లల సర్టిఫికెట్లు ఆ వర్షాల కారణంగా దెబ్బతినడం, కొట్టుకుపోవడం వంటి సంఘటనలు జరిగాయి. అప్పుడు ఆ బస్తీలలో పర్యటిస్తున్న గౌరవ మున్సిపల్ శాఖ మంత్రిగారు మాకు ఫోన్ చేసి, పిల్లలు ఇబ్బంది పడకుండా ఉండేందుకు వారికి మరల కొత్త సర్టిఫికెట్లు జారీచెయ్యండని మాకు చెప్పడం జరిగింది. వెంటనే మేము చర్య తీసుకుని, సర్టిఫికెట్లను పోగొట్టుకున్న పిల్లలకు కొత్త సర్టిఫికెట్లను ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఈ సంవత్సరం అయినా ఫిజికల్‌గా క్లాసులు మొదలుపెట్టి, పరీక్షలు నిర్వహించాలని కొంత ప్రయత్నం చేసినప్పటికీ, మరొక్కసారి కరోనా మహమ్మారి వ్యాప్తి చెందడంతో నిన్ననే విద్యా సంస్థలను మూసివేయడం జరిగింది. అయినా కూడా డిజిటల్ క్లాసులు ఆపలేదు. కంటిన్యూగా స్కూల్సు నడుస్తున్నా, ఈ డిజిటల్ క్లాసులను కొనసాగిస్తూ వచ్చాము. గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశంతో పూర్తి స్థాయిలో డిజిటల్ క్లాసులను నిర్వహిస్తామని తెలియజేసుకుంటున్నాను. ఈ కరోనా మహమ్మారి నుండి త్వరగా బయటపడి, ఈ విద్యా వ్యవస్థ సజావుగా సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

మధ్యాహ్న భోజనం గురించి ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. ఈ సంవత్సరం కరోనా వల్ల అందించలేకపోయినప్పటికీ, ప్రతి సంవత్సరం కూడా డ్రాప్‌ఔట్స్ తగ్గేటట్లు, ప్రభుత్వ పాఠశాలల్లో హాజరు శాతం పెరిగేటట్లు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కలిసి సంయుక్తంగా ఈ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడం జరుగుతున్నది. ముఖ్యంగా సన్న బియ్యంతో పిల్లలకు అన్నం పెట్టాలనే గౌరవ ముఖ్యమంత్రిగారి ఆలోచన ఏదైతే ఉందో, కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులతో పాటు, అదనంగా రూ.150 కోట్లు వెచ్చించి సన్న బియ్యంతో పిల్లలందరికీ నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్న ఘనత ఈ రాష్ట్ర ప్రభుత్వానిదని తెలియజేసుకుంటున్నాను. అలాగే 9, 10 తరగతి విద్యార్థులకు స్వయంగా రూ.123 కోట్ల రాష్ట్ర ప్రభుత్వ నిధులను వెచ్చించి మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్న విషయాన్ని మరొకసారి సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ పథకానికి ఈ సంవత్సరం రూ.475.23 కోట్లు కేటాయించడం జరిగింది.

కస్తూర్బా గురుకుల పాఠశాలల విషయానికి వస్తే- ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు అంటారు. ఒక ఆడపిల్ల చదువుకుంటే మొత్తం ఆ కుటుంబమే బాగుపడుతుంది. అందుకే చదువుకి దూరమైన ఆడపిల్లల కొరకు నిర్వహించిన ఈ కస్తూర్బా గురుకుల పాఠశాలలను మరింత పకడ్బందీగా నిర్వహించి, అభివృద్ధి పరుస్తున్నాము. ముఖ్యంగా ఈ కస్తూర్బా గురుకుల పాఠశాలల్లో పదవ తరగతి వరకే విద్యనందించేవారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఈ గురుకుల పాఠశాలల్లో కోర్సులను పెంచడంతో పాటు, ఇంటర్మీడియట్ వరకు విద్యను అందించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం రాకముందు ఈ కస్తూర్బా గురుకుల పాఠశాలలు 391 ఉంటే, తరువాత మరొక 84 పాఠశాలలను ప్రారంభించి, మొత్తం 475 కస్తూర్బా గురుకుల పాఠశాలల ద్వారా 1 లక్షా, 6 వేల మంది బాలికలకు విద్యను అందించడం జరుగుతున్నది. ఇందుకొరకు దాదాపు రూ.390 కోట్లు ఖర్చు చేయడం జరుగుతుంది. 172 కస్తూర్బా గురుకుల పాఠశాలల్లో ఇంటర్మీడియట్ స్థాయి వరకు తరగతులను నిర్వహించడం జరుగుతున్నది. ఇందులో ఒక్కొక్క గ్రూపులో 40 మంది విద్యార్థుల చొప్పున చేర్చుకోవడం జరిగింది. గత సంవత్సరం ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత రాష్ట్ర స్థాయిలో 68.86 శాతం ఉంటే, ఈ గురుకుల పాఠశాలల్లో 78.76 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందని తెలియజేసుకుంటున్నాను.

కోవిడ్ నేపథ్యంలో గత మార్చి నెలలో ఎంసెట్‌కి సంబంధించిన శిక్షణను కూడా ఈ కస్తూర్బా గురుకుల పాఠశాలల్లో అన్‌లైన్ ద్వారా ఇవ్వడం జరిగింది. ఇందులో 49 మంది ఇంజనీరింగ్ కోర్సుల్లో, 58 మంది బిఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలు పొందడం జరిగింది. ఇటీవలే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగ నియామకాల కొరకు నిర్వహించిన పోటీ పరీక్షల్లో కూడా 40 మంది విద్యార్థులు ఈ కస్తూర్బా గురుకుల పాఠశాలల నుండి ఉద్యోగాలను పొందడం సంతోషంగా ఉంది.

గ్రామీణ ప్రాంతాల్లో అక్షరాస్యత తక్కువగా ఉన్నందున 194 మండలాల్లో ఇంగ్లీష్ మీడియంలో విద్యను అందించడానికి మోడల్ స్కూళ్లను ప్రారంభించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈ పాఠశాలలు ఏర్పాటు చేయబడ్డాయి. తరువాత కాలంలో కేంద్ర ప్రభుత్వం వీటి నిర్వహణ బాధ్యత నుండి పక్కకు తప్పుకోవడం జరిగినప్పటికీ, గౌరవ ముఖ్యమంత్రిగారు వీటిని రద్దు చేయకుండా, రాష్ట్ర ప్రభుత్వం పైన అదనపు ఆర్థిక భారం పడినా, తామే నిర్వహించాలనే ఉద్దేశంతో ఈ మోడల్ స్కూల్స్‌ని కంటిన్యూ చేయడం జరుగుతున్నది. గత మూడు సంవత్సరాల కాలంలో 1357 మంది విద్యార్థులు ఐఐటిలో ప్రవేశాలు పొందారు. గత రెండు సంవత్సరాలలో 1599 మంది విద్యార్థులు నేషనల్ మెరిట్ స్కాలర్‌షిప్‌కి ఎంపిక కావడం ప్రశంసనీయం. అదే విధంగా 228 మంది మోడల్ స్కూల్ విద్యార్థులు ఇన్‌స్పైర్ అవార్డులకి నామినేట్ కాబడ్డారు. గత మూడు సంవత్సరాలలో 20 మంది విద్యార్థులు నీట్ పరీక్షల్లో అర్హత సాధించడం జరిగింది. 30 మంది విద్యార్థులు జేఇఇలో ప్రవేశం పొందారు.

ఇటీవల నిర్వహించిన స్కూల్ రెన్నోవేషన్ ఛాలెంజ్ అవార్డ్స్ పోటీలో ఆదిలాబాద్ జిల్లాకు చెందిన బంగారుగూడెం మోడల్‌స్కూల్ బాలికలు 3వ బహుమతి గెలుచుకోవడం చాలా సంతోషకరం. దానితో పాటు మన తెలంగాణ గురుకుల పాఠశాలలు కూడా ఉన్నాయి. ఇవి ముందునుండి నడుస్తున్న పాఠశాలలు. 35 పాఠశాలలు, 2 జూనియర్ కళాశాలలు మన తెలంగాణలో నిర్వహింపబడుతున్నాయి. ఈ పాఠశాలల నిర్వహణ కొరకు గత సంవత్సరం రూ.165 కోట్లను కేటాయించగా, ఈ సంవత్సరం రూ.172 కోట్లు ప్రతిపాదించడం జరిగింది. గడచిన ఐదు సంవత్సరాలలో తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్స్ నుండి దాదాపుగా 32 మంది ఎంబిబిఎస్‌లో, నలుగురు ఐఐటిలో, ఐదుగురు ఐఐఐటిలో, ఆరుగురు సి.ఎ.లుగా, ఇద్దరు బిడిఎస్ కోర్సుల్లో ప్రవేశాలు పొందడం జరిగింది. ఇది చాలా సంతోషకరమైన విషయం అని ఈ సందర్భంగా నేను తెలియజేసుకుంటున్నాను.

గత సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షల్లో 2490 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, 2374 మంది ఉత్తీర్ణులయ్యారు. ఇంటర్మీడియట్ సగటు ఉత్తీర్ణత 68.86 శాతం కాగా, ఈ గురుకులాల్లో 95.34 శాతం కావడం అభినందనీయం.

అలాగే స్పోర్ట్స్‌లో కూడా ప్రతి చోటా ఈ గురుకుల విద్యార్థులు తమ ప్రతిభ చూపుతూ, విజయాలు సాధిస్తున్నారు. పోచంపాడు బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌కి చెందిన బుతిక, శివానీలు అంతర్జాతీయ బాల్‌బ్యాట్‌మింటన్ పోటీలో స్వర్ణ పతకం సాధించడం చాలా గొప్ప విషయం. వారికి అభినందనలు తెలియజేస్తున్నాము. అదే విధంగా బోరబండ గురుకుల విద్యాలయానికి సంబంధించిన ముగ్గురు విద్యార్థులు నేపాల్‌లో జరిగిన ఇండో-నేపాల్ బ్యాట్‌మింటన్ ఛాంపియన్‌షిప్‌లో కూడా కాంస్య విగ్రహం సాధించారు. పంజాబ్‌లోని జలంధర్‌లో జరిగిన బాలికల కోకో పోటీలో హసన్‌పర్తికి చెందిన రెసిడెన్షియల్ స్కూల్ బాలికలు బంగారు పతకాన్ని సాధించారు. అదే విధంగా 17 సంవత్సరాల లోపు బాలికలు మరో పోటీలో కాంస్య పతకాన్ని పొందారు. ఈ విధంగా గురుకుల పాఠశాలల విద్యార్థులు అన్ని పోటీల్లో కూడా సక్సెస్ అవుతున్నారు. అదే విధంగా గౌరవ ముఖ్యమంత్రిగారి మానస పుత్రిక అయినటువంటి ఈ గురుకులాల్లో కేజి నుండి పి.జి. వరకు ఉచిత విద్యను అందించడం గౌరవ ముఖ్యమంత్రిగారి బలమైన సంకల్పం. దేశంలో ఎక్కడా లేని విధంగా ఎస్సీ, ఎస్టి, బిసి, మైనారిటీ బిడ్డలకు ఇంగ్లీష్ మీడియంలో విద్యను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని ఈ సందర్భంగా తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియ జేసుకుంటున్నాను.

6.30 సా. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఉన్న గురుకులాలతోబాటు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఏర్పరచుకున్న మొత్తం 970 గురుకులాల్లో దాదాపు 4,30,000 మంది పిల్లలు చదువుతున్నారు. ఒక్కొక్క విద్యార్థికి ప్రభుత్వం లక్ష రుపాయలను ఖర్చు పెడుతుంది. దళిత, గిరిజన విద్యార్థులు మధ్యలో చదువు మానేయవద్దు, ఆడ పిల్లలు తప్పకుండా ఉన్నత విద్య చదువుకోవాలనేది ముఖ్యమంత్రిగారి ఆలోచన. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడం కోసం రాష్ట్రంలో తొలిసారిగా 53 మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలను ప్రభుత్వ పరంగా ప్రారంభించి 5 డిగ్రీ కళాశాలల్లో పీజీ కోర్సులను కూడా ప్రవేశ పెట్టడం జరిగింది. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మెరుగైన సౌకర్యాలను అధ్యయనం చేయడానికి 14 రాష్ట్రప్రభుత్వాల ప్రతినిధులు మన రాష్ట్రానికి వచ్చారంటే మన రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల ద్వారా ఏ విధమైన విద్యను అందిస్తుందనడానికి నిదర్శనం.

మన రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా విధానం ద్వారా సాధించిన మార్పును హార్వర్డ్ యూనివర్శిటీ కేస్ స్టడీగా స్వీకరించడం జరిగింది. ఇది గురుకులాలు సాధించిన ఘనతగా తెలియజేస్తున్నాను. ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటి గురుకులాల నుండి 189 మంది విద్యార్థులకు ఎమ్‌బిబిఎస్‌లో సీట్లు రావడం జరిగింది. 170 మంది విద్యార్థులు ఐఐటి, జేఇఇలో కూడా సీట్లు సాధించారు. దేశ వ్యాప్తంగా న్యాయ కళాశాలల మారిటోరియం ఉన్నా, దానిని సడలించి మన రాష్ట్రంలో రెండు ఇంటిగ్రేటెడ్ న్యాయ కళాశాలలను ఏర్పాటు చేయడం అనేది చాలా గర్వకారణం. విదేశాల్లో చదువుకోవాలనే పేద విద్యార్థుల కల నెరవేర్చాలనే ఆలోచన గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు చేశారు. చాలా మంది విద్యార్థులు విదేశాలకు వెళ్లి చదువుకోవాలని కలలు కంటారు. కానీ వారి కల కలగానే ఉండిపోతుంది. ఆ కలను నిజం చేసిన నాయకుడు కేసీఆర్‌గారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటి విద్యార్థులకు రూ.20 లక్షల చొప్పున ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్ ఇచ్చిన ఘనత కూడా వారికే దక్కుతుంది.

గౌరవ శాసనసభ్యులు రవిశంకర్ గారు మాట్లాడుతూ చాలా వివరాలను శాసనసభ ముందు ఉంచారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత దాదాపు 3,569 మంది విద్యార్థులు ప్రభుత్వ సహాయంతో ఒక్కొక్కరికీ రూ.20 లక్షల చొప్పున వెచ్చించడం ద్వారా విదేశాలకు వెళ్లి విద్యను అందుకుంటున్నారు. పాఠశాలకు వెళ్లి చదువుకునే అవకాశం లేని వారికి, డ్రాప్‌ఔట్స్ చేసిన వారికి పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ విద్యను అందించడం కోసం ఓపెన్ స్కూల్స్ ఏర్పాటు చేయడం జరిగింది. గత సంవత్సరం 2 లక్షల 56

వేల మంది విద్యార్థులు పదవ తరగతికి ఎన్‌రోల్ చేసుకుని లక్షా, 40 వేల మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కావడం జరిగింది. ఇంటర్మీడియట్‌కి 2 లక్షల 19 వేల మంది విద్యార్థులు ఎన్‌రోల్ చేసుకుంటే దాదాపు లక్షా, 45వేల మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కావడం జరిగింది. ఈ ఓపెన్ స్కూల్స్ ద్వారా పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులు మాత్రమే పరీక్షలు రాస్తారు.

తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయాలకు గొప్ప చరిత్ర ఉంది. ఈ ప్రాంతంలో ప్రజ్వరిల్లిన అనేక ఉద్యమాలకు ఇంధనంగా పని చేసిన ఘనత గ్రంథాలయాలకు ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారు గ్రంథాలయాల అభివృద్ధికి శ్రీకారం చుట్టడం జరిగింది. పాత జిల్లాలతోబాటు నూతనంగా ఏర్పడిన జిల్లాలు, మండలకేంద్రాలలో కూడా ఆధునిక వసతులతో గ్రంథాలయాలను నిర్మిస్తున్నాము. రాష్ట్రంలో 23 జిల్లాల్లో నూతనంగా రూ.50 కోట్లతో గ్రంథాలయాల పనులు జరుగుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రూ.2 కోట్లతో 3 లక్షల పుస్తకాలను కొనుగోలు చేయడం జరిగింది. ఈ పుస్తకాలన్నీ పోటీ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు అందుబాటులో ఉంటాయి. కొత్తగా నిర్మిస్తున్న గ్రంథాలయాల్లో ప్రత్యేకంగా పోటీ పరీక్షల కోసం పుస్తకాలతో బాటు, ప్లేస్‌ను కూడా ఐడింటిఫై చేయడం జరుగుతుంది. దాదాపు 8 వేల టీచర్ పోస్టులను భర్తీ చేయాలని నోటిఫికేషన్ ఇస్తే, మధ్యలో చట్టపరంగా కొంత ఇబ్బందులు వచ్చాయి. అవన్నీ ఇప్పుడు క్లియర్ అయిపోయ, దాదాపు 7 వేల టీచర్ పోస్టులను భర్తీ చేయడం జరిగింది. భాషా పండితుల అప్‌గ్రెడేషన్ ప్రమోషన్ల విషయంలో గౌరవ ముఖ్యమంత్రిగారు ఇచ్చిన హామీ మేరకు భాషా పండితులకు మార్గం సుగమం చేస్తూ ఉత్తర్వులు కూడా ఇచ్చాము. ప్రభుత్వ టీచర్లసమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది.

జూనియర్ కళాశాలల్లో మొదటిసారి ఉచిత విద్యను ప్రవేశ పెట్టిన ఘనత ఈ ప్రభుత్వానికి చెందుతుంది. ఇక్కడి విద్యార్థులకు రూ.10 కోట్లతో ఉచితంగా పాఠ్య పుస్తకాలు అందించడంతోబాటు, జూనియర్ కళాశాలల్లో చదువుతున్న అందరికీ ఉచితంగా విద్యను అందిస్తున్నాము. 404 జూనియర్ కళాశాలలు, 38 ప్రైవేటు ఎయిడెడ్ కళాశాలలు ఉన్నాయి. ఈ కళాశాలల్లో ప్రతి సంవత్సరం విద్యార్థుల సంఖ్య పెరుగుతూ ఉంది. 2018-19 విద్యా సంవత్సరంలో లక్షా, 66 వేల మంది విద్యార్థులు ఉంటే, 2019-20 విద్యా సంవత్సరంలో లక్షా, 70 వేల 911మంది, 2020-21 విద్యాసంవత్సరంలో లక్షా, 78 వేల 524 మంది విద్యార్థులు జూనియర్ కళాశాలల్లో ప్రవేశం పొందడం జరిగింది. కరోనా నేపథ్యంలో ఈ కళాశాలల్లో టి-శాట్ ద్వారా దూరదర్శన్ ద్వారా డిజిటల్ క్లాసులను నిర్వహిస్తున్నాము. డిజిటల్ క్లాసుల ద్వారా 80 శాతం సిలబస్ పూర్తి చేయడం జరిగింది. 3,026 వాట్సాప్ గ్రూపులను కూడా లెక్చరర్లు, విద్యార్థులు కలిసి క్రియేట్ చేసుకోవడం జరిగింది. అనునిత్యం లెక్చరర్లు విద్యార్థులతో టచ్‌లో ఉండడం జరుగుతుంది. కరోనా నేపథ్యంలో కూడా ఒకేషనల్ కోర్సులు చదువుతున్న విద్యార్థులకు జాబ్ మేళాలు నిర్వహించడం జరిగింది. అందులో 1,775 మంది విద్యార్థులు ఎంపిక కావడం, మరో వంద మంది విద్యార్థులకు నెలకు రూ.1500 చొప్పున ఉద్యోగ అవకాశాలు రావడం జరిగింది.

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో గత సంవత్సరం చదువుతున్న విద్యార్థుల్లో 11 మందికినీట్‌లో సీట్లు వచ్చాయి. 312 మందికి ఎమ్‌సెట్‌లో, ఆరుగురికి జేఈఈలో సీట్లు సాధించారని గొప్పగా చెప్తున్నాను. కొత్త భవనాలు, పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేయడానికి ఈ ప్రభుత్వం పని చేస్తుంది. ట్రిపుల్ ఐటి బాసర గురించి ఉదయమే మాట్లాడుకున్నాము. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులకు ప్రత్యేకంగా ట్రిపుల్ ఐటిలను ఏర్పాటు చేయడం జరిగింది. ఇక్కడ చదువుకునే విద్యార్థులకు క్వాలిటి ఎడ్యుకేషన్ అందించడంతోబాటు, అన్ని రంగాల్లో వీళ్లు ముందుకు పోయే విధంగా ప్రోత్సహిస్తున్నాము. దేశ వ్యాప్తంగా వెయ్యి విశ్వ విద్యాలయాల్లో చూస్తే, మన రాష్ట్రంలోని ట్రిపుల్ ఐటి బాసర 36వ ర్యాంకును సాధించడం జరిగింది.

ఇందులో 50 శాతం ప్లేస్‌మెంట్లు ఇస్తాయి. ఈ మధ్య కాలంలో ఇక్కడి పిల్లలకు 220 ప్రభుత్వ ఉద్యోగాలు కూడా రావడం జరిగింది. 123 డిగ్రీ కళాశాలలు నిర్వహించబడుతున్నాయి. ఈ కళాశాలల్లో దోస్త్ ద్వారా అడ్మిషన్లు జరుగుతున్నాయి. దీని ద్వారా పిల్లలకు ఇబ్బంది లేకుండా ఉండే విధంగా, విద్యార్థులు వ్యక్తిగతంగా వెళ్లి దరఖాస్తు చేసుకోవడంలో కాలయాపన లేకుండా, ఖర్చు కూడా లేకుండా ఉండే విధంగా అడ్మిషన్లు సులభతరం అయ్యాయి.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఉన్నత ప్రమాణాలను నెలకొల్పడం ద్వారా ఏటేటా విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నది. 2018-19 విద్యా సంవత్సరంలో 29వేల మంది విద్యార్థులు ఉంటే, 2020-21 విద్యా సంవత్సరంలో 46 వేల మంది విద్యార్థులు ఇందులో చేరడం జరిగింది. డిగ్రీ కళాశాలలు లేని చోట, స్థల సేకరణ చేసి కళాశాలల నిర్మాణాలు చేపట్టాలనేది ప్రభత్వ ఆలోచన. డిగ్రీ విద్యార్థుల నైపుణ్యాన్ని, సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసేందుకు అన్ని కోర్సులను బలోపేతం చేస్తూ, మరికొన్ని కోర్సులను ప్రవేశ పెట్టడానికి ప్రణాళిక కూడా రూపొందించడం జరిగింది. 50 శాతం కళాశాలలకు న్యాక్ అప్‌గ్రెడేషన్ కూడా పొందడం జరిగింది. రాష్ట్రంలోని అన్ని విశ్వ విద్యాలయ కళాశాలల్లో చాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్ అమలు చేయడం జరుగుతున్నది. నైపుణ్యాన్ని, సామర్థ్యతను పెంచే కోర్సులను ప్రవేశ పెట్టడం జరిగింది. ప్రభుత్వ విద్యా సంస్థల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్న విశ్వాసాన్ని విద్యార్థుల తల్లిదండ్రుల్లో పెంపొందించడం వల్లనే డిగ్రీ కళాశాలల్లో గత మూడు సంవత్సరాల్లో 56 శాతం అదనపు అడ్మిషన్లు రావడం జరిగింది.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తరువాత 24 పాలిటెక్నిక్ కళాశాలలకు దాదాపు రూ.217 కోట్లతో శాశ్వత భవనాలను రూపొందించడం జరిగింది. రాష్ట్ర ఆవిర్భావం తరువాత 12 పాలిటెక్నిక్ కళాశాలలను మంజూరు చేయగా 4 కళాశాలలు బాలికలకు 1 కళాశాల ఎస్టీ బాలురకు ప్రత్యేకంగా కేటాయించడం జరిగింది. మార్కెట్‌లో డిమాండ్ అధికంగా ఉన్న ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్, మిషన్ లెర్నింగ్, రోబోటిక్స్, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటి వంటి కొత్త కోర్సులను ఇంజనీరింగ్‌లో ప్రవేశ పెట్టడం జరిగింది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వలన 19,230 సీట్లు ఈ కోర్సుల్లో అందుబాటులో ఉంచడం జరిగింది. దాదాపు 15 లక్షల 32 వేల మంది విద్యార్థులకు ప్రతి సంవత్సరం రూ.2,713 కోట్లు ఫీజు రీ-ఇంబర్స్‌మెంటు అందించడం జరుగుతున్నది.

6.40 సా. విశ్వవిద్యాలయాల భవనాలకు సంబంధించిన నిధులు మంజూరు చేయడం జరుగుతుంది. ప్రధానంగా అన్ని విశ్వవిద్యాలయాలకు, డిగ్రీ కళాశాలలకు నిధులు కేటాయించడం జరిగింది. విశ్వవిద్యాలయ వైస్ ఛాన్స్‌లర్ నియామకాల గురించి ఇప్పటికే సెర్చ్ కమిటీలు వేసినందున, వాళ్లు కూడా మీటింగ్స్ పూర్తి చేసుకుని ప్రభుత్వానికిపంపించడం జరిగింది. త్వరలోనే నియామకాలు పూర్తి అవుతాయి. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో 1061 పోస్టులు ఖాళీలు ఉంటే, ఈ మధ్య కోర్టులో కేసు క్లియర్ కావడం జరిగింది. కమిటీ వేయడం జరిగింది, కమిటీ రిపోర్టు వచ్చినందున త్వరలో ఆ నియామకాలు చేపట్టడం జరుగుతుందని మీ ద్వారా సభకు తెలియజేస్తున్నాను. విశ్వవిద్యాలయాలలో కరోనా సమయంలో ఆన్‌లైన్ క్లాసులు నిర్వహించడం జరిగింది. గూగుల్, క్లాస్‌రూమ్, మైక్రోసాఫ్ట్ వంటి మాధ్యమాలను వినియోగించుకోవాలని యూనివర్శిటీ గ్రాంట్స్ కమీషన్ సూచించింది.

రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు ఒక్కొక్క మాధ్యమం ద్వారా ఆన్‌లైన్ క్లాసులు నిర్వహించారు. దాదాపు 2,645 మంది అధ్యాపకుల సేవలు వినియోగించుకున్నాము. వాళ్లందరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రాష్ట్రంలోని ఇతర విశ్వవిద్యాలయాలు జాతీయ, అంతర్జాతీయ వెబ్‌నార్లను వినియోగిస్తూ ఆన్‌లైన్ తరగతులు నిర్వహించాము. నాటి ప్రత్యేక తెలంగాణ ఉద్యమ లక్ష్యాలు, ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ ప్రజలను అనేకసంక్షేమ పథకాల రూపంలో ఆదుకుంటూ రాష్ట్రప్రగతికి శ్రమిస్తున్న నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ గారు. ఇప్పటివరకు తెలంగాణ ప్రభుత్వం సాగునీటి రంగాన్ని మిషన్

భగీరథ, ధరణి పథకాన్ని ఒక యజ్ఞంగా చేపట్టి సఫలీకృతమైనట్లు, ఇప్పుడు విద్యాలయాల యజ్ఞానికి గౌరవ ముఖ్యమంత్రిగారు శ్రీకారం చుట్టారు. దానిలో భాగంగానే మానవవనరుల అభివృద్ధికి అత్యంత కీలకమైన విద్యారంగంలో కూడా విప్లవాత్మకమైన మార్పులను చేపట్టాలని గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు నిర్ణయించడం జరిగింది. ఇప్పటికే గురుకులాలు ఏర్పాటు చేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్న విషయాన్ని మరొక్కసారి సభ ద్వారా గుర్తు చేస్తున్నాను.

ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చడానికి బడ్జెట్‌లో రూ.4,000 కోట్లు ప్రతిపాదించడం అనేది ముఖ్యమంత్రిగారి దార్శనికతకు నిదర్శనం. ఈ సంవత్సరం రూ.2,000 కోట్ల నిధులతో ప్రభుత్వ విద్యాసంస్థల మౌలిక సదుపాయాలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రిగారు ఆకాంక్షతో ఉన్నారు. ఈ యజ్ఞంలో గౌరవ సభ్యులందరూ భాగస్వామ్యం కావాలని సలహాలు,సూచనలు ఇవ్వాలని కోరుతున్నాను. గిరిజన ప్రాంతాలలో ఉన్న పాఠశాలలపైన ప్రత్యేకంగా దృష్టిపెట్టమని గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పారు. దీనితోపాటు ఒక కమిటీని వేయడం జరిగింది. నాతోపాటు, గౌరవ మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్‌గారితో, గౌరవ ఆర్థికశాఖ మంత్రి హరీష్‌రావుగారితో, గౌరవ పంచాయతీరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌గారితో కమిటీ వేయడం జరిగింది. విధివిధానాలను త్వరలో రూపొందించి గౌరవ సభ్యుల సలహాలు, సూచనలు తీసుకుని వినూత్నంగా మార్పు తీసుకొని రావాలని ముఖ్యమంత్రిగారు ఆలోచిస్తున్నారు. త్వరలో రూ.2,000 కోట్లకు సంబంధించి విధి విధానాలు రూపొందించడం జరిగింది. గౌరవ సభ్యులు కూడా వారి సలహాలు ఇవ్వాలని మరొక్కసారి కోరుతున్నాను.

ఉపాధ్యాయవర్గ సంక్షేమంలో భాగంగా వారికి దేశంలో ఎక్కడా లేని విధంగా ఉన్నత వేతనాలతో కొన్ని ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తూ నూతన పిఆర్‌సిని ప్రకటించడం హర్షదాయకం. ప్రపంచ తెలుగు మహాసభలను ఘనంగా నిర్వహించడమే కాకుండా దశాబ్దాలుగా పరిష్కారం కానీ భాషాపండితుల ఉన్నతీకరణకు ఉత్తర్వులు ఇచ్చి వారికి తోటివారితో సమానంగా గౌరవాన్ని కల్పించిన భాషాభిమాని మన గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారని తెలియజేస్తున్నాను. త్వరలో ఉమ్మడి జిల్లాలలో సీనియారిటీ ప్రాతిపదికన యాజమాన్యాలవారీగా అర్హులైన ఉపాధ్యాయులందరికి పదోన్నతుల ప్రక్రియ నిర్వహించాలని ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న ప్రధానోపాధ్యాయులతోపాటు ఆ సంఖ్యను 10,000లకు చేరే విధంగా అదనపు ప్రధానోపాధ్యాయుల పదవులను మంజూరు చేసిన ముఖ్యమంత్రిగారికి ఉపాధ్యాయుల తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ఎప్పటినుంచో వేచిచూస్తున్న spouse కేసులను, అంతర్‌జిల్లా బదిలీలకు కూడా అనుమతులు మంజూరు చేయడం తోపాటు, కేజీబివిలో పని చేస్తున్న మహిళాసిబ్బందికి 180 రోజులు సెలవు సౌకర్యం కల్పించిన ముఖ్యమంత్రిగారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

గత సంవత్సరం పాఠశాల విద్యాశాఖకు పదివేల నాలుగు వందల ఐదు కోట్ల ముప్పై లక్షల రూపాయలు కేటాయిస్తే, ఈ సంవత్సరం పదకొండు వేల ఆరు వందల తొంభై ఆరు కోట్ల తొమ్మిది లక్షల రూపాయలను ప్రతిపాదించడం జరిగింది. అంటే, పన్నెండు వందల ఎనభై ఏడు కోట్ల డెబ్భై తొమ్మిది లక్షలు అదనంగా ప్రతిపాదించడం జరిగింది. 2020-21వ సంవత్సరంలో ఉన్నత విద్యాశాఖకు వద్నాలుగు వందల యాభై రెండు కోట్ల నాలుగు లక్షల రూపాయలు ఈ సంవత్సరం ఒక వెయ్యి ఐదు వందల తొంభై రెండు కోట్ల రూపాయల డెబ్భై ఏడు లక్షలు ప్రతిపాదించడం జరిగింది. అంటే, సుమారు 140 కోట్ల రూపాయలు అదనంగా ప్రతిపాదించడం జరిగింది. అదే విధంగా సాంకేతిక విద్యకు గత సంవత్సరం రెండు వందల డెబ్భై కోట్ల ఇరవై మూడు లక్షలు కేటాయిస్తే ఈ సంవత్సరం రెండు వందల డెబ్భై ఎనిమిది కోట్ల ఎనభై ఒక్క లక్షలు ప్రతిపాదించడం జరిగింది. అంటే, ఎనిమిది కోట్ల ఎనభై ఏడు లక్షల రూపాయలు

అదనంగా ప్రతిపాదించడం జరిగింది. గౌరవ సభ్యులు కొన్ని సలహాలు, సూచనలు చేశారు, కొన్ని ప్రశ్నలు కూడా చేశారు. బలాల గారు రూ.2,000 కోట్ల రూపాయలను కేటాయించినందుకు ముఖ్యమంత్రిగారిని అభినందించారు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. స్కూలు బిల్డింగులు, మౌలిక సదుపాయాల కల్పన , ముఖ్యంగా సికింద్రాబాద్, హైదరాబాద్‌నగరాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు తప్పకుండా వారి సలహాలు తీసుకుంటాము. రెసిడెన్సీ స్కూళ్లపని తీరును అభినందిస్తూ మైనారిటీ పాఠశాలలకు నూతనంగా భవనాలు ఇవ్వాలన్నారు. 54 మైనారిటీ రెసిడెన్సియల్ పాఠశాలలకు రూ.1,000 కోట్లతో పక్కాభవనాలు కడుతూ ఉన్నాము. విసి నియామకాలు చేపట్టాలన్నారు. ఉర్దూ టీచర్ల సమస్యను పరిష్కరించమని చెప్పారు. తప్పకుండా దానిని పరిశీలిస్తాము. చంచలగూడ ఫలక్‌నామా కాలేజీల నిధులకు సంబంధించి గత సంవత్సరం కొంత ఇబ్బంది అయింది. తప్పకుండా ఆ సమస్యను కూడా పరిశీలిస్తాము.

పాడెం వీరయ్యగారు గిరిజన ప్రాంతాలు వెనుకబడిన ప్రాంతాలలో ఉన్న పాఠశాలల మీద శ్రద్ధ పెట్టాలన్నారు తప్పకుండా ఆ పాఠశాలలను ప్రత్యేకంగా తీసుకోవాలని గౌరవ ముఖ్యమంత్రిగారు ఆదేశించారు. భద్రాచలం మండలంలో ఉన్న పాలిటెక్నిక్ కళాశాల అడ్మిషన్స్‌కి ఇబ్బందవుతుందని చెప్పారు. దానికి సంబంధించి ఇబ్బంది లేకుండా ఆర్డర్ ఇవ్వడం జరుగుతుంది. విశ్వవిద్యాలయాలలోని ఖాళీలను భర్తీ చేయమన్నారు ఈ మధ్యనే క్లియర్ అయింది కాబట్టి తప్పకుండా ఖాళీలను భర్తీ చేస్తామని గౌరవ సభ్యులకు మీ ద్వారా తెలియజేస్తున్నాను. వెంకటవీరయ్యగారు టీచర్ల పోస్టులను భర్తీ చేయాలని కోరారు. గౌరవ ముఖ్యమంత్రిగారు ఇటీవల అదే విషయాన్ని ప్రకటించడం జరిగింది. జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలి, ప్రైయివేటు పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుల జీతాల గురించి ఒక మాట మాట్లాడారు. ఆ విషయంలో ఏ విధంగా చేయాలనేది ఆలోచిస్తున్నాము, ఎందుకంటే ప్రైవేటు పాఠశాలలు నడుస్తుంటే అక్కడ ఉన్న టీచర్లకు జీతాలు ఇవ్వడానికి అవకాశం ఉంటుంది, బడ్జెట్‌కి సంబంధించి ఏ విధంగా చేయాలనే ఒక విధివిధానాలు రూపొందించాలనే ఆలోచనతో గతంలో తిరుపతిరావు కమిటీని వేయడం జరిగింది. ఆ కమిటీ విధివిధానాలు ఏవిధంగా సాధ్యమవుతుందని ఎక్జామిన్ చేయమని ముఖ్యమంత్రిగారు ఆదేశించారు. దానిని త్వరలోనే పరిశీలిస్తామని తెలియజేసుకుంటున్నాను. ఎమ్ఇఓల పోస్టుల గురించి చెప్పారు. కోర్టులో కేసు పెండింగులో ఉంది. త్వరలో క్లియర్ అయితే ఎమ్ఇఓల పోస్టులు భర్తీ కావడానికి అవకాశం ఉంది. గౌరవ సభ్యులు రవిశంకర్‌గారు ప్రభుత్వాన్ని అభినందిస్తూ బడ్జెట్ పాఠశాలలు గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. తిరుపతిరావుకమిటీని అమలు చేయడానికి తప్పకుండా విద్యాశాఖ తరపున ప్రయత్నం చేస్తూ గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకెళతాము. గంగాధర, గొడిమ్యాలలో డిగ్రీ కళాశాల కావాలనీ, రామడుగులో జూనియర్ కళాశాల కావాలని అడిగారు. తప్పకుండా గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టి తీసుకెళ్లడం జరుగుతుంది.

సతీష్ గారు ప్రైవేటు కాలేజీలలో, పాలిటెక్నిక్ కాలేజీల ఫీజుల గురించి ఆలోచించమని చెప్పారు. తప్పకుండా పరిశీలించడం జరుగుతుంది. స్కిల్ డెవలప్‌మెంట్‌కు సంబంధించిన ఇంజనీరింగ్ కళాశాలలో పెట్టాలన్నారు. తప్పకుండా డిమాండ్‌ను బట్టి అగ్రీ కావడం జరుగుతుంది. ఇప్పటికే ఇంజనీరింగ్ కళాశాలలో ఈ సంవత్సరం 19000 సీట్లు డిమాండ్‌ను బట్టి ఏర్పాటు చేయడం జరిగింది. గౌరవ శాసనసభ్యులు రఘునందన్ రావుగారు చేగుంటలో డిగ్రీ కాలేజీ కావాలని అడిగారు. ప్రభుత్వం రూ.2,000 కోట్లు అలాట్ చేసినందుకు అభినందనలు తెలిపారు. వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. టాయిలెట్స్ నిర్వహణ గురించి చెప్పారు. వాటి మీద కూడా త్వరలో తప్పకుండా నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. త్వరగా డిఎస్సీని డిక్లేర్ చేయమని చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో ఒక ఇంజనీరింగు కళాశాల గురించి ప్రస్తావించారు తప్పకుండా ప్రభుత్వం పరిశీలిస్తుందని తెలియజేసుకుంటున్నాను.

శ్రీధర్‌బాబు గారు మాట్లాడుతూ, బడ్జెట్‌లో డిపార్ట్‌మెంట్‌కు నిధులు చాలా తక్కువ ఇచ్చారు శాతాన్ని పెంచాలని చెప్పారు. నిన్ననే గౌరవ మంత్రి హరీష్‌రావు గారు చాలా స్పష్టంగా చెప్పారు. ఆడిటర్ జనరల్ ఇచ్చిన రిపోర్టు ప్రకారం రాష్ట్రంలో విద్యపై దాదాపు 14.5 శాతం ఖర్చు పెడుతున్నామని స్పష్టంగా చెప్పారు. విద్యాశాఖకు సంబంధించిన నిధులను మాత్రమే చూడకుండా సంక్షేమ శాఖలో నడుస్తున్న గురుకులాలు కూడా విద్య మీద పెడుతున్న ఖర్చు అని దయచేసి గమనించాలని మరొక్కసారి సభకు విజ్ఞప్తి చేస్తున్నాను. సంక్షేమ గురుకులాలలో దాదాపు నాలుగు లక్షల ముప్పై వేల మంది విద్యార్థులు చదువుతున్నారు. సంవత్సరానికి రెండు వేల ఐదు వందల ఎనిమిది కోట్ల రూపాయలు ఈ సంక్షేమ శాఖలో నడుస్తున్న విద్యాసంస్థల మీద ఖర్చు పెట్టడం జరుగుతుంది. జూనియర్ లెక్చరర్స్ నియామకానికి సంబంధించి సభ్యులు అడిగారు. కాంట్రాక్ట్ జూనియర్ లెక్చరర్స్ ఎవరైతే ఉన్నారో వారందరిని పర్మినెంట్ చేయాలని ప్రయత్నం చేస్తున్నా కొంత లీగల్‌గా సమస్య రావడం జరిగిందని, వాళ్లందరికి జీతాలు పెంచడం జరిగింది. గతంలో ఎప్పుడూ పెంచనంత జీతాలు పెంచడం జరిగింది. ఎయిడెడ్ కళాశాలలో గ్రాంట్ గురించి అడిగారు. తప్పకుండా పరిశీలిస్తాము.

6.50 సా. ప్రస్తుత పరిస్థితులకు, అవసరాలకు అనుగుణంగా కోర్సులను ప్రవేశపెట్టమని అడిగారు. అటువంటి కోర్సులను ఇప్పటికే ప్రవేశపెట్టడం జరిగింది. ఉదాహరణకు ఒక రెండు, మూడు చెబుతాను. స్కిల్ డెవలప్‌మెంట్‌లో భాగంగా దాదాపు 22 రకాల వృత్తి రీత్యా కోర్సులను ప్రవేశపెట్టడం జరిగింది. పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. కాబట్టి పెద్ద ఎత్తున జూనియర్ కాలేజీలలో చదివిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కూడా రావడం జరిగింది. అదేవిధంగా 40 రకాల షార్ట్‌టర్మ్ కోర్సులను కూడా ప్రవేశపెట్టడం జరిగింది.

ఇక స్కిల్ డెవలప్‌మెంట్‌లో ఇస్తున్న టార్గెట్‌ని పూర్తి చేసే దిశగా చూడాలన్నారు. తప్పకుండా దాని మీద దృష్టి పెడతాం. పాలిటెక్నిక్ బిల్డింగ్‌లు పూర్తి చేయాలని కోరుతున్నారు. ముఖ్యంగా పాలిటెక్నిక్ కాలేజీ గురించి మెన్షన్ చేశారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రూ.217 కోట్లు ఆ బిల్డింగుల మీద ఖర్చు పెట్టి పూర్తి చేసే దిశలో ఉన్నాం. ఈ మధ్య కాటారం పాలిటెక్నిక్ కాలేజీకి సంబంధించి కొన్ని నిధులు కూడా మంజూరు ఇచ్చాం. మిషనరి మరియు ఎక్విప్‌మెంట్ కొరకు దాదాపు రూ.9 లక్షల పై చిలుకు డబ్బులను కూడా మంజూరు చేయడం జరిగింది.

ఇదే కాకుండా పి.జి. కోర్సులను అప్‌గ్రేడ్ చేయాలన్నారు. వాటిని కూడా తప్పకుండా చేయడం జరుగుతుంది. డిగ్రీ కాలేజీలు మరియు మిగతా కాలేజీలు కట్టుకోవడానికి భవనాలు గాని, ఫ్యాకల్టీ గాని ఇవ్వాలన్నారు. తెలంగాణ రాష్ట్రం రాక ముందు ఉమ్మడి రాష్ట్రంలో ఇచ్చిన కాలేజీలు ఏవైతే ఉన్నాయో వాటికి ఫ్యాకల్టీ ఇవ్వకుండా, బిల్డింగ్స్ లేకుండా ఆ విధంగా శాంక్షన్ ఇచ్చారు. కాని గౌరవ ముఖ్యమంత్రి గారు మొదటగా ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టగానే బిల్డింగ్స్‌కి, ఫ్యాకల్టీకి, ఎన్‌రోల్‌మెంట్‌కి మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. గౌరవ సభ్యులు ఇచ్చిన సలహాలను తు.చ. తప్పకుండా అమలు చేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

చివరగా కేజి టు పీజి విద్యను అందించే సంకల్పం గౌరవ ముఖ్యమంత్రి గారికి ఉందని మరొక్కసారి గుర్తు చేస్తున్నాను. ఈ ప్రభుత్వం విద్య మీద పెడుతున్న ప్రతి రూపాయి కూడా మానవ వనరుల నిర్మాణ పెట్టుబడిగా భావిస్తోంది. ఉదాహరణకు రెండు, మూడు విషయాలు చెబుతాను. మేము ఇప్పటి వరకు చేపట్టిన కార్యక్రమాలలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ గురుకులాలలో చదివిన 180 మంది పిల్లలకు ఎంబిబిఎస్‌లో, బిడిఎస్‌లో సీట్లు రావడం జరిగిందంటే అది మామూలు విషయం కాదు. దాదాపు 170 మందికి JEEలో అడ్మిషన్స్ రావడం జరిగింది. మోడల్ స్కూల్స్‌లో NEETలో 20 మంది, JEEలో 34 మంది పిల్లలకు అడ్మిషన్స్ రావడం జరిగింది. తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో చదివిన 32 మంది పిల్లలకు ఎంబిబిఎస్ సీట్లు రావడం జరిగింది.

బిడిఎస్‌లో ఇద్దరికి సీట్లు వచ్చాయి. అదే విధంగా నలుగురు IITలో జాయిన్ అయ్యారు. కస్తూర్బా గాంధీలో చదివిన 45 మంది పిల్లలకు ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చాయి. IIIT బాసరలో చదివిన 120 మంది విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించుకోవడం జరిగింది. ప్రైవేటు స్కూళ్లలో ఒకటి,రెండు సీట్లు వస్తేనే చాలా గొప్పగా ప్రచారం చేసుకుంటారు. కాని ఇవన్నీ చూస్తున్నప్పుడు ముఖ్యమంత్రి గారు ఏ ఆశయంతో అయితే గురుకులాలను మొదలుపెట్టి, ఏ ఆశయంతో విద్యను పటిష్టం చేయాలనే ప్రయత్నం చేస్తున్నారో, దానికి ఫలితం ఉంటుందని మరొక్కసారి గుర్తు చేస్తున్నాను. తెలంగాణలోని ప్రతి విద్యార్థి ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందాలనేదే కేసీఆర్ గారి లక్ష్యం. ఆ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. చర్చలో పాల్గొన్న సభ్యులందరికీ మరొక్కసారి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, పాఠశాల విద్య, ఉన్నత విద్య, సాంకేతిక విద్యకు సంబంధించిన పద్దులను ఆమోదించి, కట్ మోషన్స్‌ను విత్‌డ్రా చేసుకుని సహకరించవలసిందిగా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

MR. DEPUTY SPEAKER:- I request the Minister for Sports and Youth Services to give reply to the Demands for Grants relating to Sports and Youth Services and also to the Demand for grants relating to Tourism, Arts and Culture.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్ (మహబూబ్‌నగర్) :- అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీధర్‌బాబు గారు, రవిశంకర్ గారు, సండ్ర వెంకటవీరయ్య గారు, శ్రీమతి డి. అనసూయ గారు, భట్టి విక్రమార్కగార్లు అందరూ మాట్లాడి, కట్ మోషన్స్ ఇవ్వడం జరిగింది. స్పోర్ట్స్, యూత్ సర్వీసెస్, టూరిజం, కల్చర్, ఆర్కియాలజి పైన గౌరవ సభ్యులు మహ్మద్‌బిన్ అబ్దుల్ల బలాలా గారు కూడా కొన్ని సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. కొన్ని కట్‌మోషన్స్ కూడా ఇవ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో ఈ ప్రభుత్వంలో క్రీడలకు సంబంధించి ఏఏ కార్యక్రమాలు చేశారో సభ్యులందరూ గమనించవలసిన అవసరముంది. అరకొర సౌకర్యాలు ఉన్నా కూడా తెలంగాణ ప్రాంతానికి సంబంధించిన ఎంతోమంది క్రీడాకారులు స్వతహాగ వారి ప్రతిభతో, ఎలాంటి ప్రోత్సాహం లేకపోయినా దేశానికే గొప్ప పేరు తెచ్చిన క్రీడాకారులు మన హైదరాబాద్‌లో ఉన్నారు.

క్రికెట్ కెప్టెన్‌గా మహమ్మద్ అజారుద్దీన్ గారు ఒకప్పుడు చిన్న చిన్న గ్రౌండ్‌లలో ఆడుకుని అక్కడి నుండి ఎల్బీ స్టేడియంలో ప్రాక్టీస్ చేసుకుని తర్వాత జాతీయ స్థాయిలో కెప్టెన్‌గా ఉండి దేశానికి ఎంతో పేరు తీసుకురావడం మనం చూశాం. వారేకాకుండా శివలాల్ యాదవ్, భారత మహిళా క్రికెటర్ కెప్టెన్‌గా మిథాలి రాజ్ కూడా జింఖాన గ్రౌండ్‌లో ప్రాక్టీస్ చేసి ఎంతో ఉన్నతమైన స్థానానికి రావడం జరిగింది. ఆ విషయం తమరికి కూడా తెలుసు. ఇంకా ఎంతోమంది గొప్ప క్రీడాకారులు ఉన్నారు. అర్జున అవార్డు, పద్మశ్రీ అవార్డు వంటి ఎన్నో అవార్డులు వచ్చిన ముఖేష్‌కుమార్ గారు కూడా ఇక్కడి వారే. టెన్నిస్ అనగానే గుర్తుకు వచ్చేది సానియా మీర్జా. అలాగే సైనా నెహ్వాల్, గుత్తాజ్వాల, పి.వి. సింధు, సిక్కిరెడ్డి, జిమ్నాస్టిక్స్‌లో బుద్ద అరుణ ఇలా ఎంతోమంది మన తెలంగాణలోని వివిధ ప్రాంతాలకు సంబంధించిన క్రీడాకారులు దేశానికే గొప్ప పేరు తీసుకురావడం జరిగింది.

కబడ్డీ గాని లేదా వాలీబాల్ చూసుకున్నా గాని జాతీయ స్థాయిలో హైదరాబాద్‌కి గొప్ప గుర్తింపు ఉంటుంది. హైదరాబాద్ మినహాయిస్తే, ఏ గ్రామీణ ప్రాంతాల్లో గాని, జిల్లా కేంద్రాల్లో గాని ఒక స్టేడియం అనేది ఉండాలి, క్రీడాకారులకు ప్రోత్సాహం ఉండాలనే పరిస్థితి ఆ రోజుల్లో ఎక్కడా కూడా కనిపించలేదు. గతంలో తమరు కూడా క్రీడల శాఖ మంత్రిగా పనిచేశారు. గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రతి నియోజకవర్గానికి ఒక స్టేడియం ఉండాలని, ప్రతి నియోజకవర్గంలో క్రీడలకు ఆసక్తి చూపేటట్లు జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో ఆడినటువంటి క్రీడాకారులకు, కోచ్‌లకు మన ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్నో ప్రోత్సాహకాలు ఇచ్చిన పరిస్థితిని ఈ

సందర్భంగా గుర్తు చేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రం వచ్చి దాదాపు 7 సంవత్సరాలు కావొస్తోంది. కాబట్టి ప్రతి నియోజకవర్గంలో ఒక స్టేడియం కట్టాలనే ఉద్దేశంతో దాదాపు 36 స్టేడియంలను పూర్తి చేయడం జరిగింది. మిగతా ప్రాంతాలలో కూడా స్టేడియంలు కట్టుకోవాలని ఇవ్వాళ మనం ప్లాన్ చేసుకుంటున్నాం. ఇవేకాకుండా ప్రతి జిల్లాలో ఒక అకాడమిని ఏర్పాటు చేసుకుని ఆయా జిల్లాలలో ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఆలోచన చేయడం జరిగింది. అలాగే హకీంపేటలో ఉన్న క్రీడా పాఠశాలకు నిధులు కేటాయించుకొని, దానిని ఈ సంవత్సరం ఇంప్రూవ్ చేసుకుంటున్నాం.

అదే విధంగా మహబూబ్‌నగర్, వనపర్తి, కరీంనగర్, ఆదిలాబాద్ వంటి జిల్లాలలో అథ్లెటిక్స్, హాకీ, వాలీబాల్ అకాడమీలు ఏర్పాటు చేయడం జరిగింది. గౌరవ విప్ బాలరాజు గారు కూడా వారి నియోజకవర్గంలో ఆర్ట్స్ అకాడమి ఏర్పాటు చేయాలని అడిగారు. ఎక్కడెక్కడ ప్రతిభ గల క్రీడాకారులు ఉన్నారో, అక్కడ అకాడమిలను ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో ఒక ప్రణాళికను సిద్ధం చేసుకున్నాం. గతంలో కోచ్‌లను మరిచిపోవడం జరిగింది. కాబట్టి వారిని కూడా ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ముందుకు వెళుతోంది. ఉదాహరణకు ఒలంపిక్స్‌లో బంగారు పతకం సాధించిన వారికి రూ.20 లక్షలు ఇస్తే, టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి గారు రూ.2 కోట్లు ఇచ్చి, వారిని ప్రోత్సహిస్తున్నారు. అలాగే సిల్వర్ మెడల్ పొందిన వారికి ఒక కోటి రూపాయలు, బ్రాంజ్ మెడల్ పొందిన వారికి రూ.50 లక్షల నగదు ప్రోత్సాహకంతోపాటు భూములు కూడా ఇచ్చి వారిని ప్రోత్సహిస్తున్న పరిస్థితిని ఈరోజు మనం చూస్తున్నాం.

7.00 రా.

చాలా మంది చదువుకొని ఉద్యోగాలు చేయాలని అనుకొంటారు. క్రీడలలో పాల్గొంటే మాకేమి లాభం, క్రీడల పట్ల ఎక్కువ ఆసక్తి చూపిస్తే ఉద్యోగాలు ఎలా వస్తాయనే ఆందోళన కూడా ఉంటుంది. దానికి ఆస్కారం లేకుండా క్రీడాకారులకు ఉద్యోగావకాశాలలో 2శాతం రిజర్వేషన్ ఇచ్చే పరిస్థితి ఒక్క తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే ఉంది. తక్కువగా చదువుకున్నా క్రీడలలో ఆసక్తి చూపించే విద్యార్థులకు ఇంజినీరింగ్ వంటి ప్రొఫెషనల్ కోర్సులలో 0.5 శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నాం.

గ్రామీణ స్థాయి నుంచి, మండల స్థాయి నుంచి, జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఎక్కడెక్కడైతే స్పోర్ట్స్ అకాడమీలను ఏర్పాటు చేస్తున్నామో వాటి ద్వారా క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకురావడానికి మంచి మంచి ప్రోత్సాహకాలు ఇచ్చేలా ఉండాలని ఒక కేబినెట్ సబ్ కమిటీని వేయడం జరిగింది. అందులో మేము, కెటిఆర్ గారు, దయాకర్ రావు గారు, సబితా ఇంద్రారెడ్డి గారున్నారు. మేము ఇప్పటికే రెండు సమావేశాలు పెట్టుకున్నాం, త్వరలో ఇంకొక మీటింగు పెట్టుకొని నగదు ప్రోత్సాహకాలు ఇవ్వడానికి, ఇతరత్రా చేయడానికి భారతదేశంలోనే అత్యంత ఉన్నతమైన క్రీడా పాలసీని తీసుకొస్తాం. క్రీడాకారుడు రాణిస్తే దేశానికే పేరు వస్తుంది. ఒక వ్యక్తి చదువుకుంటే ఆ వ్యక్తికి ప్రయోజనం కలగవచ్చు. ఒక ఐఏఎస్ ఆఫీసరైతే ఆ జిల్లాకు, ఆ కుటుంబానికి పేరు వస్తుంది. మా జిల్లాకు చెందిన వ్యక్తి ఐఏఎస్ ఆఫీసర్ అయ్యారని చెప్పుకుంటారు. అంత వరకే. కానీ ఒక క్రీడాకారుడు ప్రపంచ స్థాయిలో రాణించి ఒలింపిక్ మెడల్ తెస్తే, మొత్తం దేశమే గర్విస్తుంది, తెలంగాణకు చెందిన క్రీడాకారుడనే ప్రతిష్ట మనకు వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి రాష్ట్రంలో క్రీడలను ఎక్కువ ప్రోత్సహిస్తూ ముందుకెళుతున్నాం. క్రీడల పట్ల ఆసక్తి ఉన్న యువత చెడిపోదు. ఈరోజుల్లో యువత ఫోన్ల ద్వారా, వివిధ రకాల మాధ్యమాల ద్వారా తప్పుదారి పడుతున్న పరిస్థితిని మనం చూస్తున్నాం. ప్రతి జిల్లా స్థాయిలో క్రీడలను ఎక్కువగా ప్రోత్సహించినట్లయితే మంచి క్రీడాకారులం కావాలని యువకులు ఆలోచిస్తారు. ప్రతి క్రీడాకారుడికి మంచి లక్షణాలుంటాయి. ఆరోగ్యవంతంగా ఉంటారు, విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ ఉంటుంది, గెలవాలనే తపన ఉంటుంది. కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థి దశ నుంచే క్రీడలను ప్రోత్సహిస్తున్నాం. కెజిబివిలు, గురుకులాలలో క్రీడలను

ప్రోత్సహిస్తున్నాం. ఒక మంచి క్రీడా పాలసీని తీసుకొచ్చినట్లయితే విద్యార్థి దశ నుంచే వారికి బ్రహ్మాండంగా ఉంటుందనే ఆలోచనతో మన ముఖ్యమంత్రి గారు దాన్ని తీసుకెళుతున్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన నాటి నుంచి క్రీడాకారులకు నగదు ప్రోత్సాహకం క్రింద రూ.19.56 కోట్లను ఇవ్వడం జరిగింది. భవిష్యత్తులో ప్రతి నియోజకవర్గంలో స్టేడియమ్స్‌ను పూర్తి చేసి, యువతకి అందుబాటులో ఉండేలా చేస్తాం. ప్రతి స్కూల్‌లో పిఇటిలున్నారు, ప్రతి కాలేజీలో ఫిజికల్ డైరెక్టర్లున్నారు. వీరందరినీ దీనికి అనుసంధానం చేస్తాం. ప్రతి గ్రామంలో ఇజిఎస్ క్రింద రూ.50వేలతో క్రీడా మైదానాలను నిర్మించుకోవడానికి అవకాశం ఉంటుంది కనుక భవిష్యత్తులో దానికి మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చి గ్రామీణ స్థాయిలో మినీ స్టేడియమ్స్, మినీ గ్రౌండ్స్ నిర్మిస్తాం. మొన్ననే గౌరవ ముఖ్యమంత్రి గారు ఆదేశాలు ఇచ్చారు. ఎలా చేస్తే బాగుంటుందో కసరత్తు చేస్తున్నాం.

యూత్ సర్వీసెస్ ఆధ్వర్యంలో గతంలో ఒక సెట్విన్ మాత్రమే జంటనగరాలలో పని చేసేది. యువతకు సెట్విన్ ద్వారా బస్సులు ఇప్పించడం, హైదరాబాదులో ట్రెయినింగ్ ఇవ్వడం ఉండేది. అయితే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత, ప్రతి నియోజకవర్గంలో, ప్రతి జిల్లా కేంద్రంలో శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేసి మారుతున్న ట్రెండ్‌ను బట్టి, డిమాండ్‌ను బట్టి సిసి కెమెరాల రిపేర్, సెల్‌ఫోన్ల రిపేర్ వంటి 20, 30 కోర్సులలో యువతకి ట్రెయినింగ్ ఇప్పించడానికి మా అధికారులు, మేము కొత్త కొత్త విధానాలు కనిపెడుతూ దాన్ని ముందుకు తీసుకెళ్లడంలో సఫలీకృతం అవుతున్నాం. ఇప్పటికే సిద్ధిపేట, కామారెడ్డి, డిచ్‌పల్లిలో శిక్షణా కేంద్రాలు ఏర్పాటై నడుస్తున్నాయి. 47 కోర్సులకు సంబంధించి 55 ఫ్రాంచైస్ ద్వారా ఇచ్చి యువతకి శిక్షణ ఇస్తున్నాం. ఈ సర్టిఫికేట్స్ పొందినవారికి గల్ఫ్ దేశాలలో చాలా డిమాండు ఉంది. అక్కడ పని చేస్తున్న చాలా మంది సెలవుల్లో ఇక్కడికి వచ్చి, మూడు నెలలు వారికి ఇష్టమున్న కోర్సుల్లో శిక్షణ పొంది సర్టిఫికేట్స్ తీసుకొని పోతున్నారు. అంతకు ముందు నెలకు రూ.15 వేల నుంచి రూ.20 వేల జీతం ఉంటే, ఈ సర్టిఫికేట్స్ పొందిన తర్వాత రూ.30 వేల నుంచి రూ.40 వేలు తీసుకుంటున్నారు. సెట్విన్ ద్వారా శిక్షణ పొందిన వారి ద్వారా ఇతర దేశాలలో మన రాష్ట్రానికి గొప్ప పేరు వచ్చింది. మధ్యలో చదువు ఆపేసిన వారికి చిన్న చిన్న ట్రెయినింగులు ఇచ్చి వారికి స్వయం ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో దీన్ని ముందుకు తీసుకెళుతున్నాం. మీ నియోజకవర్గంలో మీ చొరవతో సీతాఫల్‌మండిలో సెట్విన్ సంస్థకు సంబంధించి హైదరాబాదులోనే బ్రహ్మాండంగా అతి పెద్ద బిల్డింగు నిర్మాణానికి పూనుకున్నారు, త్వరలోనే సీతాఫల్‌మండిలో ఏర్పాటు చేస్తాం. ఫీర్జాదిగూడలో త్వరలో ఏర్పాటు చేయబోతున్నాం. హైదరాబాదులో సెట్విన్ ఎలాగుందో, అదే మాదిరిగా జిల్లా స్థాయిలో స్టెప్ అనే సంస్థ ద్వారా శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయడానికి కసరత్తు చేస్తున్నాం. మెదక్, ఖమ్మంలలో కంప్లీట్ అయింది. యాదాద్రి భవనగిరిలో గొంగిడి సునీత గారు చొరవ తీసుకొని కంప్లీట్ చేశారు. యువకులు శిక్షణ పొందుతున్నారు, పూర్తి స్థాయిలో ఆధునీకరణ చేసి ముందుకు పోతున్నాం. నారాయణ్‌పేట జిల్లాలో కంప్లీట్ అయింది. మెదక్ జిల్లాలో ఏర్పాటు చేయాలని పద్మా దేవేందర్ రెడ్డి గారు కోరడం జరిగింది. త్వరలో మెదక్‌లో కూడా యువకులకు శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తాం. ఒక నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తే తక్కువలో తక్కువ రెండు, మూడు వేల మందికి స్వయం ఉపాధి కల్పించడానికి ఒక గొప్ప అవకాశం ఉంటుంది. ఈ సంవత్సరం సెట్విన్ ద్వారా 25 వేల మందికి, స్టెప్ ద్వారా 10 వేల మందికి శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. 35 వేల మంది శిక్షణ పొందితే ఏ ఒక్కరు కూడా ఇంట్లో ఊరకే కూర్చోరు. ఒక శాతం అటూ ఇటూ ఉండొచ్చు, చెప్పలేము కానీ ఖచ్చితంగా 99 శాతం మంది రూ.15 వేల నుంచి రూ.30వేలు, రూ.40 వేల వరకు సంపాదించుకొని స్వతంత్రంగా బతికే పరిస్థితి ఉంటుంది. శిక్షణ పొందిన తర్వాత జాబ్ మేళాలు నిర్వహించి వారికి ఉద్యోగాలు ఇప్పిస్తున్నాం. అలా శిక్షణ పొందిన వాళ్లను మా అధికారులు ఏమి చేస్తున్నారని ఆరా తీస్తే, నెలకు రూ.40 వేల నుంచి రూ.50 వేల వరకు జీతభత్యాలు తీసుకుని హాయిగా బతుకుతున్నట్లుగా వెల్లడైంది. డిమాండున్న మొబైల్

టెక్నాలజీ, సిసి టివిలు, ఫైర్ టెక్నీషియన్ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారు. ఏకోర్సుకు మార్కెట్లో డిమాండు ఉందో ఎప్పటికప్పుడు ఎండి గారు, ఇతర అధికారులు అధ్యయనం చేసి ఆ కోర్సుల్లో యువతకి శిక్షణ ఇస్తున్నారు. కొన్ని సందర్భాలలో సిబ్బందే శిక్షణ పొంది, గవర్నమెంటు మీద భారం లేకుండా, తర్వాత యువతకి శిక్షణ ఇచ్చే కార్యక్రమాలు చేస్తున్నారు. శిక్షణ పొందిన యువతకి జాబ్ మేళాలు నిర్వహిస్తున్నాం.

యువకులకు సంబంధించి యువజన వారోత్సవాలు చేసి నేరుగా వాళ్లను సేవా కార్యక్రమాలలో ఇన్వాల్వ్ చేస్తున్నాం. మీలో ఏదో ఒక ప్రతిభ ఉంటుంది, దాన్ని వెలికితీసి ఏదో ఒకటి చేయాలి, ఊరకే ఉంటే కాదని ప్రోత్సహిస్తున్నాం. గవర్నమెంటు అందరికీ ఉద్యోగాలు ఇవ్వలేదు. ఏ దేశంలోనైనా, ఏ రాష్ట్రంలోనైనా, ప్రపంచంలో ఎక్కడైనా సరే ఒకటి లేదా రెండు శాతం మందికి మాత్రమే గవర్నమెంటు ఉద్యోగాలుంటాయి. ఇంత జనాభాకు ఇవ్వడం వీలు కాదు కాబట్టి మీలో ఉన్న ఏదో ఒక ప్రతిభను బయటకితీసి, శిక్షణ పొంది ఉద్యోగం చేసుకోవాలే కానీ ఊరకే కూర్చుంటే కాదని యువకులతో అనేక కార్యక్రమాలు చేయించి, అందులో వాళ్లను కూడా ఇన్వాల్వ్ చేసి చేస్తున్నాం.

7.10 రా. ఇవే కాకుండా చాలా మంది గ్రామీణ ప్రాంతాలలోని నిరుద్యోగ యువకులు పదవ తరగతి ఫెయిల్ అయ్యాను నాకేం ఉద్యోగమొస్తుంది, ఇంటర్మీడియట్ ఫెయిల్ అయ్యాను నాకేం ఉద్యోగమొస్తుంది, డిగ్రీ ఫెయిల్ అయ్యాను నాకేం ఉద్యోగమొస్తుంది లేదంటే పాసైనా ఎక్కడ ఏం ఉద్యోగమొస్తుందనేది చాలా మందికి తెలియదు. ఈ విషయాన్ని మా అధికారులు గమనించి వెంటనే చర్యలకు పూనుకొని దేశంలో, రాష్ట్రంలో ఎక్కడ ఏ ఉద్యోగాలున్నాయి, ప్రైవేటులో ఎక్కడ ఉద్యోగాలున్నాయనేది తెలుసుకోవడం కోసం ఒక వెబ్‌సైట్‌ను క్రియేట్ చేసి ఆ వెబ్‌సైట్‌ను మొన్ననే ప్రారంభిస్తే దానికి బ్రహ్మాండమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ వెబ్‌సైట్‌ను ప్రారంభించి నెల రోజులు కాకముందే దాదాపు 50 వేల మందికి పైగా సదరు వెబ్‌సైట్‌ను చూసి దానిద్వారా లబ్ధి పొందారు. కచ్చితంగా ఆ వెబ్‌సైట్‌ను ఇంకా ఆధునీకరించి మారుమూల గ్రామంలో ఉన్నవారు కూడా పదవ తరగతి పాసైనా, ఫెయిలైనా లేదంటే చిన్న చిన్న చదువులు చదివిన వారికి కూడా వారి అర్హతకు తగినట్లుగా ఉద్యోగమున్నదని వెబ్‌సైట్‌ద్వారా తెలుసుకొని దరఖాస్తు చేసుకొని ఆ ఉద్యోగమొస్తే పనిచేసుకోవచ్చు, ఎలాంటి ప్రయాణ ఖర్చులు లేకుండా వెతికే పని లేకుండా ఇంటి దగ్గరి నుంచే రూపాయి ఖర్చు లేకుండా ఉద్యోగావకాశాలు లభించే విధంగా మా అధికారులు ఒక వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. ఇది తెలంగాణ ఉద్యోగులు, అధికారులు చేసిన కృషిఫలితంగా వేలాది మంది విద్యార్థులు ఆ వెబ్‌సైట్ ద్వారా ఉద్యోగాలు చేసుకుంటున్నారు.

ఇవే కాకుండా హైదరాబాదులో సెట్విన్ బస్సులను ఇంకా విస్తరింపజేయాలని సెట్విన్ బస్సులను కూడా ఎలక్ట్రికల్ బస్సులను ఏర్పాటుచేయడానికి కొత్తగా మా మహబూబ్‌నగర్ జిల్లాలో కూడా ఎలక్ట్రికల్ బస్సుల తయారీకి ఉపయోగించే విడి భాగాల తయారీ కంపెనీ అవి గ్రీన్ కంపెనీ, ఎక్స్‌వో కంపెనీలు సుమారు రూ.2వేల కోట్లతో అగ్రిమెంటు చేసుకోవడం జరిగింది. ఆ ఎలక్ట్రికల్ బస్సులు రాబోయే రోజులలో కచ్చితంగా ఎలక్ట్రకల్ పైననే ఆధారపడి ఉంటుంది. కాబట్టి రాబోయే రోజులలో మన తెలంగాణలోనే ఈ బస్సుల తయారీ కేంద్రాలు కూడా వస్తున్నాయి. ఎలక్ట్రికల్ బస్సులకు సంబంధించి భవిష్యత్తు ప్రణాళికలను తయారు చేసుకొని నిరుద్యోగ యువతీ, యువకులకు శిక్షణనిచ్చి ప్రతి జిల్లా కేంద్రంలో గానీ ప్రతి మండల కేంద్రంతోబాటు హైదరాబాదులో కూడా ఎక్కువ ఎలక్ట్రికల్ బస్సులను ఏర్పాటుచేసి యువకులకు అవకాశాలిచ్చినట్లైతే ఒక్కొక్క బస్సుపైన అయిదారు మంది బ్రతకడానికి అవకాశముండటమే కాకుండా ప్రజలకు కూడా మంచి సౌకర్యం కల్పించడానికి అవకాశముంటుంది. ఇవే కాకుండా పొల్యూషన్ లేకుండా ఉండే అవకాశముంటుంది గనుక దానిని దృష్టిలో పెట్టుకొని మేం కూడా ప్లాన్ ఆఫ్ యాక్షన్‌ను తయారు చేస్తున్నాము. కచ్చితంగా భవిష్యత్తులో ఈ ఎలక్ట్రికల్ బస్సులను

పెంచడమే కాకుండా జాబ్‌మేళాలను కూడా ఎక్కువగా ఏర్పాటుచేసి భవిష్యత్తులో యువకులకు యూత్ సర్వీసెస్ ద్వారా గొప్ప అవకాశాల్ని మేం కల్పిస్తాము. దీని గురించి గౌరవ శాసనసభ్యులందరూ ప్లాన్ చేస్తున్నారు. దీని గురించి గౌరవ ముఖ్యమంత్రి గారితో మాట్లాడి విస్తృతంగా యూత్‌కు సంబంధించిన కార్యక్రమాలు గానీ ఉపాధి అవకాశాలు గానీ కచ్చితంగా చేస్తాము.

రెండవది పర్యాటక రంగానికి సంబంధించి తెలంగాణ ఒకప్పుడు స్వతంత్ర దేశమనేది తమరికి తెలుసు. స్వాతంత్ర్యం వచ్చిన 11 నెలల తరువాత ఆంధ్రప్రదేశ్‌లో కలవడం జరిగింది. ఈ తెలంగాణ గడ్డకు ఎంతో చరిత్ర ఉన్నది. ఎన్నో చారిత్రాత్మకమైన కట్టడాలు కావచ్చు, న్యాచురల్‌గా వచ్చే కొండలు కావచ్చు, గుట్టలు కావచ్చు జలపాతాలు కావచ్చు, మనిషినాగరికత మొదలైనప్పటి నుంచి కూడా ఇక్కడ మనుషులున్నారు, మనిషిపుట్టినప్పుడు కూడా మనిషి ఫలానా అప్పటి నుంచి మనిషి అవతరించిండు, మనుషులు ఇక్కడ ఉన్నారనే చరిత్ర ఉన్నది. అలాంటి గొప్ప చరిత్ర కలిగిన ఈ ప్రాంతంలోని టూరిజం అద్భుతంగా అభివృద్ధి కావాలి కానీ దురదృష్టమేమంటే ఈ ప్రాంతం ఇప్పటివరకు కూడా ప్రపంచ టూరిజం మ్యాప్‌లో ఒక్కటంటే ఒక్కటి కూడా లేదు. జనరల్‌గా విదేశీయులు పర్యటనకు వచ్చినప్పుడు వరల్డ్ టూరిజం మ్యాప్ యాప్ ఓపెన్ చేసి ఈ ప్రాంతంలో చూడాల్సినవి ఏమున్నాయని పరిశీలిస్తారు. మన తెలంగాణలో సుమారు 10, 15 ప్రదేశాలకు గొప్ప చరిత్ర ఉన్నప్పటికీ ప్రపంచ టూరిజం మ్యాప్‌లో చూపించలేదు. ఇప్పుడిప్పుడే పర్యాటక రంగంవైపు దృష్టిపెట్టడం జరిగింది.

గత సంవత్సరం కరోనా మూలంగా చేయలేకపోయినా ఈ సంవత్సరం నిధులు కేటాయించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత టూరిస్టుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. 2019వ సంవత్సరంలో 9 కోట్లా 30 లక్షల మంది టూరిస్టులు మన ప్రాంతాన్ని సందర్శించడం జరిగింది. అంతకు ముందు కేవలం 5 కోట్ల మంది టూరిస్టులు వస్తే 9 కోట్ల వరకు పెరిగింది. విదేశీ పర్యాటకులు కూడా గతంలో దాదాపు 75 వేల మంది వరకు మన రాష్ట్రానికొస్తే తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత దాని సగటు రేటు 3 లక్షలా 23 వేల మందికి పెరిగింది. ఇంత గొప్పగా ఎలా పెరిగిందంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అప్పుడు తెలంగాణ అస్తిత్వం గానీ తెలంగాణకు సంబంధించిన ప్రాముఖ్యత గానీ దేశ విదేశాలలో తెలియడం మూలంగా తెలంగాణ రాష్ట్రానికి వచ్చినవాళ్లకు ఎయిర్‌పోర్టులో గానీ లేదంటే వివిధ మాధ్యమాల ద్వారా తెలియజేసినందుకు అంతమంది రావడం జరిగింది. రామప్ప దేవాలయం యునెస్కో హెరిటేజ్‌గా గుర్తించబడింది. యునెస్కో వరల్డ్ టూరిజం మ్యాప్‌లో ఈ రామప్ప దేవాలయం కూడా ఉన్నది. దీనిని కూడా యునెస్కో నుంచి ఇతర దేశాల నుంచి పర్యాటకులు వచ్చి చూసి వెళ్లడం జరిగింది. కాబట్టి త్వరలోనే దానికి గుర్తింపు వస్తుంది.

హైదరాబాదు పక్కన ఉండే నాగార్జునసాగర్‌లో బుద్ధుడికి మరో పేరైన మరో బుద్ధుడు నాగార్జునుడు. వందలు, వేల సంవత్సరాల క్రితమే నాగార్జునుడు అక్కడ యూనివర్సిటీ పెట్టడం, బౌద్ధ మతాన్ని స్థాపించి అనేక రకాలుగా శిక్షణనివ్వడం వంటి గొప్ప చరిత్ర ఈ ప్రాంతానికున్నది. కానీ నాగార్జున కొండను అంతర్జాతీయ స్థాయిలో ఎప్పుడూ చూపించలేదు. దాదాపు 275 ఎకరాలలో ఒక బౌద్ధ వనాన్ని ఏర్పాటుచేసి ఒక స్పెషల్ ఆఫీసర్‌ను నియమించి బౌద్ధస్తులు ఎక్కెడెక్కడైతే ఉన్నారో వారందరూ ఇక్కడికి రావడానికి, ఒక యూనివర్సిటీ ఏర్పాటు చేసుకోవడానికి అనేక రకాలుగా ఎన్నో కొత్త ప్రతిపాదనలు వస్తున్నాయి. అది ఇంకా ప్రారంభమే కాలేదు. ఆ బుద్ధ వనం ప్రారంభమైన తరువాత ఒక అద్భుతమైన గొప్ప పర్యాటక రంగం నాగార్జున సాగర్ దగ్గర ఏర్పాటు అవుతున్నది. దానిని మొన్ననే ఇనాగ్యురేట్ చేసుకుందామని అనుకున్నాం కానీ ఎలక్షన్ కోడ్ రావడం వలన చేసుకోలేకపోయాము. ఎలక్షన్ అయిన తరువాత ఆసియా ఖండంలోనే అతి పెద్ద బౌద్ధ వనం ప్రాజెక్టును తొందరలోనే పూర్తి చేస్తాము.

ఇదే కాకుండా ఇక్కడ అనేక రకాలుగా కాళేశ్వరం ప్రాజెక్టు తరువాత ఎన్నో రిజర్వాయర్లు వస్తున్నాయి. అది కొండపోచమ్మ సాగర్, మిడ్ మానేరు నుంచి మొదలు పెడితే అనేక రకాలుగా హైదరాబాదు నగరానికి అతి సమీపంలో రెండు మూడు గంటల్లో అక్కడికి వెళ్లడానికి అవసరవయ్యేవి ఉన్నాయి. అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలి, తెలంగాణలోని పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తయితే కర్వెన, ఉద్దండాపూర్, వట్టెం రిజర్వాయర్, ఏదుల రిజర్వాయర్, కోయిల్‌సాగర్, సరళాసాగర్ వంటి అనేక ప్రాంతాలను టూరిజం హబ్‌గా మార్చాలనే ఆలోచనతో చేస్తున్నాము. మన రాష్ట్రంలో భోగత జలపాతం, కుంతాల జలపాతంలతోబాటు ఈదేశంలోనే అతి పెద్ద మూడవ జలపాతమైన ముత్యాలధార గురించి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కూడా తెలియదు. అందుకే మా ప్రభుత్వం ప్రత్యేకమైన దృష్టి పెట్టి టూరిజాన్ని అభివృద్ధి చేసినట్లైతే ఎంప్లాయ్‌మెంట్ జనరేట్ అవుతుంది, డైరెక్టుగా, ఇన్‌డైరెక్టుగా చాలా మందికి ఉపాధి దొరకడమే కాకుండా దేశ, విదేశాలలో కూడా తెలంగాణ రాష్ట్ర ప్రాముఖ్యత కూడా తెలుస్తుందనే ఉద్దేశంతో తెలంగాణలోని ఇలాంటి ప్రాంతాలను కూడా అభివృద్ధి చేస్తున్నాము.

గతంలో దాదాపు రూ.260 కోట్లతో మహబూబ్‌నగర్‌లోని అచ్చంపేట నియోజకవర్గంలోని మన్ననూరు, సోమశిల, సింగవట్నం, మహేశ్వరం, వరంగల్ సర్క్యూట్‌లోని గట్టమ్మ, తాడ్వాయి, లక్నవరం, మల్లూరు, హైదరాబాదులోని కుతుబ్‌షా టూంబ్స్, రేమండ్ టూంబ్స్, హయర్ బక్సీ వంటి చరిత్ర కలిగిన ప్రాంతాలను అభివృద్ధి చేయం జరిగింది.

సమ్మక్క, సారలక్కలకు 2వేల సంవత్సరాల క్రితం నుంచి గొప్ప చరిత్ర ఉన్నది. ప్రపంచంలోనే గొప్ప చరిత్ర ఉండి లక్షల మంది భక్తులు వచ్చే ప్రాంతంలో కూడా కనీసం అక్కడ పర్మినెంట్‌గా ఒక గెస్ట్‌హౌజ్ కడదాం, పర్మినెంట్‌గా ఒక రెస్టారెంట్ ఏర్పాటు చేద్దాం, ఇన్ని లక్షలు, కోట్ల మంది భక్తులు వచ్చేందుకు మంచి సౌకర్యం కల్పించాలనే ఆలోచన గత పాలకులు 70 సంవత్సరాలలో ఎవ్వరూ చేయలేదు. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత మాత్రమే గౌరవ ముఖ్యమంత్రి గారి చొరవతో సమ్మక్క, సారలక్క దగ్గర రానుపోను మధ్యే మార్గంలో కూడా అనేక రకాలుగా భక్తులకు సౌకర్యాలు కల్పించడం జరిగింది. ఇవే కాకుండా తెలంగాణలో భారత దేశానికి ప్రధానమంత్రిగా ఉన్నటువంటి పి.వి.నరసింహ్మారావు గారు పుట్టిన గ్రామం కూడా ఎవరికీ తెలియదు. అది మామూలు గ్రామం కంటే కూడా పూర్తిగా అధ్వాన్నంగా ఉన్న పరిస్థితిని గమనించి మన ముఖ్యమంత్రి గారు వారు మన ప్రాంతం నుంచి ప్రధానమంత్రి అయ్యారు గనుక ఆ ప్రాంతాన్ని కూడా టూరిస్టు హబ్‌గా మార్చాలని ఆదేశించగా ఆ రకంగా చర్యలు చేపట్టడం జరిగింది. ఇంకా అనేక ప్రాంతాలు హైదరాబాదు పక్కన ఉండే ఆలంపూర్‌లోని జోగులాంబ శక్తి పీఠాన్ని కూడా ఈ సంవత్సరం అభివృద్ధి చేయాలని ప్రణాళికలు సిద్ధం చేశాము. ఆ ప్రాంతానికి చెందిన సభ్యులు అబ్రహం గారు కూడా ఆ దేవాలయం అభివృద్ధి గురించి ముఖ్యమంత్రి గారిని కూడా కోరడం జరిగింది. దాని ప్రతిపాదనలను కేంద్రానికి కూడా పంపించడం జరిగింది. త్వరలోనే ఆలంపూర్ దగ్గర ఉండే శక్తిపీఠాన్ని కూడా కచ్చితంగా అభివృద్ధి చేస్తామని తెలియజేస్తున్నాను.

7.20 రా. ప్రతి జిల్లా కేంద్రాల్లో ఒక హరిత హోటల్ కావాలనే ప్రతిపాదన ఉంది. ఆ ప్రతిపాదనలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్స్‌ని కోరడం జరిగింది. ఇప్పటికే కొంతమంది జిల్లా కలెక్టర్స్ వారి ప్రతిపాదనలు పంపించడం జరిగింది. గౌరవ ఆర్థిక మంత్రి వర్యులు వారి జిల్లా కేంద్రమైన సిద్ధిపేటను బ్రహ్మాండమైనటువంటి హోటళ్లు, టూరిజంతో మిని హైదరాబాద్‌గా చేస్తున్నారు. భవిష్యత్తులో మేము కూడా మిగతా అన్ని ప్రాంతాలను అదేవిధంగా చేయాలనేటువంటి ఆలోచనతో ఉన్నాం. ఎందుకంటే ఈ ప్రభుత్వం ఇంకా 15, 20 సంవత్సరాలు సుస్థిరంగా ఉంటుంది. కాబట్టి, అప్పటివరకు అన్ని రకాలుగా చేస్తామని తెలియజేస్తున్నాను.

వికారాబాద్‌లో ఉన్నటువంటి అనంతగిరి హిల్స్ కూడా చూసుకుంటే "లాకోంకి దవా-వికారాబాద్‌కి హవా" అని చెప్పి

ఒక నానుడి ఉంది. నిజాం కాలంలో కూడా ఎవరికైనా టి.బి. వస్తే హైదరాబాద్‌లో ఉండి ఎన్ని సంవత్సరాలు గోళీలు మింగినా తక్కువ అయ్యేది కాదు. కానీ, అనంతగిరిలో ఒక 15 రోజులు ఉండి అవే గోళీలను మింగితే రోగం తక్కువ అయిందని చెప్పి చరిత్రలో ఒక నానుడి ఉంది. కాబట్టి, అక్కడ ఏర్పాట్లు చేయాలని గౌరవ మంత్రివర్యులు శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి, డా. మెతుకు ఆనంద్ మరియు అక్కడి పార్లమెంట్ సభ్యులు కోరగా కొన్ని రోజుల క్రితం అక్కడ పర్యటించడం జరిగింది. అక్కడ దాదాపు 250 ఎకరాల్లో పర్యాటక రంగంగా తీర్చిదిద్దాలని ప్రణాళిక చేస్తున్నాం. కాళేశ్వరం ప్రాజెక్టు వద్ద కూడా రూ.350 కోట్లతో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలని అదేవిధంగా మహబూబ్‌నగర్ జిల్లాలోని కోయిల్‌సాగర్ బ్రహ్మాండమైనటువంటి ప్రాంతం. కోయిల్‌సాగర్‌ను గానీ, సరళాసాగర్‌ను గానీ అలాగే ఎనిమిది వందల సంవత్సరాల చరిత్ర కలిగిన మన్నెంకొండ అనేటువంటి దేవస్థానం ఉంది. "తిరితే తిరుపతి-తీరకపోతే" మన్నెంకొండ అనేటువంటి నానుడి ఉంది. అంత గొప్ప చరిత్రగల బ్రహ్మాండమైనటువంటి ఆ ప్రాంతాన్ని పర్యాటక రంగంగా అభివృద్ధి చేసేట్లుగా ప్రణాళిక చేస్తున్నాం.

గతంలో మహబూబ్‌నగర్ జిల్లాలో ఎక్కడ చూసినా చిన్న పార్కు కూడా ఉండేది కాదు. కానీ, ఈరోజు 2097 ఎకరాల్లో కెసిఆర్ అర్బన్ పార్కుని అభివృద్ధి చేస్తున్నాం. దానిని పర్యటించడానికి ఒకేరోజు దాదాపు 16,700 మంది వచ్చారు. తెలంగాణలో అంత ప్రసిద్ధిగాంచిన ప్రాంతాలున్నాయి. గనుక, భవిష్యత్తులో తెలంగాణలో ఉన్నటువంటి ప్రతి జిల్లాలో అన్ని పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే ఆలోచనతో ఉన్నాం. కోయిల్‌కొండ దగ్గర ఒక గుట్ట ఉంది. మొన్ననే అక్కడ ఒక హోటళ్‌ని ఏర్పాటు చేశాం, అక్కడ కూడా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తాం. గద్వాల, జూరాల ప్రాజెక్ట్ వద్ద కూడా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తున్నాం. గతంలో ఏదైనా పర్యాటక రంగాన్ని సందర్శించాలంటే దుబాయ్, సింగపూర్, మలేషియా లాంటి ప్రాంతాలను సందర్శించాలనే ఆలోచన చేసేవారు. కరోనా లాంటి వ్యాధులు భవిష్యత్తులో ఏమి వస్తాయో తెలియదు. అటువంటప్పుడు ఎక్కడికి వెళ్లలేని పరిస్థితిలో కూడా నాచురల్‌గా ఉన్నటువంటి ఇక్కడి ప్రాంతాల్లోనే పర్యటించి సంతోషంగా గడిపే విధంగా, ఆరోగ్యంగా ఉండేవిధంగా ప్రణాళికలు చేస్తున్నాం.

భవిష్యత్తులో పర్యాటక రంగం ప్రాంతాల్లోని హోటళ్లల్లో ఉన్నటువంటి తమ్సప్, కోకాకోలా లాంటి పానియాలు కాకుండా నాచురల్ వస్తున్నటువంటి నీరా లాంటి పానీయాలు కూడా ఏర్పాటు చేస్తామని మనవి చేస్తున్నాను. తద్వారా మంచి ఆరోగ్యవంతమైన చకినాలు, పాపడాలు, కాల్చిన కూర గానీ మంచి తెలంగాణ ఆహారం, పానీయాలు అందించినట్లు అవుతుందని తెలియజేస్తున్నాను. ప్యారడైజ్ బిర్యాని ఇక్కడినుండి దుబాయ్ లాంటి ప్రాంతాలకు వెళ్తుతుంది. కనుక తెలంగాణ ఆహారానికి భవిష్యత్తులో ప్రాముఖ్యత వచ్చేట్లుగా చేసేందుకు ఆలోచన చేస్తున్నామని తెలియజేస్తున్నాను. తమరు కూడా మమ్మల్ని అప్పుడప్పుడు పండగలకి పిలిచి తెలంగాణ ఆహారాన్ని తినిపెడుతుంటారు. గౌరవ ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో వంద శాతం పూర్వ వైభవం తీసుకువచ్చి ప్రపంచానికే తెలంగాణ ఏమిటనేది నిరూపిస్తాం.

తెలంగాణలో ఉన్నటువంటి కల్చర్ గొప్ప కల్చర్ అధ్యక్షా. అద్భుతమైనటువంటి గొప్ప కల్చర్‌ను మనం చూశాం. సినిమాల్లో యాస, భాష మాట్లాడటం చూసి అవమానపడేటట్లు చేయడం. మన బతుకమ్మ పండుగలని గానీ, పీరిల పండగను గానీ, మిగతా ఏ పండుగలను కూడా ఎక్కడా గొప్పగా చిత్రీకరించలేదు. గతంలో బతుకమ్మ పండుగ ఎంతో నిర్లక్ష్యానికి గురైంది. అలాగే, ఈ ప్రాంతంలో పుట్టినటువంటి చాలామంది మహానుభావులను ఎక్కడా కూడా కీర్తించలేదు. జాతి గురించి ప్రాణాలర్పించిన వారు ఎంతోమంది ఉన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న కావచ్చు, చాకలి ఐలమ్మ కావచ్చు, సురవరం ప్రతాపరెడ్డి గారు కావచ్చు, ఎంతోమంది మహానుభావులు, కవులు నిర్లక్ష్యానికి గురైన పరిస్థితులు మనం చూశాం. కానీ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మళ్లీ పూర్వ వైభవం తీసుకువచ్చి ఎంతోమందిని మనం గౌరవించి సత్కరించుకోవడం మనం చూస్తున్నాం.

సకల కళలకు నిలయమైనటువంటి ఈ తెలంగాణ గుస్సాడి, లంబాడి, కొమ్ముకోయకు సంబంధించిన ఎంతోమంది కళాకారులు, వారి నృత్యాలు చూస్తున్నాం. కాకతీయుల కాలంలో కూడా అనేక రకాల నృత్యాలు ఉండేటివి. అలాంటివి పేరిణి నృత్యం గానీ, కతక్ గానీ, ఒగ్గుడోలు గానీ, చిందు యక్షగానం గానీ, డప్పులు గానీ వీటన్నింటిని మామూలుగా ఛీప్‌గా చూసేవారు. కానీ, ఈరోజు వారందరినీ ఎంతో గౌరవించుకోవడం జరుగుతోంది. అలాగే తెలుగు మహాసభలు నిర్వహించి మన భాషను గొప్పగా ప్రపంచానికే చాటినటువంటి ఘనత మన గౌరవ ముఖ్యమంత్రి గారిదని తెలియజేస్తున్నాను. ఇవే కాకుండా ఇంకా అనేక రకాలైన సంగీత నాటక అకాడమీలు, సాంస్కృతిక శాఖను ఏర్పాటు చేసి అందులో దాదాపు 500 మందికి పైగా కళాకారులకు ఉద్యోగాలు ఇచ్చి గొప్పగా చేస్తున్నటువంటి పరిస్థితి మనం చూస్తున్నాం. గొప్ప, గొప్ప ఆడిటోరియంలు ఏర్పాటు చేసుకోవడం గజ్వేల్‌లో గానీ, వరంగల్‌లో గానీ అదేవిధంగా డా.సి. నారాయణ రెడ్డి గారి పేరు మీద హైదరాబాద్‌లో గానీ, మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో గానీ ఆడిటోరియమ్స్ ఏర్పాటు చేస్తున్నాం.

భవిష్యత్తులో అన్ని జిల్లా కేంద్రాల్లో మంచి ఆడిటోరియమ్స్ ఏర్పాటు చేయాలనే ఆలోచన గౌరవ ముఖ్యమంత్రి గారికి ఉంది. గతంలో ఎంతోమంది వైతాళికుల జయంతి చేయలేదు. జయంతులు గానీ, వర్ధంతులు గానీ చేయాలంటే రవీంద్రభారతి ఆడిటోరియాన్ని మన ప్రాంతాల వారికి ఇవ్వకుండేది. అలా ఎంతో అవమానాలకు గురైనటువంటి పరిస్థితి. భక్తరామదాసు ఈ గడ్డమీద పుట్టినటువంటి వ్యక్తి. చిట్యాల ఐలమ్మ గారు, సర్దార్ సర్వాయి పాపన్న గారు, ఈశ్వరీ భాయి గారు, భాగ్యరెడ్డి వర్మ గారు, వెంకట సుబ్బారావు గారు, దేవులపల్లి రామానుజ గారు, జయరాజు గారు, వట్టికోట అల్వార్ స్వామి గారు, సురవరం ప్రతాప్‌రెడ్డి గారు, ఇలా మన గడ్డమీద పుట్టినటువంటి ఎంతో మంది మహానుభావులను మన దగ్గర గౌరవంగా సత్కరించలేదు. కానీ, ఈరోజు జయంతి, వర్ధంతి ఉత్సవాలను చేయడం. వారి పేరుమీద అవార్డులను, నగదు ప్రోత్సాహకాలను ఇవ్వడం జరుగుతోంది. నిజంగా వారికి గనుక ఆత్మ అనేది గనుక ఉంటే, వారు గొప్పగా గర్వ పడేటట్లు ఈరోజు మనం చేస్తున్నాం.

సురవరం ప్రతాప్‌రెడ్డి గారి 125వ జయంతిని అన్ని జిల్లా కేంద్రాల్లో గొప్పగా ఏర్పాటు చేస్తున్నాం. వారి పేరు మీద షార్ట్ ఫిలింస్ తీయమని పోటీలు పెడుతున్నాం. ఇట్లా గొప్ప, గొప్పగా మన ప్రాంతంలోని బిడ్డలను గొప్పగా గౌరవించుకోవడానికి ఎన్నో గొప్ప, గొప్ప కార్యక్రమాలు మనం చేస్తున్నాం. తెలంగాణలో భోనాల పండుగ చాలా గొప్పగా నిర్వహించుకుంటాం. కానీ, గతంలో భోనాల పండుగ ఎక్కడ ఉండేది? మీరు కూడా మమ్మల్ని, గౌరవ ముఖ్యమంత్రి గారిని పిలిచి భోనాల పండుగను ఎంతో గొప్పగా చేస్తారు. తెలంగాణ రాకముందు భోనాల పండుగను ఎలా నిర్వహించేవారు? ఇప్పుడు ఎలా నిర్వహిస్తున్నారు? గతంలో భోనాల పండుగ రోజును ప్రభుత్వం కనీసం సెలవు దినంగా కూడా ప్రకటించేది కాదు.

పుష్కరాల కొరకు నీళ్లు ఇక్కడినుండే పారుకొంటూ పోతాయి. కానీ, కృష్ణా పుష్కరాలైనా అక్కడనే, గోదావరి పుష్కరాలైనా అక్కడనే జరుపుకొనేవారు. మనవాళ్లు కూడా అక్కడి ప్రాంతాలకే వెళ్లి స్నానాలు చేసి వస్తుండేడివారు. కానీ, ఈరోజు తెలంగాణ వచ్చిన తరువాత పుష్కరాలైనా, యజ్ఞాలైనా ఎంతో గొప్ప సంస్కృతిని ప్రపంచానికి చాటి చెప్పేట్లు గౌరవ ముఖ్యమంత్రి గారు చేస్తున్నారు. యాదాద్రి లాంటి దేవాలయాన్ని ఈ దేశంలో ఎవరు నిర్మించలేదు. దాదాపు వెయ్యి కోట్లకు పైగా నిధులు ఖర్చు చేసి గొప్ప దేవాలయాన్ని నిర్మిస్తున్నాం. కానీ, దానిని అడ్డం పెట్టుకొని ఎప్పుడూ ఓట్లు అడగలేదు. మతాలను, దేవాలయాలను అడ్డం పెట్టుకొని ఎప్పుడూ ఓట్లు అడగలేదు. ఈరోజు బాధ్యతగల సెక్యులర్ ప్రభుత్వంగా అన్ని మతాలను, కులాలను, అందరినీ కలుపుకొంటూ మా ప్రభుత్వం ముందుకు పోతుంది. అలాగే ఏడుపాయల జాతర గానీ, నాగోబా జాతర గానీ, కుర్మబ్బి జాతర కావచ్చు, మన్నెంకొండ జాతర కావచ్చు, కందూరు

జాతర కావచ్చు, వేములవాడ జాతర కావచ్చు, ఇట్లా ఎన్నో గొప్ప, గొప్ప సాంప్రదాయ జాతర్లు ఎక్కడెక్కడైతే ఉన్నాయో వాటన్నింటినీ కొనసాగిస్తూ గొప్ప చరిత్రను ముందుకు తీసుకుపోతున్న సంగతి మీద్వారా రాష్ట్ర ప్రజానీకానికి తెలియజేస్తున్నాను.

7.30 రా. వెయ్యి కోట్ల రూపాయలు వెచ్చించి యాదాద్రి దేవాలయాన్ని బ్రహ్మాండంగా, అద్భుతమైన రీతిలో నిర్మాణం జరుపుతున్నాము. కాని దాన్ని అడ్డం పెట్టుకుని మేము ఎప్పుడూ ఓట్లు అడగలేదు. కులాలను, మతాలను లేదా దేవాలయాలను అడ్డం పెట్టుకుని మా పార్టీ ఎప్పుడూ ప్రజలను ఓట్లు అడిగిన సందర్భం లేదు. ఒక సెక్యులర్ గవర్నమెంటుగా, మేము బాధ్యతతో అన్ని వర్గాలను, అన్ని మతాలను, ప్రజలందరినీ కలుపుకుని ముందుకు పోతున్నామని మనవి చేసుకుంటున్నాను. అలాగే ఏడుపాయల జాతరకావచ్చు, నాగోబా కావచ్చు, మన్నెంకొండ జాతర కావచ్చు వేములవాడ జాతర కావచ్చు ఎన్నో గొప్ప సాంప్రదాయాలను కొనసాగిస్తూ, చరిత్రను కాపాడుకుంటూ వస్తున్నామని మనవి చేసుకుంటున్నాను.

హైదరాబాద్‌లో ఉన్నటువంటి గంగా,జమునా తెహజీబ్ సాంప్రదాయాన్ని కాపాడుకుంటున్నాము. ఇక్కడ తమిళులు, మళయాళిలు, కన్నడిగులు కావచ్చు లేదా బెంగాలీలు కావచ్చు, అన్ని ప్రాంతాల ప్రజల మనోభావాలు ఎక్కడా దెబ్బతినకుండా ముందుకు వెళుతున్నాము. మేము ఇంత గొప్పగా ముందుకు వెళుతుంటే, కొంతమంది వారి పాలనలో ఏమీ చేయలేదు. వాళ్లు బతకమ్మకి సెలవు ఇవ్వలేదు. బోనాల పండగకి సెలవు ఇవ్వలేదు. అధికారంలో ఉన్నప్పుడు గొప్పగొప్ప వైతాళికుల ఉత్సవాలు ఎందుకు చేయలేదు అని వారిని ఎవరూ అడగలేదు. కాని ఈరోజు వాటన్నిటిని చేస్తున్నటువంటి ప్రభుత్వాన్ని, చేస్తున్నటువంటి నాయకుడిని శభాష్ అని మెచ్చుకోకపోయినా, కనీసం విమర్శ చేయకుంటే బాగుండేది. కాని ఈ రోజు ఏమీ జరగలేదు అన్నట్లు, వారి కాలంలోనే అంతా గొప్పగా జరిగినట్లు మాట్లాడుకోవడం చాలా బాధాకరం.

కొందరు గౌరవ సభ్యులు కటమోషన్స్ ఇవ్వడం జరిగింది. రవి శంకర్ గారు బొమ్మలమ్మ గుట్ట దగ్గర అభివృద్ధి చేయాలని చెప్పారు. కచ్చితంగా వారు కోరినట్లు చర్య తీసుకుంటాము. ఇప్పటికే అక్కడ మా శాఖ ఆధ్వర్యంలో పనులు జరుగుతున్నాయి. ఇప్పటికే కొన్ని సౌకర్యాలు కల్పించడం జరిగింది. అలాగే వృద్ధాప్య పింఛన్లు మరికొన్ని అంశాల గురించి సభ్యులు సండ్ర వెంకట వీరయ్య గారు అడగడం జరిగింది. ఆల్‌రెడీ మేము పింఛన్లు ఇస్తున్నాము. ఎవరన్నా మిగిలిపోయి ఉంటే అది కూడా చేస్తామని తెలియజేసుకుంటున్నాను. పర్యాటకరంగంలో ఉన్నటువంటి కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మనెంట్ చేయడం పైన కొన్ని కోర్టు అభ్యంతరాలు ఉండడం వలన, ముఖ్యమంత్రిగారికి చేయాలని ఉన్నప్పటికీ, చేయలేకపోయినప్పటికీ, వారిని ఎక్కడా కూడా తీసివేయలేదు. గవర్నమెంటు ఉద్యోగులతో సమానంగా వారికి కూడా జీతభత్యాలు పెంచాలని చెప్పారు. భారతదేశంలో ఎక్కడ పిఆర్‌సి ప్రకటించినా పర్మనెంటు ఉద్యోగులకే వర్తించే విధంగా ఉంటుంది. కాని మన రాష్ట్రంలో మాత్రం వారితో పాటు సమానంగా, ఔట్‌సోర్సింగ్ మరియు కాంట్రాక్టు ఉద్యోగులకు కూడా పెంచాలని మొన్ననే ముఖ్యమంత్రిగారు శాసనసభలో ప్రకటించడం జరిగింది. వాళ్లకు ఉద్యోగ భద్రత కల్పించడమే కాదు, అవకాశం వస్తే వారిని పర్మనెంటు చేయడానికి అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. అలాగే కల్లూరులో స్టేడియం కావాలని సండ్ర వెంకట వీరయ్యగారు అడగడం జరిగింది. అది పరిశీలనలో ఉంది. తప్పకుండా దానిని ఏర్పాటు చేస్తాం.

బలాల గారు కూడా క్రీడలకు అందిస్తున్న ప్రోత్సాహం గురించి అడిగారు. గచ్చిబౌలి స్టేడియంలో, ఎల్.బి. స్టేడియంలో, యూసఫ్‌గుడా కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో, జింఖానా గ్రౌండ్స్, సరూర్‌నగర్ వాటర్ స్పోర్ట్స్, హకీంపేట వంటి చోట్ల క్రీడలను ప్రోత్సహించడం జరుగుతున్నది. ప్రభుత్వం ఈ దిశగా యువతీయువకులకు ఎంతో ప్రోత్సాహాన్ని అందిస్తూ, అనువైన వాతావరణాన్ని

కల్పిస్తున్నది. నూటికి నూరు శాతం ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందని తెలియజేసుకుంటున్నాను.

శ్రీధర్‌బాబు గారు మినీ స్టేడియంల నిర్మాణం గురించి అడిగారు. ప్రతి నియోజకవర్గంలో తప్పకుండా వాటిని ఏర్పాటు చేస్తామని తెలియజేసుకుంటున్నాను. వారి పాలనలో కట్టలేదు కాని, మేము ఇప్పుడు గ్యారంటిగా కడతాము. క్రికెట్ గురించి, ఐపిఎల్ మ్యాచ్ గురించి గౌరవ సభ్యులు శ్రీధర్‌బాబుగారు, విక్రమార్కగారు అడగడం జరిగింది. ఐపిఎల్ మ్యాచ్ అనేది బిసిసిఐ వాళ్ల పరిధిలో ఉంటుంది. క్రికెట్ స్టేడియం కొరకు ఇచ్చిన స్థలం ప్యూర్‌లీ గవర్నమెంటు భూమి. దానిని వారికి లీజ్‌కి ఇవ్వడం జరిగింది. ఆ విషయం గురించి మొన్ననే విజయానంద్‌గారు, అజరుద్దీన్‌గారు కూడా వచ్చి, మాట్లాడిపోవడం జరిగింది. త్వరలోనే ఉప్పల్ స్టేడియం సందర్శించి, క్రికెట్ పైన దృష్టిపెట్టి, ప్రతి జిల్లా కేంద్రంలోనూ క్రికెట్ స్టేడియం ఏర్పాటుచేసి, ఈ క్రీడను కూడా ప్రోత్సహిస్తామని తెలియజేసుకుంటున్నాను. ప్రతి సంవత్సరం సి.ఎం. కప్పుని కూడా ఏర్పాటు చేసి, ప్రతిభ ఉన్న క్రీడాకారులను ప్రోత్సహిస్తామని మనవి చేసుకుంటున్నాను. గతంలో పైరవీలతో సెలక్షన్ జరిగేది. కాని నేడు పైరవీలకు తావు లేకుండా, నిజమైన క్రీడాకారులను క్రికెట్‌కి సెలక్షన్ చేసే విధంగా ప్రభుత్వం చర్య తీసుకుంటుంది. ఎందుకంటే ఆ భూమి తెలంగాణ సొత్తు కనుక, వారితో మాట్లాడి క్రికెట్‌ను పటిష్టం చేస్తాము. విజయానంద్‌గారు, మిగతా క్రీడాకారులు కూడా ఈ విషయంలో ముందుకు రావడం సంతోషకరంగా నేను భావిస్తున్నాను. గ్రామీణ క్రీడాకారులను కూడా తీర్చిదిద్దుతాము. ప్రతి జిల్లా కేంద్రంలో కూడా హాకీ, టెన్నిస్, బ్యాట్‌మింటన్ వంటి శిక్షణా కేంద్రాలు ఉన్నాయి. వారిని ప్రోత్సహించడానికి అకాడమీలు కూడా ఏర్పాటు చేస్తాము.

రాబోయే రోజుల్లో సిఎస్ఆర్ ఫండ్స్‌తో పారిశ్రామిక వేత్తలు, ఐ.టి. సంస్థలతో ఒకసమావేశం ఏర్పాటు చేసి, ఒక్కొక్క సంస్థకి ఒక్కొక్క అకాడమీని ఇచ్చి, దాన్ని డెవలప్ చేసే విధంగా ప్లాన్ ఆఫ్ యాక్షన్ మేము తయారు చేస్తున్నాము. భవిష్యత్తులో మంచి క్రీడా పాలసీని తీసుకువచ్చి, పూర్తి స్థాయిలో క్రీడలను అభివృద్ధి చేస్తాము. బోటింగ్‌ని ఎక్కడా కూడా ప్రైవేటుపరం చేయడం లేదు. వందశాతం టూరిజం శాఖద్వారానే అవి నిర్వహింపబడుతున్నాయి. హుస్సేన్‌సాగర్ కొరకు మొన్ననే రెండు కొత్త బోట్లు క్రూజర్‌లు తెచ్చాము. అదే విధంగా సోమశిల టు నాగార్జున సాగర్, నాగార్జున సాగర్ టు శ్రీశైలం బోటింగ్ ఏర్పాటు చేశాము. మిడ్ మానేర్‌లో కూడా బోట్ సిద్ధంగా ఉంది. త్వరలోనే ప్రారంభించబోతున్నాము. ప్రతి చోట బోటింగ్‌కాని, రెస్టారెంట్లుకాని టూరిజం శాఖ ద్వారానే నిర్వహించబడతాయి. రిమోట్ ప్లేసుల్లో, మేము చేయలేని ప్రాంతాల్లో ప్రైవేట్‌వారికి ఇచ్చినట్లయితే ఇంకా డెవలప్ చేస్తారనే ఉద్దేశంతో రెండు,మూడు చోట్ల ఇచ్చినప్పటికీ, కచ్చితంగా అవి కూడా మా ఆధీనంలోనే ఉంటాయి. రిమోట్ ప్లేసుల్లో రెండు,మూడు చోట్ల తప్ప, మిగతావి అన్ని కూడా ప్రభుత్వ నిర్వహణలోనే నడుస్తాయని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అలాగే ప్రాచీన కట్టడాల వంటి వాటిని మేము తప్పకుండా పరిరక్షిస్తాము. హెరిటేజ్ క్రింద ఉన్నటువంటి అనేక కట్టడాలు మా ఆధీనంలో ఉన్నటువంటి వాటిని కాపాడుకుంటాము. ఇండియన్ గవర్నమెంటు వారి ఆధీనంలో ఉన్న చోట్ల వారి అనుమతి తీసుకుని, వాటిని కూడా అభివృద్ధి చేయాలని ప్రయత్నిస్తున్నాము. అలంపూర్ జోగులాంబ హెరిటేజ్ స్ట్రక్చర్ విషయంలో కూడా మేము పర్మిషన్ తీసుకున్నాము. గోల్కొండ ప్రాంతంలో కూడా కొంతవరకు పర్మిషన్ తీసుకుని, డెవలప్ చేసుకోవడం జరిగింది. చార్మినార్ ప్రాంతాన్ని కూడా డెవలప్ చేయడానికి ముఖ్యమంత్రి గారు ప్రయత్నం చేస్తున్నారు. పురాతన కట్టడాలు, మన చరిత్రను, మన సంపదను, మన సాంప్రదాయాన్ని కాపాడుకోవడానికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది. కచ్చితంగా వాటిని సంరక్షించుకుంటాము. ఇందులో ఎలాంటి సందేహం అవసరం లేదని తెలియజేస్తూ, దయచేసి గౌరవ సభ్యులు ఇచ్చినటువంటి కట్‌మోషన్స్‌ని ఉపసంహరించుకుని, పద్దుని ఆమోదించవలసిందిగా తమరి ద్వారా వారిని కోరుతున్నాను.

MR. DEPUTY CHAIRMAN:- I request the Minister for Medical and Health to give reply for the Demand for Grants, Medical & Health.

శ్రీ ఈటల రాజేందర్ (హుజూరాబాద్):- అధ్యక్షా, గౌరవ సభ్యులు భల్లాలగారు, సండ్ర వెంకటవీరయ్యగారు, సతీష్‌కుమార్‌గారు, రఘునందన్‌గారు, డా. సంజయ్‌గారు, రవిశంకర్‌గారు, సైదిరెడ్డిగారు, శ్రీగణేష్‌గుప్తాగారు మరియు శ్రీధర్‌బాబుగారు మాట్లాడడం జరిగింది. అందరు సభ్యులు కూడా కొన్ని కామన్ ఇష్యూస్ ప్రస్తావించడం జరిగింది. అందులో ఒకటి ఆసుపత్రుల్లో డాక్టర్లుగాని, నర్సింగ్ స్టాఫ్‌గాని, పారా మెడికల్ స్టాఫ్ ఎక్కడెక్కడైతే ఖాళీలు ఉన్నాయో వాటిని వెంటనే భర్తీ చేయమని కొరడం జరిగింది. ఆ ప్రక్రియను మా లక్ష్మారెడ్డిగారు గత ఐదు సంవత్సరాలుగా చాలా గొప్పగా నిర్వహించి, నాకు ఆ బాధ్యతను అప్పచెబితే నేను దానిని కొనసాగిస్తున్నాను. తప్పకుండా ఆసుపత్రుల్లో ఎక్కడెక్కడైతే ఖాళీలు ఉన్నాయో వాటిని ప్రతి మూడు నెలలకో, ఆరు నెలలకో ఒకసారి రిక్రూట్‌మెంటు చేసుకుని, భర్తీ చేయాలని నిర్ణయం తీసుకున్నాము. గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా నియామకం చేసుకోవడం కొరకు మాకు రిక్రూట్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేశారు కాబట్టి నియామకాలు త్వరలోనే చేస్తామని తెలియజేసుకుంటున్నాను.

రెండవ అతి ముఖ్యమైన అంశం ఏమిటంటే పిహెచ్‌సి స్థాయిలో, సిహెచ్‌సి స్థాయిలో మరియు హండ్రెడ్ బెడెడ్ ఆసుపత్రిలో ఇలా ఏ స్థాయిలో, ఏ రిక్రూట్‌మెంట్ ఉండాలి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఏమి ఉండాలి అనేది ఆ ఆసుపత్రి యొక్క స్థాయిని బట్టి, అవసరాన్ని బట్టి జరుగుతుంది. గత సంవత్సరం నుండి కోవిడ్ వల్ల చేయలేకపోయాముగాని, ఇప్పటికే గౌరవ ముఖ్యమంత్రిగారు సభలో చెప్పి ఉన్నారు. కరోనా వచ్చిన తరువాత మనకు పరిస్థితి అర్థమయింది కాబట్టి ఇప్పటికైనా మనం మేలుకోవాలి, డబ్బులకు వెనుకాడకుండా మనం డెవలప్ చేసుకోవాలని వారు చెప్పడం జరిగింది కాబట్టి నియామకాల విషయంలో వెంటనే చర్యలు తీసుకుంటామని మనవి చేసుకుంటున్నాను. కొన్ని ఆసుపత్రులకు భవనాలు కట్టారు కాని, వాటిని అప్‌గ్రేడ్ చేయడంతోపాటు, స్టాఫ్ శాంక్షన్ కానివి మొత్తం 54 ఆసుపత్రులు ఉన్నాయి. అటువంటి చోట్ల నియామకాలు త్వరలో పూర్తి చేస్తామని మనవి చేసుకుంటున్నాను. నిమ్స్‌గాని, గాంధీ ఆసుపత్రిగాని ఇతర ఆసుపత్రులుగాని పూర్తి స్థాయిలో ప్రజలకు సేవలను అందిస్తున్నాయి.

7.40 రా. జనరల్‌గా ఈ మధ్య కాలంలో జరుగుతున్న యాక్సిడెంట్ కేసులు గతంలో మాదిరిగా కాలు ఇరిగో, చేయి ఇరిగో కాకుండా చాలా సీరియస్ కండిషన్‌లో ఆసుపత్రికి వస్తున్నాయి. ప్రైవేటు ఆసుపత్రుల్లో రూ.20 లక్షల నుండి రూ.30 లక్షలు ఖర్చు పెడితే గానీ, నయం అయ్యే పరిస్థితులు లేవు. ఒక్కొక్కసారి మనిషినే పోగొట్టుకునే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కొంత మంది ప్రైవేటు ఆసుపత్రుల్లో చేరి అప్పులపాలు అయి మనిషిని దక్కించుకుని ఏడ్చుకుంటూ వెళ్లే పరిస్థితులు ఉంటే, కొంత మంది మనిషిని కూడా పోగొట్టుకుని వెళ్లే పరిస్థితులు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మంజూరైన మహబూబ్‌నగర్, నల్గొండ, సిద్దిపేట, సూర్యాపేట ప్రాంతాల్లో నాలుగు మెడికల్ కళాశాలలు, పాత ఐదు మెడికల్ కళాశాలలు, ఇవన్నీ స్పెషల్ కేర్ ఆసుపత్రులు. గాంధీ, ఉస్మానియా ఆసుపత్రుల్లో ఏ సౌకర్యాలను అందిస్తున్నామో ఈ తొమ్మిది మెడికల్ కళాశాలలకు అనుబంధంగా ఉన్న ఆసుపత్రులలో కూడా అలాంటి సౌకర్యాలే ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దాని వలన ఎక్కడో ఆదిలాబాదులో ఉన్న రోగి ఉస్మానియా ఆసుపత్రికి, గాంధీ ఆసుపత్రికి వచ్చే ఆస్కారం లేకుండా ఎక్కడికక్కడ డిసెంట్రలైజేషన్ చేయాలని గౌరవ ముఖ్యమంత్రిగారు ఆదేశాలు ఇచ్చారు. తప్పకుండా ఆ విధంగా చేస్తాము.

బాధాకరమైన విషయం ఏమిటంటే, పిహెచ్‌సి స్థాయిలో ఉన్న ఆసుపత్రి నుండి కూడా ఒక్కొక్కసారి నిమ్స్, ఉస్మానియా ఆసుపత్రికి రెఫర్ పేషెంట్‌గా వస్తున్నారు. కాబట్టి, ఒక ప్లాన్ ప్రకారం ఏ పేషెంట్ ఏ స్థాయిలో ఏ ఆసుపత్రికి వెళ్లాలనే అంశాన్ని పరిశీలిస్తున్నాము. పిహెచ్‌సికి వెళ్లకుండా నేరుగా

జిల్లా ఆసుపత్రికి వచ్చే పద్ధతి గానీ, జిల్లా ఆసుపత్రి రిఫర్ చేయకుండా వేరే ఆసుపత్రికి వచ్చే ఆస్కారం లేకుండా ఎక్కడికక్కడ వికేంద్రీకరించడం కోసం ఆలోచన చేస్తుంది. అనేక సంవత్సరాలుగా కొనసాగుతున్న మాతా శిశు సంక్షేమ ఆసుపత్రులు కేసీఆర్ కిట్ వచ్చిన తరువాత 30 శాతంగా ఉన్న డెలివరీలు నేడు 50 శాతంగా ఉన్నాయి. భారతదేశం మొత్తంలో ఇన్స్‌టిట్యూషనల్ డెలివరీలన్నీ 97 శాతంతో అగ్రగామిగా నిలిచిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం.

మాతా శిశు సంక్షేమ ఆసుపత్రుల్లో ఇంకా పడకలు, సిబ్బందిని, సదుపాయాలను పెంచడం కోసం, సిజేరియన్ ఆపరేషన్లు లేకుండా, ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి మళ్లీ డెలివరీలు చేసుకునే పద్ధతి లేకుండా ఉండడం కోసం సంవత్సరానికి ఆరు లక్షల డెలివరీల కోసం నమోదు అయితే, ఇప్పటి వరకు రెండున్నర లక్షల డెలివరీలు జరుగుతున్నాయి. ఈ డెలివరీలను 60 నుండి 70 శాతానికి తీసుకెళ్లే ప్రయత్నం తప్పకుండా చేస్తాము. మాతా శిశు సంక్షేమ ఆసుపత్రులను బలోపేతం చేసే ప్రయత్నం చేస్తామని గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. 7 నెలలకు, 8 నెలలకు ఇమ్మెచ్యూర్ డెలివరీలు జరిగినప్పుడు ఫోటో తెరఫి ట్రీట్‌మెంటు అవసరం ఉంటుంది. ఆ ట్రీట్‌మెంటుకు లక్షల రూపాయలు ఖర్చు అవుతుంది. కాబట్టి, ఎస్ఎమ్‌సియులలో ఎంత మంది పిల్లలు ఈ విధంగా పుట్టే ఆస్కారం ఉందో లెక్కలు కట్టి, అటువంటి పిల్లలకు ఫోటో తెరఫి ట్రీట్‌మెంటు కల్పించే ప్రయత్నం చేస్తున్నాం. నీలోఫర్ వంటి ఆసుపత్రుల్లో ఈ విధమైన ట్రీట్‌మెంటు జరుగుతున్నప్పటికీ ఇంకా ఎక్కువ మొత్తంలో అన్ని ఆసుపత్రుల్లో కూడా ఈ సౌకర్యాన్ని అందించే ప్రయత్నం చేస్తున్నాము.

ఇప్పటికీ 46 డయాలసిస్ సెంటర్లు పని చేస్తున్నాయి. ఈ మధ్య కాలంలో డయాలసిస్ చేసుకునే పేషెంట్లు విపరీతంగా పెరుగుతున్నారు. కాబట్టి, గౌరవ సభ్యులు చేసిన సూచనల మేరకు 10 నుండి 15 కొత్త సెంటర్లను ఏర్పాటు చేసుకోవడం గాని, ఉన్న సెంటర్లలో మిషన్లను పెంచుకుని పేషెంట్లు వీక్షించే విధంగా లేకుండా ఉండడం కోసం తప్పకుండా ప్రయత్నం చేస్తాము. ఈ మధ్య కాలంలో క్యాన్సర్ పేషెంట్లు ఎక్కువగా పెరుగుతున్నారు. రీజనల్ క్యాన్సర్ సెంటర్ల కోసం ప్లాన్ చేశాము. కొంత మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం కూడా ఇస్తామని చెప్పింది కాబట్టి, ఎమ్ఎన్‌జె క్యాన్సర్ ఆసుపత్రికి లోడ్ తగ్గించడం కోసం మిగతా ఆసుపత్రుల్లో కూడా నాలుగు సెంటర్ల కోసం ప్రయత్నం చేస్తున్నాము. నిమ్స్ ఆస్పుత్రిలో గానీ, ఎమ్ఎన్‌జె క్యాన్సర్ ఆసుపత్రిలో గానీ స్కాన్ మిషన్లను ఏర్పాటు చేయడంతోబాటు, బోన్ మారో ట్రాన్స్‌ప్లాంటేషన్ కోసం కూడా ప్రయత్నం చేస్తున్నాము. భారత దేశంలోనే లేటెస్ట్ సెంటర్‌ను నిమ్స్‌లో మొన్ననే మేము ప్రారంభం చేశాము.

మానవ సంపద క్వాలిటేటివ్‌గా ఉండాలని గౌరవ ముఖ్యమంత్రిగారు ఎప్పుడూ చెప్తూ ఉంటారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పంచాయతీరాజ్, రూరల్ డెవలప్‌మెంటు, తాగునీటి సమస్య వీటన్నింటినీ మెరుగుపరచడం జరుగుతున్నది. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి వలన పల్లెలు, పట్టణాలు ఏ విధంగా ఉన్నాయనేది మనం చూస్తున్నాము. గ్రామీణ ప్రాంతాల్లో నీటి సమస్య వలన వచ్చే ఇబ్బందులను మనం చూస్తున్నాం. కాబట్టి, తెలంగాణ ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం ద్వారా ముందు చూపుతో అనేక రెవల్యూషనరీ చర్యలు తీసుకుంటున్నది. దాని ప్రభావం మనకు ఈరోజు కనపడుతున్నది. మానవ అభివృద్ధికి కొన్ని సూచికలు ఉంటాయి. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం గుర్తిస్తుంది. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన నాటికి ప్రతి లక్ష మంది మహిళల డెలివరీలు జరిగితే 92 మంది చనిపోయేవారు. కానీ, గత ఏడు సంవత్సరాల్లో ఆ సంఖ్యను 63కి తేగలిగాము.

భారత దేశ సగటు లక్ష మహిళలకు 113 మంది చనిపోతే తెలంగాణ రాష్ట్రంలో మాత్రం 63 మంది మాత్రమే చనిపోతున్నారు. ఐఎమ్ఆర్ విషయంలో ప్రతి వెయ్యి మంది పిల్లలకు 39 మంది పిల్లలు చనిపోతే, అది ఈరోజు 26.4గా ఉంది. ఐదు సంవత్సరాలలోపు పిల్లలు 41 మంది చనిపోయేవారు. ఈరోజు 30కి తగ్గింది. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల విషయంలో దేశ సగటు 2.2 ఉంటే,

తెలంగాణ రాష్ట్ర సగటు 1.18గా ఉంది. వ్యాక్సినేషన్ ప్రోగ్రామ్‌లో దేశ సగటు 79 శాతంగా ఉంటే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 96 శాతంతో ప్రభుత్వం మొదటి భాగంలో నిలిచింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు గానీ, సహజ డెలివరీలు గానీ బ్రహ్మాండంగా జరుగుతున్నాయి.

కోవిడ్-19 మహమ్మారి వచ్చి సంవత్సర కాలం దాటిపోయింది. ఈ విషయంలో ఎకనమిక్ సర్వే రిపోర్టులో మొత్తం దేశంలో 29 రాష్ట్రాలు ఉంటే, అందులో కోవిడ్-19 మహమ్మారిని గొప్పగా నియంత్రించిన రాష్ట్రాల జాబితాలో 3 ఉంటే, అందులో తెలంగాణ రాష్ట్రం ఉందని తెలియజేస్తున్నాను. 108, 102, 104 వాహనాలకు సంబంధించి ఎక్కడెక్కడైతే గౌరవ సభ్యులు రెప్రజెంట్ చేశారో అక్కడ గౌరవ ముఖ్యమంత్రి గారే ప్రజల జేబు నుండి పైసా ఖర్చు కాకుండా నాణ్యమైన సేవలు అందించే విధంగా బడ్జెట్ కేటాయించారు. గత సంవత్సరమంతా మన బడ్జెట్ కోవిడ్-19 చుట్టూ తిరిగింది. కరోనా మహమ్మారి వచ్చి సంవత్సర కాలం దాటిపోయింది. కానీ, ఈరోజు సెకండ్ వేవ్ రూపంలో మళ్లీ వస్తున్నది. మన చుట్టుపక్కల రాష్ట్రాల్లో బాగా విస్తరిస్తున్నది.

మన రాష్ట్రంలో కూడా విస్తరించే అస్కారం ఉంది. మనది కాస్మోపాలిటన్ సిటీ కాబట్టి, ప్రతినిత్యం హైదరాబాదు నగరానికి లక్షల మంది జనం రాకపోకలు ఉంటాయి. అందులో షోలాపూర్, నాగ్‌పూర్, బొంబాయి, పూణే వంటి ప్రాంతాల నుండి మన రాష్ట్రానికి చాలా మంది వస్తారు. మహారాష్ట్రకు మనకు అటువంటి అవినాభావ సంబంధం ఉంది. మన రాష్ట్రప్రజలు కూడా అక్కడికి వెళ్లి బతికే అస్కారం ఉంటుంది. ఈ మహమ్మారి చాలా ఎక్కువగా విస్తరించే అవకాశం ఉంది. కాబట్టి, గతంలో ఏ నిబంధనలు, సూచనలు పాటించామో, భారతప్రభుత్వం, రాష్ట్రప్రభత్వం ఏ సూచనలను చేసిందో వాటిని తు.చ. తప్పకుండా పాటించాలని ప్రజలందరికీ మనవి చేస్తున్నాను.

7.50 రా. వ్యాక్సిన్ రెండు డోస్‌లు తీసుకున్నప్పటికీ కూడా గతంలో ఈ వైరస్ సోకిన వాళ్లకు కూడా మళ్లీ వచ్చే అస్కారం ఉండవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మన రాష్ట్రంలో మళ్లీ పాఠశాలలన్నీ బంద్ చేసుకున్నాము. గత సంవత్సరం గొప్పగా అందరం కలసికట్టుగా పని చేసి ఈ మహమ్మారిని ఎదుర్కొన్నాము కాబట్టి రాబోయే కాలంలో కూడా ప్రమాదం ఇంకా పొంచి ఉంది పూర్తి స్థాయిలో తొలగిపోనందున దయచేసి అందరూ కరోనా నిబంధనలు పాటించవలసినదిగా కోరుతున్నాను. భారతప్రభుత్వానికి ఒక రిక్వెస్ట్ చేయడం జరిగింది. ఎంత ఎక్కువ వ్యాక్సినేషన్ ప్రోగ్రామ్ జరిగితే అంత ప్రొడక్షన్ వచ్చే అస్కారం ఉంటుంది. ఇప్పటివరకు 60 సంవత్సరాల పైబడిన సీనియర్ సిటిజన్స్, 45 సంవత్సరాల పైబడిన వాళ్లకు మాత్రమే వ్యాక్సినేషన్ ఇవ్వడం జరుగుతున్నది. వయస్సుతో సంబంధం లేకుండా కనీసం 25సంవత్సరాల పైబడిన వాళ్లకు పూర్తి స్థాయిలో వ్యాక్సిన్ సప్లై చేయమని మేము కోరాము. రెండు, మూడు నెలలలో రాష్ట్రంలో పూర్తి స్థాయిలో వ్యాక్సిన్ ఇవ్వకపోతే మళ్లీ మరణాలు సంఖ్య పెరిగే అస్కారం ఉంటుంది. గతంలో పిహెచ్‌సిలలో టెస్టులు నిర్వహించిన విధంగానే నేడు మళ్లీ పూర్తి స్థాయిలో టెస్టులు నిర్వహించడం జరిగింది. భారతదేశం మొత్తంలో ఒక లక్షా ఎనభై వేల మందికి కరోనా టెస్టులు చేస్తే, తెలంగాణ రాష్ట్రంలో మాత్రం పది లక్షల మందిలో రెండు లక్షల అరవై మందికి టెస్టులు చేస్తున్నామంటే ఎంత బాగా పని చేస్తున్నామో అర్థం చేసుకోవాలి. ఎక్కడా రెమిడిసివేర్ ఇంజక్షన్లకు గానీ, మందులకు కానీ, మాస్కులకు, పిపిఇ కిట్లకు, కొరత లేకుండా చేశాము.

బ్రతికుంటే బలిసాకు తినవచ్చు, నెగ్లెక్ట్ చేయవద్దని ముఖ్యమంత్రిగారు చెప్పారు. సెకండరీ కేర్ ఆసుపత్రులు కానీ, టెరిషరీకేర్ ఆసుపత్రులలో గతంలో ఉన్న సిస్టమ్‌ను కొనసాగిస్తున్నాము. వెంటిలేటర్లను పెంచుకున్నాము. గత సంవత్సర కాలంలో మనం చేసిన గొప్పపని ఏమంటే, 5,000 పైచిలుకు ఆక్సిజన్ బెడ్లు అందుబాటులోకి వచ్చాయి. 22 ఆసుపత్రులలో లిక్విడ్ ఆక్సిజన్ సైలెన్లను పెట్టుకున్నాము. ప్రధానంగా ఆక్సిజన్ అవసరం కాబట్టి దానిని కొరత లేకుండా చేసుకున్నాము. 5,000 పైచిలుకు మ్యాన్‌పవర్‌ను టెంపరరీగా

నియామకం చేసుకున్నాము, వారిని అలాగే కొనసాగిస్తున్నాము. మునుపు ఉన్నంత భయం ఇప్పుడు లేదు. కరోనా వ్యాధి సోకిన వాళ్లను ఆదుకొనడం కోసం కానీ, ధైర్యం నింపడం కోసం , ఇండ్లల్లో కిట్లను ఇచ్చి మానిటరింగ్ చేసే విషయంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా ఉంది కాబట్టి దయచేసి సభ్యులందరూ ప్రజలలో ధైర్యం కలిగించే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఎక్కడ ఏ లోపం ఉన్నప్పటికీ మాకు చెప్పే ప్రయత్నం చేయండి. 24/7 మా శాఖ పని చేస్తున్నది. రాబోయే కాలంలో ఈ మహమ్మారి నుంచి బయట పడడం కోసం మా శాఖ ప్రయత్నం చేస్తుందని సభ్యులకు హామీ ఇస్తూ, ఈ పద్దును అందరూ ఆమోదించవలసినదిగా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

MR.SPEAKER:- I request the Minister for Forests and Environment and Endowments to give reply to the Demands for Grants relating to Administration of Religious Endowments and also the Demand relating to Forests Science Technology & Environment.

శ్రీ ఎ.ఇంద్రకరణ్ రెడ్డి (నిర్మల్):- అధ్యక్షా, అటవీ పర్యావరణ శాస్త్ర సాంకేతిక మరియు దేవాదాయ శాఖ డిమాండ్లపైన గౌరవ శాసనసభ్యులు వివేకానంద గారు, పోడెం వీరయ్యగారు, సండ్ర వెంకటవీరయ్యగారు, రఘునందన్ రావుగారు, శ్రీధర్‌బాబుగారు, గొంగిడి సునీత గారు మాట్లాడారు. అటవీ పర్యావరణ విషయంలో తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయాల వల్ల భారతదేశంలోనే పచ్చదనంతో, ఆహ్లాదకరమైన వాతావరణంలో అడవులు గ్రామాలన్నీ ఉన్నాయని ప్రతి ఒక్కరూ ప్రశంసిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అత్యంత నివాసయోగ్యమైన రాష్ట్రంగా మార్చాలని గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారి నేతృత్వంలో ప్రభుత్వం తమ మొదటి ప్రాధాన్యతగా ఎంచుకోవడం జరిగింది. రాష్ట్రంలో పచ్చదనాన్ని 24 శాతం నుంచి 33 శాతానికి పెంచాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం తెలంగాణకు హరితహారం అనే బృహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించింది. రాష్ట్రం ఏర్పాటైన తొలినాళ్లలోనే తెలంగాణకు హరితహారం కార్యక్రమాన్ని తీసుకుని గత ఆరేళ్లుగా విజయవంతంగా అమలుచేస్తుంది. 230 కోట్ల మొక్కలు నాటడం లక్ష్యంగా ఇప్పటి వరకు 217 కోట్ల మొక్కలను నాటాము. ఈ ఫలితాలు ఇప్పుడు రాష్ట్రమంతా మన కండ్ల ముందు కనిపిస్తున్నాయి. రానున్న రోజులలో ఈ పథకం ఫలితాలు అందరికి అందుతాయని మనం ఆశించిన ఆకుపచ్చని తెలంగాణ కల సాకారం అవుతుందనే విషయంలో ఎలాంటి సందేహం అవసరం లేదు. జంగల్ బచావో, జంగల్ బడావో అనే నినాదంతో ఉన్న అడవులను కాపాడుకుందాము. కొత్తగా పచ్చదనాన్ని పెంచుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నాము. మునుపెన్నడూ లేని విధంగా అటవీ ప్రాంతాల రక్షణ, క్షీణించిన అడవుల పునరుద్ధరణ కార్యక్రమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నది. కంపా నిధులను పూర్తి స్థాయిలో వినియోగించుకుంటూ మంచి ఫలితాలు సాధిస్తున్నాము. పెద్దఎత్తున మొక్కలు నాటి సంరక్షిస్తున్నాము. తెలంగాణ ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణలో భాగంగా చేపట్టిన వివిధ కార్యక్రమాలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. తెలంగాణలో పచ్చదనం శాతం 3.67 శాతం పెరిగినట్లు సర్వే ఆఫ్ ఇండియా ప్రకటించడం అనేది హరితహారం కార్యక్రమం ద్వారా సాధించిన విజయమని సభకు తెలియజేసినందుకు సంతోషిస్తున్నాను. ఐక్యరాజ్యసమితికి చెందిన ఫుడ్ ఫర్ అగ్రికల్చరల్ ఆర్గనైజేషన్‌కు సంబంధించిన ఆర్బర్ డే ఫౌండేషన్ హైదరాబాద్‌ను ట్రీ సిటీ ఆఫ్ ద వరల్డ్‌గా గుర్తించడం మన హైదరాబాద్ నగరానికి దక్కిన గౌరవంగా భావిస్తున్నాను. తెలంగాణ రాష్ట్రప్రజలకు పరిశుభ్రమైన పచ్చని పర్యావరణాన్ని అందించేందుకు వీలుగా అడవుల అభివృద్ధి విస్తరణ, సంరక్షణ, పట్టణ పార్కుల అభివృద్ధి, జీవవైవిధ్య పర్యావరణ సంరక్షణ, శాస్త్ర విజ్ఞానము, సాంకేతిక అభివృద్ధి కార్యక్రమాలు అమలును కొనసాగించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని సభకు సంతోషంగా తెలియజేస్తున్నాను. నాటిన మొక్కలలో

85శాతం మొక్కలను బ్రతికించుకోవాలనే ఉద్దేశంతో మున్సిపల్, పంచాయతీ రాజ్ చట్టాలలో సవరణ చేయడం జరిగింది. గ్రామపంచాయతీలలో, మున్సిపాలిటీలలో మొక్కలు నాటి సంరక్షించినందుకు వార్షిక బడ్జెట్‌లో 10 శాతం హరిత బడ్జెట్‌గా ప్రత్యేకంగా కేటాయించుకున్నాము. అటవీశాఖను భలోపేతం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దఎత్తున ఉద్యోగులను, సిబ్బంది నియామకాలు చేపట్టింది. ఇప్పటివరకు 2077 ఉద్యోగాల పోస్టుల భర్తీ నియామక ప్రక్రియలో 1418 మంది అధికారులు విధులలో చేరారు. ఇక మిగిలిన పోస్టుల నియామకాల భర్తీ ప్రక్రియ కొనసాగుతుంది. అధికారులకు, సిబ్బందికి అవసరమైన వాహనాలను, ఇతర సౌకర్యాలను సమకూర్చాము. ప్రజల భాగస్వామ్యంతో అమూల్యమైన అటవీ సంపదను కాపాడుకునేందుకు అనేక చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అటవీ సంపదను కాపాడాలనే లక్ష్యంతో అటవీ నేరాలకు పాల్పడే వారికి కఠిన శిక్షలు పడేలా చట్టసవరణలు చేసి పోలీసు శాఖ సహకారంతో నేరస్తులపై పి.డి.యాక్టు క్రింద కేసులు నమోదు చేయడం జరుగుతుంది.

దట్టమైన అడవీ ప్రాంతంలో చెట్లు నరికివేత, స్మగ్లింగ్ మరియు ఆక్రమణలను అరికట్టేందుకు బేస్‌క్యాంపులలో స్థానిక ట్రైబల్, నాన్ ట్రైబల్‌వాచర్స్‌తో నిఘాపెట్టడం జరిగింది. కలప అక్రమ రవాణాను అరికట్టేందుకు చెక్‌పోస్టులను ఏర్పాటు చేయడం జరిగింది. అడవుల రక్షణతోపాటు త్రాగునీటి కోసం వన్యప్రాణులు జనార్యణంలోకి రాకుండా అటవీశాఖ పటిష్టమైన చర్యలు చేపడుతుంది. నీటిసమస్యను నివారించే చర్యలో భాగంగా అడవులలో త్రాగునీటి సౌకర్యం కల్పించేందుకు అటవీ అధికారులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ప్రతి వేసవికాలంలో వాగులు, వంకలు ఎండిపోయి త్రాగునీటికి ఇబ్బంది కలిగే పరిస్థితిలో అటవీ శాఖ ఆధ్వర్యంలో వాటిని కాపాడేందుకు తగిన ఏర్పాటు చేస్తున్నారు. సోలార్ పంప్ సెట్లతో షాసర్‌పీట్లు నిర్మించి ట్యాంకర్ల ద్వారా నీటిని నింపడం లాంటివి చేస్తున్నారు. శాఖాహార జంతువుల కోసం గడ్డి క్షేత్రాలను ఏర్పాటు చేస్తున్నారు. నగర పట్టణ ప్రాంతాల సమీపంలో ఉండే అటవీ ప్రాంతాలలో రక్షిత చర్యలు చేపట్టడంతోపాటు నగర పట్టణ వాసులకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించేందుకు అర్బన్ ఫారెస్ట్ పార్కులను ఏర్పాటు చేస్తున్నాము. రాష్ట్ర వ్యాప్తంగా 109 ఫారెస్ట్ నిర్మాణం లక్ష్యం కాగా, ఇప్పటికే 38పార్కులను ప్రజలకు అందుబాటులోకి తెచ్చాము. అటవీ విస్తీర్ణం మార్పులను పర్యవేక్షించడానికి ప్రణాళికలో రిమోట్ సెన్సింగ్ జిఐఎస్, జిపిఎస్ లాంటి సమాచార సాంకేతిక పరిజ్ఞానాన్ని అటవీశాఖ వినియోగించుకుంటుంది. విద్యార్థులకు న్యాయమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుంది.

8.00 రా. అటవీ యాజమాన్యంతో విద్యార్థులను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ గారు 2016 సంవత్సరంలో సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలోని ములుగులో FCRIని ప్రారంభించారు. 2020 అకాడమి ఇయర్ మొదటి బ్యాచ్‌కు చెందిన 49 మంది విద్యార్థులు B.Sc., ఫారెస్ట్ కోర్సులలో ఉత్తీర్ణులయ్యారు. అటవీ కళాశాలలో B.Sc., కోర్సును పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఉన్నత విద్యను అందించేందుకు 2020-2021 నుండి M.Sc., అటవి కోర్సుని ప్రవేశపెట్టడం జరిగింది. అటవీ కళాశాల ప్రారంభించిన అనతికాలంలోనే ఇక్కడ చదువుతున్న విద్యార్థులు దేశ, విదేశాలలోని ప్రఖ్యాతిగాంచిన యూనివర్శిటీలలో సీట్లు సాధించారని తెలియజేయుటకు సంతోషిస్తున్నాను. ఫారెస్ట్ కోర్సును పూర్తి చేసిన ప్రతి విద్యార్థికి ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా FCRI కృషి చేస్తోంది. అటవీ శాఖతోపాటు పర్యావరణ పరిరక్షణలో వివిధ శాఖలు తమ వంతు సహకారాన్ని అందిస్తున్నాయి. జీవ వైవిధ్యం, పర్యావరణ పరిరక్షణపై ప్రజలలో మరింత అవగాహన పెంచేందుకు తెలంగాణ జీవ వైవిధ్య మండలి కృషిచేస్తోంది. దీనితోపాటు శాస్త్ర, సాంకేతిక కార్యకలాపాలను రూపొందించడం, ప్రణాళిక సమన్వయం అభివృద్ధి పరచడం కోసం కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర శాస్త్ర, సాంకేతిక మండలి పని చేస్తోంది.

పాఠశాలలు, కళాశాలలు మరియు విశ్వవిద్యాలయాల స్థాయిలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం, విద్యార్థుల నైపుణ్యాలను వెలికితీయడం మరియు ప్రాజెక్టులను ప్రోత్సహించడం లాంటి కార్యక్రమాలను T.S.C.O.S.T చేస్తోంది. విద్యార్థులలో పర్యావరణ క్రమశిక్షణ వ్యాప్తి చేయడం, విద్యా సంస్థలను పర్యావరణ సంబంధిత కార్యక్రమాలలో భాగస్వామ్యం చేయాలనే ఉద్దేశంతో జాతీయ హరిత దళాల డైరెక్టరేట్ పని చేస్తోంది. పచ్చని రాష్ట్రంలో, ఆరోగ్యకరమైన వాతావరణంలో మనం జీవించడం, రానున్న తరాలకు మంచి పర్యావరణాన్ని అందించడం ప్రభుత్వ సంకల్పం. ఈ మంచి కార్యక్రమంలో అందరూ భాగస్వాములై ప్రభుత్వానికి సహకరించాలని కోరడం కూడా జరుగుతుంది.

అదే విధంగా దేవాదాయ శాఖకు సంబంధించి గౌరవ శాసన సభ్యులు ప్రస్తావించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంగా అవతరించిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావు గారి నాయకత్వంలో అన్ని రంగాలు సర్వతోముఖాభివృద్ధి చెందుతున్నాయి. దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో దేవాలయాలకు పూర్వ వైభవం వచ్చింది. దేవాదాయ, ధర్మాదాయ శాఖ అద్భుతంగా అభివృద్ధి చెందడమే కాకుండా భక్తుల మన్ననలను అందుకుంటోంది. రాష్ట్రంలో ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలతోపాటు గ్రామ స్థాయి వరకు అన్ని ఆలయాలు అభివృద్ధి చెందుతున్నాయి. శ్రీ యాదాద్రి లక్ష్మి నరసింహస్వామి దేవాలయ పునర్నిర్మాణం 'న భూతో, న భవిష్యత్తు' అన్నట్లు కొనసాగుతోంది. అదే విధంగా దక్షిణ కాశీగా వెలుగొందుతున్న వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం, కాళేశ్వరంలోని శ్రీ ముక్తేశ్వర స్వామి దేవస్థానం, ధర్మపురిలోని శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవస్థానం, బాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి దేవాలయం, కొమరవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం, కొరివి శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం, శ్రీ కొండపోచమ్మ దేవస్థానాలకు ప్రత్యేక నిధులు కేటాయించి, అభివృద్ధి చేసుకుంటున్నాం. స్వరాష్ట్రంలో మన ఆలయాలకు మహర్దశ వచ్చిందని చెప్పవచ్చు.

ఆలయాల పునర్నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిస్తోంది. ప్రసిద్ధ ఆలయాల అభివృద్ధి మాత్రమే పరిమితం కాకుండా కామన్ గుడ్ ఫండ్ నిధుల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చిన్న చిన్న దేవాలయాల పునర్నిర్మాణంతోబాటు అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముందుకు వెళుతున్నాం. ఇక్కడ మరో విషయాన్ని మీ దృష్టికి తీసుకురాదలచాను. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు మన ప్రాంతంలో ఉన్న ఆలయాలకు కేవలం రూ.79.12 కోట్లతో మొత్తం 691 దేవాలయాల పనులు చేపట్టగా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కామన్ గుడ్ ఫండ్ ప్రత్యేక అభివృద్ధి నిధుల ద్వారా రూ.298 కోట్లతో 1431 ఆలయాల అభివృద్ధి పనులను చేపట్టడం జరిగింది. ఈ నిధులతో ఆలయాల పునరుద్ధరణ, బలహీన వర్గాల కాలనీలలో నూతన ఆలయాల నిర్మాణాలను చేపడుతున్నాం. అంతేకాకుండా శిథిలావస్థలో ఉన్న పురాతన ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నాం. ప్రభుత్వ దేవాలయ శాఖ చిత్తశుద్ధిని చూసిన అనేక మంది దాతలు దేవాలయాల అభివృద్ధికి భాగస్వాములవుతున్నారు. దాతలు ఇచ్చిన రూ.30 కోట్ల విరాళాలతో పలు దేవాలయాల్లో అభివృద్ధి పనులు చేస్తున్నాం.

దేవాలయాల అభివృద్ధి, అర్చకుల ఆలయ ఉద్యోగుల సంక్షేమంతోపాటు ఆలయాలకు వచ్చే భక్తులకు మెరుగైన సేవలు, వసతులు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించాం. దేవాలయాల అభివృద్ధితోపాటు ఆలయాల నిర్వహణ కూడా ముఖ్యమని భావించి నిర్వహణ సజావుగా జరపాలంటే అందులో పని చేస్తున్న అర్చకులు, ఉద్యోగుల సిబ్బంది సంక్షేమం కూడా చూసుకోవాలి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని రంగాలు అభివృద్ధి సాధిస్తాయని, తాము ఎదుర్కొంటున్న సమస్యలపై కూడా దృష్టిపెట్టాలని అర్చకులు, ఆలయ ఉద్యోగులు, బ్రాహ్మణులు గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువచ్చిన వెంటనే ఆయన సానుకూలంగా స్పందించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో వారితో సంబంధాలు కలిగి ఉన్న ముఖ్యమంత్రి కేసీఆర్ గారు, ముఖ్యమంత్రి అయిన తర్వాత వారి సమస్యలపై సుదీర్ఘంగా

చర్చించారు. రెండు వేరు వేరు జి.ఓ.ల ద్వారా cadre strength సమస్యను పరిష్కరించారు. Grant-in-Aid ద్వారా 2682 మంది అర్చకులు, ఆలయ ఉద్యోగుల సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగంతో సమానంగా వేతనాలు చెల్లిస్తున్నాం. ఈ వార్షిక బడ్జెట్‌లో అర్చకులు, ఆలయ ఉద్యోగుల సిబ్బంది వేతనాలకు రూ.120 కోట్లు కేటాయించుకున్నాం.

అంతేకాకుండా ధూప, దీప నైవేద్య పథకం ద్వారా ఆలయాలకు పూర్వ వైభవం తీసుకువచ్చాం. ఆలయంలో పని చేసే అర్చకులకు గతంలో ధూప, దీప నైవేద్య పథకం ద్వారా రూ.2,500/-ల చొప్పున ఇస్తే గౌరవనీయులు కె. చంద్రశేఖరరావు గారు దానిని గమనించి రూ.6,000/-లకు పెంచుతూ తమ ఉదారతను చాటుకున్నారు. గతంలో 1805 ఆలయాలకు మాత్రమే ధూప, దీప నైవేద్య పథకం ద్వారా గౌరవ వేతనం ఇస్తే, మరో 1840 ఆలయాలకు దీనిని వర్తింపజేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. మొత్తం 3645 ఆలయాలకు ఈ పథకం ద్వారా అర్చకులకు ప్రతి నెల రూ.6,000/- చెల్లిస్తున్నాం. ఈ పథకం ద్వారా అర్చకులకు ప్రతి నెల గౌరవ వేతనం చెల్లించేందుకు రూ.26 కోట్లు వెచ్చిస్తున్నాం. ఈ వార్షిక బడ్జెట్‌లో ప్రత్యేకంగా మరికొన్ని దేవాలయాలకు ఈ పథకం వర్తింప చేసేందుకు ప్రత్యేకంగా నిధులు కేటాయించుకున్నాం.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మన తెలంగాణ దేవాలయాలను నిర్లక్ష్యం చేయడం వలన ఆలయంలో సేవలు చాలా లోపభూయిష్టంగా ఉండేవి. ఈనాడు భక్తులకు సేవలను అద్భుతంగా అందించుకోగలుగుతున్నాం. గిరిజనుల ఆరాధ్య దైవంగా కొలిచే సమ్మక్క-సారలమ్మ జాతరను ఘనంగా నిర్వహించుకుంటున్నాం. గోదావరి, కృష్ణా, తుంగభద్ర పుష్కరాలను విజయవంతంగా నిర్వహించుకున్నాం. ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తూ, బోనాల పండుగను వైభవంగా జరుపుకుంటున్నాం. కనుల పండుగగా భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణోత్సవం ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలలో బ్రహ్మోత్సవాలు బ్రహ్మాండంగా నిర్వహించుకుంటున్నాం. భద్రాద్రి రాముల వారి తలంబ్రాలను భక్తుల ఇంటికి చేర్చేందుకే కొరియర్ సేవలను కూడా ప్రారంభించాం. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతోపాటు వారి సౌకర్యార్థం 37 ప్రధాన ఆలయాల్లో ఆన్‌లైన్‌లో అర్చనలు, పూజలు చేయించుకునే భక్తుల కోసం ఆన్‌లైన్ సేవలను అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. దీనివల్ల భక్తులు అనేక సేవలను సులభంగా పొందగలుగుతున్నారు. దేవాలయాల సముద్ధరణకు పూనుకున్న సిఎం కేసీఆర్ గారికి, ప్రభుత్వానికి, మన రాష్ట్ర ప్రజలకు ఆ దేవుళ్ల ఆశీస్సులు ఎల్లకాలం ఉండాలని కోరుకుంటున్నాను. కరోనా వైరస్‌ను తొందరగా పారదోలాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, గౌరవ సభ్యులు ఇచ్చిన కట్ మోషన్స్‌ను విత్‌డ్రా చేసుకుని పద్దులను మంజూరు చేయవలసిందిగా మీద్వారా కోరుతున్నాను.

8.10 రా. **MR. SPEAKER:-** Any clarifications? I think all are satisfied, so there are no clarifications. Second day reply by the Hon'ble Ministers on Demands for Grants is over.

DEMAND NO. XII - SCHOOL EDUCATION

Mr. Speaker:- The question is:

To reduce the allotment of Rs. 11,693,08,92,000/- for School Education.

Rs.100/-

ప్రయివేట్ పాఠశాలల అధిక ఫీజుల దోపిడిని నియంత్రించ లేకపోతున్నందుకు.

To reduce the allotment of Rs. 11,693,08,92,000/- for School Education.

Rs.100/-

రాష్ట్రంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను మూసివేసే ఆలోచనలను చేస్తున్నందుకు.

To reduce the allotment of Rs. 11,693,08,92,000/- for School Education.

Rs.100/-

రాష్ట్రంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో బోధనా సిబ్బంది కొరత ఉన్నప్పటికీ, సరైన చర్యలను తీసుకోనందుకు.

To reduce the allotment of Rs. 11,693,08,92,000/- for School Education.
Rs.100/-

అనేక ప్రభుత్వ పాఠశాలల్లో ఆన్‌లైన్ ద్వారా విద్యా బోధనకు సరైన సౌకర్యాలను కల్పించనందుకు.

DEMAND NO. XIII - HIGHER EDUCATION

To reduce the allotment of Rs. 1,592,77,73,000/- for Higher Education.
Rs.100/-

విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న బోధనా సిబ్బంది భర్తీకి తగిన చర్యలను తీసుకోనందుకు.

To reduce the allotment of Rs. 1,592,77,73,000/- for Higher Education.
Rs.100/-

రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని విశ్వవిద్యాలయాల్లో మౌళిక సదుపాయాల పెంపుకు చర్యలను, నిధులను తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1,592,77,73,000/- for Higher Education.
Rs.100/-

రాష్ట్రంలోని అనేక ప్రభుత్వ కళాశాలల్లో మౌళిక సదుపాయాలను కల్పించనందుకు.

To reduce the allotment of Rs. 1,592,77,73,000/- for Higher Education.
Rs.100/-

రాష్ట్రంలోని పలు యూనివర్సిటీలకు ప్రగతి పద్దు కింద నిధులను కేటాయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1,592,77,73,000/- for Higher Education.
Rs.100/-

కోఠారి కమీషన్ సిఫారసులకు అనుగుణంగా విద్యారంగానికి నిధులను కేటాయించనందుకు.

DEMAND NO. XIV - TECHNICAL EDUCATION

To reduce the allotment of Rs. 278,81,20,000/- for Technical Education.
Rs.100/-

రాష్ట్రంలో కొత్తగా ప్రభుత్వరంగంలో ఐ.టి.ఐ.లను ప్రారంభించనందుకు

To reduce the allotment of Rs. 278,81,20,000/- for Technical Education.
Rs.100/-

రాష్ట్రంలో అనేక చోట్ల టైప్ రైటింగ్ ఇన్‌స్టిట్యూట్స్ మూతపడుతున్నప్పటికీ, వాటి పరిరక్షణకు చర్యలను తీసుకోనందుకు.

To reduce the allotment of Rs. 278,81,20,000/- for Technical Education.
Rs.100/-

రాష్ట్రంలోని అనేక ఐ.టి.ఐ. కేంద్రాలలో వౌళిక సదుపాయాల కొరత ఉన్నప్పటికీ, ప్రభుత్వం సరైన చర్యలను తీసుకోనందుకు.

To reduce the allotment of Rs. 278,81,20,000/- for Technical Education.
Rs.100/-

ఐ.టి.ఐ. కేంద్రాలలో పనిచేసే శిక్షకుల వేతనాలను పెంపు, ప్రవేూషన్ల విషయంపై ఎటువంటి చర్యలను ప్రతిపాదించనందుకు.

To reduce the allotment of Rs. 278,81,20,000/- for Technical Education.
Rs.100/-

టైప్ రైటింగ్ శిక్షణా కార్యక్రమాలకు సంబంధించి ప్రభుత్వపరంగా ఎటువంటి కార్యక్రమాలను చేపట్టనందుకు.

DEMAND NO. XV - SPORTS AND YOUTH SERVICES

To reduce the allotment of Rs. 187,93,15,000/- for Sports and Youth Services
Rs.100/-

రాష్ట్రంలోని జిల్లా కేంద్రాలలో మిని స్టేడియాల నిర్మాణానికి చర్యలను ప్రతిపాదించనందుకు.

To reduce the allotment of Rs. 187,93,15,000/- for Sports and Youth Services
Rs.100/-

రానున్న I.P.L. క్రికెట్ పోటి మ్యాచ్‌లను రాష్ట్రంలో నిర్వహించే విధంగా అవకాశాలను కల్పించడంలో వైఫల్యం చెందినందుకు.

To reduce the allotment of Rs. 187,93,15,000/- for Sports and Youth Services Rs.100/-

రాష్ట్రంలోని అనేక గ్రామీణ ప్రాంతాలలో క్రీడా సౌకర్యాల వృద్ధికి తగిన చర్యలను తీసుకోనందుకు.

To reduce the allotment of Rs. 187,93,15,000/- for Sports and Youth Services Rs.100/-

క్రికెట్, హాకీ, టెన్నిస్, బాడ్మింటన్ వంటి క్రీడలకు సంబంధించిన శిక్షణా కేంద్రాల ఏర్పాటును కొన్ని ప్రాంతాలకే పరిమితం చేసినందుకు.

To reduce the allotment of Rs. 187,93,15,000/- for Sports and Youth Services Rs.100/-

గ్రామీణ ప్రాంత క్రీడల అభివృద్ధికి సరైన చర్యలను తీసుకోనందుకు.

DEMAND NO. XVI - MEDICAL AND HEALTH

To reduce the allotment of Rs. 5,816,52,56,000/- for Medical and Health. Rs.100/-

ప్రభుత్వరంగంలోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల స్థాయిని పెంచడానికి తగిన చర్యలను తీసుకోనందుకు.

To reduce the allotment of Rs. 5,816,52,56,000/- for Medical and Health. Rs.100/-

ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి మరియు టిమ్స్ అప్‌గ్రేడేషన్‌కు నిధుల కేటాయింపులో వివక్ష చూపినందుకు.

To reduce the allotment of Rs. 5,816,52,56,000/- for Medical and Health. Rs.100/-

రాజీవ్ ఆరోగ్యశ్రీ, E.H.S. లకు నిధుల కేటాయింపులో పెంపు లేనందుకు.

To reduce the allotment of Rs. 5,816,52,56,000/- for Medical and Health. Rs.100/-

సర్కారీ దవాఖానాల్లో ఓ.పీ., ఐ.పీ. విభాగాలలో మౌళిక సదుపాయాల పెంపుకు తగినన్ని నిధులను కేటాయించ నందుకు.

To reduce the allotment of Rs. 5,816,52,56,000/- for Medical and Health. Rs.100/-

రాష్ట్రంలోని అనేక P.H.C. లలో ఖాళీగా ఉన్న వైద్య, పారావైద్య సిబ్బంది భర్తీకి మరియు మౌళిక సదుపాయాల కల్పనకు తగిన చర్యలను తీసుకొనందుకు నిరసనగా.

DEMAND NO. XVII - MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT

To reduce the allotment of Rs. 14,112,24,48,000/- for Municipal Administration and Urban Development Rs.100/-

G.H.M.C. పరిధిలోని అనేక ప్రాంతాల్లో అక్రమ భవనాల నిర్మాణాల ఘటనలను నియంత్రించలేక పోతున్నందుకు.

To reduce the allotment of Rs. 14,112,24,48,000/- for Municipal Administration and Urban Development Rs.100/-

సులభతర జీవనానికి అవసరమైన మౌళిక సదుపాయాలు, జీవన ప్రమాణాలను G.H.M.C. పరిధిలో పెంచలేక పోతున్నందుకు

To reduce the allotment of Rs. 14,112,24,48,000/- for Municipal Administration and Urban Development Rs.100/-

G.H.M.C. పరిధిలో ఏర్పాటు చేసిన పబ్లిక్ టాయిలెట్లను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకోనందుకు.

To reduce the allotment of Rs. 14,112,24,48,000/- for Municipal Administration and Urban Development Rs.100/-

రాష్ట్రంలోని పలు పట్టణ ప్రాంతాలలో రహదారి సౌకర్యం అస్తవ్యస్తంగా తయారైనప్పటికీ చర్యలను తీసుకోనందుకు.

To reduce the allotment of Rs. 14,112,24,48,000/- for Municipal Administration and Urban Development Rs.100/-

రాష్ట్రంలోని మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల జీవన ప్రమాణాల పెంపుకు, ఉద్యోగ నిర్వహణలో ప్రాణ భద్రతకు సరైన విధంగా చర్యలను తీసుకొనందుకు.

DEMAND NO. XIX - INFORMATION AND PUBLIC RELATIONS

To reduce the allotment of Rs. 233,33,75,000/- for Information and Public Relations Rs.100/-

అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలను ఇవ్వనందుకు.

To reduce the allotment of Rs. 233,33,75,000/- for Information and Public Relations Rs.100/-

జర్నలిస్టులకు జారీచేసిన హెల్త్ కార్డులు నిరుపయోగంగా మారినప్పటికీ ప్రభుత్వం వారు ఎటువంటి చర్యలను తీసుకోనందుకు.

To reduce the allotment of Rs. 233,33,75,000/- for Information and Public Relations Rs.100/-

అడ్వర్టయిజ్‌మెంట్‌ల జారీలో చిన్న పత్రికలపై వివక్ష చూపుతున్నందుకు.

To reduce the allotment of Rs. 233,33,75,000/- for Information and Public Relations Rs.100/-

ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి ఇప్పటివరకు ఎటువంటి చర్యలను చేపట్టనందుకు.

To reduce the allotment of Rs. 233,33,75,000/- for Information and Public Relations Rs.100/-

జర్నలిస్ట్‌లకు హెల్త్ ఇన్సూరెన్స్‌ను కల్పించుటకై ఎటువంటి చర్యలను తీసుకోనందుకు.

DEMAND NO. XXVI - ADMINISTRATION OF RELIGIOUS ENDOWMENTS

To reduce the allotment of Rs. 391,97,84,000/- for Administration of Religious Endowments Rs.100/-

రాష్ట్రంలోని అనేక దేవాలయాలు జీర్ణావస్థలో ఉన్నప్పటికి సరైన చర్యలను తీసుకోనందుకు.

To reduce the allotment of Rs. 391,97,84,000/- for Administration of Religious Endowments Rs.100/-

చిన్న దేవాలయాల్లో పనిచేసే అర్చకులకు సొంత గృహాల సౌకర్యాన్ని ఏర్పాటు చేయనందుకు.

To reduce the allotment of Rs. 391,97,84,000/- for Administration of Religious Endowments Rs.100/-

పొరుగు రాష్ట్రాలలో ఉన్న భద్రాచలం దేవస్థానం వారి ఆస్థుల పరిరక్షణకు ప్రభుత్వం నిర్దిష్టమైన కార్యాచరణ చర్యలను తీసుకోనందుకు.

To reduce the allotment of Rs. 391,97,84,000/- for Administration of Religious Endowments Rs.100/-

రాష్ట్రంలోని పలు దేవాలయాలకు చెందిన భూముల కబ్జాకు గురవుతున్నప్పటికి వాటి సంరక్షణకు సరైన చర్యలను తీసుకోనందుకు.

To reduce the allotment of Rs. 391,97,84,000/- for Administration of Religious Endowments Rs.100/-

వైదిక కర్మకాండల కార్యాలను నిర్వహించే పేద బ్రాహ్మణుల జీవన ప్రమాణాల మెరుగుదలకు ఎటువంటి చర్యలను తీసుకోనందుకు.

DEMAND NO. XXIX - FOREST, SCIENCE, TECHNOLOGY AND ENVIRONMENT

To reduce the allotment of Rs. 1,275,78,64,000/- for Forest, Science, Technology and Environment Rs.100/-

అటవీ హక్కుల చట్టం అమలులో ప్రభుత్వం వైఫల్యం చెందినందుకు.

To reduce the allotment of Rs. 1,275,78,64,000/- for Forest, Science, Technology and Environment Rs.100/-

పోడు వ్యవసాయాన్ని చేస్తున్న ఆదివాసీలకు వ్యవసాయ భూమి పట్టాలను ఇవ్వనందుకు.

To reduce the allotment of Rs. 1,275,78,64,000/- for Forest, Science, Technology and Environment Rs.100/-

హైదరాబాద్ మరియు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో ఉన్న అనేక పరిశ్రమల నుండి వెలువడుతున్న పారిశ్రామిక కాలుష్యాన్ని నియంత్రించలేకపోతున్నందుకు.

DEMAND NO. XXXVI - INDUSTRIES AND COMMERCE

To reduce the allotment of Rs. 1,947,28,48,000/- for Industries and Commerce Rs.100/-

నిజాం షుగర్ కర్మాగారం పునరుద్ధరణకు చర్యలను తీసుకోనందుకు.

To reduce the allotment of Rs. 1,947,28,48,000/- for Industries and Commerce Rs.100/-

రాష్ట్రంలోని ఆయిల్ ఫామ్ ఇండస్ట్రీస్‌ను, సాగును ప్రయివేటీకరణ చేయాటానికి ప్రాధాన్యతను ఇస్తున్నందుకు.

To reduce the allotment of Rs. 1,947,28,48,000/- for Industries and Commerce Rs.100/-

బయ్యారంలో స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు సరి అయిన చర్యలను తీసుకోనందుకు.

To reduce the allotment of Rs. 1,947,28,48,000/- for Industries and Commerce Rs.100/-

చిన్న పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించిన సబ్సిడీ ప్రోత్సాహక నిధులను సకాలంలో విడుదల చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1,947,28,48,000/- for Industries and Commerce Rs.100/-

నాటి కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మంజూరు కాబడ్డ ఐ.టీ.ఐ.ఆర్. ప్రాజెక్ట్ ఏర్పాటులో విఫలం అయినందుకు.

DEMAND NO. XXXVII - TOURISM, ART AND CULTURE

To reduce the allotment of Rs. 538,10,89,000/- for Tourism, Art and Culture Rs.100/-

టూరిజం శాఖ ఆధ్వర్యంలోని హోటల్స్‌ను ప్రయివేట్ పరం చేస్తున్నందుకు

To reduce the allotment of Rs. 538,10,89,000/- for Tourism, Art and Culture Rs.100/-

టూరిజం శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, outsourcing ఉద్యోగుల సర్వీసును క్రమబద్ధీకరణ చేయనందుకు.

To reduce the allotment of Rs. 538,10,89,000/- for Tourism, Art and Culture Rs.100/-

పర్యాటక ప్రాంతాల్లోని పలు ప్రాచీన కట్టడాలు శిథిలావస్థకు చేరుకుంటున్నప్పటికీ వాటి సంరక్షణకు సరైన చర్యలను తీసుకోనందుకు.

To reduce the allotment of Rs. 538,10,89,000/- for Tourism, Art and Culture Rs.100/-

రాష్ట్రంలోని పలు పర్యాటక ప్రాంతాల ప్రాశస్త్యం గురించి రాష్ట్రేతర ప్రాంతాలలో తెలియుటకు సరైన కార్యక్రమాలను చేపట్టనందుకు.

To reduce the allotment of Rs. 538,10,89,000/- for Tourism, Art and Culture Rs.100/-

రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంత కళలు మరియు కళాకారుల విస్తృత ప్రయోజనాల కోసం తగిన చర్యలను తీసుకోనందుకు.

DEMAND NO. XXXIX - INFORMATION TECHNOLOGY AND COMMUNICATIONS

To reduce the allotment of Rs. 359,91,06,000/- for Information Technology and Communications. Rs.100/-

I.T.I.R. Project స్థాపనలో వైఫల్యం చెందినందుకు.

To reduce the allotment of Rs. 359,91,06,000/- for Information Technology and Communications. Rs.100/-

I.T. Development పేరుతో ప్రభుత్వ భూములను అనర్హులకు ధారాదత్తం చేస్తున్నందుకు.

To reduce the allotment of Rs. 359,91,06,000/- for Information Technology and Communications. Rs.100/-

రాష్ట్రంలోని అనేక గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత wifi సౌకర్యాన్ని కల్పించనందుకు.

To reduce the allotment of Rs. 359,91,06,000/- for Information Technology and Communications. Rs.100/-

ఐ.టి. రంగం ద్వారా స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనలో సరైన చర్యలను తీసుకోనందుకు.

To reduce the allotment of Rs. 359,91,06,000/- for Information Technology and Communications. Rs.100/-

ప్రభుత్వరంగ ఆధ్వర్యంలో ఐ.టి. విద్యావ్యాప్తికి సరైన చర్యలను తీసుకోనందుకు.

(PAUSE)

The Motion was negatived and the Cut Motions were lost.

MR. SPEAKER:- Now, I shall put Voting on Demands for Grants. The question is:

"That the Government be granted a sum not exceeding Rs.233,33,75,000/- under Demand No.XIX (19) – Information and Public Relations."

"That the Government be granted a sum not exceeding Rs.1,27,50,000/- under Demand No.XL (40) – Public Enterprises."

"That the Government be granted a sum not exceeding Rs.11,693,08,92,000/- under Demand No.XII (12) – School Education."

"That the Government be granted a sum not exceeding Rs.1,592,77,73,000/- under Demand No.XIII (13) – Higher Education"

"That the Government be granted a sum not exceeding Rs.278,81,20,000/- under Demand No.XIV (14) – Technical Education."

"That the Government be granted a sum not exceeding Rs.187,93,15,000/- under Demand No.XV (15) – Sports and Youth Services."

"That the Government be granted a sum not exceeding Rs.538,10,89,000/- under Demand No.XXXVII (37) – Tourism, Art and Culture."

"That the Government be granted a sum not exceeding Rs.5,816,52,56,000/- under Demand No.XVI (16) – Medical and Health".

"That the Government be granted a sum not exceeding Rs.14,112,24,48,000/- under Demand No.XVII (17) – Municipal Administration and Urban Development".

"That the Government be granted a sum not exceeding Rs.1,947,28,48,000/- under Demand No.XXXVI (36) – Industries and Commerce."

"That the Government be granted a sum not exceeding Rs.359,91,06,000/- under Demand No.XXXIX (39) – Information Technology and Communications."

"That the Government be granted a sum not exceeding Rs.391,97,84,000/- under Demand No.XXVI (26) – Administration of Religious Endowments."

"That the Government be granted a sum not exceeding Rs.1,275,78,64,000/- under Demand No.XXIX (29) – Forest, Science, Technology and Environment."

(PAUSE)

The Motion was carried and the Demands were granted.

MR.SPEAKER:- Now the House is adjourned to meet again on Thursday the 25th March, 2021, at 10:00 A.M.

(The House then adjourned at 08.12 P.M. to meet again on Thursday the 25th March, 2021.)

"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad."